సమావేశము – VII
వాల్యూము – II
నెం. 2

వెల : రూ. 38–50
21 మార్చి, 2017
మంగళవారం,
(శక సం. 1938,
ఫాల్గుణం – 30)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>*విషయ సూచిక*</u>


| | | | పేజీ. నెం. |
|---|---|---|---|
| 1. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 01 |
| 2. | అర్జీ సమర్పణ | ... | 19 |
| 3. | సభా కార్యక్రమము – వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 19 |
| 4. | 2017 – 2018 సం. పు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు | ... | 20 |
| 5. | కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధం–1) | ... | 20 |
| 6 | ప్రకటన : ప్యానెల్ ఛైర్మెన్ నియామకం గురించి | ... | 32 |
| 7 | 2017 – 2018 సం. పు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ | ... | 32 |


* * *

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

# అధికార నివేదిక

# (ఏడవ సమావేశము - ఎనిమిదవ రోజు)

## మంగళవారం, మార్చి 21, 2017

### (సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

### (గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**

**మిస్టర్ స్పీకర్ :-** ప్రశ్న నెం.52(2298)

**ఆసరా పింఛను పథకం**

ప్రశ్న నెం.52 (2298) శ్రీమతి గొంగిడి సునీత(ఆలేరు), శ్రీమతి కొండా సురేఖ (వరంగల్-ఈస్ట్), శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి), శ్రీమతి అజ్మీరా రేఖ (ఖానాపూర్), శ్రీమతి కోవాలక్ష్మి (అసిఫాబాద్) :- గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఆసరా పథకం క్రింద కేటగిరీ వారీగా ఇస్తున్న సామాజిక భద్రతా పింఛన్ల సంఖ్య ఎంత;

ఆ) ఆర్థిక సహాయం పొందుతున్న బీడీ కార్మికుల జిల్లావారీ సంఖ్య, సంవత్సరానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

ఇ) ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఈ) అయితే, పేర్లను నమోదు చేసుకున్న ఒంటరి మహిళల సంఖ్య ఎంత, ఎప్పటిలోగా వారికి ఆర్థిక సహాయం సమకూర్చడమవుతుంది?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (జూపల్లి క్రిష్ణారావు):** అ) రాష్ట్రంలో ఆసరా పథకం క్రింద కేటగిరీవారీగా ఇచ్చిన సామాజిక భద్రతా పింఛన్ల సంఖ్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | | |
|---|---|---|
| వయోవృద్ధులు | : | 13,17,690 |
| వితంతు పింఛన్లు | : | 13,19,922 |
| వికలాంగుల పింఛన్లు | : | 4,50,682 |
| కల్లుగీత కార్మికుల పింఛన్లు | : | 57,041 |
| నేతకారుల పింఛన్లు | : | 33,980 |
| హెచ్ఐవి రోగులు | : | 30,487 |
| బీడీ కార్మికులకు ఆర్థిక సహాయం | : | 3,46,513 |
| మొత్తం | : | 35,56,315 |

ఆ) జాబితాను జతపరచడమయింది.

**ప్రశ్న నెం. 2298 బి ఖండానికి అనుబంధం**

నెలవారీగా ఆర్థిక సహాయం పొందుతున్న బీడీ కార్మికుల జిల్లావారి సంఖ్య వార్షికంగా ఖర్చు చేస్తున్న నిధులు పరిమాణం ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | జిల్లా | బీడి కార్మికుల సంఖ్య |
|---|---|---|
| 1. | అదిలాబాదు | 5084 |
| 2. | భద్రాద్రి | 1 |
| 3. | హైదరాబాద్ | 40 |
| 4. | జగిత్యాల | 78700 |
| 5. | జనగాము | 1760 |
| 6. | జయశంకర్ | 105 |
| 7. | జోగులాంబ | 51 |
| 8. | కామారెడ్డి | 28730 |
| 9. | కరీంనగర్ | 7555 |
| 10. | ఖమ్మం | 0 |
| 11. | కొమురంభీం | 46 |

| | | |
|---|---|---|
| 12. | మహబూబాబాద్ | 7 |
| 13. | మహబూబ్‌నగర్ | 2520 |
| 14. | మంచిర్యాల | 1996 |
| 15. | మెదక్ | 8073 |
| 16. | మేడ్చల్ – మల్కాజ్‌గిరి | 86 |
| 17. | నాగర్‌కర్నూల్ | 13 |
| 18. | నల్గొండ | 0 |
| 19. | నిర్మల్ | 56462 |
| 20. | నిజామాబాద్ | 77363 |
| 21. | పెద్దపల్లి | 650 |
| 22. | రాజన్న | 37641 |
| 23. | రంగారెడ్డి | 17 |
| 24. | సంగారెడ్డి | 17 |
| 25. | సిద్ధిపేట | 29643 |
| 26. | సూర్యాపేట | 0 |
| 27. | వికారాబాద్ | 52 |
| 28. | వనపర్తి | 816 |
| 29. | వరంగల్లు గ్రామీణ | 1655 |
| 30. | వరంగల్లు పట్టణ | 6593 |
| 31. | యాదాద్రి | 768 |
| | మొత్తం | 346513 |

2015–16 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన నిధుల పరిమాణం రు. 463.77 కోట్లు.

2016–17 ఆర్థిక సంవత్సరంలో (2017 జనవరి నాటికి) రూ.418.47 కోట్లు.

ఇ) అవునండీ.

ఈ) మార్గదర్శకాలను రూపొందించడవవుతున్నది. 2017, ఏప్రిల్ నుండి ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడమవుతుంది.

**శ్రీమతి గొంగిడి సునీత:–** అధ్యక్షా, ఈ అవకాశాన్ని కలిగించినందుకు మంత్రి గారికి, తమరికి, ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మొదటి ప్రశ్నలో ఎంత మందికి పింఛను అందిస్తున్న విషయాలను స్పష్టంగా తెలిపారు. వయోవృద్ధులకు 13లక్షల,17వేల మందికి ఇస్తున్నారని తెలియజేశారు. కానీ ఇప్పటికీ గ్రామాల్లో అర్హత ఉన్నప్పటికీ, పొరపాటున రేషన్ కార్డులో వయస్సు తక్కువగా ఉన్న సందర్భాలు ఉన్నాయి. ఓటర్ ఐ.డి కార్డులో కరెక్ట్ పుట్టిన తేదీ, వయస్సు ఉంది. అంటే, ఒక ఐ.డి కార్డులో ఒక తేదీ, వయసు, మరో ఐ.డి కార్డులో మరో తేదీ ఉండడం వల్ల పింఛన్‌కి అర్హులనే వాదన వినిపిస్తున్నది. ఈ విషయంలో ఏ విధంగా మనం సహాయం చేయగలుగుతాము. కొన్నిచోట్ల అన్నకి పింఛను రావడం లేదు, కానీ, తమ్ముడికి పింఛను వస్తోంది. అంటే, మన వద్ద ఉన్న ఐ.డి కార్డుల ద్వారా పింఛను ఇస్తున్నాము. కనుక ఈ సమస్యను సరిజేయాలని కోరుకుంటున్నాను.

అనాథలుగా ఉన్న ఒంటరి మహిళలకు, అదేవిధంగా భర్త వదిలేసిన మహిళలకు, మరియు పెళ్లి కాకుండా సుదీర్ఘకాలంగా తల్లితండ్రుల వద్ద ఉన్న మహిళలకు, అన్నదమ్ముళ్లు, మరదళ్లు ఉన్న మహిళలు వారి ఛీత్కారాలకు గురై ఆవేదన పడుతున్న వారికి, ఈ విధంగా పింఛను అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి, మహిళలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజుకి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. ఏ విధంగా వీటిని సేకరిస్తున్నారు? గతంలోలాగా మండల పరిషత్ ఆఫీసు ద్వారా దరఖాస్తు చేసుకోవాలా, లేక ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలనే విషయాలను తెలపాలని కోరుతున్నాను. ఎప్పటి నుంచి ఒంటరి మహిళలకి పింఛను ఇవ్వబోతున్నారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

బీడీ కార్మికులకు, నేతకార్మికులకు, గీత కార్మికులకు పింఛనును మన ప్రభుత్వం అందజేస్తోంది. యాదాద్రి జిల్లాలోని బీడీ కార్మికులు 108మంది లబ్ధిదారులు పింఛను పొందవలసిన అవసరం ఉంది. విషయాలను కనుక్కుంటే, ఆన్‌లైన్‌లో లాగ్‌ఇన్ అయ్యేందుకు లేనందున అందులో ఫీడ్ చేయడానికి లేదని అంటున్నారు. ఆసరా, బీడీ కార్మికులకు పింఛన్లను మంజూరు చేసిన సమయంలో వచ్చిన దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకుని శాంక్షన్ చేసి పింఛను ఇస్తున్నాము. కొందరు అప్పుడు దరఖాస్తు చేసుకోని వారు, తరువాత దరఖాస్తు చేసుకుంటున్నా కానీ, అప్‌లోడ్ అవడం లేదు. ఎందుకంటే, దానికి ఒక పాస్‌వర్డ్ స్టేట్ గవర్నమెంట్ నుంచి అనుమతి వస్తే తప్ప అప్‌లోడ్ చేయలేమనే విషయం మాకు గ్రౌండ్ లెవెల్‌లో తెలిసింది. కనుక అర్హత ఉన్న బీడీ కార్మికులకు తొందరగా పింఛను ఇచ్చే విధంగా చూడాలని కోరుతున్నాను.

మనం ఇచ్చిన నిబంధనల ప్రకారం ఏప్రిల్ 2014 వరకు పి.ఎఫ్ అకౌంట్‌ను కలిగి ఉండాలి. యాదాద్రి జిల్లాలో 300మందికి పైగా బీడీ కార్మికులు పి.ఎఫ్ అకౌంట్‌ను కలిగి ఉన్నారు. అదే విధంగా సమగ్ర కుటుంబ సర్వేలో వారు బీడీ కార్మికులని నమోదు చేసుకోకుండా, కూలీ పని చేసుకుంటున్నారని, ఇతర పనులు చేస్తున్నట్టు, నమోదు చేసుకోవడం వల్ల, పి.ఎఫ్ అకౌంట్ తేదీని

వారు సరిగా చూసుకోనందున లబ్ధి పొందలేకపోతున్నారు. మా జిల్లాలో ఉన్న దరఖాస్తులను కలెక్టర్ ద్వారా కమీషనర్ గారికి పంపాము. అర్హతలు ఉన్నప్పటికీ, దరఖాస్తులు ఆలస్యంగా పెట్టుకున్నందున, పింఛను శాంక్షన్ కాని వారున్నారు. కనుక దయచేసి as per our norms దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఈ ఏప్రిల్ మాసం నుంచి పింఛను ఇస్తే బాగుంటుందని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీమతి కొండా సురేఖః–** అధ్యక్షా, బీడీ కార్మికులకు అందిస్తున్న ఆసరా పింఛన్లు, ఒంటరి మహిళలకు పింఛను ఇవ్వాలని ప్రభుత్వం చేస్తున్న ఆలోచనపై ఈ రోజు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. సభ్యురాలు సునీత గారు మాట్లాడిన విషయాల్లో గతంలో సమగ్ర కుటుంబ సర్వే చేసినప్పుడు పింఛను తీసుకుంటూ, అందులో నమోదు చేసుకోనందున, చాలా మంది అర్హులైన వారికి పింఛను రావడం లేదు. బీడీ పనులను చేస్తున్న వారికి రాకుండా, పి.ఎఫ్ కట్ అవుతున్న వారికి పింఛను వస్తోంది. ఈ సమస్య చాలాచోట్ల ఉంది. కనుక ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు, మంత్రి గారు మరియు అధికారులు సరైన నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. అదే విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుందామనుకుంటే, పాస్‌వర్డ్ అప్‌లోడ్ కావడమనేది చాలా వరకు ఇబ్బందిగా ఉంది. పి.ఎఫ్ కట్ కానప్పటికీ, ఇళ్లలో ఉండి బీడీలు చుట్టుకునే వృత్తి చేస్తున్న వారు చాలామంది ఉన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారు వరంగల్‌కి వచ్చినప్పుడు ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాను. కనుక పి.ఎఫ్ కట్ కాకుండా, ఇళ్లలో బీడీలు చుడుతున్న వారిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా ఒంటరి మహిళలకు పింఛను పథకాన్ని గత శాసనసభ సమావేశాల్లో ప్రవేశ పెట్టడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేస్తున్నాను.

**10.10 ఉ.** ఒంటరి మహిళా ఫించను పథకాన్ని గత శాసనసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషకరం. దాని కోసం ఎప్పటి నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తారు. ఎప్పటి నుంచి వాళ్లకు పెన్షన్లు మంజూరు చేస్తారు. ఒంటరి స్త్రీలల్లో ఎవరెవరిని మీరు చేరుస్తున్నారు. నేను హిజ్రాల గురించి కూడా చెప్పాను. వాళ్లల్లో ఎం.ఎ, డబుల్ ఎం.ఎ చేసిన వాళ్లు ఉన్నారు. వాళ్లు కూడా ఒంటరిగా బ్రతుకుతున్నారు. సమాజంలో వాళ్లను దూరంగా పెడుతున్నారు. వాళ్లు మొత్తం 25వేల మంది ఉంటారు. అటువంటి వాళ్లను కూడా ఇందులో చేర్చాలని కోరుతున్నాను. ప్రభుత్వం వీరి విషయంలో ఏమైనా ఆలోచన చేస్తున్నదా అనే విషయాన్ని తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీమతి బోడిగ శోభః–** గౌరవ ముఖ్యమంత్రిగారు మేము అడగగానే ఒంటరి మహిళ పేరు పెట్టి పెన్షన్ ఇస్తున్నందుకు మా చొప్పదండి నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒంటరి మహిళ సంబంధించిన గైడ్‌లైన్లు ప్రభుత్వం నుంచి వచ్చాయా అని నేను సంబంధిత అధికారులను అడిగాము. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. మన ప్రభుత్వం పక్షాన గైడ్‌లైన్స్ ఎప్పటిలోపు పంపిస్తారు, ఎప్పటి నుంచి ప్రభుత్వం ఒంటరి మహిళా పెన్షన్‌ను ఇస్తుందో చెప్పవల్సిందిగా కోరుతున్నాను. నియోజకవర్గ స్థాయిలో, జిల్లా హెడ్‌క్వాటర్లలో క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. వికలాంగుల పెన్షన్లు విషయంలో చాలా సమస్యలు వస్తున్నాయి. మేము నాలుగు నెలల నుంచి క్యాంపులకు వెలుతున్నా మాకు ఇంకా సర్టిఫికేట్లు రావడం లేదని వికలాంగులు అంటున్నారు. వికలాంగులకు సంబంధించిన పెన్షన్‌ను ప్రభుత్వం త్వరగా ఇచ్చే ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. బీడీ కార్మికులు గ్రామాల్లో చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి విషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో అభయహస్తం పెన్షన్లు రాలేదని చాలా మహిళా సంఘాల వాళ్లు మమల్ని అడుగుతున్నారు. అభయహస్త పెన్షన్లు ప్రభుత్వంలో పెండింగ్ ఉంటే ఎప్పటిలోపు పరిష్కారం చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీమతి కోవాలక్ష్మిః–** అధ్యక్షా, ఈ రోజు ఆసరా పెన్షన్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒంటరి స్త్రీలకు ముఖ్యమంత్రిగారు పెన్షన్ ఇస్తామనే నిర్ణయం తీసుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొమురం భీం జిల్లాలో అనేక మంది వృద్ధులకు పెన్షన్లు రావడం లేదు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడి వాళ్లకు క్రమం తప్పకుండా పెన్షన్ ఇప్పించే ప్రయత్నం చేయండి. చాలా మంది పేదవాళ్లు పెన్షన్ పొందలేకపోతున్నారు. వికలాంగులకు, చేనేత కార్మికులకు పెన్షన్లు, బి.డి.కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒంటరి మహిళలకు పెన్షన్లను ప్రభుత్వం ఎప్పటి నుంచో ఇస్తుందో మంత్రిగారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి క్రిష్టారావుః–** అధ్యక్షా, ఇది గొప్ప సామాజిక కార్యక్రమం. గౌరవ ముఖ్యమంత్రిగారి యొక్క మానవీయ కోణానికి ఇదొక మచ్చుతునక. అధికారంలోకి రాకముందే ఉద్యమ సందర్భంలో

గ్రామం గ్రామాన తిరుగుతూ పేదల యొక్క కష్టాలను ముఖ్యమంత్రిగారు తెలుసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఆత్మగౌరవం కూడా ప్రధానమని, తెలంగాణ రాష్ట్రంలో అందరు ఆత్మగౌరవంతో బ్రతకాలని ఏ పేద మహిళ కానీ, ఏ పేద వృద్ధులు కానీ, ఎవరి దగ్గర చెయ్యి చాచి దేహీ అని అడగకూడదనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈనాడు ఇంత పెద్ద ఎత్తున సమారు రూ.35లక్షల పైచిలుకు పెన్షన్ల కోసం ఏర్పాటు చేశారు. గౌరవ సభ్యులు సునీతగారు, సురేఖగారు, బోడిగ శోభగారు, కోవాలక్ష్మీగారు బి.డి. కార్మికుల గురించి ప్రస్తావించడం జరిగింది. బి.డి. కార్మికులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మూడు లక్షల డెబ్బై ఏడువేల నూట రెండు మందికి బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగింది. ఇంకా 29వేల ఖాళీలు ఉన్నాయి. ఇప్పటిదాక 751 అప్లికేషన్లు రావడం జరిగింది. వాటికి ఈ నెలలో నిధులు మంజూరు చేసే ఏర్పాటు చేస్తాము. బీడీ కార్మికులు అయి ఉండి, ఇ.పి.ఎఫ్‌లో నమోదు చేసుకోనట్లయితే, వాళ్లకు మరొక అవకాశం ఉన్నది. వాటిని అప్లై చేసుకోవడానికి కలెక్టర్లకు స్టాండడ్ ఫార్మాలిటీని ఇవ్వడం జరిగింది. సంబంధిత మండలాల్లో అప్లై చేసుకోవచ్చును.

ఒంటరి మహిళలకు సంబంధించి ప్రస్తావించడం జరిగింది. గౌరవ సభ్యులు యాదాద్రికి సంబంధించిన బీడి కార్మికుల గురించి ప్రస్తావించడం జరిగింది. యాదాద్రి నుంచి 98 ప్రపోజల్స్ రావడం జరిగింది. వాటికి ఈ నెలలో నిధులు మంజూరు చేసే ఏర్పాటు చేస్తాము. అలాగే ఒంటరి మహిళలకు పెన్షన్లు ఎప్పుడిస్తారని గౌరవ సభ్యులు అడిగారు. ఎక్కడికి వెళ్లినా ఇంకా మాకు సమాచారం లేదని సభ్యురాలు ప్రస్తావించడం జరిగింది. ఏప్రిల్ నెల నుంచి ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. అయితే ఏప్రిల్ మాసపు పెన్షన్లు మే1న ఇస్తాము కాబట్టి దానికి సంబంధించిన గైడ్‌లైన్స్ దానికి సంబంధించినటువంటి ఎన్యూమరేషన్ జరుగుతున్నది. అవి పూర్తికాగానే, ఏప్రిల్ నుంచి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాము. అది ప్రాసెస్‌లో ఉంది. గౌరవ సభ్యురాలు హిజ్రాల గురించి ప్రస్తావించడం జరిగింది. దానిపైన ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. వికలాంగుల గురించి వాళ్ల పెన్షన్ల గురించి చాలా మంది తిరుగుతున్నారని ప్రస్తావించడం జరిగింది. జిల్లాలు కొత్తగా పునర్విభజన అయిన తర్వాత వికలాంగులకు సంబంధించి 31జిల్లా కేంద్రాల్లో మెడికల్ బోర్డ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ఆర్థోపెడిక్, మెంటల్లీ రిటైర్ అయిన వాళ్లకు, దృష్టిలోపం ఉన్నటువంటి వాళ్లకు, చెవుడు ఉన్నటువంటి వాళ్లకు నాలుగు రకాలుగా బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటిదాక ఫిజికల్లీ హ్యాండిక్యాప్డ్ వారి నుంచి వచ్చిన అప్లికేషన్లలో తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల మందిని అసెస్ చేయడం జరిగింది. ఇందులో ఆరు లక్షల ముప్పై ఒక్క వేల మందికి డిజెబిలిటి ఉన్నది. ఇందులో ఎలిజిబుల్ ఉన్నటువంటి వాళ్లు నాలుగు లక్షల యాభై వేల మంది ఉన్నారు. ఇందులో ఇన్‌ఎలిజిబుల్‌గా ఉన్న వాళ్లు కూడా ఉన్నారు. అర్హత ఉన్న వాళ్లకందరికి తప్పకుండా నిధులు మంజూరు చేసే ఏర్పాటు చేస్తాము. ఎక్కడైనా లాప్సెస్ ఉంటే ప్రత్యేకంగా వాటికి సంబంధింత మండలాధికారులకు, గ్రామాధికారులకు చెప్పి, కలెక్టర్ దృష్టికి తీసుకోస్తే ఎవ్వరికి అన్యాయం జరగకుండా న్యాయం చేసే ఏర్పాటు చేయడం జరుగుతుంది.

అభయ హస్తం గురించి ప్రస్తావించడం జరిగింది. సెప్టెంబర్ 2016వరకు పెన్షన్ డబ్బులు పంపిణి చేయడం జరిగింది. సెకండ్ క్వార్టర్ బడ్జెట్‌లో 37కోట్లు సంబంధించి బిఆర్‌ఓను కూడా ఇవ్వడం జరిగింది. వాటిని త్వరలోనే వాళ్లకు ఇచ్చే ఏర్పాటు చేస్తాము. డిస్ట్రిబ్యూషన్ ప్రాసెస్‌లో పెన్షన్లకు సంబంధించి ప్రధానంగా కొన్ని గ్రామాల్లో కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. డిపార్ట్‌మెంట్ పరంగా సంబంధిత అధికారులతో సమీక్ష చేసుకొని స్టేట్ పోస్టల్ సర్వీస్ వాళ్లను పిలపించి సమీక్ష చేయడం జరిగింది. 6127 గ్రామాల్లో పోస్టల్ ద్వారా పంపిణి చేస్తున్నాము. బ్యాంకుల ద్వారా 2501 గ్రామాల్లో పంపిణి చేస్తున్నాము. మొత్తం రూ.8678. కొన్ని గ్రామాల వాళ్లు మండల హెడ్ క్వాటర్స్ దగ్గర ఉన్న బ్యాంకుల వద్దకు పోయి డబ్బులు తీసుకోవల్సివస్తుంది. అక్కడ కొంత ఇబ్బంది జరుగుతోంది. ఆ ఇబ్బంది తొలగించడం కోసం మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి 70మున్సిపల్ ప్రాంతాలు తప్ప అన్ని గ్రామాల్లో పోస్టల్ సర్వీస్ ద్వారానే పేమెంట్ చేసే ఏర్పాటు చేస్తున్నాము. బయోమెట్రిక్ ద్వారా చేసే ఏర్పాటు చేస్తున్నాము. పోస్టల్ ద్వారా పంపిణి అయిన తర్వాత, 10రోజుల్లో గ్రామాలకు చేరే ఏర్పాటు చేస్తాము. బయోమెట్రిక్‌లో 99.54 పంపించే ఏర్పాటు చేస్తున్నాము. ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ పెన్షన్లు పంపిణి చేసే ఏర్పాటు చేస్తున్నాము. ఈ పెన్షన్లకు సంబంధించి ప్రతి నెలా ప్రభుత్వం మానవీయ కోణంతో సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు పోతుంది కాబట్టి ప్రతి నెలా అర్హత ఉన్నటువంటి వాళ్లు ఎంత మంది ధరఖాస్తులు పెట్టుకుంటే వాళ్లందరికి కూడా పెన్షన్లు ప్రతి మాసం కొత్తగా మంజూరు చేస్తున్నాము. జనవరి 2016 నుంచి మొదలు పెట్టుకుంటే ముప్పై వేల ఎనిమిది వందల ఇరవై నాలుగు, ఫిబ్రవరిలో

15వేలు, మార్చిలో 17వేలు, ఏప్రిల్‌లో 19వేలు అంటే ఈ విధంగా కంటిన్యూస్‌గా డిసెంబర్ 2016లో కూడా కొత్తగా పది వేల ఆరు వందల పెన్షన్లు ఇవ్వడం జరిగింది.

**10.20 ఉ.** జనవరి 2017 నుంచి 13,438 మందికి కొత్తగా పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఫిబ్రవరిలో కూడా 10,000 మందికి ఇవ్వడం జరిగింది. పేద వారికి న్యాయం చేసే విషయంలో వికలాంగులు, వృద్ధులు ప్రతి ఒక్కరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా సహాయం చేస్తున్నాము. దీనికి సంబంధించి ఒక్క ఆర్థిక సంవత్సరంలో 5వేల కోట్ల రూపాయలు కేటాయించడమంటే మామూలు విషయం కాదు. గతంలో, కొత్తగా ఎవరికైనా పెన్షన్ ఇవ్వాల్సి వస్తే, పెన్షనుదారు ఎవరైనా చనిపోతేనే ఆ గ్యాప్‌ను ఫిల్ చేసే వారు. పెన్షన్ కూడా 75 రూపాయలు, 200 రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో సెంబర్‌తో, బడ్జెట్‌తో సంబంధం లేకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అందరికీ వంద శాతం న్యాయం జరిగేలా చూస్తాము. ఎక్కడ కూడా ల్యాప్స్ జరగనివ్వము.

## కె.జి. టు పీ.జి. వరకు ఉచిత విద్య

ప్రశ్న నెం. 54 (2248) సర్వశ్రీ ర్యాగ కృష్ణయ్య (ఎల్.బి.నగర్), అనుముల రేవంత్ రెడ్డి (కొడంగల్), సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి)– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కె.జి. టు పీ.జి. ఉచిత విద్యా ప్రణాళిక అమలు దశ ప్రస్తుత స్థితి ఏమిటి ;

ఆ) 2014 తరువాత, సంబంధిత విశ్వవిద్యాలయాల పరిధిలో ప్రారంభమయిన కళాశాలల సంఖ్య ఎంత ;

ఇ) నిధుల కొరత కారణంగా మూసివేయబడిన ప్రభుత్వ కళాశాలల సంఖ్య ఎంత ; అడ్మిషన్ల కొరత వల్ల ప్రైవేటు రంగంలో మూసివేయబడిన వృత్తి పరమైన విద్యా కళాశాలల సంఖ్య ఎంత;

ఈ) విద్యా రంగం మెరుగుదల కోసం వైద్య, ఇంజనీరింగ్ పరీక్షల స్థానంలో నిర్వహించే ఎన్.ఇ.ఇ.టి.లో రాష్ట్ర ఫలితాలను మెరుగు పర్చడానికి తీసుకున్న చర్యలు ఏమిటి ?

**ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ ) (శ్రీ కడియం శ్రీహరి):**

అ) కె.జి. టు పి.జి. కార్యక్రమంలో భాగంగా 2015-16, 2016-17 విద్యా సంవత్సర కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన / ప్రారంభించిన నూతన నైవాసిక పాఠశాలలు / జూనియర్ కళాశాలలు / డిగ్రీ కళాశాలల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| 1. ఎస్.సి.ల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 104 |
| 2. ఎస్.సి. మహిళల కోసం ప్రత్యేకించి నూతన నైవాసిక డిగ్రీ కళాశాలలు | 30 |
| 3. ఎస్.టి. ల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 51 |
| 4. బి.సి. ల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 4 |
| 5. బి.సి. ల కోసం నూతన నైవాసిక జూనియర్ కళాశాలలు | 1 |
| 6. బి.సి. ల కోసం నైవాసిక జూనియర్ కళాశాలలు (అప్‌గ్రేడెడ్) | 18 |
| 7. బి.సి. మహిళల కోసం నూతన నైవాసిక డిగ్రీ కళాశాలలు | 1 |
| 8. మైనారిటీల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 71 |
| **2017-18 విద్యా సంవత్సరం కోసం** | |
| 9. బి.సి.ల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 119 |
| 10. మైనారిటీల కోసం నూతన నైవాసిక పాఠశాలలు | 130 |
| వెరశి మొత్తం | 529 |

ఆ) 2014 తరువాత రాష్ట్రంలో ఆరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, తొమ్మిది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ప్రారంభమయ్యాయి. ఈ జాబితాను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది. 2014-15 విద్యా సంవత్సరం నుండి ఎటువంటి ప్రైవేటు అన్ ఎయిడెడ్ / ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలలు ప్రారంభం కాలేదు.

ఇ) నిధుల కొరత కారణంగా ఎటువంటి ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు మూసి వేయబడలేదు. 2014-15 నుండి ఎటువంటి ప్రైవేటు వృత్తి విద్యా జూనియర్ కళాశాలలు మూసివేత కోసం తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా బోర్డును సంప్రదించ లేదు.

ఈ) సబ్జెక్టు వారీగా ప్రభుత్వ / నైవాసిక జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి, సంబంధిత రిఫరెన్స్ పుస్తకాలు / మోడల్ ప్రశ్నా పేపర్లు మున్నగు వాటితో ఎన్.ఇ.ఇ.టి./ఎం.సెట్/ ఇతర పోటీ పరీక్షలలో వారి ఫలితాలను మెరుగుపర్చడానికి ప్రత్యేక కోచింగ్ తరగతులను నిర్వహించడమయింది.

శాసనసభ ప్రశ్న నెం. 2248 (బి) ఖండానికి అనుబంధం

2014 తరువాత ప్రారంభమైన 6 ప్రభుత్వ జూనియర్ కళాశాలల వివరాలు

| వరుస సంఖ్య | కళాశాల పేరు | ప్రారంభమయిన విద్యా సంవత్సరం |
|---|---|---|
| 1. | అదిలాబాద్ జిల్లా, తనూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల | 2014–15 |
| 2. | మహబూబ్‌నగర్ జిల్లా, కోడేర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల | 2014–15 |
| 3. | హైదరాబాద్, బోరబండలో ప్రభుత్వ జూనియర్ కళాశాల | 2014–15 |
| 4. | మెదక్ జిల్లా, గజ్వేల్‌లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల | 2015–16 |
| 5. | మెదక్ జిల్లా, మానూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల | 2016–17 |
| 6. | సికింద్రాబాద్, సీతాఫల్‌మండీలో ప్రభుత్వ జూనియర్ కాళాశాల | 2016–17 |

2014 తరువాత మంజూరై/ప్రారంభమైన 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల వివరాలు

| వరుస సంఖ్య | కళాశాల పేరు | విశ్వ విద్యాలయం | ప్రారంభ మయిన విద్యా సంవత్సరం |
|---|---|---|---|
| 1. | వరంగల్ (గ్రామీణ) జిల్లా, వర్ధన్నపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | కాకతీయ విశ్వవిద్యాలయం | 2014–15 |
| 2. | సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్‌లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2014–15 |
| 3. | రంగారెడ్డి జిల్లా, శేర్‌లింగంపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2014–15 |
| 4. | హైదరాబాద్ జిల్లా, గోల్కొండలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2014–15 |
| 5. | వరంగల్ (పట్టణ) జిల్లా, మాడికొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | కాకతీయ విశ్వవిద్యాలయం | 2016–17 |
| 6. | మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్లలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల | పాలమూరు విశ్వవిద్యాలయం | 2016–17 |
| 7. | హైదరాబాద్ జిల్లా, సీతాఫర్‌మండిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2016–17 |
| 8. | హైదరాబాద్ జిల్లా, చెంచల్‌గూడాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2017–18 లో ప్రారంభ మవుతుంది |
| 9. | హైదరాబాద్ జిల్లా, ఫలక్‌నుమాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల | ఉస్మానియా విశ్వవిద్యాలయం | 2017–18 లో ప్రారంభ మవుతుంది |

**శ్రీ పుట్టా మధుకర్ (మంథని)ః–** రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న బి.సి. వర్గాల వారికి 119 గురుకుల పాఠశాలలను ప్రారంభించి బి.సి. బిడ్డలను గౌరవిస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2017–18 సంవత్సరంలో గురుకులాలను ప్రారంభిస్తామని ప్రకటించడం జరిగింది. వీరికి అకామడేషన్ ఏ విధంగా చేస్తున్నారో తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ఈ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు అడ్మిషన్లు ఇస్తున్నారని ప్రకటించారు. కె.జి. నుంచి 4వ తరగతి వరకు ఏ విధమైన అకామడేషన్ ఇచ్చి, వారిని ఏ విధంగా చదివిస్తారో వివరంగా తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

**డా జి. చిన్నా రెడ్డి (వనపర్తి)ః–** కె.జి. టు పి.జి. విద్య గౌరవ మంత్రి వర్యులకు తెలియని విషయం కాదు. ఉచితంగా కె.జి. టు పి.జి. విద్య అనేది టి.ఆర్.ఎస్. పార్టీ వారి ప్రధాన ఎన్నికల మేనిఫెస్టో. ఉచిత విద్య అనగానే తెలంగాణ ప్రజలు చాలా సంతోషించారు. మా పిల్లవాడు కూడా ధనవంతుల పిల్లల్లాగా గొప్పగా చదువుకొని గొప్పవాడు అవుతాడనే ఆశ చాలామందిలో కలిగింది. ఎన్నికలు అయిపోయి టి.ఆర్.ఎస్. పార్టీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత ప్రతి గ్రామంలో ఉండే గవర్నమెంట్‌స్కూల్‌కాన్వెంట్‌స్కూల్ మాదిరిగా, ఇంగ్లీష్‌మీడియం స్కూల్ మాదిరిగా కె.జి. నుంచి విద్య మొదలు పెడతారనే భావన మాలో కలిగింది. మూడు విద్యా సంవత్సరాలు ముగుస్తున్నప్పటికీ ఇంత వరకు ఎక్కడా కె.జి. గురించి ప్రస్తావన రాలేదు. మీరు చెప్పిన మాటను నిలబెట్టుకోలేదని మాత్రమే చెబుతున్నాను, తప్పు తప్పు పట్టడం లేదు. పట్టణాల్లో ఉండే పిల్లలను వారి తల్లిదండ్రులు కాన్వెంట్ మరియు ఇంగ్లీష్‌మీడియం స్కూళ్లలో నర్సరీ నుంచి మొదలు పెట్టి ఎల్.కె.జి., యు.కె.జి. ఫస్ట్ క్లాస్ నుంచి చేర్పిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లతో పోటీ పడుతూ గవర్నమెంట్ స్కూళ్లలో కూడా కె.జి. ని ప్రారంభించమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గవర్నమెంట్ స్కూళ్లలో కె.జి.ని ప్రారంభించే అవకాశం లేకపోతే, అంగన్‌వాడీ స్కూళ్లలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నందున వాటిని కె.జి., నర్సరీ, ఎల్.కె.జి. యు.కె.జి.గా కన్వర్ట్ చేస్తే బాగుంటుంది. వాటి నుంచి ఫస్ట్ క్లాస్‌ను ఈ స్కూల్‌కు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. మీ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడానికి ప్రతి నియోజక వర్గం హెడ్ క్వార్టర్లో ఒక పి.జి. సెంటర్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దాని ద్వారా మీరు చేసిన ప్రధానమైన వాగ్దానం కె.జి. టు పి.జి. నెరవేరడానికి అవకాశం ఉంటుంది. ఈ రెండు సంవత్సరాల్లో అయినా కనీసం అలాంటి ప్రయత్నం జరగాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ దుర్గం చిన్నయ్య (బెల్లంపల్లి)ః–** తెలంగాణ రాష్ట్రంలో 85 శాతం ఉన్న దళితులు, గిరిజనులు, బి.సి. బడుగు బలహీన వర్గాలు, మైనారిటీల కుటుంబాలు బాగుపడాలంటే నాణ్యమైన విద్యను, నాణ్యమైన ఆహారాన్ని అందించినప్పుడు మాత్రమే తెలంగాణ రాష్ట్ర బిడ్డలు బాగుంటారు. వారి జీవితాలు బాగుంటాయని మన ముఖ్యమంత్రి గారు ఒక మంచి సంకల్పంతో చేస్తున్న ఈ ప్రయత్నంలో దళితుల కోసం 230 రెసిడెన్షియల్ స్కూళ్లను, మైనారిటీలకు 200, బి.సి.లకు 119 రెసిడెన్షియల్ స్కూళ్లను నియోజక వర్గాల్లో, హెడ్ క్వార్టర్లలో ప్రారంభిస్తున్నారు. మా ఆదిలాబాద్ జిల్లాలో కొత్తగా వచ్చిన అశ్వాబాద్, మంచిర్యాల, కాగజ్ నగర్, దేగామ్, బెజ్జూర్, కౌటాల, వేమనపల్లి, నెన్నెల భీమిలి లాంటి మారుమూల ప్రాంతంలో ఉన్న బిడ్డలు ముఖ్యంగా ఆడ

పిల్లలు పదవ తరగతి వరకు చదివిన తరువాత ఇంటర్మీడియట్ చదువుకోవాలంటే జూనియర్ కాలేజీలు లేవు.

నా నియోజక వర్గం బెల్లంపల్లిలో ఏడు మండలాలకు కలిపి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్లో ఒక్కటే జూనియర్ కాలేజ్ ఉంది. ఐదు మండలాలకు జూనియర్ కాలేజీలు లేవు. దానివల్ల పదవ తరగతి చదువుకున్న ఆడ పిల్లలు పట్టణాలకు వెళ్లలేక మధ్యలోనే డ్రాపౌటై పెళ్లిళ్లు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. అక్కడున్న బి.సి. వర్గంలోని యాదవులకు బాల్య వివాహాలు చేసే అలవాటు ఉంది. వారిని ఎంత మోటివేట్ చేసినప్పటికీ బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వారం రోజుల క్రితం నా నియోజక వర్గంలో జరుగుతున్న బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకోవడం జరిగింది. అక్కడ ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోకుండా ఈ రెసిడెన్షియల్ స్కూళ్లతో పాటు మండలాల్లో జూనియర్ కాలేజీలను కూడా నెలకొల్పినట్లైతే బాగుంటుందని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** తెలంగాణ రాష్ట్ర సమితి తన ఎన్నికల మేనిఫెస్టోకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్. గారి నాయకత్వంలో పేద వర్గాలకు నాణ్యమైన విద్యను ఇంగ్లీష్ మీడియంలో అందించాలనే ఆలోచనలో భాగంగా 2016–17, 2017–18 విద్యా సంవత్సరంలో దాదాపు 529 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నామని చెప్పడానికి నాకు చాలా గర్వంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి జూన్ 2, 2014 వరకు ఈ రాష్ట్రంలో 298 గురుకుల పాఠశాలలు ఉండగా, ఈ రెండు సంవత్సరాల్లోనే 529 గురుకుల పాఠశాలలను ప్రారంభిస్తున్నామంటే పేద వర్గాల విద్య పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత ఆసక్తి ఉందో దయచేసి అర్థం చేసుకోవాలి. పుట్టా మధు గారు అడిగినట్లుగా 2017–18 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఒక బి.సి. గురుకుల పాఠశాలను ప్రారంభించబోతున్నామని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడమే కాకుండా ఆ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. బి.సి. సంక్షేమ శాఖ వారు ఇప్పటికే 119 కేంద్రాల్లో తాత్కాలిక అకామిడేషన్‌ను గుర్తించారు.

**10.30 ఉ.** బిసి సంక్షేమ శాఖవారు ఇప్పటికే 118 కేంద్రాలలో టెంపరరీ అకామడేషన్స్‌ను ఐడెంటిఫై చేశారు. అదే విధంగా టెంపరరీ రిక్రూట్‌మెంట్ ఫర్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులకు కలెక్టర్స్‌ను ఆథరైజ్ చేసి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. 119 గురుకుల పాఠశాలలు ప్రారంభించి జూన్, 2017లో ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. కేజీ టు పీజీకి అనుగుణంగా మా ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇంతకుముందు చెప్పిన విధంగా ఐదవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు దేశంలోని ఏ రాష్ట్రమూ చేయని సాహసం చేసి 529 గురుకుల పాఠశాలలను ప్రారంభించాము. మన అంగన్‌వాడీలను ప్రైమరీ స్కూల్స్‌తో అనుసంధానం చేస్తే బాగుంటుందని అన్నారు. వాటిలో ఇంగ్లీష్ మీడియమ్ పెడితే బాగుంటుందని మీరు ఒక సూచన చేశారు. ఈ రోజు నేను, తుమ్మల నాగేశ్వరరావుగారు, వుమెన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మధ్యాహ్నం ఒక సమావేశాన్ని నిర్వహిస్తున్నాము.

వచ్చే విద్యా సంవత్సరం నుండి అంగన్‌వాడీ సెంటర్స్ గ్రామాలలో పని చేస్తున్న చోట ప్రైమరీ స్కూల్సులో స్థలం ఉన్నచోట ఆ అంగన్‌వాడీలను ప్రైమరీ స్కూల్సులో నడిపించాలని చూస్తున్నాము. గత సంవత్సరం ఐదు వేల పాఠశాలలో ఇంగ్లీష్ మీడియమ్ ఇంట్రడ్యూస్ చేశాము. ఈ సంవత్సరం మరొక ఐదు వేల స్కూల్స్‌లో ఇంట్రడ్యూస్ చేయబోతున్నాము. కేజీ నుండి నాలుగవ తరగతి వరకు అంగన్‌వాడీలను కలుపుకొని, ప్లే, ప్రీ ప్రైమరీ స్కూల్స్ నడిపించాలని, ఐదు నుండి పన్నెండవ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో విద్యను అందించాలనీ, డిగ్రీ కాని ప్రొఫెషనల్ కోర్సులను ఫీ రీఇంబర్స్‌మెంట్ ద్వారా ఫ్రీ ఎడ్యుకేషన్ అందించాలని చూస్తున్నాము. విద్యపట్ల ఆసక్తి కనపరచడమే కాకుండా కేజీబివిలనూ, మోడల్ స్కూల్స్‌నూ కలుపుకుంటే అన్ని రెసిడెన్షియల్ స్కూల్సునను అన్నింటిలో ఏడు లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలియ చేస్తున్నాను. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి మన ప్రభుత్వ కళాశాలలపైన, పాఠశాలలపైన నమ్మకం కల్పించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. దానికి మీ అందరి సహకారం కావాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

### నియోజక వర్గాలలో శాసనసభ్యులకు కార్యాలయాలు

ప్రశ్న నెం. 55 (2446) సర్వశ్రీ శ్రీ చల్లా ధర్మారెడ్డి (పరకాల), గాదరి కిషోర్ కుమార్ (తుంగతుర్తి), రాథోడ్ బాపూరావు (బోథన్) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

అ. శాసనసభ్యులకు వారి నియోజవర్గ ప్రధాన కార్య స్థానాలలో క్యాంపు కార్యాలయాలు కమ్ నివాసాలను ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఆ వివరాలేమిటి?

ఇ. ఎన్ని నియోజక వర్గాలలో సదరు భవనాల నిర్మాణాన్ని ప్రారంభించడమైంది. పనుల ప్రస్తుత దశ ఏమిటి?

ఈ. సదరు భవనాల నిర్మాణానికి ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత?

**రోడ్లు భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):**

అ. అవునండీ.

ఆ. మొత్తం నియోజక వర్గాల సంఖ్య 119 . పనులు చేపట్టబోయే నియోజక వర్గాల సంఖ్య 104. టెండర్స్ పిలిచినవి 98 నియోజక వర్గాలు, ఒప్పందాలను 88కి కుదుర్చుకున్నాము. 62లో పనులు పురోగతిలో ఉన్నాము.

ఇ. 62 నియోజక వర్గాలలో పనులు ప్రారంభించగా పనులు వివిధ స్థాయిలలో ఉన్నాయి. పరకాల నియోజక వర్గంలో పనిని పూర్తి చేయడం జరిగింది.

ఈ. పై నిర్మాణాలకు రు.119 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది.

**శ్రీ గాదరి కిషోర్‌కుమార్:–** అధ్యక్షా, శాసనసభ్యులు సాధ్యమైనంత వరకు నియోజక వర్గ ప్రజలకు దగ్గరగా ఉండాలని ముఖ్యమంత్రిగారు తలపెట్టిన కార్యక్రమం ఇది. హైదరాబాద్ మినహా అన్ని ఏరియాలలో ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆరింటికి టెండర్స్ పిలవలేదు. వాటిలో నా తుంగతుర్తి నియోజక వర్గం కూడా ఉంది. ఇవి ఎందుకు ఆగిపోయాయో కూడా మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. రూ. కోటి రూపాయలు ఇస్తున్నారు. అది మొత్తం నిర్మాణానికే ఖర్చు చేస్తారా? అందులో ఫర్నిచర్ కూడా ఇంక్లూడ్ అయిందా? టెండర్స్ చాలా లెస్‌లో పోవడం వల్ల నిర్మాణం సరిగా జరగక ప్రమాదం వచ్చే పరిస్థితి ఉంటుందా? దానితో పాటు ఎమ్‌ఎల్‌ఏలకు ఇబ్బంది కలుగకుండా ఉండాలంటే ఆ క్యాంప్ కార్యాలయానికి హోమ్ మినిస్టర్‌గారితో సెక్యూరిటి మెజర్స్ పాటిస్తే బాగుంటుంది. స్పెసిఫికేషన్స్‌లో వాస్తుకు సంబంధించిన దోషాలున్నాయని ఫేస్‌బుక్‌లో చక్కర్లు కొడుతోంది. దాని మీద ఇప్పటికే సమీక్ష నిర్వహించారా? ఈ అమౌంట్ సరిపోతుందా, లేదా అనే విషయం సమీక్షించుకొని, విఐపిల లాంజ్, వెయిటింగ్ రూమ్ కాని అధికారులతో సమీక్షచేయడానికి సెమినార్ హాల్ టైప్‌లో కాని ఎమ్‌ఎల్‌ఏలకు క్రింద ఒక ఆఫీస్ రూమ్, పైన అంతస్థులో ఒక మాస్టర్ బెడ్ రూమ్, ఒక చిల్డ్రన్ బెడ్ రూమ్‌తోపాటుగా , ఎమ్‌ఎల్ఏ తల్లిదండ్రులు వస్తే ఇంకొక బెడ్‌రూమ్ ఇస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మూడు బెడ్‌రూమ్‌లు ఉంటేనే ఉండడానికి సౌకర్యంగా ఉంటుంది. కాబట్టి ఈ బడ్జెట్‌లో రూ.1 కోటి నుండి రూ.2 కోట్లు చేసే ప్రతిపాదన గురించి ఆలోచిస్తారా? ఉన్న ప్లాన్‌ను వాస్తుకు అనుగుణంగా మార్చే ప్రతిపాదన ఉందా?

**శ్రీ గంగుల కమలాకర్(కరీంనగర్):–** గౌరవ మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. కరీంనగర్‌లాంటి పెద్ద పెద్ద కార్పొరేషన్‌లలో రెవిన్యూ ల్యాండ్స్ ఉండవు. మున్సిపల్ ల్యాండ్స్‌లో ఎమ్ఎల్ఏ భవనాలు కట్టడానికి వీలు కాదు. ప్రభుత్వం వెటర్నరీ, ఫిషరీస్‌కు సంబంధించిన ఆయా ల్యాండ్స్‌లో ఎమ్ఎల్ఏ క్యాంపు కార్యాలయం కట్టడానికి ఆ కలెక్టర్‌కు అధికారాలున్నాయా? కరీంనగర్‌లో ఓపెనింగ్ చేశాము, కాని వెటర్నరీ ల్యాండ్ మీద కలెక్టర్‌గారి అధికారం లేదు, ప్రభుత్వానికి వ్రాయాలన్నారు. ఎలాగైనా ఎమ్ఎల్ఏ క్యాంప్ కార్యాలయం కోసం కంప్లీట్‌గా ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చే విధంగా కలెక్టర్‌కు అధికారం ఇస్తున్నారా?

جناب کوثر محی الدین (Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ بتانا چاہ رہا ہوں کہ آج ریاست تلنگانہ میں ہمارے سی ایم صاحب کی جانب سے تمام حلقوں کے اندر MLA Camp Office کے تعمیر کی تجویز ہے، اور کئی جگہوں پر Camp Office کا افتتاح ہو چکا ہے۔ مگر شہر حیدرآباد کے اندر حیدرآباد کے تمام MLAs کی جانب سے اپنے اپنے حلقہ جات میں زمین کو identify کیا گیا، مگر آج تک بھی نہ حیدرآباد کے MLAs کے لئے کوئی inauguration رکھا گیا، نہ انہیں کوئی اطلاع دی گئی۔ میں آپ کے ذریعہ یہ پوچھنا چاہ رہا ہوں کہ یہ camp office کی تجویز کیا ریاست تلنگانہ میں حیدرآباد کو چھوڑ کر صرف اضلاع کے لئے ہے یا حیدرآباد کے لئے بھی ہے۔ یہ میں آپ کے ذریعہ پوچھنا چاہ رہا ہوں۔

**శ్రీ ఆర్. బాపూరావు:–** అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం నియోజక వర్గాలలో శాసనసభ్యులకు కార్యాలయంతోపాటు నివాసగృహం నిర్మాణం చేయుటకు తీసుకున్న నిర్ణయంతో ప్రజలతో పాటు మేము కూడా చాలా సంతోషంగా ఉన్నాము. ప్రజల సౌకర్యార్థం కోసం శాసనసభ్యులు నియోజక వర్గాలలో ఉండాలని, నియోజక అభివృద్ధి కొనసాగించడానికి ఇది చాలా మంచి నిర్ణయం . ముఖ్యమంత్రిగారికి నా తరపున, నా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను. శాసనసభ్యులకు వారియొక్క నియోజక వర్గ కార్య స్థానాలలో క్యాంప్ కార్యాలయం మరియు నివాసానికి ప్రభుత్వం నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా? ఆ వివరాలేమిటి? ఎన్ని నియోజక వర్గాలలో మొదలు పెట్టారు? అవి ఏ దశలో ఉన్నాయి?

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, సభ్యులందరికీ విజ్ఞప్తి ఏమిటంటే, నియోజకవర్గ కేంద్రాలలో శాసనసభ్యులకు వసతి

సౌకర్యం, వారి కార్యాలయం ఉంటే ప్రజలకు అందుబాటులో ఉంటారని ఉద్దేశ్యముతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు వాస్తుకు సంబంధించి అన్నీ పరిశీలించిన తరువాతనే ఈ డిజైన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ధర్మారెడ్డిగారి నియోజక వర్గంలో కార్యాలయం పూర్తి అయింది. ఆ డిజైన్ అందరికీ పంపిస్తాము. అందులో వాస్తు దోషాలు లేవు. ముఖ్యమంత్రిగారు అవన్నీ పరిశీలించాకే ఆ డిజైన్‌ను అప్రూవ్ చేశారు. ఎవరికీ ఏ ఇబ్బందీ లేదు, అందరూ సుభిక్షంగా సంతోషంగా ఉంటారని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

కౌసర్ మెయినుద్దీన్‌గారు చెప్పినట్లుగా హైదరాబాద్ పట్టణంలో ఎమ్ఎల్ఏ క్వార్టర్స్‌లోనే రూ.1 కోటితో న్యూ బ్లాక్స్ అన్నీ తయారయ్యాయి. కొద్ది రోజులలోనే వాటిని ప్రారంభోత్సవం చేస్తారు. కాబట్టి హైదరాబాద్‌లోని పదిహేను మందికి వాటిని అలాట్ చేయాలని ఉద్దేశ్యముతో హైదరాబాద్‌లో చేపట్టలేదని సభ్యులకు తెలియ చేస్తున్నాను. కరీంనగర్ ఎమ్ఎల్ఏగారు అడిగినట్లుగా ఏదైనా ప్రభుత్వ భూమి ఇతర శాఖలో ఉంటే ఆ శాఖల అనుమతి తీసుకోవలసి ఉంది. జిల్లా కలెక్టర్స్‌కు చెప్పి ప్రభుత్వం తరపున వెంటనే ఆ స్థలాలు అలాట్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

10.40 ఉ.

## టీ.ఎస్.ఆర్.టీ.సిలో ఇంధన పొదుపు

ప్రశ్న నెం. 56(2395) సర్వశ్రీ దాస్యం వినయ్ భాస్కర్ (వరంగల్–వెస్ట్), ఆశన్న గారి జీవన్‌రెడ్డి (ఆర్మూర్)– గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఇంధనాన్ని ఆదా చేయడానికి చర్యలు చేపట్టిందా;

ఆ. అట్టి చర్యల ఫలితంగా వార్షికంగా ఆదా చేస్తున్న ఇంధన పరిమాణం ఎంత;

ఇ. ఇంధనాన్ని ఆదా చేసిన ఉద్యోగులకు ఏవేని ప్రోత్సాహకాలను ఇవ్వడమవుతున్నదా;

ఈఅయితే, ఆ వివరాలేమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. మహేందర్ రెడ్డి):** అ. అవునండీ.

ఆ. టీ.ఎస్.ఆర్.టీ.సిలో వివిధ చర్యలను అమలుచేయడం ద్వారా ఆదా చేసిన ఇంధన పరిమాణం ఈ క్రింది విధంగా ఉంది.

| సంవత్సరం | సుమారుగా ఆదా చేసిన ఇంధనం (లీటర్లలో) |
|---|---|
| 2014–15 | 16,66,707 |
| 2015–16 | 13,13,148 |

సి. అవునండీ.

డి. ఇంధన నిర్వహణ ప్రమాణాల కోసం ఈ పథకం ముఖ్యంగా లక్ష్యాలను సాధించిన డ్రైవర్లకు, నిర్వహణ సిబ్బందికి వర్తిస్తుంది.

వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. కె.ఎం.పి.ఎల్ లక్ష్యాన్ని దాటే డ్రైవర్లకు స్లాబ్‌ల ప్రాతిపదికన ప్రోత్సాహకాలను చెల్లించడమవుతుంది. ఆదా చేసిన ప్రతి 1(ఒక) లీటరు ఇంధనానికి గరిష్టంగా రూ. 6 .50 లను ఇవ్వడమవుతుంది. ఇంధన నిర్వహణ ప్రమాణంపై డ్రైవర్లకు ప్రోత్సాహక మొత్తాన్ని చెల్లించడానికి ఎటువంటి గరిష్ఠ పరిమితి లేదు.

2. ఇంధన నిర్వహణ ప్రమాణంపై నెలకు రూ. 400/- ల గరిష్ఠ ప్రోత్సాహక మొత్తాన్ని చెల్లించడానికి నిర్వహణ సిబ్బంది అర్హత కలిగి ఉంటుంది.

3. డ్రైవర్లు గ్యారేజీ సిబ్బందికి ఉత్పాదకత ప్రోత్సాహకాల చెల్లింపు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. :

| సంవత్సరం | డ్రైవర్లు (రూ. లక్షలలో) | గ్యారేజి సిబ్బంది (రూ. లక్షలలో) |
|---|---|---|
| 2014-15 | 429.32 | 253.65 |
| 2015-16 | 470.35 | 310.85 |

భారతదేశంలోనే మన రాష్ట్రానికి ఇంధన పొదుపు విషయంలో అవార్డు వచ్చింది.

**శ్రీ డి. వినయ్ భాస్కర్ : -** అధ్యక్షా, ఈ అంశంపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇంధన పొదుపు విషయంలో భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉండడం నిజంగా సంతోషదాయకమైన విషయం. అందుకు కృషిచేసిన పెద్దలు మహేందర్ రెడ్డి గారికి, ఎం.డి రమణ రావు గారికి అదే విధంగా ఆర్.టీ.సిలో పనిచేస్తున్న ఆర్. ఎంలకు, డీ.ఎంలకు, డ్రైవర్లకు, కండక్టర్లకు, క్లీనర్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మెరుగైన కె.ఎం.పి.ఎల్ ద్వారా సంస్థకు సుమారు ఆరు కోట్ల రూపాయలు ఆదాయం వచ్చినట్లుగా గౌరవ మంత్రి గారు చెప్పడం జరిగింది. చమురు ధర పెరిగింది కాబట్టి, వచ్చిన ఆదాయంలో ముప్పై శాతం ఆదాయం ముడిచమురుకి ఖర్చు

చేస్తున్నామని కూడా వారు చెప్పడం జరిగింది. కె.ఎం.పి.ఎల్ లక్ష్యాన్ని దాటే విధంగా పనిచేస్తున్నారు కాబట్టి డ్రైవర్లకు, కండక్టర్లకు ఇంకా ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ సంస్థ, పేదవారికి రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోంది. కాబట్టి మెరుగైన సేవలు అందిస్తున్న డ్రైవర్లకు, కండక్టర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరుతున్నాను. సంస్థకు లాభాలు వచ్చే విధంగా కొన్ని చోట్ల పెద్ద బస్సులు, కొన్ని చోట్ల చిన్న బస్సులు నడిపే అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డి : -** అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద ప్రతిరోజూ సగటున అయిదు లక్షల యాభై వేల లీటర్ల డీజిల్‌ని వినియోగిస్తారు. అదే విధంగా కొత్త బస్సుల గురించి అడిగారు. 1600 కొత్త బస్సులను , 234 మినీ బస్సులను తీసుకోవడం జరిగింది. మొదట వరంగల్ నుండి హైదరాబాద్, నిజామాబాద్ నుండి హైదరాబాదుకు ఆ బస్సులను నడపడం జరుగుతుంది. కోడ్ అమలులో ఉన్నందున ప్రస్తుతం బస్సులను నడపడం నిలిపివేయడం జరిగింది. ఏప్రిల్ మొదటి వారం నుండి ఈ బస్సులను స్టార్ట్ చేస్తాము.

**గ్రామ నిర్వహణ సహాయకుల వేతనాల పెంపు**

ప్రశ్న నెం. 57(2456)

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్), మంచిరెడ్డి కిషన్ రెడ్డి (ఇబ్రహీంపట్నం), రవీంద్రకుమార్ రమావత్ (దేవరకొండ) – గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రామ సంస్థల సహాయకుల (విఓఏలు) వేతనాలను పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ. అయితే, ఆ వివరాలేమిటి;

ఇ. వేతన పెరుగుదల ద్వారా లబ్ధి పొందనున్న గ్రామ సంస్థల సహాయకుల సంఖ్య ఎంత?

ఈ.ఎప్పటిలోగా సదరు ప్రతిపాదనను అమలు చేయడమవుతుంది?

**పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ. అవునండీ.

ఆ. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక బృందాలకు 18,405 గ్రామ సంస్థలు (విఓ) ఉన్నాయి. వాటికి సహకరించడానికి ప్రతి విఓకి ఒక గ్రామ సంస్థ సహాయకుడు (విఓఏ) ఉంటాడు. తమ స్వంత వనరుల నుండి గ్రామ సంస్థలు విఓఏలకు నెలకు రూ. 2,000/- వరకు పారితోషికాన్ని చెల్లిస్తున్నాయి. 2017, ఏప్రిల్ నుండి ప్రతి విఓఏకి రూ. 3000/-లను చెల్లిస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది. మొత్తంగా నెలకు రూ. 5,000/- లు అవుతుంది.

ఇ. ఈ వేతన పెరుగుదల ద్వారా 18,405 మంది విఓఏలు లబ్ధి పొందనున్నారు.

ఈ. 2017, ఏప్రిల్ నుండి ప్రతిపాదనను అమలు చేయడమవుతుంది.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ : -** అధ్యక్షా, గతంలో క్వా, వీ.ఏ.ఓలకు, ఐ.కే.పికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు మన ప్రభుత్వం వచ్చిన తరువాత వేతనాలు పెంచి, వారికి భరోసా కల్పించిన మాట వాస్తవం. వీ.ఏ.ఓలకు మొన్ననే వేతనాలు పెంచి వాళ్లను బలోపేతం చెయ్యడం జరిగింది. రాష్ట్రజనాభాలో అర్థై శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్నారు. గ్రామాలలో పనిచేస్తున్న కామాటి, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్స్ 30-40 సంవత్సరాలుగా రూ. 2000-3000 /- జీతానికి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వాళ్లకు గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్స్ నుండి జీతభత్యాలు చెల్లిస్తున్నారు. గతంలో, 30 శాతం ఫండ్స్ నుండి వాళ్లకు జీతాలిచ్చేవారు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత యాభై శాతం ఫండ్స్‌ను వారి జీతాలకు ఖర్చు చేస్తోంది. 8687 గ్రామ పంచాయతీలకు సంబంధించి, రూ.1000-3000/- జీతానికి పనిచేస్తున్న ఉద్యోగులు చాలా మంది ఉన్నారు. వారికి ప్రత్యేకంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉండవలసిన అవసరం ఉంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇచ్చి వారిని ఆదుకోవాలి. ప్రైవేట్ సంస్థలలో కూడా కనీస వేతనాలు ఇవ్వలేని వారిపైన మనం కేసులు పెడుతున్నాము. స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్స్ చాలా అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై మంత్రి గారు దృష్టి సారించాలి. యాభై శాతం నిధులున్నటువంటి అయిదు వేల గ్రామ పంచాయతీలలో లక్ష రూపాయలకు మించి ఆదాయం ఉండడం లేదు. లక్ష రూపాయలలో యాభై వేల రూపాయలు జీతభత్యాలకు చెల్లిస్తున్నారు. వారికి ఇస్తున్న రూ. 2000 /-, రూ. 3000/- జీతాలు సరిపోవడం లేదు. మిగతా గ్రామపంచాయతీలలో తక్కువ నిధులున్నాయి. వీళ్లకు జనరల్ ఫండ్స్ క్రింద గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తే బాగుంటుంది. మనం స్వచ్ఛ భారత్ క్రింద అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. స్వచ్ఛ భారత్ క్రింద ప్రత్యేక నిధులిచ్చి, స్వీపర్లు,

కావూటీలకు వేతనాలిస్తే బాగుంటుంది. మేజర్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన పరిసరాలలో ఇల్లీగల్ లే అవుట్స్ చేయడం వల్ల ఆయా గ్రామ పంచాయతీలకు ఫండ్స్ రావడం లేదు. డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ నుండి అప్రూవల్ తీసుకుంటే ఫండ్స్ వస్తాయి. అదే విధంగా ఎం.పీ.టీ.సిలకు, జెడ్.పీ.టీ.సిలకు పని ఉండడం లేదు. 14 వ ఫైనాన్స్ కమీషన్ వచ్చిన తరువాత నిధులు డైరెక్ట్‌గా గ్రామ పంచాయతీలకు వస్తున్నాయి. ఏమైనా స్పెషల్ ఫండ్స్ ఎం.పీ.టీ.సిలకు, జెడ్.పీ.టీ.సిలకు ఇచ్చి వారిని బలోపేతం చెయ్యాలి.

10.50 ఉ. **శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డిః-** అధ్యక్షా, 1800 మంది వివోఏలు పనిచేస్తున్న సందర్భంలో చాలా సంవత్సరాల నుంచి అక్కడ ఉండే స్వయం సహాయక గ్రూపులకు, తమ సేవలను అందిస్తున్నారు. వీరికి గతంలో నెలకి రూ.2వేలు మాత్రమే ఇచ్చేవారు. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు దయతలిచి దానిని రూ.5వేలకు పెంచినందుకు వారు చాలా సంతోషంగా ఉన్నారు. అందులో భాగంగా చాలామంది బుక్ కీపర్స్‌గా పనిచేస్తున్న సందర్భంలో 10వ తరగతి చదువుకున్న వారు కొంతవరకు న్యాయం చేస్తున్నారు కానీ కొంతమంది అవగాహనా రాహిత్యం వలన అకౌంట్లను తారుమారు చేస్తున్నారని చెబుతున్నారు. కాబట్టి చదువుకున్న వారెవరైనా స్వయం సహాయక సంఘాలలో ఉన్నా లేదంటే గ్రామాలలో ఎవరైనా చదువుకున్న అమ్మాయిలుంటే వారిని బుక్ కీపర్స్‌గా నియమించుకుంటే బాగుంటుంది. గౌరవ మంత్రిగారు ఆలోచన చేయాల్సిందేమిటంటే వాస్తవానికి ఈ సంస్థ వల్ల కోట్ల రూపాయలతో కొన్ని బ్యాంకులు నడుస్తున్నాయి. ఐ.కె.పికి సంబంధించి గానీ మహిళా బ్యాంకులకు సంబంధించి గానీ వారు తెచ్చే అమౌంట్ ద్వారా బ్యాంకులు బాగుపడుతున్నాయి తప్ప వారికేం గొప్పగా లాభం జరగడం లేదు. ఇంట్రస్ట్‌కి రుణాలు తీసుకొని మరలా తిరిగి చెల్లించడం జరుగుతున్నది కానీ వారికి లాభాలు మాత్రం తక్కువగానే ఉన్నాయి. రూ.5లక్షల పరిమితి రూ.10 లక్షలు చేస్తామని చెప్పారు. కాబట్టి దానిని అమలుపర్చడానికి ప్రతిపాదనలేమైనా ప్రభుత్వం దగ్గర ఉన్నాయా అని అడుగుతున్నాను. అదే విధంగా బుక్ కీపింగ్ సరైన రీతిలో పెట్టడానికి చదువుకున్న వారిని పెడితే లెక్కలు కరెక్ట్‌గా ఉండటంతోబాటు వారికి బాధ్యత కూడా పెరుగుతుందని తెలియజేస్తూ వీరి జీతాలు ఇంకా పెంచినా తప్పు లేదని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ః-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు అందరికీ జీతాలు పెంచిన పద్ధతిలోనే వివోఏల జీతాలు కూడా రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచినందుకు చాలా సంతోషం. గ్రామాలలో బుక్ కీపర్స్ అనే వారు రికార్డులన్నీ మెయింటెయిన్ చేస్తారు. వీరి గౌరవ వేతనం రూ.2వేలు ఉన్నప్పుడు డబ్బుల కోసం చాలా అవకతవకలకు పాల్పడేవారు. మహిళా సంఘాలలో చదువురానివారు చాలామంది ఉంటారు. కాబట్టి వారికి తెలియని రికార్డులు రాస్తూ వాళ్లను ఇబ్బంది పెట్టే పద్ధతులల్లో గతంలో జరిగిన అవినీతి అక్రమాలను దృష్టిలో పెట్టుకొని వారి జీతం రూ.5వేలకు పెంచారు. కానీ ఇచ్చే రూ.5వేలు కూడా నెల నెలా తప్పకుండా వారికి అందే విధంగా చూడాలి. రెండవది మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా బుక్ కీపర్స్ రికార్డులు మెయింటెయిన్ చేయడంలో తప్పులు చేస్తున్నారు. వీరిని మోనిటరింగ్ చేయడానికి మండలస్థాయిలో మండల సమాఖ్య ఉంది. మండల కో ఆర్డినేటర్లు ఉంటారు. వారి నిఘాతో ఎప్పటికప్పుడు ఆ బుక్కులను పరిశీలనచేసి అవకతవకలు జరగకుండా, మహిళలకు అన్యాయం జరగకుండా జాగ్రత్తగా మానిటరింగ్ చేసి మంచి పద్ధతిలో మంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి గౌరవ మంత్రిగారు ఆలోచనచేసి అధికారులకు ఆదేశాలివ్వాలని తమరిద్వారా తెలియజేస్తున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావుః-** అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు, రవీంద్ర కుమార్‌గారు మాట్లాడుతూ గ్రామ సమాఖ్య సంఘాలకు సహాయకులుగా అంటే విలేజ్ అసిస్టెంట్లుగా ఉండేవారికి గతంలో ఆ గ్రామ సంఘాల వారు చేస్తున్న ఆర్థిక లావాదేవీలు కావచ్చు, ఇతర కార్యక్రమాలు కావచ్చు వాటి ద్వారా ఆ సహాయకులకు నెలకి రూ.2వేల జీతం చెల్లించేవారు. వారు కొన్ని యాక్టివిటీలు కరెక్టుగా చేయని కారణంగా కొన్ని చోట్ల ఇస్తున్న రూ.2వేలు కూడా ఇవ్వలేదు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో విలేజ్ ఆర్గనైజేషన్‌లకి సంబంధించిన వారు సెర్ప్‌కి సంబంధం లేనివారు అయినా కూడా తెలంగాణ రాష్ట్రంలో వారికి కూడా కొంత ఎదుగుదల ఉండాలి, కమిట్‌మెంట్‌తో పనిచేయాలనే ఉద్దేశంతో 18వేల మందికి జీతాలు పెంచడానికి నిర్ణయం తీసుకున్నారు. సహాయకులు అంటే కేవలం బుక్ కీపింగే కాదు, తెలియని వారికి తెలిసేటట్లు అవగాహన కల్పించి, చైతన్యవంతులను చేసి వివిధ కార్యక్రమాలలో పాలుపంచుకునే విధంగా చేసి ఆ గ్రామసంఘాల ఆదాయాన్ని కూడా పెంచాల్సిన అవసరముంది, సమన్వయం చేయాల్సిన అవసరముంది. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సెర్ప్ ఉద్యోగులకు కూడా జీతాలు పెంచారు. అంటే గ్రామ సహాయకుల ద్వారా సెర్ప్ ఉద్యోగుల ద్వారా గ్రామీణ

మహిళా సంఘాల ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కావడానికి వివిధ రకాల కార్యక్రమాలను అంటే కుటీర పరిశ్రమలను ఇంకా ఇతరత్రా చేపట్టొచ్చు. వీటన్నింటి ద్వారా వాటిని బలోపేతంచేసి వాటిద్వారా గ్రామ సహాయకులకు నెలకి రూ.2వేలు, ప్రభుత్వం ద్వారా రూ.3వేలు ఇచ్చే ఏర్పాటు చేయగా మొత్తం కలిపి రూ.5వేలు నెలకి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. వీరి గురించి గౌరవ సభ్యులు కిషన్‌రెడ్డి గారు ప్రస్తావించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు ప్రాసెస్‌లో ఉన్నాయి. గ్రామ సంఘాలు బలోపేతం చేసే విధంగా గైడ్‌లైన్స్‌ని తయారు చేస్తున్నాము. ఇవి పూర్తయిన వెంటనే వారికి ఇస్తాము.

అట్లాగే గౌరవ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ గారు మాట్లాడుతూ చాలా అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రశ్న రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించింది. మిగతా చాలా ప్రశ్నలు కూడా పంచాయతీరాజ్‌కు సంబంధించినవి ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అడిగినా, అడగకపోయినా అందరికీ న్యాయం చేయాలనే ఒక దృఢ సంకల్పంతో ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా ఆ సందర్భం వచ్చినప్పుడు వేరే ఫాంలో వస్తే వాటికి కూడా రిప్లై ఇచ్చే ప్రయత్నం చేస్తాము. వివోఏల గురించి మాత్రం పెద్ద నిర్ణయం తీసుకోవడం జరిగింది. వీళ్ల ద్వారా గ్రామ సహాయక సంఘాలకు సంబంధించి, స్వయం శక్తికి సంబంధించి ఆదాయాన్ని పెంచి వాటిని సమర్థవంతంగా, కమిట్‌మెంట్‌తో పనిచేయించడం కోసం వారి జీతాలు రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచడం జరిగింది.

### నూతన డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు మార్గదర్శకాలు

ప్రశ్న నెం.58 (2267) సర్వశ్రీ జీవన్‌రెడ్డి తాటిపర్తి (జగిత్యాల), ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్), తమ్మన్నగారి రాంమోహన్ రెడ్డి (పరిగి)– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్య) దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేయాలని అనేక విజ్ఞాపనలు అందిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు అనుసరిస్తున్న మార్గదర్శకాలు ఏమిటి?

ఇ) జగిత్యాల జిల్లా రాయ్‌కల్ మండలం, వనపర్తి జిల్లా ఘన్‌పూర్ మండలంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటుచేయాలని ఉన్నత విద్యాశాఖ కమీషనరుకు ఏదేని విజ్ఞాపన అందిన విషయం వాస్తవమేనా?

ఈ) అయితే, ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయడమవుతుంది?

**ఉప ముఖ్యమంత్రి (విద్య) (శ్రీ కడియం శ్రీహరి):** అ) అవునండీ

ఆ) రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు 5.2.1987 తేదీగల విద్యాశాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.29 ప్రకారం మార్గదర్శకాలను అనుసరించడమవుతున్నది.

ఇ) అవునండీ

ఈ) జగిత్యాల జిల్లాలోని రాయ్‌కల్, వనపర్తి జిల్లాలోని ఘన్‌పూర్ మండలంతోపాటు అందిన అనేక ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** అధ్యక్షా, సమాజంలోని నిరుపేద వర్గాలవారందరికీ సమాన స్థాయిలో విద్యావకాశాలు కల్పించాలనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం కేజీ టు పీజీ ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని భావించడం, దానికనుగుణంగా ప్రస్తుతం నైవాసిక పాఠశాలలు, జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని ముందు ప్రశ్నలో పేర్కొనడం జరిగింది. నైవాసిక రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల వరకే పరిమితమవుతున్నాయి. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు, ప్లస్ 2 మాత్రమే అవకాశమున్నది. డిగ్రీకి అవకాశం లేదు. గతంలో 2008-09 ప్రాంతంలో అప్పుడు తెలంగాణ ప్రాంతంలోని వివిధ మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలు కూడా లేకపోవడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు ఏ మండల కేంద్రంలోనైతే జూనియర్ కళాశాల లేదో అక్కడ విధిగా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయించారు. అట్లాగే ఏ నియోజకవర్గంలోనైతే డిగ్రీ కళాశాల లేదో అక్కడ విధిగా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసేటట్లు నిర్ణయం తీసుకొని దానికనుగుణంగా అన్ని మండల కేంద్రాలలో జూనియర్ కళాశాలలను, ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దశాబ్ద కాలంలో జరిగిన మార్పు వల్ల జూనియర్ కళాశాలలో బోధన పొందుతున్న విద్యార్థులు డిగ్రీకొచ్చే సరికి స్థానికంగా డిగ్రీ కళాశాలలు అందుబాటులో లేకపోవడంతో దూరప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే చదువులు నిలిపేస్తున్న పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. ముఖ్యంగా మా దగ్గర రాయకల్, బీర్‌పూర్, సారంగపూర్‌లాంటి గోదావరీ తీర ప్రాంతం కాబట్టి దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉంటుందని గతంలో విజ్ఞప్తి చేశాను. 2014-15 విద్యా

సంవత్సరానికి సంబంధించి హయ్యర్ ఎడ్యుకేషనర్ కమిషనర్ మరియు అప్పటి విద్యాశాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిగారికి నివేదించడం జరిగింది. ఇందాక విద్యాశాఖ మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో తొమ్మిది డిగ్రీ కళాశాలలను మంజూరు చేశామని చెప్పారు. రాయకల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కమిషనర్, హయ్యర్ ఎడ్యుకేషన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక రావడం జరిగింది. కనీసం ఈ విద్యా సంవత్సరంలోనైనా అక్కడ కళాశాలలను ఏర్పాటు చేయాలి. మనకు 119 నియోజకవర్గాలుంటే దాదాపు సగం మండలాలలో డిగ్రీ కళాశాలలు ఉండి ఉంటాయి.

**11.00 ఉ.** డిగ్రీ కళాశాలలు లేని మండల కేంద్రాల్లో డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసే విధంగా ఒక విధానాన్ని రూపొందించుకున్నట్లైతే, డిగ్రీ స్థాయిలో అందరికి విద్యావకాశాలు కల్పించే పరిస్థితిని ఏర్పర్చిన వారమౌతామని మీ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పరంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న జూనియర్ మరియు డిగ్రీ కళాశాల్లో ఒప్పంద అధ్యాపకులను కొనసాగిస్తున్నారు. వీరి వేతనాల పెంపు విషయంలో ఈమధ్యనే మీరొక నిర్ణయం తీసుకున్నారు. కానీ, రెగ్యులరైజేషన్‌కి సంబంధించి విధానపరమైన నిర్ణయాన్ని తీసుకున్నట్లైతే వారికి ఉద్యోగ భద్రత కల్పించినవాళ్లమౌతామని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. రాయకల్ మండల కేంద్రానికి సంబంధించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో ఉంది. రాయకల్ మండల్ మరియు వనపర్తి–ఘన్‌పూర్‌లో డిగ్రీ కళాశాలలను వెనువెంటనే ఆరంభింప చేయాలనీ, లేదా డిగ్రీ కళాశాలలు లేని మండల కేంద్రాల్లో, ఎప్పటి నుంచి విధిగా డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తారనే ఒక పాలసీని తయారు చేసుకున్నట్లైతే, మీరు పేర్కొన్న కేజీ టూ పీజీ లో కొంత భాగాన్ని పూరించినట్లౌతుందని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్: -** అధ్యక్షా, విద్యా రంగంలో ఏదైనా కళాశాలను ఏర్పాటు చేసే సందర్భంలో, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే సందర్భంలో 1987 గైడ్‌లైన్స్‌ను ఫాలో అవుతున్నామని మంత్రి గారు చెప్పడం సంతోషకరం. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, బిసి, ఎస్సీ, మైనారిటీ పాఠశాలలను పెద్ద ఎత్తున తీసుకున్నందుకు మంత్రి గారికి మరియు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ విధంగా అధిక సంఖ్యలో తీసుకున్నప్పుడు ఈ గైడ్‌లైన్స్‌లో కొంత మార్పు చేయాల్సిన అవసరం ఉన్నది. ఆరోజు ఉన్న పరిస్థితులకు ఈ రోజు ఉన్న పరిస్థితులకు వెసలు బాటు లేకపోవడం, ఇబ్బందులు ఎదురౌతున్నందున గైడ్ లైన్స్‌లో మార్పు చేయాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

డిగ్రీ కళాశాలల శాంక్షన్స్ విషయంలో కాలేజీని శాంక్షన్ చేస్తున్నామని ఒక పేపరుపై జీ.ఒ వస్తుందే కానీ, బిల్డింగ్, ల్యాబ్, స్టాఫ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్, ఇతరవయులు కానీ రావడం లేదు. అయినప్పటికిని శాసన సభ్యుడిగా నా బాధ్యతగా మా నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల వస్తే, కొన్ని కుర్చీలు, బెంఛీలు, ల్యాబ్ ఎక్విప్‌మెంట్‌ను ఇవ్వడంతోబాటుగా, 11 అధ్యాపకుల పోస్టులకు 7 కాంట్రాక్టు పోస్టులు మాత్రమే ఇవ్వగా మిగతా నలుగురు అధ్యాపకులను నా సొంత డబ్బులతో ఏర్పాటు చేశాను. ఇప్పటికే రెండు విద్యా సంవత్సరాలు ముగిసి మూడో సంవత్సరంలోకి అడుగు పెడుతున్నప్పటికీ ఇంకా స్టాఫ్ రాలేదు. కాలేజీ శాంక్షన్‌కి సంబంధించిన కాగితమే ఇవ్వకుండా కాలేజీ కావాల్సిన స్టాఫ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అన్ని రకాల వసతులతో కూడిన కాలేజీలను శాంక్షన్ చేసినట్లైతే ప్రభుత్వ లక్ష్యం కూడా నెరవేరుతుందని మనవి చేస్తున్నాను.

119 నియోజకవర్గాలకు 119 పాఠశాలలు ఇవ్వాలని క్రైటీరియా పెట్టుకున్నారు. డిగ్రీ కళాశాలలకు కూడా అదే క్రైటీరియా ఉండొచ్చు. కానీ, ఆ విధంగా కాకుండా లిట్రసి రేటు ప్రకారం కాలేజీలను శాంక్షన్ చేసినట్లైతే బాగుంటుంది. లిట్రసి తక్కువగా ఉన్న చోట విద్యా వసతులను, విద్యా ప్రమాణాలను, విద్యా వ్యవస్థను పటిష్ట పరచాల్సి ఉంది. ప్రస్తుత విద్యా శాఖ మంత్రి గారే దశాబ్ద కాలం క్రితం కూడా విద్యాశాఖ మంత్రి గా ఉన్నారు. యావత్ భారతదేశంలోనే మా గట్టు, మల్లెకల్లు, ఐజా మొదలైన ప్రాంతంలో లిటరేసి తక్కువగా ఉంటుంది. కావున, ఈ ప్రదేశంలో లిట్రసి రేటు ఆధారంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ మంత్రి జోగు రామన్న గారు మొన్న 119 నియోజకవర్గాలకు 119 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశామని ఒక లేఖను పంపించారు. ఇన్ని చేశామని ఆత్రుత పడుతున్నారే తప్ప, నా నియోజకవర్గంలోని కుందురూలో పాఠశాలని మంజూరు చేశామని చెప్పారు. అక్కడ ల్యాండ్ అందుబాటులో లేదు. అక్కడ చాలా ఇబ్బందులు ఉన్నాయి. అదే విధంగా కోదాడకు పాఠశాల మంజారు చేశారు. మీరు మంజారు చేసిన విలేజ్, మండలం ఆ నియోజకవర్గంలో లేదు.

**మిస్టర్ స్పీకర్: -** రామోహన్‌రెడ్డి గారు మాట్లాడండి. సంపత్ గారు మీరు ఆ పేపర్లని నాకు పంపిస్తే వాటిని మంత్రి గారికి అందజేస్తాను. ప్రశ్నకు రిలేటడ్‌గా అడగండి. అరనిమిషంలో పూర్తి చేయండి.

**శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్:-** అధ్యక్షా, మీరు మెన్షన్ చేసిన ఊరు, మండలం ఆ నియోజకవర్గంలో లేదు. కానీ కోదాడలో శాంక్షన్ చేస్తామని చెప్పారు. ఆ ఆత్రుతగా ఇచ్చే విషయంలో తప్పులు దొర్లుతున్నాయి, పవిత్రమైన మంచి కార్యక్రమం, విద్యా వ్యవస్థ గురించి తీసుకునే చర్యల్లో కాస్తోకూస్తో పకడ్బందీగా పోవాలనేదే నా ఉద్దేశం. గౌరవ మంత్రిగారు కేజీ టూ పీజీ అన్నారు. ఇటు కేజీ అటు పీజీ లేదు, పీజీల తరువాత స్థానంలో యూనివర్సిటీలు వస్తాయి, ఆ యూనివర్సిటీలు కూడా నిర్లక్ష్యం అయ్యాయి. కేజీ టూ 5 వ తరగతి.

(మైక్ కట్ చేయబడింది)

**శ్రీ టి. రాం మోహన్ రెడ్డి:-** అధ్యక్షా, విద్యార్థుల యొక్క సంఖ్యను, మౌలికసదుపాయాల అభివృద్ధి కోసమై ఉప ముఖ్యమంత్రి గారు జిల్లాల వారిగా శాసనసభ్యులందరితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం. మా పరిగి నియోజకవర్గంలో ఇతర నియోజకవర్గాల కంటే స్ట్రెంథ్ ఎక్కువ ఉన్నందున ఆ మేరకు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి నోట్ చేయించడం జరిగింది. గతంలో కాంగ్రెస్ హయాంలో ఐదు మండలాలకు గాను ఒక డిగ్రీ కళాశాల కూడా లేదని, పరిగి బహిరంగ సభకు వచ్చిన సందర్భంలో పూర్వ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ గారికి విజ్ఞప్తి చేయగా, కళాశాలను మంజూరు చేసినట్లు చెప్పారు. ఆ తరువాత ప్రభుత్వం మారిపోయింది. ఆ తరువాత మంత్రి గారికి విజ్ఞాపన పత్రం ఇవ్వగా, ఐదు నెలల క్రితం మంత్రి గారు కమిషనర్ కాఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారితో ఇన్‌స్పెక్షన్ కూడా చేయించారు. ఈ డిగ్రీ కళాశాల ప్రొవైడ్ చేయడానికి ముఖ్యమంత్రి గారు గతంలోనే 50 లక్షలు శాంక్షన్ చేశారని తెలియజేశారు. సువిశాల ల్యాండ్, బిల్డింగ్ పరిగి పరిధిలో అవేలబుల్‌గా ఉంది. పేద మరియు బడుగు వర్గాల వాళ్లు చాలా మంది పరిగి నియోజకవర్గంలో ఉన్నందున పరిగికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కోసమై 34 ప్రతిపాదనలు వచ్చాయి. ఈ ప్రతిపాదలన్నింటిపైన ఇన్‌స్పెక్షన్ చేసి ప్రభుత్వం ఫీజిబిలిటి రిపోర్ట్‌ను తెప్పించుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల ఎస్టాబ్లిష్‌మెంట్ ఏవిధంగా జరిగిందనే విషయాన్ని మ్యాపింగ్ చేశాము. ఆ మ్యాపింగ్‌లో తెలంగాణలోని కొన్ని మండలాల్లో ఇప్పటికీ జూనియర్ కళాశాలలు మరియు నియోజకవర్గాల్లో డిగ్రీ కళాశాలలు లేవు. కావున, వాటన్నింటిని మ్యాపింగ్ చేసి, అసలు డిగ్రీ కళాశాలలు లేని నియోజకవర్గాలను, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని మండలాలను గుర్తించడం జరిగింది.

**11.10 ఉ.** అవన్నీ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. దానిపైన ఒక విధాన పరమైన నిర్ణయం తీసుకోవాలని ఆలోచిస్తున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు సభ్యులు జీవన్ రెడ్డి గారు చెప్పినట్లుగా గత ప్రభుత్వం అక్కడ ఉన్న డిమాండ్ మేరకు ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు జూనియర్ కళాశాలను, డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. సోదరుడు సంపత్ కుమార్ గారు విమర్శలు చేస్తున్నారు. వారు ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గత ప్రభుత్వం 63 కళాశాలలను పేపర్ల మీద మాత్రమే మంజూరు చేసింది. ఏ ఒక్క కళాశాల ఏర్పాటుకు భూమి లేదు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు నిధులు లేవు, ఫ్యాకల్టీ శాంక్షన్ కూడా చేయలేదు. అవన్నీ ఇప్పుడు రెగ్యులేట్ చేస్తున్నాము గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలకు సొంత భవనాల నిర్మాణాల గురించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న చోట దాదాపు రూ.480కోట్ల రూపాయలను స్టేట్ ప్లాన్ ఫండ్ నుండి, ఆర్.ఐ.డి.ఎఫ్ నుండి, రూసా నుండి మంజూరు చేయడం జరిగింది. జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుందని పెద్దలు జీవన్ రెడ్డి గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టి.ఆర్.ఎస్. పార్టీ తన మేనిఫెస్టోలోనే ఈ విషయాన్ని పొందుపరచింది. ఆ మేరకు క్యాబినెట్ కూడా నిర్ణయం తీసుకున్నది. జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయడానికి ప్రాసెస్‌ను ప్రారంభించిన సందర్భంగా కొంత మంది మిత్రులు కోర్టుకు వెళ్లి దాని మీద స్టే తీసుకురావడం జరిగింది. వాళ్లు వేశారు, వీళ్లు వేశారు అని నేరుగా చెప్పదలచుకోలేదు. కొంత మీరు కూడా ప్రయత్నం చేసి కేసు వేసిన వారు పిటీషన్‌ను విత్‌డ్రా చేసుకునే విధంగా చేసిన తక్షణమే వాళ్ల సర్వీసులను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసులు ఒకసారి రెగ్యులరైజ్ అయిన తర్వాత ఎఫెక్టీవ్ వేకెన్సీస్ ఎన్ని ఉంటాయో వాటిని గుర్తించి, ఆ వేకెన్సీలను కూడా భర్తీ చేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. జీ.ఓ.29ని ఎప్పుడో విడుదల చేశారు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యావసరాలకు అనుగుణంగా కొన్ని మార్పులు చేయాలని సంపత్

కుమార్ గారు అన్నారు. తప్పకుండా పరిశీలిస్తాము. పరిగిలో ఒక డిగ్రీ కళాశాల కావాలని రామ్ మోహన్ రెడ్డి గారు అడిగారు. ఆ ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉంది. దానికి సంబంధించిన ఇన్‌స్పెక్షన్ కూడా పూర్తి చేశాము. తప్పకుండా ప్రభుత్వ పరంగా ఒక విధాన పరమైన నిర్ణయాన్ని తీసుకుని కొత్త కాలేజీల విషయంలో ఒక ప్రకటన చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ టి.జీవన్ రెడ్డి :–** అధ్యక్షా, రాయికల్ మండల కేంద్రం పూర్తిగా మారుమూల గ్రామమే కాకుండా గోదావరి తీరంలో ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా అక్కడి ప్రజలు విద్యావకాశాలు కోల్పోతున్నారు. గతంలో కమీషనర్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వాళ్లు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపించారు. కనీసం ప్రస్తుత విద్యా సంవత్సరమైనా దానిని ఆరభింపచేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని ప్రత్యేకంగా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి :–** పెద్దలు జగిత్యాల శాసన సభ్యులు జీవన్ రెడ్డి గారు మరియు నిజామాబాద్ జిల్లా ఎమ్.పి. కల్వకుంట్ల కవిత గారు, వీరిద్దరూ రాయికల్‌లో డిగ్రీ కళాశాలకు తరచుగా విజ్ఞప్తులు చేస్తున్నారు. మొత్తం ప్రాసెస్ పూర్తైంది. ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్ కూడా మాకు అందింది. మీరు చెప్పిన విధంగా 2017–18 విద్యా సంవత్సరంలో కొన్ని ప్రాంతాల్లో డిగ్రీ కళాశాలలను ప్రారంభించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. తప్పకుండా రాయికల్‌లోని డిగ్రీ కళాశాల గురించి ఆలోచిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కోతుల బెడద

ప్రశ్న నెం. 59 (2433) సర్వశ్రీ వెంకట రావు జలగం (కొత్తగూడెం)– గౌరవనీయులైన అడవులు మరియు పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కోతుల బెడద వల్ల చాలా పంటలు దెబ్బ తింటున్నాయన్న విషయం వాస్తవమేనా ; అయితే, కోతుల బెడదను అరికట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

ఆ) కోతుల బెడద వల్ల వార్షిక నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ఏదైనా అధ్యయనం చేపట్టిందా?

ఇ) సదరు బెడదను నియంత్రించేందుకు చేపడుతున్న చర్యలు ఏమిటి?

**అడవులు మరియు పర్యావరణ శాఖ మంత్రి గారు (శ్రీ జోగు రామన్న):** అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ జలగం వెంకట రావు :–** అధ్యక్షా, ఈ రోజు నాల్గవ బడ్జెట్ గురించి మాట్లాడుకుంటున్నాము. గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు మొదటి బడ్జెట్ సమర్పించినప్పుడే కోతుల బెడద గురించి మాట్లాడుకున్నాము. ప్రస్తుత సమావేశంలో మంత్రి గారి సమాధానంలో అసలు ఇబ్బందే లేదు. పంటలు నష్టపోవడం లేదని అనడం చాలా దురదృష్టం. కోతుల బెడద గురించి మా జిల్లాలోగాని, ఇతర జిల్లాల్లో గాని చాలా మంది శాసన సభ్యులతో మాట్లాడితే కోతుల బెడద వలన చాలా ఇబ్బంది పడుతున్నాము, పంట నష్టం కూడా జరుగు తుందని చెప్తున్నారు. మంత్రి గారు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం చెప్తున్నారు. మన రాష్ట్రంలోని రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు పెడుతోంది, సబ్సిడీలు కూడా ఇస్తోంది. సబ్సిడీలు ఇచ్చిన మొత్తంలో చాలా మొత్తం కోతుల బెడద వల్ల నష్టపోతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్ ప్రదేశ్ మొదలగు రాష్ట్రాల్లో రీసెర్చ్ చేసింది. రీసెర్చ్‌లో నేర్చుకున్న దానిని బట్టి, కొత్త విధి విధానాలేమిటో చెప్పి, రూపకల్పన చేసి ముందుకు తీసుకెళ్లాలి. కోతుల బెడదకు సంబంధించి ఏం ప్లాన్ చేస్తున్నారని అడుగుతున్నాను. మా వద్ద పాల్వంచలో వైల్డ్ లైఫ్ డివిజన్ ఉంది. పాల్వంచ వైల్డ్ లైఫ్ డివిజన్ ద్వారా కొన్ని కొన్ని గ్రామాల్లోని కోతులను పట్టి అడవిలో వదిలే ప్రయత్నం చేస్తున్నాము. కాని, చేపడుతున్న కార్యక్రమాలు సరిపోవడం లేదు కాబట్టి, ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపడుతుందో చెప్పాలి. చాలా మంది ఇది తమాషా అనుకున్నారు, ఇది తమాషా కాదు. ఈ కోతులు చాలా మందిని కరవడం వలన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ విషయమై కాంక్రీట్ ప్రపోజల్ కావాలి. అటవీ శాఖ, వ్యవసాయ శాఖ మిగిలిన శాఖలతో సమగ్రమైన చర్చ జరిపి ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. కానీ, సమాధానంలో ఉత్పన్నం కాదు అని చెప్పడం సబబు కాదు. ఇందులో ఉన్న ఇబ్బందులను ఏ విధంగా దూరం చేయాలనుకుంటున్నారో మంత్రి గారు చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకట రావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఏమంటే, జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.112, తేది 03.08.1998 సంవత్సరంలో అటవీ శాఖ ఉత్తర్వుల ద్వారా కోతులను, పాములను మినహాయింపు చేయడం జరిగింది. కోతులు, పాముల ద్వారా నష్టం జరగడం లేదనేది నా ఉద్దేశం కాదు. అటవీ శాఖ ఉత్తర్వుల మేరకు కోతులు, పాములను మినహాయించి మిగతా జంతువుల ద్వారా నష్టం

ఏర్పడిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం కూడా చెల్లించడం జరుగుతోంది. పర్యావరణ, అటవీ శాఖ సాంకేతిక విభాగం ద్వారా విడుదలైన జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.57, తేది.29.05.2014 సంవత్సరంలో సూచించిన ప్రకారం కోతులను పాములను మినహాయించి మిగతా జంతువుల వల్ల రైతులకు పంట నష్టం జరిగితే, నష్ట పరిహారం చెల్లిస్తున్నాము. 2014–15, 2015–16 మరియు 2016–17 సంవత్సరాల్లో వివిధ జిల్లాల్లో పంట నష్టం జరిగిన రైతులకు రూ.45,54,000 ఇప్పటికే చెల్లించడం జరిగింది.

**11.20 ఉ.** ప్రభుత్వం తీసుకున్న వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 ప్రకారంగా పాములను, కోతులను, వన్యప్రాణుల జాబితాలో నుంచి మినహాయించడం జరిగింది. అయినప్పటికీ, గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడ చూసిన కోతుల బెడద ఎక్కువగా ఉందని, మా దృష్టికి రావడం వల్ల, హిమాచల్ ప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలకు మా బృందాలకు పంపినప్పుడు, వారు కూడా వీటి గురించి ప్రయోగం చేయడం జరిగింది. కానీ, ఆ ప్రయోగం వల్ల కోతులను పూర్తిగా నివారించలేకపోయింది. అయినప్పటికీ, ఆ ప్రభుత్వ రిపోర్టును తెప్పించుకుని, గత సంవత్సరం నిర్మల్‌లో ఒక సెంటర్‌ను మంజూరు చేసి, టెండర్లు పిలిచాము. వాటికి ఫీడ్ ఇవ్వడం కానీ, ఆ షెడ్ల నిర్మాణం చేయడం కానీ, ఆ కోతుల్ని ఏ విధంగా పట్టాలనే విషయంలో ఎక్స్‌పర్ట్‌లను తయారు చేస్తే బాగుంటుందని, ఆ విషయాన్ని ప్రయోగాత్మకంగా తీసుకోవడం జరిగింది. అడవులకు సంబంధించిన సమస్య కనుక ఆ చర్యలను కూడా తీసుకుంటున్నాము. గౌరవసభ్యులు చెప్పినట్లు వన్యప్రాణుల గురించి సెక్షన్స్ రాకపోవడం వల్ల ఏమి చేయలేకపోతున్నాము. గతంలో హిమాచల్ ప్రదేశ్‌లో మూడు లక్షల కోతులకు గాను, కేవలం తొమ్మిది వేల కోతుల్ని పట్టుకోవడం జరిగింది. ఈ విషయంలో పూర్తి నివారణ జరగనప్పుడు, రాబోవు రోజుల్లో ఏ విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని ఆలోచన చేస్తున్నాము.

అడవుల్లో పండ్లు లేకపోవడం వల్ల కోతులు అడవుల నుంచి బయటకు రావడానికి కారణమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెబుతున్నారు. కనుక ఈ సంవత్సరం అడవుల్లో పండ్ల చెట్లని పెంచడానికి ప్రణాళికలు తయారు చేసుకున్నాము. ఆ రకంగా కోతులను నివారించడం జరుగుతుంది. కోతులను, అడవి పందులను చంపడానికి లైసెన్సులు ఇవ్వడం జరిగింది. కానీ కోతులను చంపరాదని, దేవుడు, హనుమంతుడని భావిస్తున్నందున ఆ రకంగా చేయలేకపోతున్నాము.

**శ్రీ జలగం వెంకటరావు:–** అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో జీ.ఓ.నెం.1989లో ఇచ్చిన జీ.ఓ.ని కోట్‌చేస్తున్నారు. అప్పుడు వేరే ప్రభుత్వం జీ.ఓ.ని ఇచ్చింది, వారికి సమస్య అర్థం కాలేదు. ఈ సమస్య మీకు అర్థమైంది. కనుక జీ.ఓ.ని మార్చండి. ముఖ్యమంత్రి గారు కోతులు వాపస్ పోవాలంటే, అడవుల్లో చెట్లను పెంచాలని చెబుతుంటారు. కనుక అవసరమైతే ఆ జీ.ఓ.ని మార్చండి. కోతులను ఏ విధంగా పట్టాలో మరియు పంట నష్టపోయిన వారికి ఏ విధంగా తోడ్పడతారో తెలపండి. గతంలో ఉన్న ఎన్నో తప్పులను మారుస్తున్నాము. కనుక ఈ విషయంలో ఉన్న తప్పుల్ని కూడా మార్చాల్సిన అవసరం ఉంది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. హార్టీకల్చర్, అగ్రికల్చర్ సబ్సిడీలను ఇస్తున్నందున ఆ కుటుంబాలు ఆర్థికంగా ముందుకు వెళుతున్నాయి. కనుక ఏ శాఖ వారు, ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని కోరుతున్నాను.

**శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు (పాలకుర్తి):–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ విషయం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంటలు పండి, పంట నోటికి వచ్చే లోపు కోతులు పంటను తిని పోతున్నాయి. కొండెంగ అయినా సప్లై చేయండి. కోతుల్ని పట్టుకున్న వారికి కొంత డబ్బును ఇవ్వండి.

**మిస్టర్ స్పీకర్:–** సారీ ఫర్ ద ఇంటరప్షన్. మా వద్ద కొండెంగ తీసుకువస్తే, కోతులన్నీ కలిసి వాటిని తరిమేశాయి.

**శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు:–** డబ్బిస్తేనైనా కోతుల్ని పట్టుకుని అడవుల్లోకి పంపే ప్రయత్నం చేస్తారు. ఇది చాలా ముఖ్యమైన సమస్య, ఈ విషయం అన్ని గ్రామాల్లో తలనొప్పిగా ఉన్నది. కనుక ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటరావుగారు, దయాకర్‌రావు గారు సమస్య తీవ్రతను చెప్పారు. నిర్మల్‌లో ఒకకోటి, 21లక్షలతో సెంటర్లను ఇచ్చాము. గతంలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో మరియు ఇతర రాష్ట్రాల్లో చూసిన విధంగా చేస్తున్నాము. మానవీయ కోణంలో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆలోచించి పనులను చేయడం జరుగుతోంది. ఈ విషయం వాస్తవం. కోతుల వల్ల పంట నష్టం జరిగిందని మాకు ఫిర్యాదులు రాకపోయినప్పటికీ, గ్రామాలు, జిల్లాలు పర్యటించినప్పుడు ఈ విషయాలు మా దృష్టికి రావడం జరుగుతున్నాయి. అడవి పందుల్ని

లైసెన్స్ ఉన్న వారితో చంపిస్తున్నాము. అదే విధంగా కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టేందుకు సెంటర్‌ను పెట్టాము. అన్ని నియోజక వర్గాల్లో కూడా ఈ సమస్య ఉంది. కనుక కొండెంగలను ఇస్తే వాటిపై కూడా కోతులు దాడి చేసి పారద్రోలడం జరిగింది. కోతులను పట్టించే నిపుణులు ఉంటే, ఒక్కొక్క కోతికి రూ.300 ఇస్తామని, కలెక్టర్ల వద్ద, డి.ఎమ్.ఓల డబ్బును పెట్టడం జరిగింది. కోతుల్ని పట్టే ఎక్స్‌పర్ట్స్ కూడా లేరు. కనుక ఏమి చేయాలనే విషయాలపై ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో, అక్కడ గౌరవ సభ్యులతో, సమావేశం ఏర్పాటు చేసి సలహాలు తీసుకుని రాబోయే రోజుల్లో ఏ విధంగా చేయాలో వారు సూచిస్తే ఆ విధంగా చర్యలు తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

**రాష్ట్రంలోని ప్రధాన నగరాలకు బాహ్య వలయ రహదార్లు**

ప్రశ్న నెం.60 (2296) సర్వశ్రీ ఆరూరి రమేష్(వర్ధన్నపేట్), వి. శ్రీనివాస్ గౌడ్, పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం), గంగుల కమలాకర్, చింతా ప్రభాకర్ (సంగారెడ్డి)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా**;**

అ.రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలకు బాహ్యవలయ రహదారులను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ. అయితే, ఇప్పటివరకు ఎన్ని పట్టణాలకు ఈ బాహ్యవలయ రహదారులను మంజూరు చేశారు; ప్రస్తుతం సదరు పనులు ఏ దశలో ఉన్నాయి;

ఇ. వాటి నిమిత్తం, ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (తుమ్మల నాగేశ్వర రావు):**

అ.అవునండీ.

ఆ. I ప్రభుత్వం మూడు పట్టణాలకు బాహ్యవలయం రహదారులను మంజూరు చేసింది. అవి, గజ్వేల్ పట్టణానికి రూ.223.35 కోట్ల మొత్తంతో వలయ రహదారి, ఖమ్మం పట్టణానికి రూ.209.00కోట్ల మొత్తంతో వలయ రహదారి భాగం, మహబూబ్‌నగర్‌కు రూ.96.70 కోట్ల మొత్తం వలయ రహదారి భాగం.

II. గజ్వేల్ వలయ రహదారి పని పురోగతిలో ఉంది. ఖమ్మం వలయ రహదారి భాగానికి డి.పి.ఆర్ రూపొందించడమవుతుంది. మహబూబ్‌నగర్ వలయ రహదారి భాగం కోసం ఏజెన్సీని ఖరారు చేయగా, పనిని ప్రారంభించవలసి ఉంది.

III. జనగాం, వరంగల్ వలయ రహదారులకు డి.పి.ఆర్‌లను రూపొందించడమవుతున్నది.

ఇ) వలయ రహదారుల కోసం రూ.20.00కోట్లను ఖర్చు చేయడమయింది.

**శ్రీ ఆరూరి రమేష్:– అధ్యక్షా,** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, రహదారుల అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధతో ఎన్.హెచ్.ఏ కానీ, స్టేట్ రోడ్లు కానీ, చాలా అభివృద్ధి చేయడంతోపాటు ఔటర్ రింగ్‌రోడ్లపై దృష్టి పెట్టిన పరిస్థితులను గమనిస్తున్నాము. ముఖ్యంగా మహానగరమైన హైదరాబాద్ రింగ్‌రోడ్డు వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా మహా రింగురోడ్డు కోసం ప్రణాళికలు తయారు చేస్తున్నట్టు తెలిపిన విషయాలను పత్రికల్లో చూశాము. ముఖ్యమంత్రి గారు వరంగల్‌ను పర్యటించినప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు కోసం మాట ఇచ్చారు. ఆ విషయం పరిశీలనలో ఉందని, డి.పి.ఆర్ కూడా పూర్తైందని మంత్రి గారు చెప్పారు. దీని విషయమై భూసేకరణ జరిగిందా, ఎన్ని రోజుల్లో ఈ పనులు పూర్తవుతాయి. ఈ మార్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించి, ఆ రింగురోడ్డును ఈ సంవత్సరమే పూర్తి చేస్తారా అనే విషయాలు తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ వి.శ్రీనివాస గౌడ్:–** అధ్యక్షా, నగరాల్లో జనాభా రోజు, రోజుకీ పెరిగి పోతున్నది. దాదాపు 40శాతానికి వస్తున్నది. వాహనాల సంఖ్య కూడా అదే విధంగా పెరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రస్తుతం దాదాపు 96లక్షల,600 వాహనాలు ఉన్నాయి. అంటే, జనాభా కంటే 25శాతం ఎక్కువ వాహనాలు ఉన్నాయి. జనాభా పెరిగి వాహనాలు ఎక్కువయ్యాయి. హైవేస్ అన్నీ కూడా ప్రధాన నగరాల మధ్య నుండి వెళ్లడం వల్ల, వాహన రాకపోకల వల్ల ప్రమాదాలు జరగడం, ప్రజలకు ఇబ్బంది కలగడం వంటివి జరుగుతున్నాయి.

గతంలో రహదారులు వేసినప్పుడు విజయవాడ నుంచి కోదాడ వరకు వేశారు. కానీ కోదాడ నుంచి హైదరాబాద్‌కి రహదారి వేయడానికి మాత్రము ఎన్నో గొడవలు పడితే కానీ రహదారులు వేయలేదు. ఔటర్ రింగ్ రోడ్లు, బైపాస్ రోడ్లు కూడా వాళ్ల ప్రాంతంలోనే వేసుకునేవారు. గతంలో హైదరాబాద్‌లో బలమైన నాయకులు గొడవ చేస్తే తప్ప రహదారులు వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారు అన్ని రంగాలను అభివృద్ధి చేస్తుండంతోపాటు, పట్టణాలు అభివృద్ధి కావాలంటే, ఫ్లాన్డ్ సిటీగా ఉండాలని, అంటే, ఔటర్ రింగ్ రోడ్లు, ఇన్నర్ రింగ్ రోడ్లు, జంక్షన్స్‌ను

అభివృద్ధి పరచుకోవాలని భావించి, పట్టణాన్ని చూడగానే పట్టణంలా కనిపించే విధంగా, ఈ రోజు చాలా వరకు రహదారులు మంజూరు కావడం జరిగాయి.

గత 30 సంవత్సరాల నుంచి మహబూబ్‌నగర్‌లో ఔటర్ రింగ్ రోడ్డు, బైపాస్ రోడ్డు వస్తుందని వింటున్నాము, చాలాసార్లు పత్రికల్లో కూడా చూశాము. గతంలో ఈ విషయాలు కాగితాలకే పరిమితమయ్యాయి అధ్యక్షా. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లగా, మా జిల్లా నాయకుల సమక్షంలో, ఇ అండ్ సి గారిని పిలిపించి, ఈ రోజే రహదారులు మంజూరు చేయమని, మూడు గంటల్లో జీ.ఓ. ఇష్యూ చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తూ, మా జిల్లా తరపున ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఔటర్ రింగ్ రోడ్డంటే చుట్టూ వలయంగా ఉండాలి, కానీ మాస్టర్ ప్లాన్‌లో 50శాతం బైపాస్ రోడ్డు, ఎస్.యు.ఎస్ కాలువ నుంచి పాలమూరు యూనివర్సిటీ వరకు రూ.100కోట్లతో, 9.50కిలోమీటర్ల రహదారిని మంజూరు చేయడం జరిగింది. టెండర్ల ప్రక్రియ పూర్తైంది. భూసేకరణ కూడా చేస్తున్నారు. వారం, పది రోజుల్లో ఈ పనులను ప్రారంభిస్తారు. కాని దాని ఆపోజిట్ రోడ్డులో అప్పన్నపల్లి నుంచి బోయపల్లి గేటు, టి.డి గుట్ట, ఎర్రముల్లి గుట్ట, వీరన్న పేట నుంచి ఇంకొక ఔటర్ రింగ్‌రోడ్డు కలిసేది ఉంది. ఇది మాస్టర్ ప్లాన్‌లో అప్రూవ్ అయిపోయింది.

**11.30 ఉ.** డైరెక్టర్ ఆఫ్ టౌన్‌ప్లాన్‌లో కూడా అప్రూ అయింది. ఆ రోడ్డును కూడా శాంక్షన్ చేసినట్లయితే అవుటర్ రింగ్ రోడ్డుగా భావిస్తాము. దీనితోపాటు అవుటర్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీగా ఉన్న టౌన్‌లో అక్కడక్కడ జెంక్షన్స్ ఇంప్రూమెంట్ చేసి, మోడ్రన్ లైటింగ్ పెడితే, టౌన్ కూడా అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. బైపాస్ రోడ్డుకు నేషనల్ హైవేకు మధ్యన మూడు కిలోమీటర్ల గ్యాప్ ఉన్నది. జూటప్లల్లి దగ్గర హైవేకు ఈ బైపాస్ రోడ్డుకు కనెక్టివిటీ చేయాలి. అక్కడ 600ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. అక్కడ ఇండస్ట్రీస్, పార్మాకంపెనీలు అగ్రికల్చలర్ గోడౌమ్స్ పెట్టినట్లయితే బాగుంటుంది. ఏయిర్‌పోర్టుకు 40నిమిషాల్లో పోయో అవకాశం ఉంది. టౌన్‌లో ఉన్నటువంటి ఆర్ అండ్ బి రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. దాని కోసం ముప్పై కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. జంక్షన్ ఇంప్రూమెంట్స్ చేసి టౌన్‌ను సుందరీకరణ చేయాలని కోరుతున్నాను.

**శ్రీ గంగుల కమలాకర్:–** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఖమ్మం మరియు మహబూబ్ నగర్, గజ్వేల్ ఔటర్ రింగ్ రోడ్డు, కరీంనగర్ అవుటర్ రింగ్ రోడ్డు ఉన్నట్టూ ఎక్కడా కనపడలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రప్రథమంగా కరీంనగర్‌కు వచ్చినప్పుడు అవుటర్ రింగ్ రోడ్డు ఇస్తామని చెప్పారు. నేషనల్ హైవే ఆథారిటి ఇండియా వాళ్లు అవుటర్ రింగ్ రోడ్డును సర్వే చేస్తున్నట్లు తెలిసింది. గౌరవ మంత్రిగారు కరీంనగర్‌కు అవుటర్ రింగ్ రోడ్డును నిధులను ఎన్.హెచ్.ఎ ద్వారా ఇస్తున్నారా? ఏ నిధుల ద్వారా రింగ్‌రోడ్డును ఏర్పాటు చేస్తున్నారో చెప్పాలి. ఇంత వరకు ఆ పనులు ఏ స్టేజ్‌లోఉన్నాయి. డిపిఆర్ జరిగిందా. ల్యాండ్ అక్విజిషన్ జరిగిందా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ చింతా ప్రభాకర్:–** అధ్యక్షా, సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సంబంధించి అత్యవసరంగా, అనివార్యంగా అవుటర్ రింగ్‌రోడ్డు కావాలని చాలా సార్లు ప్రతిపాదనలు ఇవ్వడం జరిగింది. ఎస్.ఇ గారు, ఇ.ఇ. గారు ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు, మంత్రిగారి ఆదేశాల మేరకు, 45కిలోమీటర్లతో 200కోట్ల అంచనాలతో అవుటర్ రింగ్ రోడ్డు కు సంబంధించి ప్రపోజల్ పంపించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే రోడ్డు ఉండడంతో అక్కడ కళాశాలలకు, పాఠశాలలకు, ఇంజనీరింగ్ కాలేజీలకు, మెడికల్ కాలేజీకి, షుగర్ ఫ్యాక్టరీకి, బీర్ ఫ్యాక్టరీకి ఇలా ఎక్కడికి వెళ్లాలన్నా ఒకేదారి ఉన్నది. కాబట్టి అవుటర్ రింగ్ రోడ్డు అత్యవసరం కాబట్టి ఎప్పటిలోపు దాన్ని పూర్తి చేస్తారో మంత్రిగారు చెప్పవల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి (జనగాం):–** అధ్యక్షా, బైపాస్ రోడ్డు గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇటీవల బైపాస్ రోడ్డు గురించి ప్రశ్న వచ్చింది. మంత్రిగారు మహరాష్ట్ర తెలంగాణ లింక్ బ్రిడ్జి ఓపెన్ చేయడానికి ఆ రోజు వెళ్లడం వల్ల ఆ ప్రశ్న పోస్ట్‌పోన్ అయింది. మంత్రిగారు ఆ విషయం కూడా చెప్పారు. జనగామాలో బైపాస్ రోడ్డు పని సగం అయింది. మిగతా సగం వెంటనే చేయాలని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం డి.పి.ఆర్.లను కూడా ఇచ్చామని చెప్పింది. ఆ

విషయంలో పూర్తిగా క్లారిటీ రాలేదు. దాన్ని వెంటనే టేకప్ చేసి డిపిఆర్ రిపోర్టు తయారు చేసి పంపించి వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః–** అధ్యక్షా, అవుటర్ రింగ్‌రోడ్డుకు సంబంధించి గౌరవ సభ్యులందరూ ఆత్రుతతో ఉన్నారు. ఈ మధ్యకాలంలో శాంక్షన్ అయిన జాతీయ రహదార్లు అన్ని పట్టణాల ద్వారా వెలుతున్నాయి. అన్ని జాతీయ రహదార్లకు డిపిఆర్‌లు తయారవుతున్నాయి. రమేష్‌గారు హైదరాబాద్ గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు హైదరాబాద్ జాతీయ రవాదార్ల గురించి స్వయంగా గడ్కరిగారితో మాట్లాడారు. భవిష్యత్‌లో హైదరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు ఉన్నటువంటి అవుటర్ రింగ్ రోడ్డు కాకుండా, రీజనల్ రింగ్ రోడ్డుగా సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్, ఇబ్రహీం పట్నం ఆమాన్‌గల్, షాద్‌నగర్, చేవేళ్ల, శంకర్‌పల్లి, ఈ పట్టణాలన్నింటిని కలుపుతూ ఒక రీజనల్ రింగ్ రోడ్డును జాతీయ రహదారులుగా ప్రకటించబడింది. 338కిలోమీటర్లు మేరకు ఈ రహదారిని వేయాలని కోరారు. దానికి డిపిఆర్‌లు తయారవుతున్నాయి. ఇప్పటికే శంకర్‌పల్లి కంది మనం స్వంతంగా చేస్తున్నాము. మిగతావి కూడా జాతీయ రహదార్ల సంస్థతో వేయిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సంగారెడ్డి రహదారి పరిశీలనలో ఉన్నది. ఈ రీజనల్ రింగ్ రోడ్డులోనే దానికి డిపిఆర్ తయారు చేస్తున్నాము. వరంగల్‌కి సంబంధించి భూసేకరణ ప్రక్రియ మొదలవుతుంది. మూడు నెలల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ గారు చెప్పారు. రేపు, ఎల్లుండి లోపు డెప్యూటి సిఎంగారితో ఒక మీటింగును ఏర్పాటు చేసి వరంగల్ అవుటర్ రింగ్ రోడ్డును త్వరలోనే పూర్తి చేసే చర్యలన్నీ తీసుకుంటామని మనవి చేస్తున్నాను. శ్రీనివాస్ గౌడ్‌గారు ముఖ్యమంత్రిగారి మీద ఒత్తిడి తీసుకొని వచ్చి 96.67కోట్లు శాంక్షన్ చేయించడం జరిగింది. టెండర్లను పిలిచాము. రేపో, మాపో పనులు కూడా ప్రారంభమవుతాయి. వేరొక ప్రక్క జాతీయ రహదారి ద్వారా తీసుకోవాలనే ఉద్దేశంతో డిపిఆర్ తయారు చేయిస్తున్నాము. మహబూబ్‌నగర్‌కు రెండు ప్రక్కలా కూడా జాతీయ రహదారి నుంచి ఒక ప్రక్క ,రాష్ట్రప్రభుత్వం ఒక ప్రక్క రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది. జనగాం పట్టణానికి 9కిలోమీటర్లు ఎన్‌హెచ్ లైన్ వచ్చింది. మిగిలిన ఆరు కిలోమీటర్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా డిపిఆర్‌లు జరుగుతున్నాయి. జనగాం పట్టణానికి అవుటర్ రింగ్ రోడ్డు పూర్తవుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కరీంనగర్ పట్టణానికి సంబంధించి ఎన్‌హెచ్ఎ, ఎన్‌హెచ్ఐ ఆధ్వర్యంలో బైపాస్‌లు నిర్మించేందుకు డిపిఆర్‌లు తయారు చేయడం జరుగుతుంది.

MR. SPEAKER: The Question-Hour is over.

## అర్జీ సమర్పణ

**శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః–**తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పిటీషన్ కమిటికి ఇంతవరకు ధరఖాస్తులు రాలేదు. మీ ద్వారా పిటీషన్ కమిటీకి ధరఖాస్తులు ఇస్తున్నాను. ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎస్.సి కార్పోరేషన్ నుంచి 80శాతం సబ్సిడితో బ్యాంకు లింకేజీలు రాకుండా చాలా ఆలస్యం అవుతుంది. నల్గొండ జిల్లా నారాయణ్‌ఖేడ్‌లో దళితులకు ఇచ్చిన అసైన్ భూమి దుర్వినియోగం అవుతున్నది. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లలో దినసరి వేతనం మీద పని చేస్తున్నటువంటి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు దినసరి భత్యం అనేక సంవత్సరాల నుంచి పెరగలేదు. గతంలో మహిళా కానిస్టేబుల్‌కు ప్రమోషన్ ఉండేది. ఇటీవల జి.ఓలు 186,187 తీసుకొచ్చి మహిళా కానిస్టేబుల్‌కు ఉండేటువంటి స్పెషల్ రిజర్వేషన్లును ప్రభుత్వం రద్దు చేసింది. ఈ విషయాలకు సంబంధించిన పిటీషన్లు మీకు సమర్పిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః–

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

శ్రీ కె.జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు, శ్రీ జి.కిషన్‌రెడ్డిగారు వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

శ్రీ సున్నం రాజయ్య గారు ప్రైవేటు పాఠశాలల్లో మరియు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఫీజుల నియంత్రణ గురించి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

MR. SPEAKER: Now, Tea break for 15 minutes.

(The House then adjourned at 11.40 A.M for Tea break.)

**(THE HOUSE REASSEMBLED AT 12.05 P.M.)**

**(HON'BLE SPEAKER IN THE CHAIR)**

## 2017–2018 సం.పు వార్షిక ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2017-18

**MR. SPEAKER:-** Now, I request the Minister for Irrigation to move the Demands.

**SRI T. HARISH RAO:-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.22667,96,95,000/- under Demand No.XXXIII (33) – Major and Medium Irrigation."

" That the Government be granted a sum not exceeding Rs.2293,15,75,000/- under Demand No. XXXIV (34) – Minor Irrigation. "

**SRI T. HARISH RAO (DEPUTIZING THE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT):-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.5599,00,16,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

**SRI JUPALLY KRISHNA RAO:-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs. 7359,95,75,000/- under Demand No. XXXI (31) – Panchayat Raj."

" That the Government be granted a sum not exceeding Rs.7443,31,64,000/- under Demand No. XXXII (32) – Rural Development."

**SRI TUMMALA NAGESWARA RAO:-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.5107,14,63,000/- under Demand No.XI (11) – Roads, Buildings and Infrastructure Investment."

**SRI G. JAGADISH REDDY:-** Speaker Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.4203,21,43,000/- under Demand No.XXXV (35) – Energy."

## కోత తీర్మానముల ప్రతిపాదన

## (అనుబంధం–1)

**DEMANDS FOR GRANTS FOR THE YEAR 2017-2018**

**DEMAND NO. XVII - MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT**

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

గత ఆర్థిక సంవత్సరం (2016–2017) లో మున్సిపల్ శాఖకు కేటాయింపు మేరకు నిధులను ఖర్చు చేయనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్దీకరించనందుకు నిరసనగా.

Sri C.Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో మున్సిపల్ రహదారుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

G.H.M.C. పరిధిలో Metro Rail నిర్మాణ పనులు మందకొడిగా జరుగుతున్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

G.H.M.C. పరిధిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికను పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించ నందుకు.

Sri C.Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలలో పార్కుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైనప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ పారిశ్రామిక వ్యర్థాల మరియు మురికి నీరు కారణంగా కలుషితం అవుతున్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోనందుకు నిరసనగా.

Smt. N. Padmavathi Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక మున్సిపల్ నగరాలలో త్రాగునీటి సరఫరా సరిగ్గా లేనప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నందుకు నిరసనగా.

Sri C.Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

G.H.M.C. పరిధిలోని పలు శివారు ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైనందుకు నిరసనగా.

Sri T. Ram Mohan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

పైపుల లీకేజీ మరియు అస్తవ్యస్త నిర్వహణ కారణంగా G.H.M.C. పరిధిలోని అనేక ప్రాంతాలలో కలుషిత త్రాగునీరు సరఫరా జరుగుతున్నందుకు నిరసనగా.

Sri C.Vamshi Chand Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

G.H.M.C. పరిధిలోని పలు పార్కులు మరియు ముఖ్య కూడళ్ళలో నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికివేస్తున్నందుకు నిరసనగా.

Sri Chintala Rama Chandra Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రోడ్ నెం. 2 బంజారాహిల్స్ సాగర్ సొసైటీ నుండి శ్రీనగర్ కాలనీ రోడ్డు వెడల్పు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

కృష్ణానగర్ నుండి అన్నపూర్ణ స్టూడియో 60 ఫీట్ రోడ్ వెయ్యనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

పద్మాలయా స్టూడియో (ఫిలింనగర్) దగ్గర పద్మాలయా అంబేద్కర్‌నగర్, ప్రశాంత్ నగర్ దగ్గర 60 ఫీట్ రోడ్ వెడల్పు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

పంజాగుట్ట వెంటరమణా కాలనీ నుండి శ్రీధర్ ఫంక్షన్ హాల్ మీదుగా ఖైరతాబాద్ చౌరస్తా వరకు 60 ఫీట్ రోడ్డు వెడల్పు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఖైరతాబాద్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ( ICICI Bank ) దగ్గర పని ప్రారంభించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జూబ్లీహిల్స్ – ఫిలింనగర్ గౌతమ్‌నగర్ చౌరస్తా రెండంతస్తుల కమ్యూనిటి హాల్ పూర్తి అయినా ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఎర్రమంజిల్ కాలనీ పంజాగుట్ట నుండి వయా నాసర్ స్కూల్ – రాజభవన్ రోడ్డు వరకు 60 ఫీట్ రోడ్డు వెడల్పు చేయనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జైస్వాల్ గార్డెన్, గొల్నాక డివిజన్‌లో కలుషిత నీరు సరఫరా చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఓల్డ్ జైస్వాల్ గార్డెన్, గొల్నాక డివిజన్‌లో పవర్ బోరు రీపేర్ చేయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఖాద్రిభాగ్, గోల్నాక డివిజన్‌లో స్ట్రీట్ లైట్లు రిపేరు మరియు కొత్త బల్బులు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జైస్వాల్ గార్డెన్, గొల్నాక డివిజన్‌లో ప్యాచ్ వర్క్ (రోడ్లు) చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

ఎరుకలబస్తి బతుకమ్మకుంట బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో కలుషిత నీరు సరఫరా చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

బతుకమ్మకుంట బాగ్ అంబర్‌పేట డివిజన్‌లో డంపింగ్ యార్డ్ అక్కడ నుండి పూర్తిగా తరలించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రెడ్ బిల్డింగ్ చౌరస్తా నుండి స్టార్ హోం అపార్ట్‌మెంట్ వరకు బాగ్ అంబర్‌పేట్ డివిజనలో కొత్త రోడ్డు నిర్మాణం చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

రామకృష్ణనగర్, బాగ్ అంబర్‌పేట్‌లో డ్రైనేజీ లైన్ వేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

సోమసుందరనగర్, బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్ పూర్తి చేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

తులసీరాంనగర్ (లంక) నుండి అలీకేఫ్ సిగ్నల్ వరకు ఉన్న సెంట్రల్ మీడియా పార్క్ నిర్వహణ సక్రమంగా చేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

మారుతీనగర గొల్నాక డివిజన్లో రోడ్డు ప్యాచ్ వర్క్ రిపేరు చేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

లక్ష్మీనగర్, గొల్నాక డివిజన్‌లో రోడ్డు పవర్‌బోర్ రిపేరు చేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

గంగానగర్, గొల్నాక డివిజన్‌లో డ్రైనేజి పైపులను కొత్తవి వేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

జైస్వాల్ గార్డెన్, గొల్నాక డివిజన్లో డ్రైనేజీ కొత్త పైపులైను వేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

అంబర్‌పేట డివిజన పటేల్‌నగర్ రోడ్డు పూర్తిగా బాగుచేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మున్సిపాలిటీ నుంచి తునికి మెట్ల వరకు ప్రతిపాదిత రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

నల్గొండ జిల్లా దేవరకొండ నగర పంచాయతి కి మంచినీరు సరఫరా మెరుగుపరచనందుకు.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సరిచేయనందుకు

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో (లేబర్ అడ్డా) నెహ్రూ పార్క్ వద్ద పబ్లిక్ యూరినేషన్ లేనందున.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

అంబర్‌పేట్ ఏరియాలో గల శంకర్ మఠ్ గుడి దగ్గర చెత్తకుండీలు తొలగించడం, నల్లకుంటలో కూరగాయల మార్కెట్‌లో వీధిదీపాలు, లారీ అసోసియేషన్ దగ్గర డ్రైనేజీ, స్ట్రీట లైట్స్ లేనందున.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

కామారెడ్డి జిల్లా ప్రధానమైన రోడ్డు, గాడీరోడ్‌లో చెత్త దుర్గంధం శుభ్రం చేయనందున.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

కరీంనగర్‌లో పబ్లీక్ టాయిలెట్స్, పొల్యూషన్ ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయనందున.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

నిర్మల్ జిల్లాలో బస్టాండ్‌లో సౌకర్యం బాగాలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

అంబర్‌పేట్ అసెంబ్లీ, 6 నెంబర్ 'X' Road Flyover Bridge నిర్మాణానికి కావలసిన భూసేకరణ పనులు అలస్యం కావడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరం అంబర్‌పేట్ అసెంబ్లీ పరిధిలో అనేక కమ్యూనిటి నిర్మాణ పనులు నత్తనడక నడుస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరం అంబర్‌పేట్ అసెంబ్లీ పరిధిలోని అనేక G.H.M.C. పార్కులను పూర్తి నిర్లక్ష్యం చేసి వాటిని నిర్వీర్యం చేయడం. కొత్త పార్కుల ప్రతిపాదనలు సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని పాతపట్నం పరిధిలో మెట్రో రైలు నిర్మాణ పనులు ఇంతవరకు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ మెట్రో రైలు పనులు నత్త నడక నడుస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని 100 గజాల కంటే తక్కువ స్థలంలో నిర్మించుకున్న ఇంటి యజమానుల వద్ద విపరీతంగా పన్నులు వేసి వేదిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలో అంబర్‌పేట 6 నెం. X రోడ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కావల్సిన భూసేకరణ పనులు చేపట్టటంలో విపరీతంగా అలస్యం అవుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలో అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలోని గొల్నక డివిజన్‌లో హర్రాజ్‌పెంట స్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలో అంబర్‌పేట పరిధిలోని అనేక ప్రాంతాలలోని G.H.M.C. రోడ్లను ప్రైవేటు కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు విచ్చలవిడిగా త్రవ్వేస్తున్న అట్టి గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాద్ నగరంలో అంబర్‌పేట పరిధిలో మెట్రో వర్క్స్ వారి అధ్వర్యంలో మంచి నీటి సరఫరా అన్ని ప్రాంతాలలో అందరికి అందకపోవడం, కలుషితమైన నీరు రావడం, భూగర్భ డ్రైనేజి పొంగి బస్తీలు, రోడ్ల పైన ప్రవహించడం పట్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

అంబర్‌పేట అసెంబ్లీలోని అనేక ప్రాంతాలలో, బస్తీలలోను కాలనీలలోను, చెట్లు పెరిగి వీధి లైట్ల వెలుగుకు అడ్డం రావడం వలన ఆ స్థంబాలను క్రిందికి దించాలని చెప్పినప్పటికి G.H.M.C. నిర్లక్షానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development Rs. 100/-

హైదరాబాదు నగరంలోని అంబర్‌పేట్ అసెంబ్లీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికుల కొరతని తగ్గించడానికి కార్మికుల సంఖ్యను పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని సైదాబాద్ మండలం, ఐ ఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో 120,121,122 సర్వే నెంబర్లలో 5 వేల మంది ఇండ్లు లేని నిరుపేదలు 30 ఎండ్ల నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వీరికి ఇండ్ల పట్టాలు, ఇంటి నిర్మాణం, రోడ్లు, డ్రైనేజి. మంచినీటి సరఫరా వంటి వౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు, డబుల్ బెడ్రూమ్ స్కీంలో ప్రాధాన్యత ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, కనీస వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తే, ఒక్క హైదరాబాద్ వరకే వేతనాలు పెంచి రాష్ట్రంలో వున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అమలు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

మున్సిపల్ కార్మికుల వేతనాలు హైదరాబాదులోనే పెంచి, రాష్ట్ర వ్యాపితంగా పెంచామని ఆర్థిక శాఖ మంత్రిగారు సభకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాదు మహానగరంలో రోడ్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉన్నా – వేసిన చోటే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వేయటం, అవసరమైన చోట రోడ్లు వేయకుండా ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాదు మహానగరంలో పార్కుల నిర్వహణ అధ్వాన్నంగా ఉన్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాదు నగరంలో Slum ఏరియాల్లో రోడ్లు, మురుగు కాలువలు, మంచినీరు, వంటి మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాదు నగరంలో డబుల్ బెడ్ రూమ్ స్కీం ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాదు, రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో మురికి వాడలలో నివసిస్తున్న పేదల ఇండ్లను క్రమబద్ధీకరించ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

గత రెండు సంవత్సరాల నుండి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌కు కేటాయించిన నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని ఎం.ఎం.టి.ఎస్. రెండవ ఫేస్‌కు నిధులు కేటాయించకపోవడం, దానిని పూర్తి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని నాలాలు, సివరేజ్, శివారు ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి చేయనందుకు మరియు మంచి నీటి సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలో మురికివాడల అభివృద్ధికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలో జియాగూడ, గౌలిపురలలో స్లాటర్ హౌజ్‌ల నిర్మాణం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని పాత నగరంలో మెట్రో పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని పాత నగరం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని ఎల్. ఆర్. ఎస్., బి.ఆర్. ఎస్. సందర్భంగా పెనాల్టీ, ఫైన్ పేరుతో మరియు ఆస్తి పన్ను వసూలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా సౌకర్యార్థం ఆర్.టి.సి. బస్సులు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 5599,00,16,000/- for Municipal Administration and Urban Development. Rs. 100/-

హెచ్.ఎం.డి.ఏ. జి.హెచ్.ఎం.సి.లలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల ప్రజలకు తగిన సర్వీసులు అందించలేక పోతున్నారు. వెంటనే ఇట్టి పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXI - PANCHAYAT RAJ**

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీలలో రహదారుల నిర్వహణ సక్రమంగా లేనప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీలలో లక్ష్యాల మేరకు ఉపాధి హామి పథకం ద్వారా పనులను చేపట్టనందుకు నిరసనగా.

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామ పంచాయితీ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీలకు నిధులు మరియు నిధుల బదలాయింపు విషయంలో పారదర్శకతను పాటించనందుకు నిరసనగా.

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీ కార్యాలయాల్లో మౌలిక సదుపాయాల కొరత ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీలలో సురక్షిత సాగునీటి సరఫరా జరపనందుకు నిరసనగా.

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీ కార్యాలయాల్లో తగినంత సిబ్బంది లేనప్పటికి వారి భర్తీకి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

రాష్ట్రంలోని అనేక పంచాయితీలలో నిధుల కొరత ఉన్నప్పటికి ఆయా పంచాయితీల పరిపుష్ఠితకు ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం మండలం, ఎదిర గ్రామంలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా వున్నందున వెంటనే ఆ గ్రామానికి మంచి నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

భద్రాచలం పట్టనంలో మంచి నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున పట్టణ వాసులు, దేవాలయానికి వస్తున్న వేలాది భక్తుల యిబ్బందులను తీర్చడానికి ఈ సంవత్సరమే మిషన్ భగీరథ పథకాన్ని వర్తింపజేసి పట్టణానికి త్రాగు నీరు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించనందుకు నిరసనగా.

Sri G. Kishan Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామ పంచాయితీలో వెంకటరమణ, నారాయణనగర్ కాలనీల్లో రోడ్లు, లైట్లు, మురికి కాల్వలు తీయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

కామారెడ్డి జిల్లాలో బాన్సువాడలో ప్రధాన రోడ్లు బాగలేక పోవడం డ్రైనేజి వ్యవస్థ లేకపోవడం డివైడర్‌ని ఏర్పాటు చేసి రోడ్లను పెద్దగా చేయకపోనందున.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం సాయిరెడ్డి గూడెం – ఉమ్మాపురం రోడ్డు పూర్తి చేయనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం రాయిక్ గూడెం – వర్కాల రోడ్డు మరమ్మత్తులు చేయనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామం నందు పూర్తి స్థాయిలో ఇంటర్నల్ రోడ్లు నిర్మించనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామమునకు ఖమ్మం – సత్తుపల్లి రహదారి నుంచి గ్రామానికి ప్రతిపాదిత పక్కా రోడ్డు నిర్మించనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

భూపాలపల్లి (జయశంకర్) జిల్లా, గోవిందరావుపేట మండలం కర్లపల్లి నుంచి గుండ్ల వాగు వరకు పక్కా రోడ్డు వేయనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

కరీంనగర్ జిల్లా అర్నకొండ నుంచి పెద్దాపూర్ (చొప్పదండి మరియు జూపల్లి మండలాలు) వరకు రోడ్డు వేయనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

సిద్ధిపేట జిల్లా మిర్‌దొడ్డి మండల కేంద్రంలో సి.సి. రోడ్లు నిర్మించనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

మెదక్ జిల్లా అల్లాదుర్గు పూర్తి మండలానికి ప్రతిపాదిత తాగు నీటి/ సాగునీరు సౌకర్యము కల్పించనందుకు.

To reduce the allotment of Rs. 7359,95,75,000/- for Panchayat Raj Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట పట్టణానికి ప్రతిపాదిత తాగునీటి సౌకర్యం కల్పించనందుకు అవసరమైన ఫిల్టర్ బెడ్‌లు నిర్మించనందుకు (సంగెం మండలంలో)

**DEMAND NO. XXXII - RURAL DEVELOPMENT**

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు సొంత గృహ సదుపాయాన్ని కల్పించనందుకు నిరసనగా.

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు పరచనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో పారిశుద్ధ్య మరియు వీధిలైట్ల నిర్వహణ సక్రమంగా లేనందుకు నిరసనగా.

Sri G. Chinna Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలో త్రాగునీటి కొరత తీవ్రంగా ఉన్నప్పటికి ఎటువంటి చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

Dr. J. Geetha :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలోను ఇంటర్‌నెట్ వ్యవస్థతో అనుసంధానం చేయనందుకు నిరసనగా.

Sri D. Kishan Reddy :- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

పరిగి మేజర్ గ్రామ పంచాయతీ (వికారాబాద్ జిల్లా)లో స్మశాన వాటిక నిర్మాణము గురించి.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో 25 ఏళ్ల క్రితం అమర్చిన మంచినీటి పైప్‌లైన్లు మార్చనందుకు.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో డ్రైనేజీ, సి.సి. రోడ్ల మరమ్మతులు చేయనందుకు.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కేంద్రంలో స్మశాన వాటికలో ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నందుకు.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో ఇంటర్నల్ రోడ్లు బాగాలేనందుకు.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ, త్రాగు నీటి వ్యవస్థ, ఇంటర్నల్ రోడ్లు బాగా లేనందున.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలోని స్మశన వాటికల్లో కనిస సౌకర్యాలు నీటి వ్యవస్థ కూడా లేనందున.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామ పంచాయతీ పరిధిలోని బాపునగర్‌లో కమ్యునిటీ హాల్, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేనందున.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలోని ఐ.ఎ.పై క్రింద నిర్మించిన ఇళ్ళ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నందున.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

స్వచ్ఛ భారత్ కింద మరుగుదోడ్ల నిర్మాణం బిల్లులు నల్గొండ జిల్లా 35వ వార్డులో ఇవ్వనందున.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లిలో రాక్షిత మంచి నీటి కోసం ట్యాంకర్ నిర్మాణం చేయనందుకు.

To reduce the allotment of Rs. 7443,31,64,000/- for Rural Development Rs. 100/-

ہمارے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے کئی بار اس کے بارے میں کہا۔ اس کے ساتھ ساتھ پتھر گٹی کا جو بازار ہے، وہاں پر heritage کا کام شروع ہونے کے بعد مکمل نہیں ہوا۔ آپ کو اس کو فوری مکمل کرنا چاہئے۔ اگر آپ اس heritage کو اچھے سے develop کریں گے اور Charminar Pedestrianization Project کا کام آپ کر رہے ہیں تو اس کو لینا بہت ضروری ہے۔ اس کے ساتھ ساتھ آج کا جو اہم مسئلہ چل رہا ہے، میں آپ کے ذریعہ منسٹر صاحب کی توجہ چاہتا ہوں۔ اگر منسٹر صاحب اس تعلق سے دیکھیں گے تو آج Property Tax کا اہم مسئلہ ہے۔ ہر سال مارچ میں اگر property tax میں کوئی penalty یا interest arrears ہوتے تو وہ معاف کر دیتے تھے۔ اس مرتبہ وہ معاف نہیں ہوا ہے۔ تو آپ پراپرٹی ٹیکس پر جو پرانا interest لگا رہے ہیں، اس پر آپ penalty بھی لگا رہے ہیں، اس کو اگر آپ فوری waive off کر دیں گے تو آج پبلک کو بہت راحت ملے گی اور وہ آگے بڑھ کر property tax ادا کریں گے۔ اور ایک اہم مسئلہ جو پراپرٹی ٹیکس کا چل رہا ہے، آج جس بلڈنگ کو permission نہیں ہے، یہ کہہ رہے ہیں کہ permission بتاؤ۔ Forefathers کے زمانہ کی بلڈنگ ہے، اس کے پاس permission نہیں رہتا۔ اگر وہ permission نہیں بتاتا ہے، تو پہلے penalty 25% لگتی تھی، آج 100% penalty لگ رہی ہے۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ فرض کیجئے، میں نے غلطی کی، میں نے permission نہیں لیا، تو میری سزا میری سات نسلوں کو کیوں دی جائے ؟ آپ جو 100% penalty لگا رہے ہیں، وہ ایک سال کے لئے نہیں لگا رہے ہیں، وہ permanent tax ہو جا رہا ہے۔ اس کے بعد میرے سات نسلوں تک وہی penalty دیتے رہنا ہے۔ اس میں ذرا consider کیجئے صاحب۔ ایک اور چیز، آج شہر حیدرآباد میں جو ٹیکس enhance ہو رہا ہے، اس میں باہر سے لا کر ایک فوٹو لے رہے ہیں صاحب۔ ہمارے GHMC والے باہر سے فوٹو لے لیتے ہیں، اندر سے measurement نہیں کرتے۔ تو میں منسٹر صاحب سے ایک بات کہتا ہوں کہ حیدرآباد کا ایک پرانا محاورہ ہے: حیدرآباد نگینہ، اندر مٹی، اوپر چونا۔ ہم لوگ اندر سے کھوکلے ہیں صاحب۔ آپ ہمارے پر چونے کو دیکھ کر ہمارا ٹیکس مت فکس کیجئے۔ آج کچھ نہ کچھ مدد کیجئے صاحب۔ اگر آپ مدد کریں گے تو زیادہ بہتر رہے گا صاحب۔ اور شہر حیدرآباد میں آج فلائی اوورس کی ضرورت ہے صاحب۔ میں نے ایک multi level flyover کا proposal دیا تھا صاحب۔ ماں صاحب ٹینک کا جو فلائی اوور ہے، وہ ہاکی گراؤنڈ، اے سی گارڈس سے لے کر اگر آپ Pension Payment Office تک اسی کے اوپر سے ایک فلائی اوور ڈال دیں گے تو ٹرافک کا مسئلہ ختم ہوگا۔ ایک اور چیز، جو پی وی نرسمہا راؤ ایکسپریس وے کا جو فلائی اوور آ رہا ہے، سروجنی دیوی آئی ہاسپٹل کے پاس اترنے کے بعد ماں صاحب ٹینک سے یوٹرن لے کر اس کو پچی باؤلی یا شیخ پیٹ یا ٹولی چوکی جانا پڑتا۔ پچھلی بار میں نے آپ سے گزارش کی تھی۔ اس کو مہدی پٹنم تال نگر کے پاس exit دے دیجئے۔ چونکہ ایک exit تھا، ایک مندر کی وجہ سے وہاں پر قادر باغ کے پاس exit نہیں ہو رہا ہے۔ آپ اگر وہاں exit دے دیں گے تو شمس آباد سے آنے والی ٹرافک ادھر چلے جائے گی۔ آگے آپ کو congestion نہیں ہوگا۔ وہ بھی بہت ضروری ہے صاحب۔ ایک اور چیز، آپ نے پرسوں پانچ روپے کے کھانے کے بارے میں بتایا۔ یہ کھانا جب مجلس اتحاد المسلمین بلدیہ حیدرآباد میں اپنا Mayor رکھی تھی، اس وقت مجلس کی ایک سوچ تھی کہ غریبوں کو پانچ روپے کا کھانا کھلانا چاہئے۔ اس میں بیرسٹر اسد الدین اویسی صاحب نے خاص طور پر کہہ کر Standing Committee میں ایک resolution لیا تھا۔ اس کے بعد سے اس کھانے کا انتظام ہوا۔ آج آپ نے 109 meal centers قائم کئے ہیں۔ یہ گریٹر حیدرآباد میں کم ہوتے صاحب کیونکہ Corporators 150 میں 109 counters ہیں صاحب۔ وہ کافی کم ہوتے صاحب۔ تو میں آپ سے خواہش کرتا ہوں کہ آپ اس پر بھی توجہ دیجئے۔ اور ایک چیز، شہر سے جتنے بھی R&B roads جا رہے ہیں، ان کو فوری مکمل کیجئے صاحب۔ R&B roads کی وجہ سے آج problem ہو رہا ہے۔ بنڈلہ گوڑہ مین روڈ کے اوپر پچھلے تین سال سے ایک bridge بن رہا ہے۔ اس bridge کی وجہ سے diversion ہو رہا ہے۔ اس diversion کی وجہ سے ٹرافک جام ہو جاری ہے۔ اس کو آپ لیجئے، لوگ چل نہیں سک رہے ہیں صاحب۔ وہاں پر ایک بڑا culvert ہے۔ R&B والوں کو چاہئے کہ اس culvert کے پاس کام فوری کریں۔ ایک اور چیز، میں Municipal Corporation اور R&B کو ایک مشورہ دینا چاہتا ہوں کہ ہمارے تلنگانہ کو چھوڑ کر مہاراشٹرا میں اور ریلویز کے اندر pothole filling کے سلسلہ میں سیل میکس اور شیل میکس بول کر ایک material آتا ہے۔ اگر وہ pothole میں ڈال دیں گے تو وہ وہیں کا وہیں اگر بارش کا پانی بھی جمع ہوا ہو تو اس کو patch ہوتا۔ مگر ہمارے پاس وہ material استعمال نہیں کر رہے ہیں۔ ہمارے پاس صرف بی ٹی patch work ڈالتے جو کم سے کم پانچ دس فٹ کا ڈالنا پڑتا۔ وہ material تھوڑا costly رہتا، لیکن اگر ہم اس کو لیں گے تو وہیں کا وہیں patch ہو جاتا۔ جتنے بھی ہائی وے کو دیکھ رہے ہیں جیسے GMR والے ہیں، وہ تمام کے تمام اس material کو استعمال کر رہے ہیں سوائے GHMC اور R&B کے۔ تو میں چاہتا ہوں کہ آپ وہ material یہاں پر بھی استعمال کیجئے کیونکہ یہ ضروری ہے۔ ایک اور چیز، GHMC کے اندر residential areas میں سیل ٹاورس کا ایک problem چل رہا ہے۔ ہر آدمی سیل ٹاور کے بارے میں complaint کر رہا ہے، یہی کہہ رہا ہے کہ سیل ٹاور آنے کی وجہ سے ہمیں health problem ہو رہا ہے۔ آپ کچھ ایسا کیجئے کہ ان residential areas سے یہ سیل ٹاورس ہٹ جائیں۔ اور ایک چیز، ان لوگوں کو کچھ upgradation کے لئے لے کر آنے کے لئے کہئے، کیونکہ ہمارے بلدیہ کے منسٹر بیرونی ملک میں رہ کر آئے ہیں۔ وہاں کی کیا technique ہے ان کو مجھ سے بہتر معلوم ہے۔ اسی لئے وہ ضروری ہے۔ اور GHMC میں street lights کا مسئلہ ہے۔ آج آپ LED lights لے رہے ہیں جس کی وجہ سے پرانے street lights کا maintenance نہیں کر رہے ہیں۔ آپ LED lights کو فوری take up کر کے لگائیے۔ اور slaughter houses کے بارے میں میں کہوں گا کہ ضیا گوڑہ سلاٹر ہاؤز pending ہے۔ اور آج veternity میں dogs and monkeys کا جو مسئلہ ہے، اس کو آپ حل کیجئے۔ مچھروں کا جو مسئلہ ہے، اس مسئلہ میں زیادہ سے زیادہ دلچسپی لیجئے صاحب۔ یہ بے انتہا ضروری ہے۔ صاحب، parks and playgrounds کو بھی develop کیجئے صاحب۔ ایک اور چیز، پارکنگ لاٹ ہمارے پاس نہیں ہے صاحب۔ پرانے شہر میں پارکنگ لاٹ کا ایک foundation ڈالا گیا تھا۔ وہ ابھی تک مکمل نہیں ہوا۔ اور Birth and Death Certificates کے اندر ایک مرتبہ correction کا موقع دے دیجئے صاحب۔ اور حیدرآباد میٹرو ریل

پرانے شہر سے چلنا چاہئے۔ اکبرالدین اویسی صاحب نے بھی کہا کہ پرانے شہر میں جلد سے جلد میٹرو ریل کو لے کر آنا چاہئے۔ اور other municipalities and municipal corporations کے لئے پچھلے دو تین سال سے کوئی فنڈ نہیں دیا گیا۔ ان لوگوں کو بھی فنڈ دے کر جلد سے جلد develop کیجئے۔ ایک اور چیز، electricity کا جو مسئلہ ہے، آج electricity کے اندر ہم ایک زمانہ سے آپ سے کہہ رہے ہیں کہ جتنے بھی electric transformers ہیں، ان کو enhance کیجئے۔ اور ایک چیز، بنڈلہ گوڑہ ٹرانسفارمر شیڈ repair کے لئے بنانا چاہئے۔ اور underground cables کے لئے سی ایم صاحب سوچھ حیدرآباد کے تعلق سے مری چنا ریڈی انسٹیٹیوٹ میں لئے تھے۔ اس وقت کہا تھا کہ گھروں کے اوپر سے جتنے بھی وائر جا رہے ہیں، وہاں یو جی کیبل ڈالیں گے۔ وہاں جلد سے جلد یو جی کیبل ڈالئے صاحب۔ اور یہ Vigilance والے غریب لوگوں کو پریشان کر رہے ہیں۔ خواتین گھروں میں تنہا رہتے، وہاں پر گھس کر raid ڈال رہے ہیں۔ اس کے بارے میں سوچئے۔ اور electricity tariff کے سلسلہ میں بھی کچھ سہولت دیجئے۔ میں آپ کو یہی بتانا چاہتا ہوں صاحب۔ ایک اور چیز، حسین ساگر tank bund کے بارے میں جو کہا گیا تھا، اس کو بھی take up کیجئے صاحب۔ اور Minor Irrigation کے اندر اگر ہمارے Irrigation Minister شہر کے تالابوں کو لے لیں گے تو وہ بھی بہتر رہے گا۔ یہی چیز میں آپ کے ذریعہ کہنا چاہتا ہوں۔ ہمارے پاس کافی تالاب ہیں، میر عالم تالاب ہے، شاہ حاتم تالاب ہے، اور بھی دوسرے تالاب ہیں، ایسے تمام تالابوں کو بھی develop کرنا چاہئے۔ اگر یہ تالاب develop ہوں گے تو زیادہ بہتر رہے گا۔ صاحب، میں آپ کے ذریعہ منسٹر صاحب اور حکومت سے یہ کہنا چاہتا ہوں کہ غریب عوام پریشان ہیں۔ ان کو تمام سہولتیں فراہم کرنا حکومت کی ذمہ داری ہے۔ اور یہ property tax کے بارے میں، water bills کے بارے میں، illegal constructions کے نام پر جو penalty لگا رہے ہیں، ان تمام چیزوں پر دھیان دیتے ہوئے کام کیجئے۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب کچھ نہ کچھ بہتر reply دیں گے اور حکومت اس تعلق سے سوچے گی۔ مجھے یہ موقع دئے جانے پر میں میری پارٹی کی جانب سے آپ کا شکریہ ادا کرتا ہوں۔

1.10 మ. **శ్రీ కె.పి. వివేకానంద(కుత్బుల్లాపూర్):-** అధ్యక్షా, డిమాండ్లపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2017-2018 సంవత్సరం బడ్జెట్‌లో నగరాభివృద్ధికి సుమారు నాలుగు వేల అరవై రెండు కోట్లు కేటాయించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేయాలనే సంకల్పంతో హైదరాబాద్ నగరానికి బారీ బడ్జెట్‌ను కేటాయించినందుకు ధన్యవాదాలు. జి.హె.చ్.ఎం.సిలో రహదార్లకు మరియు మూసి నది సుందరీకరణకు రూ.1000కోట్లు, ఆధునిక వైట్ ట్యాపింగ్ రోడ్లకు రూ.370కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా బల్దియా చరిత్రలోనే తొలిసారిగా వెయ్యికోట్లు కేటాయించడం చాలా సంతోషం. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాజధానికి రాష్ట్రప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో ఈ కేటాయింపుల వలన మనకు అర్థమువుతుంది. రాష్ట్రంలోనే మూడో వంతు జనాభా ఉన్నటువంటి హైదరాబాద్ నగరానికి, గడచిన ఆరు సంవత్సరాలు చూసినట్లయితే ఎప్పుడు నగరానికి వెయ్యి కోట్లు కేటాయించలేదు. ఈ వెయ్యి కోట్లతో నగరంలో మిగిలి పోయిన పనులు పూర్తవుతాయనే విశ్వాసం నమ్మకం మాలో ఉన్నది.

జలమండలికి రూ.1420కోట్లు కేటాయించారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, ఈ ప్రాంతాలన్నింటిలో నీటి సమస్య ఉన్నది. వాటిని పరిష్కరించడానికి కృష్ణా, గోదావరి పనులకు రూ.670కోట్లు కేటాయించారు. ఇంత పెద్ద నగరానికి త్రాగు నీరు భద్రతను ఇంత వరకు ఏ ప్రభుత్వం కల్పించలేదు. ముఖ్యమంత్రిగారు శామీర్‌పేట్‌లోని జలాశయానికి రూ.200కోట్లు కేటాయించారు. నగర త్రాగు నీటికి ఈ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు భారీ కేటాయింపులు చేసింది. ముఖ్యమంత్రిగారు ఇంటింటికి నల్లా ఇస్తామని, 24గంటలు నీళ్లు ఇస్తామని గతంలో చెప్పినట్టుగానే ఇస్తున్నారు. హైదరాబాద్ కలల ప్రాజెక్ట్ మెట్రో రైలు. దీనికి రెండు వందల కోట్లు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం. మెట్రో స్టేషన్లను ఆధునీకరించాలని కోరుతున్నాను. నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ప్రయత్నంలో భాగంగా ఎమ్.ఎమ్.టి.ఎస్ రెండవ దశకు 206కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు. యాదాద్రి వరకు రైల్వే లైను రూపకల్పన చేయాలని ప్రతిపాదిస్తున్నారు కాబట్టి దానిని కూడా పూర్తి చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేసుకుంటున్నాను.

నగరంలో శాంతిభద్రతలు చాలా ముఖ్యమైన విషయం. గత సంవత్సరం శాంతి భద్రతల కోసం 240కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.509కోట్లను కేటాయించారు. ఇందులో సిసి కెమెరాలు అత్యంత కీలకమైనది. సిసి కెమెరాల ద్వారా ఎంత గణనీయంగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్ అయిందంటే, క్రైమ్ రేట్లు చాలా తగ్గిపోయాయి. ఇంకా ఆధునీకరిస్తూ రూ.185కోట్లు సిసి కెమెరాలకు కేటాయించి పది వేల కెమెరాలు పెట్టడానికి ప్రభుత్వం ముందుకు వచ్చి జి.హె.చ్.ఎం.సి ద్వారా అమలు పరుస్తున్నది. ఈ విధంగా చేయడం వలన రాజధాని తప్పకుండా స్మార్ట్ సిటీ అయ్యే అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ గురించి రూ.50కోట్లు, కమీషనరేట్లకు రూ.140కోట్లు కేటాయించడం నగర పౌరుల భద్రత వారి యొక్క ఆస్తుల రక్షణ కోసం ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహిస్తుందో మనకు

అర్థమవుతుంది. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా రూ.75వేలు ఇస్తామని మంత్రిగారు ప్రకటించినప్పుడు వారికి ధన్యవాదాలు. మేము శాసనసభ్యులుగా ప్రతి రోజు మూడు నాలుగు షాదీముబారక్ అప్లికేషన్ల మీద సంతకాలు పెడుతున్నందుకు గర్వపడుతున్నాము.

అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం ఇస్తున్నారు. పాత రంగారెడ్డి జిల్లాలో 1600 కేంద్రాల్లో గర్భిణీ బాధితులు ఉన్నారు. అనేక మంది దేశ నలుమూలల నుంచి పొట్ట చేతన పెట్టుకొని హైదరాబాద్ నగరానికి ప్రతి రోజు వస్తుంటారు. ముఖ్యంగా జీడిమెట్ల బాలానగర్ ప్రాంతంలో పరిశ్రమలు ఉంటాయి. రోజు వేతనం కోసం పని చేసుకుంటారు. అలాంటి వాళ్లకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతున్నది. ఉస్మానియా యూనివర్శిటీకి శతాబ్ది ఉత్సవాలు జరపడానికి రూ.200కోట్లు కేటాయించారు. ఇంకా మెరుగైన పాలన అందించాలని గత అసెంబ్లీ సమావేశంలోనే మంత్రిగారు యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ తీసుకువచ్చినందుకు నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అక్రమ నిర్మాణాలు అరికట్టడంలో చాలా మంది అనుమతులు లేకుండా కట్టి కోర్టులో స్టే తీసుకువచ్చి పెండింగు పెడుతున్నారు. కాబట్టి ట్రిబునల్ ద్వారా వాటన్నింటిని నియంత్రించి చక్కటి ప్లాన్ ప్రాకారం ఈ ప్రభుత్వం పోతున్నది. 2007లో ఏప్రిల్ 16న 12 మున్సిపాలిటీలు, గ్రామపంచాయితీలు ఏర్పడ్డాయి. 2014 వరకు కూడా నగర పౌరులు నరక యాతన అనుభవించారు. వాళ్లను పట్టించుకునే నాదుడే లేకుండా ఉండెను. సరైన దిశా నిర్దేశం లేకుండా ఉండేను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో, కెటిఆర్ గారి చురుకుదనంతో దిశాదశ ఏ రకంగా వెలుతుందో మనమందరం చూస్తున్నాము. సుమారు 625చదరపు కిలోమీటర్లు ఉన్న ఈ ప్రాంతంలో అయిదారు సంవత్సరాలు ప్రత్యేకాధికారి పాలనలో చాలా తప్పుడు నిర్ణయాలతో తప్పుదారి పట్టింది. కానీ, ఈ రోజు చక్కటి ప్లానింగ్‌తో మంచినీరు, డ్రైనేజీ, నాలాలు, ప్రజారవాణావ్యవస్థ, పారిశుద్యం, కాలుష్యం, ట్రాఫిక్, శాంతిభద్రతలు ఏ విషయం తీసుకున్నా సరే అన్నింటిపైన సమగ్రంగా ఆలోచన చేసుకుంటూ ముందుకు పోతున్నాము.

నిజాం కాలంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు ఉండేవారు. హైదరాబాద్‌ను ఎవరు ప్లాన్ చేశారంటే ఇప్పటికీ ఆయన పేరు చెప్పుకుంటాము. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఏముఖ్యమంత్రి నగరానికి ఏమి కావాలని ఆలోచించలేదు. ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు వచ్చిన తర్వాత రెండు జలాశయాలు అవసరం. నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నది. ఇక్కడ నీళ్లు అవసరం ఇక్కడ నీటితోపాటు, మౌళిక సదుపాయాలు అవసరమని చక్కటి దూర ఆలోచనతో మౌళిక సదుపాయాలను కల్పించడానికి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ముందుకు వెళుతున్నారు. 8 సర్కిల్స్ ఉన్న జిహెచ్‌ఎంసిని 30 సర్కిల్స్‌గా చేసి ప్రతి సర్కిల్‌లో డెప్యూటి కమీషనర్‌ని, ఎ.ఇ లను అపాయింట్ చేసి చక్కటి పరిపాలన అందిస్తూ ముందుకు వెలుతున్నారు.

మేము గెలిచిన క్రొత్తలో శివారు ప్రాంతంలో 15రోజులకు ఒకసారి నీళ్లు వస్తుండేవి. మేము బోర్లు వేయిద్దామంటే గ్రౌండ్‌లో నీళ్లు లేకుండెను. సంవత్సరం సంవత్సరన్నర గోదావరి జలాలు హైదరాబాద్‌కు వచ్చే వరకు మేము నరక యాతన అనుభవించాము. మా దగ్గర షౌకత్‌బాయ్ అనే వ్యక్తి ఇళ్లు కొండ క్రింద ఉంటే కొండ మీద చాలా మంది నివాసం ఉంటేవారు. అక్కడ వాటర్ లైన్ ఉంది కానీ నీళ్లు అక్కడకు పోవు. వాటర్ వచ్చినప్పుడు సుమారు 50,60 బిందెల నీళ్లు కిందకు వచ్చి పట్టుకొని పోయెా వారు. వారు ఏమంటున్నారంటే

کے ٹی آر صاحب نے بہت صحیح کہا کہ آج پانی کا کوئی problem نہیں ہے۔لوگ پانی کے لئے ہر روز میرے گھر کو آیا کرتے تھے،لیکن اب کوئی بھی نہیں آرہے ہیں۔ان کے گھر میں پانی آرہا ہے۔

ఈ రకంగా కొండపై నీళ్లు అందించగలుగుతున్నాము. రూ.1500కోట్లతో రిజర్వాయర్లు వేస్తున్నారు. మా నియోజక వర్గంలో 6 రిజర్వాయర్లు కోసం 400కిలోమీటర్ల పైపులైన్లు వేస్తున్నారు. మా నాన్న ఉన్నప్పుడు మా నియోజకవర్గంలో ఒక ట్యాంక్ కడితే ఇప్పుడు 6ట్యాంకులను కడుతున్నాము. చాలా గర్వంగా నేను ఫీల్ అవుతున్నాను. రింగ్ రోడ్ అవతల ఉన్న గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా వాటర్ వస్తున్నది. వీటన్నింటికి టెండర్ ప్రాసెస్ పూర్తి కాకపోవడంలో ఇంకా అవి స్లోగా నడుస్తున్నాయి. ఆ పనులు త్వరగా పూర్తి చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. నిజాంపేట్‌లో లక్షవరకు జనాభా ఉంటుంది. బాచ్‌పల్లి 70వేల జనాభా ఉంటుంది. మల్లంపేట్, బౌరంపేట్, బహుదూర్‌పల్లి, గండిమైసమ్మ ఈ గ్రామాలన్ని చాలా అర్బనైజ్ అయిపోయాయి. ఆ ప్రాంతాలన్నింటికి కూడా నీటిని అందించడానికి సత్వర చర్యలు తీసుకొని త్వరత్వరగా ఆదేశాలు జారీ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

1.20 మ. బాలానగర్‌లో 378 కోట్ల రూపాయలతో హెచ్.ఎమ్.డి.ఎ. ద్వారా టెండర్లు పిలిపించారు. చాలా సంతోషం. బాలానగర్‌లో చాలా ట్రాఫిక్ జామ్ ఉంటుంది. బాలానగర్ నుంచి జీడిమెట్ల వరకు రోడ్ వైడెనింగ్ కావాలని మీ ద్వారా కోరుతున్నాము, ఈ ప్రతిపాదన మంత్రి గారి దృష్టిలో ఉన్నప్పటికీ మరొక్కసారి మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మోస్ట్ లివబుల్ సిటీగా జాతీయ స్థాయిలో మన నగరానికి పేరు వచ్చింది. టాప్ 10 డైనమిక్ సిటీల్లో మనం ఐదవ స్థానంలో ఉన్నామంటే మామూలు విషయం కాదు. ఇన్నోవేటివ్ ఐడియాలతో మనం ఇంకా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. 3 అంశాల మీద నా ఐడియాలను వారితో షేర్ చేసుకోవాలనుకుంటున్నాను.

Waste Water Management in our State. Likewise Integrated Resource Management in Urban Areas of our State and a Structured traffic approach for Hyderabad's roads.

Sir, however, our State is a trend-setter State under dynamic leadership of Sri KTR garu. I request him to continue his efforts and seek innovative method to exceed expectations of our people.

Among urban centers of our country, as we all know, Hyderabad is making great strides. Now I would like to bring to the notice of this august House through you certain Innovative ideas for the improvement of Basic Amenities in Urban Areas of our State.

Waste Water Management in Telangana – Tomorrow is World Water Day. The theme given by United Nations is: "Why Waste Water?" Water is indeed a cross-sector focus in addressing the challenges of Telangana State as it underpins all socio-economic activities. Not surprisingly, water has always been a top priority for us.

Tomorrow is declared as World Water Day by United Nations, I would like to take this opportunity to highlight the urgency of improving waste-water treatment in our State. Our State is now benefiting from the foresighted projects taken up by our Government. However, Hyderabad is among the top-10 dynamic cities in the World as announced by JLL City Momentum Index (CMI) 2017. We are in 5$^{th}$ place and Hyderabad is the most livable city in our Country. I am proud to say that it is not only livable city but under leadership of smart and dynamic Minister, it has become a loveable city. However, we must remember that Hyderabad fell by five ranks in Mercer's world wide city rankings from 139 last year to 144 this year because of decreased power supply and water availability. Globally, over 80% of the waste water generated by Society flows back into the eco-system without being treated or reused. This water can put our people at risk of contracting serious diseases like cholera, dysentery, typhoid and polio. So, in 2016, an active polio virus strain was found in sample sewage water treatment plant in Amberpet and also 24 sections of Hyderabad had to be declared as most sensitive areas. A recent NGRI study has also found that Arsenic & Cadmium levels in certain areas like Kukatplly are found to be very serious and very dangerous.

Especially Sir, I wish to share a few ideas of solutions to address water problems.

As a leader in Water management programs in our country, our State should certainly take up innovative methods to deal with this problem. Waste water, particularly in urban areas is not a problem but an untapped resource is a problem. Resource recovery from wastes, under waters and waste water is viable and profit by producing model for sustainable practice and economic development. Resources such as sold combustion fuel, Biogas, Soil conditioner, composted fertilizer can be recovered from waste water. We need to evaluate the use of semi-treated water to support the programs like Harithaharam and roadside plantations. Introduction of Microbial Fuel Cells which contain micro-organisms that consume organic matter and produce energy. More efficient capture and local use of rainwater also would help to reduce the stress on our urban water supplies.

Secondly, Sir, I want to take up the Integrated Resource Management which is being practiced across our country. According to UN Report, by 2030 World will need at least 50 per cent more food, 45 per cent more energy and 30 percent more water. Sir, I am very happy and confident that our Hon'ble Chief Minister has planned all these things for providing free water to 1 crore acres of uncultivable land and also surplus power so that food can be produced automatically. A great deal of this demand will emanate from the region's

rapidly growing urban areas. Cities are increasingly at the center of unsustainable and inefficient resource-use patterns, and therefore, it is in the urban environment where the need and opportunity for change lies. The rapid urbanization in the State requires an integrated approach to urban planning and management, which can foster urgent synergies needed between sectors of water-food-energy. An 'Urban Nexus' approach is being actively pursued by various urban Municipalities and Government in policy areas such as land-use, social inclusion, waste and transport management, to achieve a more efficient and effective use of resource cycles in urban and suburban areas. The State can benefit by identifying suitable practices from such an approach. The basic idea is to collaborate between various Municipal, State level and Central Level institutions to design a program to target several goals in one program.

An integrated planning approach is issued to identify and pursue possible synergies between sectors, jurisdictions and technical domains, to increase institutional performance, optimize resource management and service quality. More than a dozen cities across the world have now implemented such programs. For Example, the City of Nashik demonstrated the Urban nexus approach to optimize water, energy and land resources in suburban areas. The Nashik city project implementation of the Urban nexus approach resulted in the adoption of basic measures in an integrated manner with the aim to address multiple issues in one go. An inter linked systematic approach included the installation of energy efficient pumps to reduce electricity consumption, ground water recharge to maintain the water table, and the development of biogas to reduce a dependence on fossil fuels and energy inputs for agriculture in the ward area. The importance of resource efficiency was propagated to a wider public through the involvement of school children. This is very important point because through school children we may implement such a good program. The project implementation fed into the larger goal of promoting urban and peri-urban agriculture in Nashik to meet food security issues along with the minimization of required resource inputs such as energy, water, fertilizer, transportation fuel and others. In this way, if we adopt the system, definitely, I am sure being Nashik a very small city compared to us and demonstrated the Urban Nexus approach, we can also plan for the same approach and select some parts of our city so that we can go ahead with this new system.

Sir, coming to the issue of Traffic, I am very happy and proud to say as an Hyderabadee, when compared to other cities in the country as regards the average speed of Indian Traffic between 9.00 am to 12 pm, in Chennai it is 19.6 km per hour, Bengaluru 20.4 km, Mumbai 21.6 km. Kolkata 20.2 km, Pune 21.9 km, Delhi-NCR 26.5 km. whereas in Hyderabad the average speed is 27.1 km. per hour. I am very happy to say that in Hyderabad when I start at 8.45 am to Assembly I can reach by 9.15 am. If I start at 9.00 am, I can reach by 9.45 pm, if I start at 9.15 am, I can reach by 10.30 am. Such is the thing between 9.00 am to 12.00 pm. In fact, they are the most peak office hours. Though Hyderabad is the speediest city in the country compared to other cities, we are able to manage the speed of the vehicles. I have some other data also which I can share with the Hon'ble Minister.

**MR. SPEAKER:-** Please conclude.

**SRI K.P. VIVEKANANDA REDDY:-**Traffic is very important Sir.

As regards bottlenecks in the City, India's most traffic bottlenecks across the country, if we take leaving various other cities, MG Road in Hyderabad is the most traffic bottlenecks area. So also, Top pick up and drop locations if we see, there will be a number of pick ups and drops in Hyderabad. They are Banjara Hills, Begumpet, Hytech City, Charminar and Dilsuknagar. It is the survey done by Ola. It is a very good survey.

And also Sir, as regards Office Standard time in our City compared to other cities, if we see, Chennai is 9.45 am, Kolkatta 9.19 am, Bengaluru 9.20 am, Mumbai 9.12 am, Delhi 9.00 am, Pune 9.44 am. Hyderabad 9.54 am. There is a bit late in respect of Hyderabad. If we really want to improve traffic planning, we have to plan about integrated traffic system. In fact, we are planning for the same.

Sir, we can take some routes and implement a Lane system for traffic on roads. Where 3 lanes are available, we can further improve services to our citizens. For example – routes where we can implement are Mettuguda to Uppal; Kukatpally to BHEL and Dilsuk Nagar to LB Nagar. In 3 lane

system, left most lane can be allotted for public transport like RTC buses, School buses and medical vehicles.

**1.30 మ.** రాండమ్ మూవ్‌మెంట్ తగ్గటానికి అవకాశం ఉంటుంది. ఒకచోట ఎక్స్‌పరిమెంట్ చేస్తే తప్పకుండా తెలుస్తుంది. చివరగా జిహెచ్ఎంసిలో ఈ మధ్య ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నాము. అండర్ అసెస్‌మెంట్ క్రింద 25 సంవత్సరాల క్రింద కట్టిన స్ట్రక్చర్స్‌కు ఈ మధ్య కాలంలో అసెస్‌మెంట్ చేస్తున్నారు. అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్ పెనాల్టి అని వేస్తున్నారు. ఐదు నుండి పది సంవత్సరాల క్రితం కట్టిన ఇళ్లు ట్యాక్స్ లెక్కవేస్తే తక్కువ ఉంటుంది. దానిని మెజర్‌మెంట్ చేసిన తరువాత అండర్ అసెస్‌మెంట్ ప్రకారం రూ.3 వేలు ఉండాలి. కాని ఈ సంవత్సరం నుండి కట్టడానికి ప్రజలు రెడీగా ఉంటారు. కాని మూడు సంవత్సరాల పెనాల్టీ వేస్తున్నారు. అనాథరైజ్ కన్‌స్ట్రక్షన్ అని పెనాల్టి వేస్తున్నారు. చాలామంది రిప్రజెంటేషన్స్ ఇస్తున్నారు. ప్రజలంతా దాని గురించి అసెంబ్లీలో రెయిజ్ చేయమంటున్నారు. అందుకే మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

ఆర్అండ్‌బికి సంబంధించి సుచిత్ర జంక్షన్‌లో ఉత్తర తెలంగాణకు వెళ్లడానికి మెదక్ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డిలో కొంత భాగం యాభై శాతం పైన మేడ్చల్ హైవే నుండి వెళతారు. ఆ మేడ్చల్ హైవే నుండి మీరు(స్పీకర్‌గారిని ఉద్దేశించి) ఎప్పుడు పెండ్లిళ్లకు అటువైపు వచ్చినా అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఆ జంక్షన్ ఇంప్రూవ్‌మెంట్ గురించి ఆర్అండ్‌బి మినిస్టర్‌గారి దృష్టికి తీసుకువెళ్లాను. కేంద్రం మంత్రి నితిన్ గడ్కరీ మంత్రిగారి వద్ద ఆ రోడ్‌మ్యాప్‌కు సంబంధించి రూ.40కోట్లతో రెడీ అయిందని చెబుతున్నారు. దానిని పూర్తి చేసి సబ్ రోడ్స్ వైడెనింగ్ చేసేటట్లయితే బాగుంటుంది. ఎందుకంటే రెండు సంవత్సరాల నుండి సుచిత్ర జంక్షన్ నుండి మేడ్చల్ వెళ్లే దారి అంతా కన్వెన్షన్ సెంటర్స్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్, సినిమా థియేటర్స్ చాలా విపరీతంగా పెరిగి పోయాయి. దానిపైన కూడా మంత్రిగారు స్పందించాలి. అది కూడా తమ పరిధిలో వస్తుంది కాబట్టి ఆర్ అండ్ బి మంత్రిగారితో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ సంవత్సరం పొల్యూషన్ చాలా ఎక్కువగా, ఇబ్బందిగా ఉంది. మాది అంతా పారిశ్రామికవాడ. పొల్యూషన్ పెరుగుతోంది, ట్రాఫిక్ కూడా పెరుగుతోంది. ఇండస్ట్రియల్ పొల్యూషన్ కూడా చాలా ఎక్కువగా ఉంటుంది. బాచుపల్లి ప్రాంతంలో, నిజాంపేట, మల్లంపేట్, మియాపూర్ , కూకట్‌పల్లి ఏరియాలలోని వారు గ్రూప్స్ పెట్టి రెగ్యులర్‌గా పర్స్యూ చేస్తున్నారు. ఈ సమస్య రోజు రోజుకూ జటిలం అవుతోంది తప్ప పరిష్కార మార్గం దొరకడం లేదు. ఇక్కడ ఉన్న పిసిబి అధికారులు పని చేస్తున్నారు. కాని అప్పటికప్పుడు వెళ్లి కట్టడి చేయగలుగుతున్నారు. కాని పొల్యూషన్‌కు సంబంధించిన మెజర్‌మెంట్ చేసే పరికరాలు సరిగా లేవని వారంటున్నారు. ఇండస్ట్రియల్ పొల్యూషన్, వెహికల్ పొల్యూషన్ ఎక్కువగా ఉంది. కాలుష్య నియంత్రణ మండలి వారు అధ్యయనం చేశారు. మరో ఏడు సంవత్సరాలలో 69 శాతం వాహనాలు అదనంగా రోడ్డు ఎక్కుతాయని చెప్పారు. 2020నాటికి ప్రస్తుతమున్న వాహనాలకు అదనంగా మరో అరవై శాతం వెహికిల్స్ పెరుగుతాయి. 40 లక్షల పైన వాహనాలు తిరుగుతున్నాయి. 2020 నాటికి 70 లక్షల వాహనాలు రోడ్డు మీదకు వస్తాయి. అందువల్ల ట్రాఫిక్ పొల్యూషన్, ఎయిర్ పొల్యూషన్ మొదలైనవన్నీ వస్తాయి. కాబట్టి ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ సిస్టమ్ ఐ.టి.ఎస్ ద్వారా కంట్రోల్ చేస్తారన్న నమ్మకం ఉంది. కానీ, కాలుష్యం నియంత్రించడంలో చక్కగా ఆలోచన చేసి ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ముఖ్యంగా బాచుపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్‌లలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కష్టపడి పని చేసి ఇంటికి వెళ్లిన తరువాత పొల్యూషన్ వాసన భరించాలి. గతంలో చాలా ఎక్కువ ఉండేది. ఇప్పుడు నియంత్రించడం వల్ల తగ్గింది, కానీ పర్మినెంట్‌గా పరిష్కారం కావాలని బాచుపల్లి ప్రాంత ప్రజలంతా కోరుకుంటున్నారు.

గతంలో పొల్యూషన్ గురించి మంత్రిగారు నగర ఎమ్ఎల్ఎలతో సమావేశం ఏర్పాటు చేసి, పరిష్కార దిశగా తీసుకువెళ్దామని చెప్పారు. మంత్రిగారు దీనికి కూడా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుకుంటున్నాను. మాకు హైదరాబాద్‌లో అబండెంట్ వాటర్ సప్లై ఇవ్వడానికి పనులు జరుగుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది. అదే విధంగా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, ఎలక్ట్రిసిటీ, అన్ని శాఖలతో మీటింగ్ పెట్టి ఎప్పటికప్పుడు లైన్స్ త్రవ్వగానే రిస్టోరేషన్ చేయడానికి ప్రయత్నాలు వేగవంతం చేయాలని కోరుతున్నాను. నగరంలో చిన్న చిన్న చెరువులలో డ్రెయినేజ్ అంతా వదులుతున్నారు. గుర్రపుడెక్క పెరుగుతుంది. ప్రగతి నగర్‌లో బ్రహ్మాండమైన చెరువు ఉంది. అలాంటివి నగరంలో చాలా చెరువులున్నాయి. కాని డ్రెయినేజ్ సిస్టమ్ వల్ల చాలా ఇబ్బంది అవుతుంది. మంత్రిగారు వాటికి శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. డ్రెయినేజ్ సమస్యను పరిష్కరించాలి. వాటన్నిటిపై మంత్రిగారు సానుకూలంగా ఆలోచన

చేసి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, మెరుగైన జీవనం మన హైదరాబాద్ నగరానికి అందించాలని కోరుతున్నాను. ఇప్పటికే మనం ర్యాంకింగ్స్‌లో ముందుకు దూసుకుపోతున్నాము. ఖచ్చితంగా డైనమిక్ సిటీ, లివబుల్ సిటీ, లవబుల్ సిటీ అవుతుంది కాబట్టి పెరిఫెరల్ హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్నాము కాబట్టి వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి ఖచ్చితంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుకుంటూ, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):–** అధ్యక్షా, బడ్జెట్‌లోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, పంచాయితీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, మేజర్ అండ్ మీడియమ్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్, ఎనర్జీ మొదలైన పద్దులకు సంబంధించి మాట్లాడే అవకాశం కలిగింది. ఈ శాఖలన్నీ చాలా కీలకమైన శాఖలు. ఈ శాఖలకు సంబంధించి బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. మొత్తం బడ్జెట్‌లోని నలభై శాతం కేటాయించిన నిధులు ఈ శాఖలకు కేటాయించడం జరిగింది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధిస్తామని పదే పదే ప్రకటనలు గుప్పిస్తోంది. బంగారు తెలంగాణ సాకారం కావాలంటే ఆయా శాఖలకు కేటాయించిన ప్రతి పైసా ఆ వార్షిక సంవత్సరంలోనే ఖర్చు పెట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కేంద్రం నుండి ఈ శాఖలకు భారీ మొత్తంలో నిధులు అందుతున్న విషయం వాస్తవం

అనేక కొత్త కొత్త పథకాలు ఈ శాఖల ద్వారా ప్రజలకు అందించడం కోసం కేంద్రం చేస్తున్న కృషి అంతా, ఇంతా కాదు. దానిలో భాగంగా రాష్ట్రం కూడా అడుగులు వేస్తూ ముందుకు వెళ్లవలసిన పరిస్థితి ఉందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. భారత దేశాన్ని 24/7, 365 రోజుల పాటు యావత్ భారతదేశం మొత్తం విద్యుచ్ఛక్తిని పూర్తి స్థాయిలో అన్ని శాఖలకు, పరిశ్రమలకు, విద్యాలయాలకు, గృహ అవసరాలకు అందించాలనే ధ్యేయంతో ముందుకు వెళుతోంది. దాని కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన పథకాన్ని ఈ సంధర్భంగా ప్రారంభించింది. వాటిలో భాగంగా ఉజ్వల పథకం, ఉదయ్ స్కీమ్‌ను తీసుకొని భారతదేశాన్ని పూర్తిగా వెలుగులతో నింపాలని చీకటిని పారద్రోలాలని కేంద్రం చూస్తోంది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీగారు ఎన్‌టిపిసి పెద్దపల్లి రామగుండంలో 1600 మెగావాట్స్‌కు సంబంధించిన విద్యుత్ ఉత్పాదక కేంద్రానికి శంకుస్థాపన చేసిన విషయం మనందరికీ తెలుసు.

**1.40 మ.** అయితే, ఈ ఉదయ్ స్కీమ్ అనేది లాభాదాయకమైన స్కీమ్. మనకు రెండు ప్రధాన డిస్కమ్స్ ఉన్నాయి. ఈ రెండు డిస్కమ్స్ కూడా నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. ఆ నష్టాలను పూడ్చాలన్నా, రాష్ట్రంలో పూర్తి స్థాయిలో వెలుగును ప్రజలకు అందించాలన్నా ఈ పథకం ఉపయోగపడుతుందని కేంద్రం చెప్పింది. అట్లాగే ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని ఒప్పుకొని, ఈ మధ్యనే అంటే జనవరి, 4న ఉదయ్ పథకంలో మన తెలంగాణ ప్రభుత్వం చేరిన మాట వాస్తవం. అధ్యక్షా, ఒక చిన్న విషయం ఉంది. ఈ పథకం 20, నవంబర్, 2015న ప్రారంభించబడింది. మన రాష్ట్రప్రభుత్వం మాత్రం జనవరి,4,2017 నాడు, అంటే రెండు సంవత్సరాల తరువాత, ఈ పథకానికి సంబంధించి, మనం సంతకం చేసుకొని, ఎం.ఓ.యు కుదుర్చుకొని, ఈ పథకంలో చేరడం జరిగింది. మిగతా రాష్ట్రాలు ఈ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నాయి. నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో అదే విధంగా డిస్కమ్స్‌కి సంబంధించిన నష్టాలను ప్రభుత్వం భరించేటట్లుగా, అందుకు సంబంధించిన బాండ్స్, ఇంత సెక్యూరిటీస్, డిబెంచర్స్‌ను పెట్టుకుని, మనకు అవకాశం కల్పించే విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎందుకు ఇంత జాప్యం చేయవలసి వచ్చిందనే అంశం మీద మంత్రి గారు సమాధానం చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో మనకు కేవలం 5863 మె.వాకి సంబంధించిన విద్యుత్ ప్రాజెక్టులు మాత్రమే ఉన్నాయి. అది వాస్తవం. అయితే తరువాత కాలంలో మన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు రూపొందించుకోవడం ద్వారా, 2019 నాటికి 27,187 మెగావాట్ల ఉత్పత్తికి కావలసిన ప్రయోగాలను, ప్రయత్నాలను చేసుకొని ముందుకు వెళ్తున్న అంశం వాస్తవం అధ్యక్షా. ఉదయ్ స్కీమ్ ద్వారా ఎంత లాభం ఉందో, అంత లాభాన్ని ఇతర రాష్ట్రాలు పొందినప్పటికీ, మనం మాత్రం నిర్ణయం తీసుకొని జాయిన అవ్వలేదు. రెండు సంవత్సరాల కాలం వృధా అయ్యిందని నాకు అనిపించిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను. ఈ ఉదయ్ పథకంలో చేరిన తరువాత ఈఆర్‌సి తన ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు పెంచుకోడానికి అవకాశం లేదు అధ్యక్షా. ఛార్జీలను పెంచుకోవడానికి ఏమైనా జాప్యం జరిగిందా అనేది చెప్పాలి. ముఖ్యమంత్రి గారు శాసనసభలో విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఛార్జీలు పెంచకూడదని స్వయంగా చెప్పడం జరిగింది. మరొక వైపు ఈ.ఆర్.సి తన యొక్క ప్రయత్నాలను

ముమ్మరం చేస్తోంది. పబ్లిక్ హియరింగ్‌కి వెళ్తింది. ఛార్జెస్‌ను ఏరకంగా పెంచాలి, టారీఫ్‌ను ఏ రకంగా నిర్ణయించుకోవాలని ముందుకు వెళ్తోంది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ ఎంత మొత్తంలో భరిస్తుందనే విషయాన్ని నిర్ధారణకు వచ్చిన తరువాత ఆ యొక్క ఛార్జెస్‌ను పెంచాలనే ప్రయత్నం చేస్తున్నట్లుగా అర్థం అవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు శాసనసభలో చెప్పిన ప్రకారం ఆ ఛార్జెస్‌ను పెంచకుండా చేసే బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన విషయంలో మన రెవెన్యూని పూర్తి స్థాయిలో సేకరించి, వసూలు చేసే సిబ్బంది చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్స్ వర్కింగ్ అండర్ ది కంట్రోల్ ఆఫ్ ప్రైవేట్ ఏజెన్సీస్ ఇన్ ఎలక్ట్రిసిటీ అండ్ రెవెన్యూ ఆఫీసెస్‌లో 20-25 సంవత్సరాల నుండి కొన్ని వేల మంది పనిచేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న కాంట్రాక్ట్ మరియు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెబుతున్నారు. ఆ విషయంలో రెవెన్యూ కలెక్షన్‌కి సంబంధించి కంప్యూటర్ ఆపరేటర్స్‌గా పనిచేస్తున్న వారి దగ్గర నుండి ఎటువంటి సమాచారాన్ని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ తీసుకోలేదు. ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలి. దానితోబాటు ఈ మధ్య కాలంలో సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన జడ్జిమెంట్ ఇచ్చింది. సమాన పనికి సమాన వేతనం అని, ప్రభుత్వ ఉద్యోగితో సమానంగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కి అదే వేతనం వర్తించాలని చాలా స్పష్టంగా సుప్రీం కోర్టు చెప్పిన నేపథ్యంలో, ఈ పవర్ జనరేషన్, పవర్ ట్రాన్స్‌మిషన్ దానితోబాటు డిస్కమ్స్‌లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరినీ కూడా కచ్చితంగా పర్మినెంట్ చేసే విధంగా, ఒక చట్టాన్ని తీసుకొచ్చి త్వరితగతిన పూర్తి చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వం పైన ఉంది. ఒక వైపు పవర్‌కట్ లేదని అందరూ చెబుతున్నారు. ప్రకటిత పవర్ కట్ లేదు, అప్రకటిత పవర్‌కట్ జంట నగరాలలోని శివారు ప్రాంతాలలో అనేక చోట్ల ఉందని నేను మీ ద్వారా మనవిచేసుకుంటున్నాను. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళలో ఎల్.బి.నగర్, మహేశ్వరం, ఉప్పల్, అంబర్‌పేట, జీడిమెట్లలలో రోజు మొత్తం మీద గంట సేపు పవర్‌కట్ ఉంటుంది. ఒకవైపు పవర్‌కట్ లేదని చెబుతున్నా మరొక వైపు ప్రభుత్వం ఒక గంట పవర్‌ను తీసివెయ్యడం అనేది అప్రకటితంగా జరుగుతుంది అన్న మాట వాస్తవం. ఎండాకాలం వస్తోంది. వ్యవసాయానికి పూర్తి స్థాయిలో విద్యుచ్ఛక్తి ఇవ్వవలసిన బాధ్యత ఉంది. అదే విధంగా గృహ వినియోగదారులకు అందించవలసిన బాధ్యత ఉంది. మరొక వైపు చిన్న పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా ఆటంకం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ని అందించే దిశగా అడుగులు వేయవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో విద్యుచ్ఛక్తిని అందిస్తామని చెబుతున్నారు. పక్కన ఉన్నటువంటి ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం కూడా వెయ్యి మెగావాట్ల కరెంట్‌ని రాష్ట్రప్రభుత్వం కోరిన వెంటనే అందించిన చరిత్ర మనకు కనబడుతోంది. ఈ రకంగా కేంద్రప్రభుత్వం అనుకుంటున్న కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం కోసం

**శ్రీ జి. జగదీశ్ రెడ్డి (సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి):-** అధ్యక్షా, దయచేసి బయట చూసే వాళ్లకి మనం తప్పుడు సమాచారం ఇచ్చే ప్రయత్నం చేయవద్దని వారికి మనవిచేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు మాట్లాడుతూ ప్రకటిత పవర్‌కట్ లేదు, అప్రకటితంగా ఉందని చెబుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఒక్క నిమిషం కూడా పవర్ లేకపోవడం వల్ల పవర్‌కట్ చేసే పరిస్థితి ఎక్కడా లేదు. అది స్పష్టంగా చెప్పాము. డిమాండ్ ఎంత ఉందో అంతకు మించి పవర్ మన దగ్గర ఉంది. ఎప్పుడూ కట్ చేసే అక్కర రాలేదు. ఎక్కడైనా రిపేర్స్ కోసం చేయవలసి వస్తే, స్పష్టంగా ఏ ప్రాంతంలో అయితే లైన్స్ రిపేర్స్ కానీ, ట్రాన్స్‌ఫార్మర్స్‌కి సంబంధించి రిపేర్స్ ఉంటున్నాయో, ఆ ప్రాంతంలో ఉండే కన్జ్యూమర్స్‌కి అందరికీ సమాచారం ఇచ్చి పవర్‌కట్ చేస్తున్నాము. మొదటిసారి ఆ విధానాన్ని ప్రవేశపెట్టాను. డొమెస్టిక్ కన్జ్యూమర్స్ విషయంలో, ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్న వారికి సమాచారం ఇస్తున్నాము. ఫలానా సమయం నుండి ఫలానా సమయం వరకూ పవర్ కట్ ఉంటుందని సమాచారం ఇచ్చి మరీ చేస్తున్నాము. సప్లై లేక పవర్‌కట్ చేసే పరిస్థితి ఎక్కడా లేదని మనవిచేస్తున్నాను.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :-** అధ్యక్షా, మంత్రి గారు నాకు సమాధానం చెప్పడం కోసం లేచి సమాధానం చెప్పారు. వాస్తవంగా క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా ఎదుర్కొంటున్న సమస్యను, ప్రజలు బాధపడుతున్నటువంటి విధానాన్ని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. నేను సవాలు చేస్తున్నాను. గత రెండు నెలల నుండి నా నియోజకవర్గం పక్కన ఉన్నటువంటి ఇతర నియోజకవర్గాలలో కూడా అప్రకటితంగా గంటా, గంటన్నర సమయం పవర్‌కట్ ఉంటుంది. నేను కూడా ప్రత్యక్షంగా సమస్యను ఎదుర్కొంటున్నాను. దీనిని మరింత మెరుగుపరచాలని నా కోరిక. నరేంద్ర మోదీ గారు భారతదేశం మొత్తం మీద కరెంట్‌ను

అందించాలని ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇక్కడ కూడా అందించాలని ఆలోచన చేస్తున్నారు.

1.50 మ. కేంద్రం యొక్క పూర్తిస్థాయి సహకారంతో అందిస్తున్న పథకం పూర్తి స్థాయిలో అమలు జరిగి పేద ప్రజలకు అందాలనే లక్ష్యంతో పనిచేయాలని కోరుకుంటున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:-** అధ్యక్షా, నేను చెప్పిన తరువాత కూడా మళ్లీ గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు అదే మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఎందుకంటే జనవరి, ఫిబ్రవరి మాసంలోనే హయ్యెస్ట్ పీక్ డిమాండ్ 9002 మెగావాట్లకు చేరుకున్న రోజు కూడా ఒక్క నిమిషం కూడా పవర్ కట్ లేకుండా పూర్తిస్థాయిలో విద్యుత్‌ను అందించాం. 10వేల మెగావాట్ల విద్యుత్‌ను అందించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. ఎక్కడ కూడా ఒక్క నిమిషం పవర్ కట్‌చేసే అవసరం మనకు లేదు. ఇప్పుడున్న విద్యుత్ గరిష్ట డిమాండు 8వేల మెగావాట్లకు చేరుకుంటున్నది. ఇప్పటికే 9వేల మెగావాట్ల పవర్‌ను సరఫరా చేసి ప్రూవ్ చేసుకున్నాము. కాబట్టి వారు అవాస్తవమైన మాటలు మాట్లాడి, ఆరోపణలుచేసి ప్రజలకు తప్పుడు సంకేతాలు పోవడానికి ప్రయత్నం చేయకండి. మీరు మోదీగారిని తీసుకోస్తే, ఇంకొకరిని తీసుకోస్తే మేం కూడా మీ గురించి ఛత్తీస్‌ఘడ్‌లో ఏం చేస్తున్నారు, ఇంకొక దగ్గర ఏం చేస్తున్నారు అనేది చెప్పాల్సి వస్తుంది. నేను వాటి జోలికి పోవడం లేదు. అనవసరమైన రాజకీయాలు చేయొద్దు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికి వెళ్లి విద్యుత్ సరఫరా గురించి అడిగినా చెబుతారు. దయచేసి సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం మాత్రం చేయొద్దు.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్:-** అధ్యక్షా, అంతలోనే అంత కలవరపాటు ఎందుకో? మంత్రులకు సమాధానం చెప్పే అవకాశమున్నది. నేను రాజకీయాల కోసం మాట్లాడటం లేదు. అక్కడ భారత ప్రధానిగారు కూడా విద్యుత్ ఇవ్వాలనుకుంటున్నారు, ఇక్కడ ముఖ్యమంత్రిగారు కూడా ప్రజలకు నిరంతర విద్యుత్ ఇవ్వాలనుకుంటున్నారు. కానీ కొన్ని సందర్భాలలో కొన్ని సంఘటనల వల్ల కొన్ని రకాలుగా ఇవ్వలేకపోతున్న విషయాన్ని నేను ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

రెండవది పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించి గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్రం నిధులిచ్చే అవకాశమున్నది. అనేక కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలు ఉండటంతోబాటు ఫైనాన్స్ కమిషన్‌లు కూడా చాలా స్పష్టంగా గ్రామ పంచాయతీల నిర్వహణకు, భవన నిర్మాణాలకు, మౌలిక సదుపాయాలకు నేరుగా నిధులు అందించే అవకాశమున్నది. దాని ప్రకారంగా మనకు రెండుసార్లు ఫైనాన్స్ కమిషన్ ద్వారా నిధులొచ్చినప్పటికీ ఆరు నెలలపాటు జాప్యం జరిగినట్లుగా చాలా స్పష్టంగా అనేక రకాలైన నగ్న సత్యాలు కూడా ఉన్నాయి. 2015-16లో రూ.580 కోట్లు వచ్చాయి, 2016-17లో రూ.400 కోట్లు వచ్చాయి. ఈ రెండు అమౌంట్లు వచ్చిన వెంటనే సకాలంలో ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలపాటు ఉంచుకొని ఆ తరువాత పంపిణీ చేసిన విషయం వాస్తవం. ఒకవైపున గ్రామపంచాయతీలు తమ వనరులను తాము సమీకరించుకుంటూ అక్కడి ప్రజలకు కావలసిన కనీస వసతులు, సౌకర్యాలు కల్పన చేసుకుంటూ కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఆపిపెట్టి ఇస్తున్న నేపథ్యం. మన రాష్ట్రంతోబాటు ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఉండటం వల్ల కొత్తగా ఒక చట్టాన్ని కేంద్రప్రభుత్వం తీసుకురావాలనే ఆలోచనచేసి ఏ ప్రభుత్వమైనా సరే కేంద్రం ఇచ్చిన నిధులను పదిహేను రోజులలో విడుదల చేయకపోతే వడ్డీతో సహా కచ్చితంగా పంచాయతీరాజ్ శాఖకు చెల్లించే విధంగా ఒక చట్టాన్ని, ఒక సవరణను కూడా చేసుకొని ముందుకు తీసుకొస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా చెబుతున్నాను. దీనితోబాటు కోతలు పెట్టకూడదని, రాష్ట్ర ప్రభుత్వానికి ఇతర కార్యక్రమాలకు కావలసిన నిధులను మళ్లించకూడదని కూడా చెప్పారు. దీనిపైన కూడా ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను.

ఈ మధ్య పెద్దనోట్ల రద్దు తరువాత భారతదేశంలోనే మనకున్నటువంటి నగర పంచాయతీలు, పురపాలక సంఘాలు పెద్దనోట్ల రద్దు సమయంలో మన ప్రభుత్వ కోరిన సలహా, సూచనల మేరకు కేంద్రం ఇచ్చిన వెసులుబాటు వల్ల పంచాయతీలు, మునిసిపాలిటీలు అనేక రకాల పన్నులు వసూలు చేసుకోవడానికి చాలా పెద్ద అవకాశం లభించి అవన్నీ పరిపుష్టి సాధించాయనే అంశాన్ని కూడా మనవిచేసుకుంటున్నాను.

ప్రధానమంత్రి సడక్ యోజన అత్యంత ప్రాధాన్యత కలిగిన పథకం. గ్రామీణాభివృద్ధికి గానీ పంచాయతీలకు గానీ మారుమూల గ్రామ ప్రాంతాలలో రోడ్లు వేయడానికి దోహదపడే కార్యక్రమం. దీంట్లో మనం లక్ష్యాన్ని కూడా చేరుకోలేకపోతున్నాము. ఇతర రాష్ట్రాలు పెద్దఎత్తున టార్గెట్లు పెట్టుకొని నిధులు తీసుకొని త్వరితగతిన ముందుకెడుతుంటే మన తెలంగాణ రాష్ట్రం కేవలం 900 కిలో మీటర్లు మాత్రమే తీసుకొని దాంట్లో 257.66 కిలోమీటర్లు మాత్రమే పూర్తిచేసి అత్యధిక తక్కువ శాతం వర్కింగ్

స్పీడ్‌లో 29 శాతం మాత్రమే ఉన్నది. ఈ నిధులతో మారుమూల గ్రామాలను కలిపే చక్కని కార్యక్రమం. దీంట్లో మనం చిత్తశుద్ధితో, శ్రద్ధతో నిధులు డ్రాప్‌చేసి ఖర్చు చేయలేకపోతున్నామని రాజేష్ భూషణ్ అనే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారి స్వయంగా మన రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన శ్రీ ఎస్.పి.సింగ్, సిఇఒ అండ్ వైస్ ఛైర్మన్, ఆర్.డి స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ, పంచాయతీరాజ్ అండ్ ఆర్ అండ్ డికి లేఖ కూడా రాశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోవడం చాలా బాధాకరం.

రూరల్ డెవలప్‌మెంట్‌కి సంబంధించి పంచాయతీరాజ్‌లోనే ఇంకా అనేక రకాలైన కార్యక్రమాలున్నాయి. ప్రతి కార్యక్రమానికి 60 శాతం కేంద్రం నిధులు 40 శాతం రాష్ట్రం నిధులున్న పెద్ద మంత్రిత్వ శాఖ ఇది. అయినప్పటికీ దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. పొదుపు సంఘాలకు సంబంధించిన కార్యక్రమం విషయంలో గానీ లేదంటే ప్రధానమంత్రి గ్రామీణ కౌసల్ యోజన గానీ లేదంటే రూరల్ డెవలప్‌మెంటుకి సంబంధించి గానీ మనం ఎందుకో వెనుకబడి ఉన్నామనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటూ పనిలో స్పీడ్ పెంచడంతోబాటు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలని, వచ్చిన నిధులను సకాలంలో ఖర్చు చేయాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రహదారులకు సంబంధించి కేంద్రంలో నితిన్ గడ్కరీగారు కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖ మంత్రి కావడం మన అదృష్టం. అలాగే తుమ్మల నాగేశ్వర్‌రావు గారు కూడా ఆర్ అండ్ బి శాఖామంత్రిగా ఉండటం ఒక మంచి కార్యక్రమంగా మనం అభివర్ణించుకోవాలి. రూ.8వేల కోట్లను ఒకే ఒక విజ్ఞప్తి మేరకు రహదారులకు సంబంధించిన విషయంలో నితిన్ గడ్కరీ గారు మనకు అందించారు. దీంతోబాటుగా మనకు ఒక అవుటర్ రింగ్ రోడ్డు ఉన్నది, ఇంకొక అవుటర్ రింగ్ రోడ్డు కావాలంటే దానికి కూడా మంజూరిచ్చిన విషయాన్ని మనం చూస్తున్నాము. వరంగల్ రహదారిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి పర్చడం కొరకు అంబర్‌పేట్, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించిన రోడ్డు విషయంలో ఒకటి పూర్తయింది, ఇంకొకటి కూడా పూర్తి కాబోతున్నదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్, టీం ఇండియా అంటున్నది. అన్ని రాష్ట్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రయత్నం చేస్తున్నది. కేంద్రప్రభుత్వ పథకాలను ఎవరైతే ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ప్రజలలోకి తీసుకెళ్లగల్గుతున్నారో ఆ రాష్ట్రాలు చాలా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలియజేస్తున్నాను. ఆ దిశలోనే మన రాష్ట్రరహదారుల అభివృద్ధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం వల్ల మనం కొంత అభివృద్ధి చేసుకొని ముందుకెళ్లడానికి అవకాశం కలుగుతున్నదనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

పట్టణాభివృద్ధి విషయం మనందరికీ తెలుసు. స్మార్ట్ సిటీ, అమృత్ సిటీలను దేశంలో తయారు చేయాలనుకుంటున్నాము. ఆ రకంగా గత వారం, పది రోజుల్లోనే చూస్తే కొన్ని వందల కోట్లు ఈ యొక్క స్మార్ట్ సిటీ, అమృత్ సిటీ కింద మనకొచ్చిన విషయం మనకు తెలుసు. ఒక్క వరంగల్ మహా నగరానికే సుమారు రూ.400 కోట్లు వచ్చిన విషయం మనకు కనబడుతున్నది.

**2.00 మ.** జి.హెచ్.ఎమ్.సి. పరిధిలోని ప్రజల అవసరాలకు అనుగుణంగా జిహెచ్ఎమ్‌సి బడ్జెట్ లేదు. జిహెచ్ఎమ్‌సిని ఆదుకుంటే కానీ ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంది.

(బెల్)

పన్నులు పెంచమని మరియు పెంచడం లేదని మంత్రి గారే స్వయంగా చెప్పారు. గౌరవ సభ్యులు వివేకానందా గారు తెలియజేసినట్లుగా శివారు గ్రామ పంచాయతీల నుంచి వచ్చి మేము ఈ రోజు మున్సిపాలిటీల్లో కలవడం జరిగింది.

సునామి సర్వే పేరిట 10 నుంచి 12 సంవత్సరాల కిందటి కట్టడాలకు కూడా భారీ మొత్తంలో అదనంగా పన్నులు విధిస్తూ రూ.నాలుగు నుంచి ఐదు లక్షలు పన్నులు కట్టాలని ప్రజలను ఘోరంగా వేదిస్తున్న విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. నీళ్ల విషయంలో మున్సిపాలిటీల సమయంలో కట్టిన అపార్టుమెంట్లకు ఇప్పుడు బిల్లులు వేస్తున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అరియర్స్, బకాయిల పేరిట డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నా నియోజకవర్గంలోని నర్సింహ్మారెడ్డి అనే వ్యక్తి ఈ ఏరియర్స్ వసూలు మరియు కొత్తగా పన్నులు విధించే పద్ధతిని ప్రశ్నించి హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చిన విషయాన్ని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను. మౌలిక సదుపాయాల విషయంలో మురికి వాడల్లో పన్నులు వేయమని ఎన్నికల్లో చెబుతారు, రూపాయికే నీటి కనెక్షన్ అని జిహెచ్ఎమ్‌సి ఎన్నికల్లో ప్రభుత్వం మరియు మంత్రులు తెలియజేశారు. కానీ, దానికి భిన్నంగా మురికివాడల్లో జీ.ఒ.నెం.58 ప్రకారం ఇల్లు కట్టుకున్న వారిపై కూడా అధిక మొత్తంలో పన్నులు వసూలు చేస్తున్న విధానాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

హైదరాబాద్ నగర ప్రజలుగా ఏ పాపం చేసుకున్నామో తెలియదు కానీ, హైదరాబాద్‌లో మిషన్ కాకతీయ లేకుండాపోయింది. హైదరాబాద్‌లోని ప్రతి చెరువు గుర్రపు డెక్కలకు, దోమలకు, మురుగుకు నిలయంగా ఉన్నాయి. హైదరాబాద్‌లోని అన్ని చెరువుల అభివృద్ధికి కచ్చితంగా ప్రత్యేక పథకాన్ని చేపట్టాలని కోరుతున్నాను. చెరువుల్లో నుంచి గుర్రపు డెక్కను కూడా తొలగించకపోతే ప్రజలు మనల్ని గుర్తించరని మనవి చేస్తున్నాను. సివరేజీ, వ్యవస్థ ఈ రోజు చాలా లోపాభూయిష్టంగా ఉన్నది. శివారు ప్రాంతాల్లోని సివరేజీ మెయింటనెన్స్‌ను మెట్రో వాటర్ వర్క్స్ తీసుకోకపోవడం వల్ల ఎల్‌బి నగర్‌కి సంబంధించిన సివరేజీ మొత్తాన్ని హయత్‌నగర్‌కు తరలిస్తున్నారు. ఉప్పల్ ప్రాంత సివరేజీని ఇంకా ముందు ప్రాంతాలకు వదులుతున్నారు. కుషాయిగూడ సివరేజీ ఇంకా ప్రక్కన ఉన్న గ్రామాలకు వదులుతున్నారు. ఈవిధంగా చేయడం వల్ల మా ప్రక్క నియోజకవర్గసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారికి, సుధీర్ రెడ్డి గార్ల ప్రజలకు ఇబ్బందిగా ఉంటోంది. కావున, సివరేజీ ప్లానింగ్ మరియు ఎస్‌టిపిలను చేపట్టవలసి ఉంది.

వాటర్ సప్లైస్‌కి సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ విషయంలో ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రి హరీష్ రావు గారు చాలా పట్టుదలతో పనులు చేపడుతున్నారు. ప్రతి బడ్జెట్‌లోనూ రూ.25,000 కోట్ల రూపాయల చొప్పున కేటాయిస్తున్నారు, ప్రస్తుతం చివరి మాసాంతంలో ఉన్నప్పటికీ, కనీసం 12,000 కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేయాలని స్థితిలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల అభివృద్ధి ఏవిధంగా సాధ్యమౌతుందనే అంశాన్ని ఆలోచించాలని కోరుతున్నాను. గతంలో జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని అన్నాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: దయచేసి పూర్తి చేయండి. ఇప్పటికే మీరు 36 నిమిషాలు మాట్లాడారు.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :-** ఆ రోజు ఎవరైతే జల యజ్ఞాన్ని ధన యజ్ఞం అని మాట్లాడిన వారు, ఈపిసి సిస్టమ్‌ని తప్పు పట్టిన వారందరూ నేడు మంత్రులుగా ఉన్నారు. ఆరోజు డిజైన్ అంటే ఈరోజు మనం రిడిజైన్ అంటున్నాము. ఆరోజు డిజైనింగ్‌లో కాంట్రాక్టర్లు దోచుకున్నారు, ఈపిసిలో దాచుకున్నారు, ప్రజల సొమ్ము కొల్లగొట్టబడింది అనే కానీ ఖర్చు విషయంలో ఆరోపణలు చేయడం జరిగింది. ఈ రోజు రీడిజైన్‌లో ఏమి జరుగుతుంది అధ్యక్ష. వివక్ష జరిగిందనే విషయాన్ని మనం ఆరోజు ప్రత్యక్షంగా పేర్కొన్నాము. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షికతో సాగింది. ఈ రోజు నీళ్లకు సంబంధించిన డిజైన్ విషయంలో వ్యాప్కోస్ ఆరోజు ఒక టిఎమ్‌సి నీటిని 10 వేల ఎకరాలకు కేటాయించింది. ఈరోజు అదే వ్యాప్కోస్ రిడిజైన్‌లో 1 టిఎంసి నీటిని 12వేల ఎకరాలకు కేటాయించింది. మనం గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి విషయంలోనూ అదే కనబడుతోంది. ఈవిధంగా అయితే మనం రిడిజైన్ ఎక్కడ చేశాము అధ్యక్షా. ఆ రోజు వ్యాప్కోస్ 1 టిఎంసికి 10 వేల ఎకరాలను పెడితే, దానిని మార్చాలని చెప్పినప్పటికీ ఎందుకు మార్చలేకపోయారు, ఎందుకు ఆ రకంగానే ముందుకు పోయిందనే విషయాన్ని గమనించాల్సి ఉంది. కాళేశ్వరానికి సంబంధించిన విషయంలో మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకొని వాళ్లు 148 మీటర్లు ఎత్తుగా ఉండాలని చెబితే ఆ విధంగానే ముందుకు పోయాము. 152 కోసమైన ఫౌండేషన్ వేయడానికి ప్రయత్నం చేసి మన ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు పోయేందుకు ప్రయత్నం చేయాల్సి ఉంది.

ఆ రోజు రాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సందర్భంలో కృష్ణా మరియు గోదావరి నీళ్ల కేటాయింపుల విషయంలో ఆంధ్ర పాలకులు, నాయకులు, ఇంజనీర్లు తెలంగాణ పట్ల వివక్ష ప్రదర్శించారని మనం పదే పదే మాట్లాడిన విషయం మనందరికి తెలుసు. రిడిజైన్ ద్వారా కూడా మనం ఒక్క చుక్క అదనపు నీటిని కూడా కేటాయించుకోలేని పరిస్థితి ఉంది. ఆంధ్రప్రదేశ్ చేస్తున్న అంశాలపై బ్రిజేష్ ట్రైబ్యునల్ ముందు సరైన సమయంలో సరైన వాదనలు బలంగా వినిపించలేకపోయినందున ట్రైబ్యునల్‌లో అవకాశాన్ని కోల్పోయాము. మహారాష్ట్ర, కర్ణాటకలను పార్టీలు చేర్చి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య పంపకానికి చర్చ చేపట్టాలని మనం సుప్రీం కోర్టుని కోరగా దానిని సుప్రీం కోర్టు తిరస్కరించింది. మన వాదన అక్కడే బలహీన పడిందనే విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. రాష్ట్రాలు నిర్వహించుకునే ప్రతి సారి మేము కొత్త ట్రైబ్యునల్‌ను వేయాలా, కొత్త తీర్పులు ఇవ్వాలా అని, మరల బ్రిజేష్ ట్రైబ్యునల్‌కే వెళ్లాలని చెప్పడం జరిగింది. ఆంధ్ర పాలకులు, ఇంజనీర్లు మన పట్ల వివక్షత చూపెడుతున్నారని చెబుతున్న సందర్భంలో సుప్రీం కోర్టులోనూ అలాంటి వాదనల్నే వినిపించినట్లైతే, ఆ కేటాయింపులకు, ఈ కేటాయింపులకు వ్యత్యాసం ఎక్కడ ఉందనే విషయం తెలియజేడంతోబాటుగా ఒక్క చుక్క నీళ్లైన మనకు అదనంగా వచ్చేవి, మనం ఒకవైపున రిడిజైన్ విషయంలో ఒక చుక్క నీటిని కూడా అదనంగా పొందకలేపోయాము.

(మైక్ కట్ చేయబడింది)

2.10 మ. మేము ఒక సహేతుకమైన, నిర్మాణాత్మకమైన విమర్శ చేస్తున్నాము. రాజకీయ విమర్శ చేయడం లేదు. విమర్శిస్తేనే ప్రశ్నకు సమాధానం వస్తుంది. మన శాసన సభ ఉన్నది డబ్బా కొట్టుకోడానికి కాదు. రసవత్తరమైన, అర్థవంతమైన, విమర్శనాత్మకమైన, నిర్మాణాత్మకమైన చర్చ ఉండాలి. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కొన్ని విషయాల్లో ఓట్లు అడగమని చెప్తుందో, మేము కూడా అదే రకంగా సవాలు చేయగలుగుతాము. విద్యుచ్ఛక్తి విషయంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, రోడ్ల నిర్మాణంలో బి.జె.పి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ఇరిగేషన్, కృషి సంచాయ్ విషయంలో గాని ఇతరత్రా అనేక వెల్ఫేర్ మెజర్స్‌లో మేము అందిస్తున్న సహాయాన్ని పెంచుకుంటూ పోతున్నాము మేము గనక సరిగా వ్యవహరించకపోతే మేము కూడా ఓట్లు అడగమని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాము. ఈ రకంగా మేము ముందుకు పోతున్నాము. కచ్చితంగా తెలంగాణలో కూడా మరొక యోగి వస్తాడు, ఇదే రకమైన విధానం కొనసాగితే మాత్రం రూపు రేఖలే మారిపోయే పరిస్థితి వస్తుంది.

(మైక్ కట్ చేయబడింది.)

గతంలో ఏడు ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తిగాను, పద్నాలుగు ప్రాజెక్టులు పాక్షికంగాను పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టులన్నీ 2 నుండి 5 సంవత్సరాల్లో పూర్తి చేయాల్సినవి. మనం ఇంత చిత్తశుద్ధితో ఉన్నప్పటికీ ఇంకా పద్నాలుగు ప్రాజెక్టులు పాక్షికంగా ఉన్నాయంటే, బంగారు తెలంగాణ సాధనలో ప్రభుత్వం పని చేస్తోంది, కానీ మంత్రులు, అధికారులు పని చేస్తున్నారా లేదా అనే అనుమానం కలుగుతోంది. ఆనాటి కాంట్రాక్టర్లకే ఇప్పుడు కూడా కట్టబెట్టి, అదే రకంగా ఎస్కలేషన్ వేసి పేరుకు మరల అంచనాలు వేయించి వారికి అందించడం వలన పనులు జరగడం లేదా అనే విషయం అర్థం కావడం లేదు. పాలమూరు, రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు చాలా ముఖ్యమైన అంశం. అది కూడా ఇద్దరు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించడం కొరకు అనేక సవరణలు చేశారు. నియమ నిబంధనల్లో అనేక మార్పులు తీసుకొచ్చారు. అందులో అనేక రకాల అక్రమాలు జరిగాయని మనవి చేస్తున్నాను.

(మైక్ కట్ చేయబడింది.)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :-** ప్రభాకర్ గారూ, నేను కన్‌క్లూడ్ చేయండని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా, ఛైర్ మాట వినకపోతే ఎలా? కన్‌క్లూడ్ చేయమని నాలుగైదు సార్లు మీకు సమయం ఇచ్చాను. 45నిమిషాల నుండి మీరు మాట్లాడుతున్నారు. ప్రధాన ప్రతిపక్షానికి కూడా అంత సమయం ఇవ్వలేదు. సారీ సర్, నేను అలో చేయను.

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం)

కిషన్ రెడ్డి గారూ, నేను చాలా సార్లు మాట్లాడే అవకాశం ఇచ్చాను. మీరు సీనియర్ శాసన సభ్యులు కాబట్టి, వారికి మీరే చెప్పాలి.

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం)

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ :-** అధ్యక్షా, పాలమూరు, రంగా రెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ల విషయంలో, జరుగుతున్న పనుల విషయంలో వివిధ అంశాలపైన మీరు హౌస్ కమిటీ వేసినా ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము లేదా ఓపెన్ డిబేట్ పెట్టినా ప్రాజెక్టు దగ్గరకు వచ్చి ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాళేశ్వరం, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను రీ-డిజైన్ చేసి మహారాష్ట్రకు వెళ్లి ఒప్పందం చేసుకుంటే మేము కూడా మద్ధతు పలికాము. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై కూడా చర్చ పెడితే మేము సిద్ధంగా ఉన్నాము. ఏ రకంగా నష్టం జరగబోతోంది, ఏ రకంగా అన్యాయం జరగబోతోంది అనే విషయాన్ని మేము చెప్పబోతున్నాము. కేంద్రం ఇస్తున్న ప్రతి పైసా కూడా ప్రజలకు చేరాలన్నదే మా ఉద్దేశం.

(మైక్ కట్ చేయబడింది.)

(బి.జె.పి. సభ్యుల నుండి అంతరాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :-** మీరు సమయాన్ని వినియోగించుకోలేదండీ, కన్‌క్లూడ్ చేయమంటే చేయలేదు.

**శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి (నల్గొండ):-** అధ్యక్షా, ఈరోజు ముఖ్యమైన డిమాడ్స్ ఉన్నాయి కనుక మంత్రి గారి రిప్లై రేపు ఇవ్వాలని లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రి గారిని కోరుతున్నాను. ఐదు గంటలకు క్యాబినెట్ మీటింగ్ ఉంది కాబట్టి, మీరు తొందరలో ఉన్నారు. బి.జె.పి. సభ్యులు దాదాపు యాభై నిమిషాలు మాట్లాడినప్పుడు మాకు కూడా గంటన్నర సమయం కావాలి. అందుకని రిప్లై రేపు ఇవ్వాలని కోరుకుంటూ, ముఖ్యమైన డిమాండ్స్‌లో రూరల్ డెవలప్‌మెంట్ గత మూడు సంవత్సరాలుగా .

**శ్రీ కె. జానా రెడ్డి (నాగార్జునసాగర్):-** అధ్యక్షా, ఒక చిన్న విజ్ఞప్తి. మా సభ్యుడు చెప్పినట్లుగా ఈ రోజు ఉన్నటువంటి సబ్జెక్టులు చాలా ప్రధానమైనవి. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, మున్సిపల్,

ఇరిగేషన్, ఎనర్జీ అన్నీ అతి ముఖ్యమైన సబ్జెక్టులు. సభ్యులు మాట్లాడడానికి కేటాయించిన సమయం చాలా తక్కువగా ఉంది. అందరి విజ్ఞప్తి మేరకు ఈ సబ్జెక్టును రేపు కొనసాగిస్తే బాగుంటుంది. రేపు మిగతా సబ్జెక్టును తగ్గించి లేక క్వశ్చన్ అవర్‌ను నిలుపుదల చేసైనా వీటికి సమాధానం చెప్పిస్తే బాగుంటుంది. ఇప్పుడున్న వక్తలందరికీ కొంత ఎక్కువ సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి :-** అధ్యక్షా, రూరల్ డెవలెప్‌మెంట్‌కి సంబంధించి మూడు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి నిధులు ఇవ్వకుండా, కేంద్రం ద్వారా వచ్చే 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులను, ఇతర నిధులను కూడా మళ్లిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.కి సంబంధించి సిసి రోడ్లను టేకప్ చేసి మార్చి లోపు పూర్తి చేయాలనే ప్రపోజల్ తీసుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ఎమ్.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.లు పని చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు నిధులు ఇవ్వకుండా మొత్తం మిషన్ భగీరథ మరియు ఇరిగేషన్ వంటి వాటి మీది దృష్టి పెడుతూ గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే మాటను మా పార్టీయే కాకుండా ప్రజలు కూడా అనుకుంటున్నారు. మూడు సంవత్సరాలుగా ఏ ఏ గ్రామానికి ఎంతెంత నిధులు ఇచ్చారో చెప్పగలుగుతారా? మిషన్ కాకతీయ తప్ప గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఏమీ చేయడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లోని సర్పంచ్‌లు ఒక మోరీని కూడా బాగు చేయించలేని పరిస్థితుల్లో ఉన్నారు. కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా మళ్లించి 20శాతం ఎలక్ట్రిసిటీ పేరు మీద, 20శాతం ఆర్.డబ్ల్యూ.ఎస్ ఛార్జీల పేరు మీద వారి అకౌంట్‌లో డబ్బులు వచ్చిన తర్వాత మరల మీరు డి.పి.ఎస్. ద్వారా చెక్కులు తీసుకుంటూ మూడు సంవత్సరాలు నిర్లక్ష్యం చేశారు. సి.సి. రోడ్ల విషయంలో మరొక అభ్యంతరం ఉంది.

(మైక్ కట్ చేయబడింది.)

2.20 మ. **శ్రీ జూపల్లి క్రిష్ణారావు:-** నిధులు మళ్లించారనే మాట పదే పదే వాడుతున్నారు, ఆ మాట వాస్తవం కాదు. 14 ఫైనాన్స్ అయినా, ఏ విషయంలోనైనా పూర్తిగా నిధులు సమర్థంగా వాడుకుంటున్నాము. రిప్లైలో అన్ని విషయాలను తెలుపుతాము. సత్యదూరమైన మాటలు మీరు చెబుతున్నారు. గడిచిన పది సంవత్సరాల్లో మీరు చేసిన వాటికంటే ఈ రెండున్నర సంవత్సరాల్లో అన్ని విషయాల్లో కూడా ఎక్కువ పనులను చేశాము.

**శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి:-** మంత్రి గారు నేను అడుగుతున్న విషయాన్ని అర్థం చేసుకోలేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క రూపాయైన విడుదల చేశారా, ఏ గ్రామానికి ఎంత విడుదల చేశారో వివరాలు ఇవ్వండి. రోడ్లకు సంబంధించి నేను అడగలేదు. గ్రామాలకు సంబంధించి మౌలికసదుపాయాల విషయంలో ఎమ్.ఎల్.ఏలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోండి. ఉన్న వాస్తవాలను చెబుతున్నాను.

గతంలో గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు 2014 సంవత్సరానికి ముందు ఒక్కొక్క గ్రామానికి కోటి రూపాయలు వరకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చాము. కానీ, మూడు సంవత్సరాలుగా మహిళ సంఘాల గురించి, పావలా వడ్డీ రుణాల గురించి మాట్లాడే పరిస్థితులే లేవు. వీటితోపాటు ఎమ్.పి.టి.సిలు నామ మాత్రంగా మిగిలిపోయారు, వారికి కూడా నిధులు లేవు. ఇప్పుడు ఇస్తున్న సి.సి రహదారుల విషయంలో ప్రతిపక్ష పార్టీ ఎమ్.ఎల్.ఏకు కోటి రూపాయలు మాత్రమే, అధికార పార్టీ ఎమ్.ఎల్.ఏలు సి.సి రోడ్లు ఎన్నైనా పెట్టుకోవచ్చు. ఎంత బాధనిపిస్తుంది, అధ్యక్షా. తెలంగాణ ప్రాంతంలో మేము లేమా.

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం )

మధ్యలో డిస్టర్బ్ చేయకండి. చాలా విషయాలు మాట్లాడాలి. నేను ముందు మూడు కోట్ల రూపాయల ప్రపోజల్ అడిగినప్పుడు, తరువాత సంబంధిత అధికారి కోటి రూపాయలు మాత్రమే అని చెప్పారు. ఎంత అనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలో 15 నుంచి 20మంది సభ్యులు ఉన్నాము. గౌరవ ముఖ్యమంత్రి ఏ.సి.డి.పి నిధులకు సంబంధించి పెంచాలని చెబితే, మూడు కోట్ల రూపాయలకు పెంచి, గతంలో 50శాతం ఇన్‌ఛార్జ్ మంత్రికి, 50శాతం ఎమ్.ఎల్.ఏలకు ఉన్న దానిని మొత్తం మీరే తీసుకోమని, వారు ఉదారంగా ఇస్తున్న పరిస్థితుల్లో సి.సి. రోడ్ల విషయంలో చిన్న విషయాలకు కూడా ఈ విధంగా చేస్తుంటే బాధనిపిస్తోందని తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం కోసం అందరూ పోరాడాము, కానీ నిధుల విషయానికి వచ్చే సరికి ఈ విధమైన చేష్టల వల్ల ప్రజల్లో చులకనౌతారు, తప్ప మాకు పోయేది ఏమి లేదు. మన ప్రాంతాల్ని కావాలని నిర్లక్ష్యం చేసి, నిధులు ఇవ్వడం లేదని ప్రజలకు చెప్పుకుంటాము. కనుక ఇటువంటి విధానాలను మీరు మార్చుకోవాలని, అదేవిధంగా మహిళ సంఘాలపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ముఖ్యంగా విద్యుత్‌కి సంబంధించి అగ్రికల్చర్ కోసమని తొమ్మిది గంటల విద్యుత్‌ను పగటిపూట ఇస్తున్నాము. కానీ, ఈ విధంగా కాకుండా రెండు విడతలుగా ఇవ్వాలని, ఒక విడతలో ఆరు గంటలు, రెండవ విడతలో మూడు గంటలుగా విద్యుత్‌ను సరఫరా చేయాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ విషయంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఎందుకంటే, పెద్ద బోరు వేసుకున్న రైతు ఒకే సమయంలో విద్యుత్‌ను ఇచ్చినప్పుడు బోర్‌ను ఎక్కువ సమయం వినియోగిస్తున్నందు వల్ల, చిన్న బోరు వేసుకున్న రైతుకి నీరు సరిగా అందడం లేదు. అదే విధంగా భూగర్భంలో నీరు ఎండిపోతే, బోరు వేసేందుకు లక్షల రూపాయలు ఖర్చౌతాయని తెలియజేస్తున్నాను. కనుక రెండు విడతలుగా విద్యుత్‌ను సరఫరా చేయాలన్న విషయాన్ని మంత్రి గారు తప్పకుండా ఆలోచించాలని విన్నవిస్తున్నాను.

ఈ రోజు దేశం మొత్తం 50,000మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు కొన్ని పూర్తి కావస్తున్నాయి. కొన్ని నిర్మాణాల్లో ఉన్నాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కేంద్ర ఎల్.టి.సి అథారిటీ, థర్మల్ కోల్ ప్లాంట్ వస్తున్నందున 2017-2022 మధ్యలో కొత్త థర్మల్ ప్లాంట్లు తీసుకోవద్దని ఒక అడ్వైజ్ ఇవ్వడం జరిగింది. వచ్చే రెండు మూడు సంవత్సరాల్లో సోలార్ విద్యుత్ యూనిట్ రెండున్నర రూపాయికే రాబోతున్నది. అదే విధంగా దాని బ్యాటరీ స్టోరేజీ కోసం మూడు రూపాయలు కట్టినా, ఐదు నుంచి ఐదున్నర రూపాయలకే విద్యుత్ దొరుకుతుంది. ఉదాహరణకి యాదాద్రి థర్మల్ ప్లాంట్‌ను తీసుకుంటే, దాని విషయంలో ఎన్విరాన్‌మెంటల్‌క్లియరెన్స్ రాలేదు, అదే విధంగా నిర్మాణాలు మొదలై, పూర్తయ్యే నాటికి ఐదు సంవత్సరాలు పడుతుంది. అప్పటిలోపు సోలార్ పవర్ మార్కెట్‌లోకి వస్తుంది. కనుక ఇప్పుడు థర్మల్ ప్లాంట్ ప్రొడక్షన్ కాస్ట్ ఐదున్నర రూపాయలు పడుతున్నది. కోల్ ధర పెరిగినప్పుడు కానీ, మైనింగ్ వర్కర్ల జీతాలు పెరిగినప్పుడు కానీ, థర్మల్ ధరలు ఎప్పుడైనా పెరిగే అవకాశాలు ఉంటాయి. సోలార్ పవరైతే దాదాపు 20 నుంచి 30 సంవత్సరాలు ధర పెరిగే అవకాశాలు లేవు. కనుక మా జిల్లాలో వస్తున్న ప్రాజెక్టుని వద్దని చెప్పాను తప్ప, మరో ఉద్దేశం లేదు. కానీ కొంతమంది మా జిల్లా నాయకులు మాట్లాడుతూ, మా జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అంటున్నారు.

ఈ విషయాలను సెంట్రల్ అథారిటీ వారు అడ్వైజ్ చేశారు, కనుక మేము అడ్వైజ్ ఇస్తున్నాము. అడ్వైజ్‌ని ఫాలో అవుతారో లేదో మీ ఇష్టమని తెలియజేస్తున్నాను. అదే విధంగా 20 నుంచి 30వేల కోట్ల రూపాయల భారంపడే ప్రాజెక్టు, అదే విధంగా మిర్యాలగూడ, మరియు దామరచర్ల, మేరేడ్‌చెర్లలు కాలుష్యం ఏర్పడే ప్రాంతాలు. శ్రీకాకుళం జిల్లాలో థర్మల్ ప్లాంట్ పెడుతూ ఉంటే, పెద్ద గడబిడై ఫైరింగ్‌లో కొంతమంది ప్రజలు కూడా చనిపోయారు. నల్గొండ జిల్లాలో చాలా సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఫ్లోరైడ్ వాటర్‌తో సమస్యలు ఉన్నాయి, నల్గొండ జిల్లాలో ఎక్కడ బోరు వేసినా ఫ్లోరైడ్ నీరే వస్తుంది. ఈ పరిస్థితుల్లో సోలార్ పవరైతే ఈజీగా వస్తుంది. కనుక ఈ విషయంలో మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను. అదే విధంగా విద్యుత్‌ను రెండు విడతలుగా సరఫరా చేసేందుకు ముఖ్యమంత్రి గారితో చర్చించి నిర్ణయం తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

అర్బన్ డెవలప్‌మెంట్ గురించి, నల్గొండ జిల్లా పెద్ద హెడ్‌క్వార్టర్ పెద్ద మున్సిపాలిటీ కలిగిన జిల్లా. కానీ ఈ మూడు సంవత్సరాలుగా నిధులు ఇవ్వలేదు. 14ఫైనాన్స్ నుంచి వచ్చిన నిధులు కానీ, అమృత్ స్కీమ్ నుంచి వచ్చిన నిధులు కూడా డైవర్ట్ చేయడం జరిగింది. డైవర్ట్ అంటే, మీ కంట్రిబ్యూషన్‌తో కలిపి టెండర్లు పిలవాలి. కానీ, ఆ నిధులు వచ్చి సంవత్సరన్నరా అయిపోయింది. 14ఫైనాన్స్ కానీ, బి.ఆర్.ఎస్., ఎల్.ఆర్.ఎస్ క్రింద నిధులు తీసుకుని నల్గొండ జిల్లా విషయాల్లో మంత్రి గారిని ఎన్నోసార్లు రిక్వెస్ట్ చేశాము. మా అభివృద్ధికి సంబంధించి నిధులను విడులదల చేయమంటే, వాటిని కూడా విడుదల చేయలేదు. అన్ని మున్సిపాలిటీల్లో కూడా అదే పరిస్థితి ఉంది.

నిజామాబాద్ మేయర్ కార్పొరేషన్ పరిస్థితి చూస్తే వర్ణనాతీతమని తెలియజేస్తున్నాను. అక్కడ ఎమ్.పి గారు మనందరికీ తెలుసు. మధ్యాహ్న సమయాల్లో ఆ ప్రాంతంలో తిరిగితే దుమ్ము లేస్తుంటే, ట్రాఫిక్ కనపడడం లేదు. కనుక ఈ విషయాలపై చర్యలు తీసుకోండి. ముఖ్యమంత్రి గారు మొదటిసారి కరీంనగర్‌ని పర్యటించినప్పుడు లండన్, న్యూయార్క్ నగరంలా చేస్తామని అన్నారు. కానీ, మూడు సంవత్సరాలు గడిచిపోయాయి. ఒకసారి అక్కడికి వెళదాము. ఎన్ని రోడ్లు వేశారో, ఎన్ని రోడ్లు త్రవ్వి వదిలిపెట్టారో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి అక్కడ మట్టికుప్పలు వదిలిపెట్టి రోడ్డు వేయలేదు. వాస్తవమా, కాదా

(కొంతమంది టి.ఆర్.ఎస్. సభ్యుల నుంచి అంతరాయం )

వాస్తవాలను చెబుతున్నాను. రన్నింగ్ కామెంట్రీలు మాట్లాడితే, మేము కూడా గట్టిగా మాట్లాడుతాము. ముఖ్యమంత్రి

గారు మాట్లాడుతున్నప్పుడు మేము ఏమైనా మాట్లాడుతున్నామా. సలహాలు కూడా ఇవ్వొందంటే ఎలా? కరీంనగర్, నిజామాబాద్‌కి ఈ మూడు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి గారి పర్యటన తరువాత ఎన్ని కోట్ల రూపాయలు, కార్పొరేషన్‌లకి ఖర్చు పెట్టారో లెక్కలు చూపించండి. కరీంనగర్ పట్టణం గురించి అక్కడ ప్రజలు తెలిపిన వాస్తవాలను చెబుతున్నాను. కనుక ఈ రెండు సంవత్సరాల్లో ఈ విషయంలో మీరు చెప్పిన మాటను నిలబెట్టుకోమని సలహా ఇస్తున్నాను. నిజామాబాద్ కార్పొరేషన్‌కి వెళ్లి రోడ్ల పరిస్థితి ఏ విధంగా ఉందో, చూడండి.

ఇరిగేషన్‌కి సంబంధించి, కోటి ఎకరాలకు సాగునీరు తేవాలనే ఉత్సాహంతో కొత్త ప్రాజెక్టులు చేపడుపతూ, పాత ప్రాజెక్టులను రీడిజైనింగ్ చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు. కానీ నా విజ్ఞప్తి ఏమంటే, గతంలో మొదలుపెట్టిన వాటిని పూర్తి చేస్తున్నారు. కానీ నల్గొండ జిల్లాలో అస్యూర్డ్ వాటర్ ఉన్న నాగార్జున సాగర్ పరిస్థితి ఏమిటి, ఫ్లడ్ వాటర్‌పై ఆధారపడ్డ ఏ.ఎమ్.ఆర్.పికి సంబంధించి 18సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉండి, మేము రెండు పంటలకు నీరు ఇచ్చుకునే వారము. చెరువులు నింపుకున్నాము. కానీ దురదృష్టవశాత్తు, ఈ రోజు క్రిష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ ఏర్పాటు చేసిన తరువాత, మనకు రావాల్సిన వాటా రాక, ఇప్పటికి 90 టి.ఎమ్.సిలు వాడుకున్నాము. ఒకవైపు ఆంధ్ర ప్రభుత్వం పోతిరెడ్డి పాడు ద్వారా కొత్త కొత్త కెనాల్స్ పులివెందులకు, అనంతపురంలకు నీరు తీసుకుపోతున్నారు. మనకు రావల్సిన హక్కులు రాలేదు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కూడా మన వాటా తేల్చలేదు. కె.ఆర్.ఎమ్.బి నిన్ననే నాగార్జున లెఫ్ట్ కెనాల్ జూన్ నెల వరకు నీరు ఆపేశారు. రెండు మూడు రోజుల్లో మే నెలలో కూడా నీరు ఆపేస్తారని చెబుతున్నారు. అపుడు మూడు, నాలుగు లక్షల పంట ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయి. ఏ.ఎమ్.ఆర్.పి ప్రాంతంలో ఉన్న చెరువులకు సంబంధించి త్రాగునీరు లేదు. మిషన్ కాకతీయ ద్వారా మంత్రి గారు చెరువులు నిండియాని అన్నారు.

2.30 మ. నల్గొండ జిల్లాలో వర్షాలు లేవు. మీరు రిపోర్టు కూడా చూడండి. నల్గొండ జిల్లా నానాయకట్టు దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంతంలో వర్షాలు లేవు. చెరువుల్లో నీళ్లు ఎండిపోయాయి. ఈ పరిస్థితిలో ఏ.ఎమ్.ఆర్ ప్రాజెక్టు ద్వారా చెరువులు నింపాలి. డ్రింకింగ్ వాటర్ కోసం పర్మిషన్ ఇవ్వమని గౌరవ ఇరిగేషన్ శాఖా మాత్యులను నెల రోజుల నుంచి వేడుకుంటున్నాము. సాగర్‌లో నీళ్లు ఉండి కూడా ఇవ్వలేని పరిస్థితి ఉన్నది. మా దగ్గర కొంత మంది రైతులు బాధపడుతూ, తెలంగాణ రాక ముందు ఏదో విధంగా రెండు పంటలకు నీళ్లు వచ్చేవి. తెలంగాణ వచ్చిన తర్వాతనే కష్టాలు వచ్చాయని చెబుతున్నారు. మీరు ఏప్రిల్ 15వరకు ఏ.ఎమ్.ఆర్ ద్వారా చెరువులు నింపకపోతే, రైతుల ఆందోళన పడక తప్పదని చెబుతున్నాను. వెయ్యి ఫీట్లు లోపలికి బోర్లు వేసినా నీళ్లు పడని పరిస్థితి అక్కడ ఉన్నది. తెలంగాణ కోసం ఏ విధంగా పోరాటం చేశారో, అంతకంటే పెద్దఎత్తున రైతులు ఉద్యమించే అవకాశం ఉన్నది. మీరు కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి కృష్ణా నది నీళ్లను మా నల్గొండ జిల్లాకు ఇచ్చే ప్రయత్నం చేయండి. మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లా పరిస్థితి కూడా ఈ విధంగానే ఉన్నది. కొత్త ప్రాజెక్టులు కట్టుకుంటూ, ఎక్కువ సమయం ప్రాజెక్టులను రెవ్యూ చేసుకుంటూ దీన్ని మరచిపోతున్నారు. కేంద్రం మీద ఒత్తిడి తీసుకురండి. రైతుల ఆందోళన ఒక్కసారి అర్థం చేసుకోండి. మా జిల్లాలో ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ఉదయ సముద్రం ప్రాజెక్టులు ఉన్నాయి. సాగర్‌లో శ్రీశైలం దగ్గర 824 లెవల్ పెట్టి ఎస్.ఎల్.బి.సి టన్నెల్‌ను మేము డిజైన్ చేశాము. దాని ద్వారా 40టి.ఎం.సిల నీళ్లు తీసుకునే అవకాశం ఉంటుంది. అందువలన దాన్ని త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి ఇంటికి మంచి నీరు ఇవ్వాలని, కృష్ణ నుంచి గోదావరికి నీళ్లు తీసుకొచ్చారు. వారిని నేను అభినంద్తిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఏ అక్క,, చెల్లి రోడ్డు మీదకు రాకూడదనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేశారు. ఇటీవల నేను కొన్ని వర్క్స్ పరిశీలించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారికి, కేటిఆర్‌గారికి, గతంలో పని చేసిన మంత్రులకు, వైస్ ఛైర్మన్ గారికి, ఛీఫ్ సెక్రటరీ గారికి, విజిలెన్స్ అధికారులకు లేఖ రాయడం జరిగింది. మొత్తం 16 ప్యాకేజీలకు గాను రూ.38వేల కోట్లు, ఇంట్రా విలేజెస్‌లకు రూ45వేలకోట్లు, ఇంటింటికి ఇంటర్నెట్ ఇచ్చే ఓఎఫ్‌సి ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కోసం 50కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టుల్లో ఎన్నో మోసాలు జరుగుతున్నాయి. మెయిన్ కాంట్రాక్టర్లు 25 నుంచి 35శాతం వరకు సబ్‌కాంట్రాక్టర్లకు వర్క్ ఇచ్చి, ఎప్పుడు కూడా సైట్ విజిట్ చేయకుండా ఉంటున్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సరే ఆ పథకాన్ని టైమ్ బౌండ్ ప్రకారం పూర్తి చేయాలని మెయిన్ కాంట్రాక్టర్లకు రెగ్యులర్‌గా పేమెంట్ ఇస్తున్నారు. వాళ్లు సబ్ కాంట్రాక్టర్లకు సుమారు 95రోజులు గడిచినా డబ్బులు ఇవ్వడం లేదు. మెయిన్ కాంట్రాక్టర్లు సబ్ కాంట్రాక్టర్లకు ఇచ్చే 30 శాతంలో

ఎఫ్. ఎస్.సి.డి పేరున మరో ఏడున్నర శాతం కట్ చేస్తున్నారు. మీరు ఈ విషయాలన్నీ తనిఖీ చేసి చూసుకోండి. నేను ఒక ప్రాజెక్టును సర్వే చేశాను. రెండవది రిటైర్డ్ ఇంజనీర్లను పెట్టి అన్ని సర్వే చేయిస్తున్నాను. ప్రభుత్వానికి ఆ రిపోర్టు సబ్మిట్ చేస్తాము. కొన్ని ఏరియాల్లో సబ్ కాంట్రాక్టర్లు డబ్బులు లేక, పెట్టుబడి పెట్టుబడి పెట్టలేక హెచ్.డిపి పైపులు వేయాల్సిన చోట ఓఎఫ్‌సి కేబుల్‌ను వేయిస్తున్నారు. ఉదయసముద్రం ప్రాజెక్టు ద్వారా నా నియోజకవర్గంలోని 700గ్రామాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉన్నది. ఈ స్కీమ్‌ను ఎల్.ఎన్.టి. వాళ్లు చేస్తున్నారు. ప్రతి రోజు రెండు గ్రామాల మధ్యన గొడవ వచ్చి పైపులు పగల గొట్టడం మళ్లీ మేము ఇంజనీర్లకు చెప్పడం, వాళ్లు పోయి జాయింట్ చేయడం జరుగుతున్నది. పొలాలకు నీళ్లు కావాలని ఈ పైపులను పగలగొడుతున్నారు.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** కోమటి రెడ్డిగారూ, త్వరగా పూర్తి చేయండి.

**శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:-** మేడమ్, ఇప్పుడెలా పూర్తి చేస్తాము. రేపు మాట్లాడమంటే మాట్లాడుతాను.

**మేడమ్ డెప్యూటీ స్పీకర్:-** మీకు ఇచ్చిన సమయం పూర్తయింది. త్వరగా పూర్తి చేయండి.

**శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:-**గతంలో పేమెంట్స్ పి.ఏ.ఓ. ద్వారా జరిగేవి. ఇప్పుడు ఇఎన్‌సి గారు చెక్‌లు ద్వారా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. పైప్‌లైన్ లేయర్స్, స్ట్రక్చర్స్ 42శాతం కంటే ఎక్కువ పూర్తి కాలేదు. 2017కు కొన్ని అగ్రిమెంట్లు పూర్తి అయిపోతున్నాయి. కొన్నింటికి డిసెంబర్ వరకే టైమ్ ఉన్నది. మీరు ఏ విధంగా టార్గెట్ రీచ్ అవుతారో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ కోసం గౌరవ ఐ.టి.శాఖ మంత్రిగారు 5 వేల కోట్లు కేటాయించారు. పైప్‌లైన్స్‌లో ఏమైనా, రిపేర్ వచ్చినా మళ్లీ మిషన్‌తో పైపులు తీయడం, తీసినప్పుడు కేబుల్ కట్ కావడం జరుగుతున్నది. మీరు టాటా రిలయన్స్, ఎయిర్‌టెల్ వాళ్లతో మాట్లాడుకొని వాళ్ల ద్వారా ఇంటింటికి ఇంటర్‌నెట్ ఇచ్చుకుంటూ పోతే బాగుంటుంది. మీరిచ్చిన ఓఎఫ్‌సి కేబుల్ జి.ఐపైపు ద్వారా, డి.ఐ పైపు, హెచ్‌డిపి పైపు లైను ద్వారా వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడోక్కడ పైపులు పగులుతున్నాయి. దాని వెంబడి కేబుల్ కట్ అవుతున్నది. 1100 గ్రామాలకు నీళ్లు ఇచ్చారని చెప్పారు. దాని వెంబడి మీరు ఓఎఫ్‌సి కేబుల్ వేసారా ఒకసారి ఆలోచించండి. లీకేజీల గురించి 600కిలోమీటర్ల వరకు ప్రత్యక్షంగా వెళ్లి చూసాను.

తెలంగాణకు సంబంధించి ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో 45వేల కోట్ల రూపాయలకు సంబంధించిన కాంట్రాక్టు పనులను ఆంధ్ర కాంట్రాక్టర్లకు ఇచ్చి వాళ్లను పెంచి పోషించారు. చాలా మంది తెలంగాణ కాంట్రాక్టర్లకు అవకాశం ఇస్తున్నామని చెప్పారు. మూడు మాసాల క్రితం మిషన్ భగీరథకు సంబంధించి తెలంగాణ కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పమన్నారు. కానీ, తెలంగాణ కాంట్రాక్టర్లకు లేబర్ కాంపొనెంట్ పనులకు సంబంధించిన లేబర్ వర్క్సుకు మాత్రమే ఉత్తర్వులు జారీ చేశారు. మెటీరియల్‌ను డిపార్ట్‌మెంట్ సప్లై చేస్తుందని చెప్పారు. రూ.5వేల కోట్ల రూపాయల మెటీరియల్ కాంపొనెంట్ మీకు ఎవరు సప్లై చేస్తారు? డిపార్ట్‌మెంట్‌లో కనీస సిబ్బంది లేదు. నల్గొండ జిల్లా వాటర్ గ్రిడ్‌కు ఎస్.ఇ లేక దాదాపు మూడు మాసాలైంది.

**2.40 మ.** మహబూబ్‌నగర్లో నియమించిన చెన్నారెడ్డి అనే ఎస్.ఇనే మా నల్గొండ జిల్లాకు కూడా ఛార్జ్‌గా నియమించారు. ఆయన ఇప్పటి వరకూ మహబూబ్ నగర్లో కానీ, మా దగ్గర కానీ ఒక్క వర్క్‌ను కూడా ఇన్‌స్పెక్ట్ చేయలేదు. ఎ.ఇ.లు లేరు. కొత్తగా వచ్చిన వర్క్ ఇన్‌స్పెక్టర్లకు అనుభవం లేదు. సిద్దిపేట మోడల్‌గా ఈ వాటర్ గ్రిడ్ కార్యక్రమాన్ని చేశామని ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ చెబుతుంటారు. నల్గొండ జిల్లా మోడల్ చూడండి. రా వాటర్, ఫిల్టర్ వాటర్ కలవకుండా పంపింగ్ చేసుకుంటూ ప్రతి గ్రామానికి 6 నుంచి 7 ఓవర్ హెడ్ ట్యాంకులను కట్టించి 10, 12 సంవత్సరాల నుంచి మెయిన్‌టెన్ చేస్తున్నాము. మీ సిద్దిపేటలోనే కాదు ఎక్కడా అలాంటి సిస్టమ్ లేదు. సిద్దిపేట నియోజ వర్గం కన్నా నల్గొండ నియోజక వర్గంలోనే బెస్ట్ సిస్టమ్ ఉంది. Siddipet is nothing before Nalgonda constituency. మా నియోజక వర్గంలో ఏ విధంగా చేశానో, ఒక్కసారి చూస్తే మీకు ఐడియాలు వస్తాయి. మా సర్పంచుల బృందం బస్సు వేసుకొని వెళ్లి సిద్దిపేట మోడల్ చూసి వచ్చారు. సిద్దిపేటలో ఊరికి కనీసం రెండు ట్యాంకులు కూడా లేవు, మన దగ్గరే బాగుంది సార్ అన్నారు. ప్రతి హామ్లెట్‌కు రా వాటర్‌కు, సాగర్ వాటర్‌కు వేరు వేరు ట్యాంకులు ఏర్పాటు చేయడంతో, మా దగ్గర సరిపోయే అన్ని ట్యాంకులు ఉన్నాయి. ఒక్క ఊరికే 6, 7 ట్యాంకులు కట్టించాను. మీరు ఇతర నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీసుకోరు.

కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్ ఇవ్వడం వల్ల కాంట్రాక్టర్లు అన్యాయంగా ఈ ప్రజల, ప్రభుత్వం సొమ్మును దోచుకుంటున్న విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోకపోతే మేము తప్పకుండా మాకున్న మార్గాల ద్వారా చట్ట పరంగా చర్యలు

తీసుకోవడానికి ఉపక్రమిస్తాము. పది సంవత్సరాల మెయిన్‌టెనెన్స్‌ను కూడా సబ్ కాంట్రాక్టర్లే చూడాలి. కళ్లు మూసుకొని 50 వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఐదారు మందికి అప్పణంగా అప్పగించే పని మానుకోవాలి. దీని మీద ఎంక్వైరీ చేయాలి. రికవరీకి పెడుతూ, అగ్రిమెంట్‌ను క్యాన్సిల్ చేస్తూ, ఇంకొక పది శాతం పెంచి సబ్ కాంట్రాక్టర్లకు ఇవ్వండి, వారు పనులను సకాలంలో పూర్తి చేస్తారు. ఈ మాట నేను చెప్పేది కాదు. సగం మంది సబ్‌కాంట్రాక్టర్లే స్వయంగా చెప్పారు. వారి బాధలు చెప్పుకున్నారు. కాంట్రాక్టర్ దగ్గరకు వెళితే ఆఫీస్ మెట్లు కూడా తొక్కనీయడు. సబ్‌కాంట్రాక్టర్లు పేమెంట్ల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాలి. రెండు నెలలైనా మెయిన్ కాంట్రాక్టర్ సైట్‌కు రాడు. మెయిన్ కాంట్రాక్టర్ ప్రక్కకు ఉంటే సబ్ కాంట్రాక్టర్ పేమెంట్ల కోసం తిరగాలి. పోమాపూరు విలేజ్, కొత్తకోట మండలానికి చెందిన ఉద్యోగ విరమణ చేసిన ఒక ఇ.ఎన్.సి.ని నియమిస్తే, ఆయన ఈ వర్కులను వదిలి పెట్టి 15 ఎకరాల్లో సోలార్ పార్కును పెట్టుకున్నాడు. 15 ఎకరాల్లో తోటను పెంచుకుంటున్నాడు, రెండు కోట్లు పెట్టి గుడి కట్టించాడు. రెండు కోట్ల రూపాయలతో ఆ తోటలో గెస్ట్‌హౌస్‌ను కట్టించుకున్నాడు. ఆయన చరిత్ర చెప్పాలంటే చాలా ఉంది. నేను విజిలెన్స్ వారికి కంప్లైంట్ చేస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు వ్రాసిన తరువాత మొన్న ఈ మధ్యనే వచ్చి సూర్యాపేటను విజిట్ చేశాడు. నాలుగు వేల కోట్ల రూపాయలతో ఏ విధంగా వర్కులు నడుస్తున్నాయో పర్యవేక్షించడానికి, రెండున్నర సంవత్సరాల్లో ఒక్కసారి కూడా జిల్లా కేంద్రం హెడ్ క్వార్టర్‌కు వచ్చిన పాపాన పోలేదు. రెండు సార్లు ఎక్స్‌టెన్షన్ ఆర్డర్లు ఇచ్చారు, మంచి ఆఫీసర్ల సర్వీసును ఎక్స్‌టెండ్ చేయండి. ప్రజలు కూడా స్వాగతిస్తారు, మేము కూడా స్వాగతిస్తాము. అవినీతి అధికారులను ప్రోత్సహించే కాంట్రాక్టులకు లాభం చేకూర్చే ఇలాంటి వ్యవస్థను చూస్తే చాలా బాధగా ఉంటుంది.

ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. ఈ డబ్బంతా మేము ట్యాక్స్ రూపంలో కట్టిందే. కాబట్టి ఈ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయకండి. బ్యాంకుల ద్వారా అప్పు తెచ్చుకున్నా భారం పడేది మాత్రం మన మీద మన పిల్లల మీద. ఈ దుబారా ఖర్చును అరికడుతూ, ఈ సబ్ కాంట్రాక్టుల వ్యవస్థ మీద మెయిన్ కాంట్రాక్టుల మీద వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మా నల్గొండ జిల్లాలో కనీసం మంచి నీళ్లు కూడా రానటువంటి పరిస్థితి ఉందని, మరొక్కసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**మేడమ్ డిప్యూటి స్పీకర్:-** మళ్లీ సబ్జెక్టు రిపీట్ అవుతోంది. మంత్రి గారు సమాధానం చెబుతారు. ప్లీజ్ కన్‌క్లూడ్ చెయ్యండి. సమయాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడండి. 25 నిమిషాల నుంచి మాట్లాడుతున్నారు. సభా సమయం వృథా అవుతోంది.

**శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:-** ప్రజల సొమ్ము వృథా అవుతున్నా, ఒక ప్రక్క మంచి నీళ్లు మాత్రం రావడం లేదు. గౌరవ ఇరిగేషన్ శాఖా మంత్రి గారిని కోరేదేమిటంటే కృష్ణా రిజర్వ్ బోర్డు అయినా, కాకున్నా, కనీసం మంచి నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేయండి. పానగల్లులో 0.3 టి.ఎమ్.సి. ఉంది. నల్గొండ టౌన్‌లో ఉన్న ట్యాంకులకు దాని ద్వారా యాదగిరి గుట్ట వరకు పంపు చేస్తే 700 గ్రామాలకు నీళ్లు వచ్చే ప్రాజెక్టు. నలుగురు కాంట్రాక్టర్లకు 26 ప్యాకేజీలు ఇచ్చి 20 వేల కోట్ల రూపాయలను దోచి పెడుతుంటే ఎమ్.ఎల్.ఎ.లుగా మేము ఉన్నది ఎందుకు?

గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణలో అవినీతిని అంతమొందించామని అన్నారు. ఆంధ్ర కాంట్రాక్టర్ల అవినీతిని, దోపిడీని అంతమొందించమని ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మొత్తం అధికారుల వ్యవస్థకే మచ్చ తెచ్చే ఒకరిద్దరు అధికారులను మార్చండి. వెంటనే దానికి సంబంధించి మెయిన్ అగ్రిమెంట్‌ను క్యాన్సిల్ చేస్తూ, ఎవరైతే సబ్ కాంట్రాక్టు చేస్తున్నారో సబ్ కాంట్రాక్టు క్లాజులో టెండర్‌కు ముందే సబ్ కాంట్రాక్టర్ల పేరును జాయింట్ వెంచర్‌లో మెన్షన్ చేయాలి. మిషన్ భగీరథలో ఆ క్లాజ్ పెట్టారు. సబ్ కాంట్రాక్టరు పేరు మెన్షన్ చేసి 40 శాతం వరకు వారికి ఇవ్వొచ్చని క్లాజ్ ఉంది. వాటన్నింటినీ డీవియేట్ చేసి, ఒక ఇన్.సి.ని. పట్టుకొని ఈ విధంగా దోచుకునే విధానాన్ని కండిస్తూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**శ్రీ ఆర్. కృష్ణయ్య:-** ఈ రోజు ప్రధానంగా ఐదు డిమాండ్ల మీద చర్చ జరుగుతోంది. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలకమైన అంశాలు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి సంబంధించి ఎక్కువ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. భారత దేశమే కాదు తెలంగాణ రాష్ట్రం కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మ. గ్రామీణాభివృద్ధి నిర్మాణాత్మకంగా జరిగి పంచాయతీరాజ్ సంస్థలు పటిష్ఠంగా ఉంటే దేశంలోనే కాదు, మన రాష్ట్రంలో కూడా పేదరిక నిర్మూలన జరుగుతుంది. దాని వల్ల సంపద వికేంద్రీకరణ జరిగి హెచ్చుతగ్గులను ఆర్థిక అసమానతలను కూడా తొలగించడానికి అవకాశం ఉంటుంది. 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడానికి గతంలో కేంద్ర ప్రభుత్వం 29 అధికారాలను జి.ఓ. ద్వారా ఇచ్చింది. వాటి అమలుకు సంబంధించి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం ఎక్కువ దృష్టి

పెట్టాల్సిన అవసరం ఉంది. గ్రామీణ పంచాయతీరాజ్ వ్యవస్థకు, జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌లకు ఇంకా ఎక్కువగా నిధులను కేంద్రీకరించినప్పుడు మాత్రమే పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టం కావడానికి అవకాశం ఉంటుంది.

గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 14వ గ్రాంటు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం గ్రాంటు, స్థానికంగా వచ్చే ఆదాయ వనరులు ఇవి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి పూర్తిగా ఉపయోగపడడం లేదు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి లింకు చేయాలని గతంలో ప్రధానమంత్రి గారు, ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాల్లో చెప్పారు. కానీ ఇప్పటివరకు అది పూర్తి స్థాయిలో జరుగ లేదు. ఆ విషయంలో ప్రధాన మంత్రి గారికి రిప్రజెంట్ చేశాము. బి.జె.పి. నాయకులు కూడా రిప్రజెంట్ చేస్తే బాగుంటుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చే వందల వేల కోట్ల రూపాయలు ఉత్పాదక వ్యయంగా కాకుండా అనుత్పాదక వ్యయంగా మారితే ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చే నిధులను వ్యవసాయానికి అనుసంధానం చేసినట్లైతే ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఉత్పాదక వ్యయం వ్యవసాయదారులకు చేరుతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచీ చెబుతున్నాము. దీని మీద సీరియస్‌గా నిర్ణయం తీసుకోకపోతే తవ్విందే తవ్వుడు, కొట్టిందే కొట్టుడు, బిల్లులు పెట్టి పైసలు తీసుకోవడంతో పెద్ద మొత్తంలో సొమ్ము దుర్వినియోగం అవుతోంది. కాబట్టి దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లు వచ్చిన తరువాత ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల నుంచి 70 నుంచి 80 శాతం సర్పంచులు, ఎమ్.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి.లు పెద్ద ఎత్తున రావడం జరుగుతోంది. వీళ్లల్లో కొందరు కూలీ నాలీ లేబర్ పనికి పెళ్లే వాళ్లు కూడా ఉన్నారు. వారి వేతన విషయానికి సంబంధించి ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకు వెళితే 5 వేలు, పదివేలు రూపాయల చొప్పున కొందరికి గౌరవ వేతనం పెంచారు. సర్పంచ్ క్రింద పని చేసే వారికే 25, 30 వేల రూపాయల జీతం ఉంది. కాబట్టి సర్పంచుల గౌరవ వేతనాన్ని కనీసం 20 వేలరూపాయలకు పెంచే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. ఎందుకంటే, సర్పంచ్‌లు అయిన తరువాత కూడా వాళ్లు మళ్లీ లేబర్ పనికి పెళ్లే పరిస్థితి వస్తోంది.

**2.50 మ.** ఎమ్‌పిటిసిలు, జెడ్‌పిటిసిల యొక్క జీతం పెంచాలి. అదే సందర్భంలో కౌన్సిలర్స్, వార్డ్ మెంబర్స్ గురించి ప్రభుత్వం ఆలోచించి వారికి గౌరవ వేతనం ఇస్తే బాగుంటుంది. రిజర్వేషన్స్ వల్ల వార్డ్ మెంబర్స్ అయిన వాళ్లు కూలికి పెళ్లే పరిస్థితి నెలకొంది. అందువల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం వల్ల, పంచాయితీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వ పథకాలను గ్రామ పంచాయితీలోని గ్రామాలలో ప్రచారం చేయాలి. ప్రభుత్వం పెద్దయెత్తున కాలేజీ అడ్మిషన్స్ చేస్తోంది, రెసిడెన్షియల్ స్కూల్స్ పెద్ద యెత్తున పెడుతున్నారు వాటిని గ్రామ పంచాయితీల ద్వారా ఊర్లలో డప్పు వేయించి కాని, దండోరా వేయించి కాని నోటీస్‌ల ద్వారా కాని ప్రచారం చేస్తే జెనియన్ పర్సన్స్ లబ్ది పొందే అవకాశం ఉంటుంది. లేకపోతే ఈ సమాచారం తెలిసిన వారు మాత్రమే బెనిఫిట్ పొందడానికి అవకాశం ఉంటుంది కాని దిక్కు మొక్కు లేని వారికి, కూలి పని చేసుకునే వారికి అవకాశాలు లభించవు.

అందుకే గ్రామీణ వ్యవస్థలో పంచాయితీ రాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా గ్రామపంచాయితీ నిర్మాణంలో పలు మార్పులు తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రభుత్వంలో రోజువారీ జరిగే అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు దండోరా ద్వారా, గ్రామ సభల మీటింగ్ పెట్టి ఒక లైజనింగ్ ఆఫీసర్ ద్వారా చేయించాలని కోరుతున్నాను. ప్రతి ఇంటికి ఆ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలి. గ్రామ పంచాయితీల ద్వారా చేస్తే ప్రజలకు మరింత చేరువవుతుంది. లేకపోతే తెలిసిన వాళ్లు, చదువుకున్న వాళ్లు అవకాశం ఉన్న వాళ్లకు మాత్రమే ఈ పథకాలు చేరుతున్నాయి. వీటిలో మౌలిక మార్పులు తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం తప్పనిసరిగా కృషి చేయవలసిన అవసరం ఉంది. గ్రామ పంచాయితీలో పని చేసే వర్కర్స్ ఉన్నారు. వారిని రెగ్యులరైజేషన్ చేసి జీతాలు పెంచాలి. వారికి ప్రభుత్వమే జీతాలు ఇస్తే బాగుంటుంది. ఆ విధానం పెట్టకపోతే కొన్ని గ్రామ పంచాయితీలలో ఆర్థిక పరిపుష్టత లేదు. చిన్న చిన్న గ్రామ పంచాయితీలకు ఇన్‌కమ్ సోర్స్ లేదు. అటువంటప్పుడు వారికి జీతాలు ఇవ్వడం, పెంచడం జరగడం లేదు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్స్‌ను, పథకాలు ఏ మాత్రం జాప్యం చేయకుండా ఆయా గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు జిల్లాపరిషత్‌లకు, మండల పరిషత్‌లకు చేరినట్లయితే అభివృద్ధి శీఘ్రంగా జరిగే అవకాశం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు మరిన్ని ఫండ్స్ కేటాయించి, ఆ దిశగా వారి యొక్క అధికారాలను, అవకాశాలను కల్పించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

హైదరాబాద్‌తో సహా రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీకి అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ ఉంది. కాని జిల్లాల్లోని చాలా పట్టణాలకు అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ లేదు. ప్రతి పట్టణానికి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ కల్పించాలి. లేదంటే దోమలు వస్తాయి, వాసన వస్తుంది, ప్రజల యొక్క ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. మున్సిపాలిటీల మీద చాలా పెద్ద మొత్తంలో ఖర్చు పెడుతున్నాము. కాబట్టి ప్రతి టౌన్‌లో మేజర్ గ్రామ పంచాయితీలలో ప్రతి చోట అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే స్వచ్ఛ భారత్ పేరు మీద అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. ప్రతి ఇంటికి లెట్రిన్స్, బాత్ రూమ్స్ కట్టిస్తున్నాము. కాని అండర్‌గ్రౌండ్ డ్రెయినేజ్ లేకపోతే కొన్ని ఇబ్బందులు వచ్చి రోగాల పాలై, ఎక్కడికక్కడ దోమలు ఎక్కువై ప్రజలకు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంటుంది. ప్రత్యేకంగా హైదరాబాద్‌కు సంబంధించి బిటి రోడ్స్, సిసిరోడ్స్ డ్రెయినేజ్ సిస్టమ్‌లోపల ఇంకా స్పీడ్ పెంచవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఎల్‌బి నగర్, శివారు ప్రాంతాలలో హైదరాబాద్ ఇంకా విస్తరిస్తుంది. డ్రెయినేజ్, వాటర్ పైప్‌లైన్ వేస్తే తప్ప సిసి రోడ్స్ రావు. అందుకే ఆ ప్రాంతానికి ఇళ్లకు పర్మిషన్ ఇచ్చినప్పుడే డ్రెయినేజ్ సిస్టమ్‌ను, వాటర్ సప్లైను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. వాటర్ సప్లైలోపల ప్రభుత్వం ఒక సిస్టమ్ ఏర్పాటు చేసింది. జలమండలికి 70 శాతం భరించేలా, లోకల్ కాలనీ వాళ్లు 30 శాతం భరించేలా ఏర్పాటు చేశారు. దీని వల్ల లోకల్ కాలనీల, బలహీన వర్గాల కాలనీ వాళ్లు 30 శాతం పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. ప్రజలు ముప్పై శాతం కట్టకుండా ప్రభుత్వమే వాటర్ వర్క్స్ వారే మొత్తం భరించినట్లయితే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. త్వరగా పని అవుతుంది. రోడ్లు , డ్రెయినేజ్ సిస్టమ్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చాలా స్పీడ్‌గా చేయడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

పన్నుల విధింపులో కూడా ఎలాంటి శాస్త్రీయత, హేతుబద్ధత లేదు. జూబ్లీహిల్స్‌లో ఉన్న పన్నులు, ఎల్‌బి నగర్‌లో పన్నులు ఒకేలా ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లోని భూములకు, ఎల్‌బి నగర్ భూములకు ఎంత తేడా ఉంది? జూబ్లీహిల్స్‌లో గజం ఒకటిన్నర లక్షరూపాయలు ఉంది, ఎల్‌బి నగర్‌లో రూ.25 వేలు గజం ఉంది. అక్కడ, ఇక్కడా ఒకే రకమైన పన్నులంటే ఎలా? ప్రజలందరూ మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసినటువంటి పన్నుల విధానంలో హేతుబద్ధత లోపించింది. అధికారులకు ఏమి తోస్తే ఆ పని చేస్తామనే పద్ధతి కాకుండా పన్నుల విధానం రూపొందించేటప్పుడు, ఆ లోకల్‌గా ఉన్న భూముల విలువ అక్కడున్న మార్కెట్ వాల్యూ అన్ని అంశాలను పరిగణనలోనికి తీసుకొని పన్నుల రూపకల్పన చేయాలి. అదే విధంగా జిల్లాలలో కూడా ఆ విధమైనటువంటి సారూప్యత ఉంటే బాగుంటుంది.

మున్సిపల్ శాఖకు ఆదాయం సమకూర్చడంలో స్థానిక పన్నులు రాష్ట్రప్రభుత్వం ఇచ్చే గ్రాంట్స్, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్స్ వివిధ రకాలుగా వచ్చేవి ఉన్నాయి. అయితే హైదరాబాద్ గ్రేటర్ మున్సిపాలిటీకి ఉన్న ఫండ్స్ ఆర్‌టిసికి ఇంకా వేరే వాటికి ఖర్చు పెడుతున్నారు. దాని మూలంగా గ్రేటర్ మున్సిపాలిటీలో అభివృద్ధి దెబ్బతింటుంది.

ఫండ్స్ అలకేషన్‌లో శాస్త్రీయత లేదు. డివిజన్‌కి ఇంత ఫండ్ అని ఇస్తున్నారు. కొన్ని డివిజన్స్ బాగా డెవలప్ అయ్యాయి. వాటికి రోడ్లు, డ్రెయినేజ్ అవసరం లేదు, కాని అటువంటి వారికి ఫండ్స్ ఇవ్వడం వల్ల మంచిగా ఉన్న రోడ్లను త్రవ్వి, మంచిగా లేని రోడ్లను వేస్తున్నారు. ఆ విధంగా కాకుండా ఏ డివిజన్‌లో రోడ్లు పాడైతే ఆ డివిజన్‌కు బడ్జెట్ కేటాయించాలి . ఆ విధంగా ఏ ప్రాంతానికి అవసరమైతే ఆ ప్రాంతానికి బడ్జెట్ కేటాయిస్తే ఆ బడ్జెట్ ఉపయోగపడి, ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఆ మధ్యకాలంలో విద్యానగర్‌లో రోడ్డు త్రవ్వుతున్నారు , మంచిగా ఉన్న రోడ్డును ఎందుకు త్రవ్వుతున్నారంటే, బడ్జెట్ వచ్చిందని కొత్త రోడ్డు వేశారు. కాని కొత్త రోడ్డుకంటే పాత రోడ్డే బాగుంది. ఆ విధంగా కాంట్రాక్టర్స్‌ను మేపడానికి, నాయకులకు పర్సెంటేజ్‌లు ఇవ్వడానికి కాకుండా సమర్థవంతంగా పని జరిగేటట్టుగా విధానం లోపల మార్పులు తీసుకురావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మున్సిపల్ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా స్వచ్ఛ హైదరాబాద్ అని పెట్టుకున్నాము. కాని వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు నిషేధించారు. ప్రజాస్వామ్యంలో పేదవాడు ఫ్లెక్సీలు, వాల్‌రైటింగ్‌లపై ఆధారపడి ఉంటాడు. కాబట్టి వాటిని కొన్ని కండిషన్స్‌తో ఆ నిషేధాన్ని తొలగిస్తే బాగుంటుంది. మనది ప్రజాస్వామ్య దేశం . మన దేశంలో పేదవాని గొంతు అన్ని పార్టీల యొక్క గొంతు వినిపించాలి.

**3.00 మ.** వాళ్ల హక్కులు, వాళ్లకు కావలసిన నీడ్స్ గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలంటే కొందరు గోడల మీద,కొందు ఫ్లెక్సీల ద్వారా తెలుపుతారు. అందిరికీ పత్రికల ద్వారా మీడియా ద్వారా ఫోకస్ చేసే పరిస్థితి ఉండదు. భారతదేశంలో ఎక్కడైనా ఆ పద్ధతి ఉంది. మన దేశంలో కాదు ప్రపంచంలోనే ఆ విధంగా ఉంది.

సోదరులు చెప్పినట్లుగా గండిపేట, హిమాయత్‌సాగర్ నుండి హైదరాబాదుకు తక్కువ ఖర్చుతో నీళ్లు వస్తున్నాయి, అది కూడా గ్రావిటీ ద్వారా వస్తుంది. ఆ వాటర్‌ను ఉపయోగిస్తే బాగుంటుంది. కొంచెం ఖర్చు కూడా తగ్గుతుంది. అక్కడ వాటర్ స్టోరేజ్ కొంత మిగులుతుంది. గండిపేట, హిమాయత్‌సాగర్ వాటర్‌ను, వర్షాలు వచ్చినప్పుడు ఉపయోగించుకునే విధంగా ప్రయత్నాలు చెయ్యాలి. లీటర్‌కి ఖర్చు కూడా చాలా తక్కువగా అవుతుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నం చెయ్యాలి. రోడ్స్ అండ్ బిల్డింగ్స్‌కి సంబంధించి, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాల ద్వారా ఈ మధ్యకాలంలో రోడ్లు ఎక్కువగా మంజూరవుతున్నాయి. మారుమూల ప్రాంతాలకు, కుగ్రామాలకు ఇంటర్ లింక్డ్ రోడ్లు పడడం లేదు. దాని మీద సర్వే చేయించి, ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి రోడ్లు వేస్తున్నారు. మేజర్ బస్సులు వెళ్లే మార్గాలలో రోడ్లు వేస్తున్నారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి రోడ్లు వేసే కార్యక్రమం చేపడితే పౌర సంబంధాలు మెరుగుపడతాయి. ఆ విధమైన కార్యక్రమాలు చేపట్టాలి. రోడ్లలో నాణ్యత చూడాలి. నాణ్యతతో రోడ్లు వేస్తే అరవై సంవత్సరాలు రిపేర్స్ చేసే పని ఉండదు. మన దగ్గర వర్షాలు వస్తే రెండు సంవత్సరాలకే రోడ్లు పాడవుతున్నాయి. క్వాలిటీని ఇంప్రూవ్ చేస్తే బాగుంటుంది. అక్రమాలకు తావు లేకుండా రోడ్లు వేసే విధంగా, అవసరాలకు తగినట్లుగా రోడ్లు వేసే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి. కొన్ని గ్రామాలకు ఇప్పటికీ రోడ్లు లేవు. అట్లాంటి గ్రామాలను ఐడెంటిఫై చేసి రోడ్లు వేసే పద్ధతిని అడాప్ట్ చేస్తే బాగుంటుంది. ఏ దేశ ఆర్థిక వ్యవస్థ అయినా రవాణా వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది. రోడ్లు ప్రతి గ్రామానికి వేసి, ఆ రోడ్లు ద్వారా మౌలికసదుపాయాలు, ఇతర సదుపాయాలు రైతులకు, ప్రజలకు చేరినప్పుడే అభివృద్ధి పుంజుకుంటుంది. కాబట్టి రోడ్లపైన దృష్టి పెట్టాలి. కేంద్రప్రభుత్వం రోడ్ల మీద దృష్టి పెట్టి డబ్బును కేటాయించింది. వాటిని సకాలంలో ఉపయోగించుకునే ప్రభుత్వం ప్రయత్నం చెయ్యాలి.

ఇరిగేషన్ విషయంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. రూ. 25,000/- కోట్లు కేటాయించినా కేవలం రూ.10-11 కోట్లు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. నిర్మాణ ఖర్చు, నిర్వహణ ఖర్చు అని రెండున్నాయి. నిర్మాణ ఖర్చు వల్ల దీర్ఘకాలికంగా సత్ఫలితాలు వస్తాయి. గ్రావిటీ లేకుండా మనం వాటర్‌ను ప్రాజెక్టులకు డైవర్ట్ చేస్తున్నాము. పంపింగ్ ద్వారా ప్రాజెక్టును నింపడం వల్ల నిర్వహణ భారం పెరుగుతుంది. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. నిర్వహణ వ్యయాన్ని తగ్గించే మార్గాలు ఏమైనా ఉన్నాయా? భారీ ప్రాజెక్టులు, మధ్యతరహా ప్రాజెక్టులు, చిన్న నీటి ప్రాజెక్టులు చాలా అవసరం. వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. మిషన్ కాకతీయ ద్వారా మంచి వర్క్ జరిగింది. ఇంకా మిగతా పనులు జరుగుతున్నాయి. చాలా చెరువులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ వర్క్స్ జరిగితే, పంటలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అనుకున్న లక్ష్యం మేరకు మిషన్ కాకతీయ వర్క్స్ జరగడం లేదు. దానికి ఫండ్స్ కేటాయించి, మొత్తం చెరువుల పూడికతీత కార్యక్రమాన్ని పూర్తి చెయ్యాలి. నిజాం కాలంలో, కాకతీయుల కాలంలో చెరువులను తవ్వారు. ప్రతి గ్రామానికి చెరువులు ఉండే విధంగా, పాత చెరువులను పునరుద్ధరించడం, అవసరానికి తగినట్లుగా కొత్త చెరువులను తవ్వడం వంటి కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ మధ్య కాలంలో కరెంట్ కోతలు లేకుండా, ఇప్పటి పరిస్థితులకు అవసరాలకు అనుగుణంగా కరెంట్‌ను తీసుకుంటున్నాము. పరిశ్రమలకు, వ్యవసాయానికి ఇతర కార్యక్రమాలకు కరెంట్ అనేది అవసరం. దేశ అభివృద్ధికి కరెంట్ గీటురాయిగా ఉంటుంది. కరెంట్ ప్రాబ్లమ్ లేకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఆలోచించాలి. బొగ్గు, జల విద్యుత్, అణు విద్యుత్, సోలార్ ఎనర్జీ ద్వారా మనం ముందుకు వెళ్లాలి. సోలార్ ఎనర్జీ మీద ప్రభుత్వం దృష్టిసారించాలి. కేంద్రం సహాయం కూడా తీసుకొని సోలార్ ఎనర్జీని ఉత్పత్తి చేస్తే బాగుంటుంది. మనం బొగ్గు మీద ఆధారపడుతున్నాము. బొగ్గు ఉత్పత్తి తగ్గుతోంది. సోలార్ ఎనర్జీ అనేది పర్మినెంట్ కాబట్టి సోలార్ ఎనర్జీ మీద మనం దృష్టి కేంద్రీకరించినట్లయితే మనకు ఎంతో మేలు జరుగుతుందని, ఆ దిశగా ప్రయత్నం చెయ్యాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**3.10 ម.** అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదారతతో అందులో పనిచేసే అవుట్‌సోర్సింగు మరియు కాంట్రాక్టు ఉద్యోగులు 22వేల మందిని రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించారు. దీనికి ఒక టైంబౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకోవాలి. టైంబౌండ్ లేకపోతే అధికారులు సాగదీస్తారు. కాబట్టి ఆ విధంగా కాకుండా ఒకటి, రెండు నెలల్లో వాళ్లను రెగ్యులరైజ్ చేయొచ్చు. కాబట్టి టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకొని వారందరినీ రెగ్యులరైజ్ చేస్తే బాగుంటుంది. ఈ విధానం ఇతర శాఖలకు కూడా మార్గదర్శకంగా ఉంటుంది. రెండవది డిపార్ట్‌మెంటులో పర్మినెంట్ ఉద్యోగులుంటేనే

బాగుంటుంది. ఎందుకంటే ఆ డ్యూటీ చాలా రిస్క్‌తో కూడుకున్నది. అక్కడి ఉద్యోగులకు ప్రతిరోజు ఒక కొత్త జీవితం మాదిరిగా ఉంటుంది. కనుక వారందరినీ రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన కాలపరిమితితో చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):-** అధ్యక్షా, ఈరోజు ప్రధానమైన మేజర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఎనర్జీ, మునిసిపల్, ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించిన బిల్లులపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ఇరిగేషన్ చాలా ముఖ్యమైన శాఖ. ఎందుకంటే మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రభుత్వం పెద్దఎత్తున చేపట్టింది. మేజర్ ఇరిగేషన్‌కి సంబంధించి గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు చాలావరకు ఖర్చు కాలేదు. ఈ మాసాంతం వరకు కేటాయించిన నిధులను తక్షణం ఖర్చు చేయాల్సిన అవసరమున్నది. ఇందులో ప్రాజెక్టుల డిజైన్, రీ డిజైన్ అనే అంశాలు కూడా వస్తున్నాయి. కాబట్టి చేపట్టిన ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరమున్నది. ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని సిపిఎం పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా 2013 భూసేకరణ చట్టాన్ని కేంద్రప్రభుత్వం ఆమోదించింది. దాని ప్రకారం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారంతోబాటు పునరావాసం కల్పించాల్సిన అవసరమున్నది. కాని ప్రభుత్వం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు కోసం జి.ఓ నెం.123ను తీసుకొచ్చినందువల్ల రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనుక దానిని పక్కనబెట్టి 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాల్సిన అవసరమున్నదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వం మిషన్ కాకతీయలాంటి మంచి కార్యక్రమం చేపట్టి ఇప్పటికే 46వేల చెరువులను పునరుద్ధరించింది. ఇప్పుడు మూడవ దఫా, నాలుగవ దఫా మిషన్ కాకతీయ పనులు జరుగుతున్నాయి. వీటితోబాటు మేజర్ ఇరిగేషన్ కింద గత ప్రభుత్వాలు గానీ ఈ ప్రభుత్వం గానీ ప్రకటించిన దాంట్లో 26 ప్రాజెక్టులు ప్రతిపాదించగా అందులో నా నియోజకవర్గంలోని మూలుగుకుంట ప్రాజెక్టు ఉన్నది. అది 20వేల ఎకరాలకు సాగునీరు కల్పిస్తున్నది. కానీ ఈ ప్రాజెక్టును మిషన్ కాకతీయలో కానీ మైనర్ ఇరిగేషన్‌లో కానీ చేపట్టలేదు. ఈ ప్రాజెక్టును ఎప్పుడో పుచ్చలపల్లి సుందరయ్య గారు 1977లో ఇదే శాసనసభలో సమగ్ర నీటి పథకం అజెండా కింద ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఫారెస్టు డిపార్ట్‌మెంటు నుంచి కొన్ని అభ్యంతరాలు వస్తున్నాయి. దానిమీద దృష్టి సారించమని మా జిల్లా మంత్రిగారిని అడిగితే అది ఫారెస్టు డిపార్టుమెంటు అనుమతులు మంజూరు చేయాల్సి ఉన్నదని అన్నారు. మూలుగుకుంట ప్రాజెక్టు పూర్తయితే వాజేడు మండలం మొత్తం సస్యశ్యామలమయ్యే అవకాశముంది. ఫారెస్టు మరియు ఇతర పర్యావరణ ఆటంకాలతో ముడిపడి ఉన్నది కాబట్టి దానిని వెంటనే క్లియర్ చేయించాల్సిన అవసరమున్నది. దీంతోపాటు గుండ్లవాగు ప్రాజెక్టు కూడా చాలా ముఖ్యమైనది. దీని కింద మొత్తం గిరిజన ప్రాంతమే ఉన్నందున ఈ ప్రాజెక్టును కూడా సత్వరవేలు పూర్తి చేయాల్సిన అవసరమున్నది.

అట్లాగే తాలిపేరుకు అనుసంధానం వద్దిపేట. వద్దిపేట దగ్గర చెక్‌డ్యాములను కట్టి 22 గిరిజన గ్రామాలలో 9 చెరువులు నింపితే ఎలాంటి కరవు కాటకాలు లేకుండా సంవత్సరానికి ఒక పంట గ్యారంటీగా పండే అవకాశమున్నది. అదే విధంగా వెదుర చెక్‌డ్యాం గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాను. వద్దిపేట దగ్గర రూ.5 కోట్ల ఖర్చుతో చెక్‌డ్యాం కడితే 700 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించవచ్చు. దీనికి కావలసిన నిధులను అటు టిఎస్‌పి నుంచి ఇవ్వొచ్చు, ఇరిగేషన్ శాఖ నిధుల నుంచైనా ఇవ్వొచ్చు. ఇది చాలా ముఖ్యమైనది. ఇది మిషన్ కాకతీయలో లేదు కాబట్టి దీనిని కూడా మిషన్ కాకతీయలో చేర్చాలి. దుమ్ముగూడెం మండలం గోదావరినది ఎత్తిపోతల పథకం ప్రగల్లపల్లి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే దీనిద్వారా 35 గిరిజన గ్రామాలు, ఆరు గ్రామ పంచాయతీలలో సుమారు 15వేల ఎకరాలకు సాగునీరిచ్చే అవకాశమున్నది. ఈ ప్రాంతంలో మొత్తం గిరిజనులే ఉంటారు. దీనిని అభివృద్ధి చేస్తే మంచి సంపద వచ్చే అవకాశమున్నది. కాబట్టి గోదావరి నది ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకాన్ని పెట్టడానికి సుమారు రూ.100 కోట్లకంటే ఎక్కువ కాదు.

మైనర్ ఇరిగేషన్స్‌లో లిఫ్ట్ ఇరిగేషన్‌లు ఉన్నాయి. నా నియోజకవర్గంలో సోరవీడు దగ్గర 2012లో గోదావరి నదిమీద పెట్టిన లిఫ్ట్ కూలిపోయింది. దానిని ఇప్పటివరకు పునరుద్ధరించలేదు. దీనిని బాగుచేస్తే ఆ ప్రాంతంలో సుమారు 700 ఎకరాలకు సాగునీరు అందే అవకాశమున్నది. అలాగే ఇరిగేషన్ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలి. గోదావరి నదికి తాలిపేరు ఒక ఉపనది. ఏ చిన్న వర్షం వచ్చినా నాలుగైదు వేల ఎకరాలు సాగులోకి

వస్తుంది. ఇది పూర్తిగా పూడికతో నిండి ఉన్నది. పూడిక తీత గురించి మా ఎంపీ గారు కూడా మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చారు. పూడిక తీసేస్తే ఏ చిన్న వర్షం వచ్చినా నాలుగైదు వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశముంటుంది. ఇప్పుడు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉంటే ఇంజన్లు పెట్టి అధికారులందరూ ప్రత్యేక చొరవ చూపించి కొంత నీటిని అందిస్తున్నారు. తాలిపేరు వాగు పూడికతీత మరియు కాలువ మరమ్మత్తులు ప్రభుత్వం సత్వరమే చేయించాలని కోరుతున్నాను.

పంచాయతీరాజ్ గ్రామస్థాయిలో చాలా కీలకమైనది. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు అంటేనే స్థానిక సంస్థలు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు. అసలు జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులకు ఈ ప్రభుత్వం వేతనాలు పెంచింది గానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఎలాంటి నిధులు ప్రభుత్వం వారికి కేటాయించలేదు. 72,73,64 రాజ్యాంగ సవరణ ప్రకారం వారి నిధులను వారికి ఇవ్వాల్సిన అవసరమున్నది. ఎందుకంటే కేరళ, త్రిపుర వంటి రాష్ట్రాలలో గిరిజనులు నివాసముంటున్న చోట 73,74 ఆర్టికల్‌ను సమగ్రంగా అమలు చేస్తున్నారు. కాబట్టి మన రాష్ట్రంలో కూడా అదే పద్ధతిని అవలంభిస్తే బాగుంటుంది.

అట్లాగే ఉపాధి హామీ పథకం కింద కనీసం రోజుకు రూ.300 కూలీ ఉండాలి. ఉపాధి హామీ పథకానికి సంబంధించి ఇప్పటివరకు రూ.300 కోట్లు ఉన్నదని వివిధ జిల్లాల నుంచి సమాచారమొస్తున్నది. ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు జరపడంతోబాటు దాని పనిదినాలను పెంచాలి. రోజుకు కనీసం రూ.300 కూలీ ఉండే విధంగా చూడాల్సిన అవసరమున్నది. అట్లాగే పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. కాబట్టి ఈ రోడ్లను బాగు చేస్తే గ్రామీణ ప్రాంతాలలో ఒక గ్రామం నుచి ఇంకొక గ్రామానికి రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటులో కూడా జెఇలు, డిఇల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సిబ్బంది కూడా తక్కువ ఉన్నారు. నా నియోజకవర్గంలో ఉన్న ఆఫీసులన్నీ కొత్త జిల్లా అయిన తరువాత కొత్తగూడెంకి తరలించారు. పినపాక నియోజకవర్గానికి, భద్రాచలం నియోజకవర్గానికి ఇబ్బంది అయ్యే పరిస్థితి ఉన్నందున యధాతథంగా పంచాయతీరాజ్ హెడ్‌క్వార్టర్ అనేది భద్రాచలంలో ఉంటేనే పరిపాలన సవ్యంగా సాగుతుంది. కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

అట్లాగే విద్యుత్ చాలా కీలకమైనది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కోతలు లేకుండా నిరంతర విద్యుత్ అందిస్తున్నారు. కానీ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ముఖ్యమంత్రిగారు రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. కాబట్టి వెంటనే యుద్ధప్రాతిపదికన వారిని రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. వీరితోబాటు లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు 200 నుంచి 300 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరు ప్రాణాలకు తెగించి పని చేస్తుంటారు. కాబట్టి వీరిని కూడా రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. అలాగే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగు ఉద్యోగులు 24వేల మంది ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వీరందరినీ రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరమున్నది. అట్లాగే గతంలో ఇందిర జలప్రభ అనే పథకం ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పథకం పేరు మార్చారు. వ్యవసాయానికి తప్పనిసరిగా 3 ఫేజ్ కరెంట్ ఉండాలి. గిరిజన ప్రాంతాలలో 3 ఫేజ్ కరెంట్ సరఫరా చేయడానికి ఉదయ్ స్కీం, దీన్ దయాల్ స్కీం లాంటివి అమలులో ఉన్నాయి.

నా నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో నల్లవెల్లి, జిల్లెలగూడ, పత్తిపాక, చింతకుప్ప వంటి గ్రామాలలో నేను ఈ శాసనసభ సమావేశాలకు వచ్చే ముందు పర్యటించాను. ప్రతి ఒక్కరూ చెప్పేదేమిటంటే మాకు 3 ఫేజ్ కరెంట్ ఇప్పించే విధంగా ప్రభుత్వం నుంచి భరోసా ఇప్పించమని రిక్వెస్ట్ చేస్తున్నారు. 3 ఫేజ్ కరెంట్ ఇస్తే మొత్తం గిరిజన రైతాంగం లబ్ధి పొందగల్గుతారు. అలాగే భద్రాచలం టౌన్‌లో 132 కె.వి లైను చాలా ప్రమాదకరంగా ఉన్నది. ఎందుకంటే హైటెన్షన్ లైను ఉండటం వల్ల కొర్రాయిగుట్ట, భగవాన్‌దాస్ కాలనీ, టెంపుల్ ఏరియా సుందరయ్య నగర్ నల్లబోతు చెరువు వంటివి దాదాపు నాలుగైదు ముఖ్యమైన కాలనీలకు జనాభా ఎక్కువగా ఉన్నచోట వైర్లు కిందకు ఉన్నందున గాలొచ్చినా, దుమ్మొచ్చినా విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నారు. కాబట్టి దీనిని మార్చడానికి అవసరమైనంత బడ్జెట్‌ను కేటాయించి ఆ లైన్‌లను తొలగించాల్సిన అవసరమున్నది. కాబట్టి వాటిని వెంటనే మార్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**3.20 మ.** మా ప్రాంతం ఆర్ అండ్ బి మంత్రి గారి సొంత ప్రాంతం, ఆర్ అండ్ బి ద్వారా నేషనల్ హైవేస్ మరియు బాహ్యవలయ రహదారులు ఇవ్వడం సంతోషకరమైనప్పటికీ ఇంకా చేయాల్సి ఉంది. భద్రాచలం నియోజకవర్గం నుంచి వాజేడు వెంకటాపురం వరకు గల 129 కిలోమీటర్ల రహదారిలో 29 ప్రదేశాల్లో లోలెవల్ వంతెనలు ఉన్నందున వర్షాలు, వాగులు వచ్చినప్పుడు బస్సులు వెళ్లడానికి వీలుండదు. కావున, తక్షణమే వాటి లెవల్‌ను

పెంచాలని కోరుతున్నాను. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతమైన నేషనల్ హైవే కిష్టాపురం ప్రాంతంలో కుంగిపోయిన నల్లవాగు ప్రాజెక్టు విషయమై అధికారులకు గత సంవత్సర కాలం నుంచి చెబుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. ఏదైనా ఎమర్జెన్సీ వచ్చిన సమయంలో టూవీలర్స్ ద్వారా కూడా పోవడానికి ఇబ్బందిగా ఉంటోంది. వాజేడు మండల కేంద్రం నుంచి గుమ్మడిదొడ్డి వరకు గల నాలుగు కిలోమీటర్ల రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉన్నందున తక్షణమే ఆ రోడ్డును చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

పంచాయతీ రాజ్ విషయంలో చేపట్టిన గ్రామ జ్యోతి వెలగడం లేదు, మన ఊరు మన ప్రణాళిక ముందుకు కదలడం లేదు. చెప్పిన ప్రతి కార్యక్రమాన్ని సరిగ్గా చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మున్సిపల్ శాఖకై బడ్జెట్‌లో నిధులు కేటాయించడం సంతోషకరం, మురికివాడల అభివృద్ధికై తగు చర్యలు చేపట్టాలి. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్న సమయంలో ఆ శాఖ మంత్రిగా వారి సమస్యలను పరిశీలిస్తామని తెలియజేశారు. పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచి వాళ్లని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వాళ్లకి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారు. భద్రాచలంలోని 150 మంది పారిశుధ్య కార్మికులు చాలీచాలని ఐదారు వేల వేతనంతో పనిచేస్తున్నందున వాళ్లందరికి సమాన పనికి సమాన వేతనం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సమస్యలన్నింటికి చక్కటి పరిష్కారం లభించేలా బడ్జెట్ ఉండాలని కోరుకుంటున్నాను.

Madam Deputy Speaker: Now, Reply by the Ministers, Minister for Irrigation.

(గౌరవ సభ్యులు టి. రాంమోహన్ గారి నుండి అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేకానంద, ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్, మహ్మద్ కౌసర్, సున్నం రాజయ్య గార్లు వారి వారి ఆలోచనలను, సూచనలను పద్దుల సంధర్భంగా తెలియజేశారు.

(గౌరవ సభ్యులు తమ్మన్న గారి రాంమోహన్ గారి నుండి అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, రాం మోహన్ రెడ్డిగారు, మీ పార్టీ తరపున ఎవరు మాట్లాడలనేది మీ ఎల్‌పి గారు నిర్ణయిస్తారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రాంమోహన్ రెడ్డి గారు మీకు క్లారిఫికేషన్ల సమయంలో మీకు అవకాశం ఇస్తాను.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ఈ దఫా ఉద్యమం నీళ్లల్లో పుట్టిన నిప్పు అని స్వర్గీయ ప్రొ.జయశంకర్ గారు తరుచుగా చెబుతుండేవారు. గత ప్రభుత్వాల, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర రెడ్డి గార్ల హయాంలో, తెలంగాణకు జరుగుతున్న అన్యాయమే తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చింది.

**శ్రీ కె. జానారెడ్డి :-** అధ్యక్షా,

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, నేను రిప్లై ప్రారంభించి ఐదు నిమిషాలైంది. పెద్దలు జానారెడ్డి గారు, ఆ సభ్యుడిని క్లారిఫికేషన్స్ సమయంలో యాంపిల్ టైమ్ తీసుకోమనండి. రాంమోహన్ రెడ్డి గారు మీ పార్టీ తరపున ఇద్దరు మాట్లాడారు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** జానారెడ్డి గారు, ఆ సభ్యుడికి క్లారిఫికేషన్స్‌లో ఐదు నిమిషాల సమయం ఇస్తాను. మంత్రుల రిప్లై తరువాత మీరు అవకాశం తీసుకోవచ్చు, మీ పార్టీ నుంచి ఇద్దరు సభ్యులు మాట్లాడారు. మీ పార్టీకి చాలా సమయం కేటాయించాము. మంత్రులందరి రిప్లై తరువాత తప్పకుండా క్లారిఫికేషన్స్ అడగవచ్చు, ఆ సమయంలో రాంమోహన్ రెడ్డి గారికి తప్పకుండా అవకాశం ఇస్తాను.

**శ్రీ కె. జానారెడ్డి :-** అధ్యక్షా, మీరు చెప్పిన విషయాన్ని మేము అర్థం చేసుకున్నాము. మేము ముగ్గురి కోసం రిక్వెస్ట్ చేశాము. దానిలోనే అడ్జస్ట్ చేసుకుంటామని చెప్పాము. ఈ సభ్యుడికి కేవలం ఐదు నిమిషాల సమయం ఇవ్వండి, సభ్యుడుకి క్లారిఫికేషన్స్ సమయంలో అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదు, ఆ సభ్యుడికి ఐదు నిమిషాల సమయం సరిపోతుంది.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్ :-** మంత్రి గారు రిప్లై ప్రారంభించి ఇప్పటికే ఐదు నిమిషాలైంది. మంత్రి గారికి ఇబ్బంది అవుతుంది.

(తమ సభ్యుడికి ఐదు నిమిషాల సమయం ఇవ్వాలని భట్టి విక్రమార్క గారు ఛైర్‌ను కోరడం జరిగింది )

**శ్రీ టి. హరీష్ రావు:-**భట్టి గారు, మీరు కూడా సభని నడిపించారు. గతంలో మంత్రి గారు సమాధానం చెబుతుండగా ఆపిన సందర్భం ఉన్నదా.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ఈ రోజు,

**శ్రీ కె. జానారెడ్డి :-** అధ్యక్షా,

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, సభవారు చెప్పిన విధంగానే నడవాలా. ఛైర్‌ని గౌరవించ వద్దా సార్, సభను నడిపించిన భట్టి

గారు మీరే ఈ విధంగా చేసినట్లైతే సభ సజావుగా ఎలా నడుస్తుంది ఇది పద్ధతి కాదు. సభ సజావుగా నడవాలి, మీరు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాలి కదా. దయచేసి సభ జరగడానికి సహకరించండి.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌కు ముందుగానే సమయం ఇవ్వాలని ఛైర్‌కు విజ్ఞప్తి చేశాము. ఇది చాలా ప్రాముఖ్యత గల అంశం, సాయింత్రం ఐదు గంటలకు మీకు క్యాబినెట్ సమావేశం ఉన్నందను, మంత్రులందరి సమాధానాలు రావు. కావున, రేపు కూడా సమాధానాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ సభ్యుడు చాలా ఆవేదనతో ఉన్నాడు. ఆ సభ్యుడు ఐదు నిమిషాల్లో పూర్తి చేస్తాడు.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** ఆ సభ్యుడు ఐదు నిమిషాల్లో పూర్తి చేస్తారని పెద్దలు జానా రెడ్డి గారు మాటిచ్చారు. రాంమోహన్ రెడ్డి గారు ఐదు నిమిషాల్లో పూర్తి చేయండి.

**శ్రీ టి. రాంమోహన్ రెడ్డి:-** అధ్యక్షా, ధన్యవాదములు. సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలు అని మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు చెప్పడం జరిగింది. మన దివంగత నేత ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి గారు, చేవెళ్ల నుంచి ప్రజాప్రస్థానం ప్రారంభించిన సమయంలో ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చి రైతంగాన్ని ఆత్మహత్యల నుంచి కాపాడాలని, డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత -చేవెళ్ల సుజల స్రవంతి పథకం ద్వారా నీళ్లను ఈ ప్రాంతానికి తీసుకువస్తానని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మా నియోజకవర్గానికి ప్రక్కన ఉన్న చేవెళ్ల సొరంగ మార్గాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. ట్యూబ్‌లైట్ల వెలుతురులో జెసిబి, టిప్పర్ల సహాయంతో కిలోమీటర్ల కొలది పని జరిగింది. రీడిజైన్ లో భాగంగా మా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాకు తీరని అన్యాయం జరిగింది. మా ప్రాంతంలోని కొంపల్లికి భట్టి విక్రమార్క గారు, జానారెడ్డి గారు రావడం జరిగింది. బర్లకు కట్టే తాళ్లతో నా నియోజకవర్గంలోని 25 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మా జిల్లాలో వందలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రాజెక్టులు లేని జిల్లా తెలంగాణలో ఏదైనా ఉందంటే అది వికారాబాద్, రంగారెడ్డి జిల్లానే అని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

3.30 మ. రీ-డిజైన్‌లో భాగంగా ప్రాణహిత చేవెళ్లను ఏ విధంగా రద్దు చేశారో అన్ని పేపర్లలో వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సందేహాలున్నాయని కేంద్ర జల సంఘం చెప్పిన విషయం కూడా పేపర్లలో వచ్చింది. కాబట్టి, మీరు యదావిధిగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులు చేపడితే తప్పకుండా మా రంగారెడ్డి, వికారాబాదుకు ఆ జలాలు వచ్చే అవకాశం ఉంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు రూపకల్పనకు గత ప్రభుత్వంలోనే ఎస్టిమేట్స్ వేయమని చెప్పడం, టెండర్లను పిలవడం జరిగింది. దీనికి సంబధించిన పనుల విషయంలో రిటైరైన ఛీఫ్ ఇంజనీర్లందరూ కలిసి గతంలోనే ఒక రూపకల్పన చేశారు. దానిని మార్చేసి, వేరే విధంగా రూపకల్పన చేసి మా ప్రాంతాలకు రావాల్సిన నీళ్ల నుంచే డిండి ప్రాజెక్టుకు హాఫ్ టి.ఎమ్.సి కాలువ ఇవ్వడం మూలంగా 30టి.ఎమ్.సి.ల నీళ్లు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు రాకుండా నష్టం జరుగుతోంది. ఈ విధంగా ఉండడం వలన మా ప్రాంతానికి నీళ్లు వస్తాయా? రావా, అనే సందేహం మొదలైంది. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ అండర్ గ్రౌండ్ టన్నెల్ ప్రక్క నుండే పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ టన్నెల్ కూడా 300 మీటర్ల లోపలే ఉండడం మూలంగా, అంత దగ్గరగా ఉండకూడదనే ఓపెన్‌గా ఉండాలని చెప్పినా కూడా విస్మరించి, అదే విధంగా కొనసాగిస్తున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు గారి అధ్యక్షతన పార్టీలకు అతీతంగా అందరం కలిసి సంతకాలు చేసి ముఖ్యమంత్రి గారికి లెటర్ పంపించాము. ఆ విధంగా చేయొద్దు భవిష్యత్తులో ప్రమాదం ఏర్పడితే ప్రాజెక్టుకు భంగకరం ఏర్పడుతుందని అంటే కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా అదే విధంగా కొనసాగించే విధంగా చేస్తోంది. ముఖ్యంగా మన తెలంగాణ ప్రాంతంలో, తెలంగాణ ప్రాంత కాంట్రాక్టర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ, సీమాంధ్ర కాంట్రాక్టర్లకు సంబంధించిన నవయుగ కన్‌స్ట్రక్షన్స్ మరియు మెగా కన్‌స్ట్రక్షన్స్ విషయంలో రూ.400కోట్ల కాంట్రాక్టును ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేయాలనే నిబంధన చేర్చి తెలంగాణ కాంట్రాక్టర్లకు రాకుండా చేసి, కేవలం వారి ఆధీనంలోనే కాంట్రాక్టులు ఇచ్చే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్న విషయాన్ని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడైనా అభియోగాలు వస్తే సభా సంఘాన్ని వేయడం జరిగిందని మేము గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్తున్నాము. మీరు కూడా సభా సంఘాన్ని వేయండి. ఈ రోజు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అనే విషయాన్ని కచ్చితంగా ప్రూవ్ చేస్తాము.

గతంలో మొబిలైజేషన్ పేరు మీద కాంగ్రెస్ నాయకులు బొక్కేసారని హరీష్ రావు గారు చాలా సార్లు చెప్పారు. దానికి సంబంధించి నేను రైట్ టు ఇన్ఫర్‌మేషన్ యాక్ట్ ద్వారా తీసుకున్నాను. ఎనిమిది శాతం వడ్డీతో ఐదు శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చాము. ఆ కాంట్రాక్టర్ల దగ్గర కూడా అవి రికవరీ

అయ్యాయి, తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రికవరీ చేస్తున్నారు. అదే కాంట్రాక్టర్లు ఈరోజు పని చేస్తున్నారు. ఎవరైనా తప్పు చేస్తే శిక్షించండి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ కాంట్రాక్టరును ముందుకు తీసుకువచ్చే ప్రశక్తి లేదు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్కేసారనే మాట అనవద్దని చెప్తున్నాను.

త్రాగు నీటికి సంబంధించి గతంలో కూడా మంత్రి కే.టి.రామారావు గారికి విజ్ఞాపనా పత్రాలను సమర్పించడం జరిగింది. రూ.150కోట్లతో పరిగి నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి, తాండాకు త్రాగు నీరు వచ్చే విధంగా ఇప్పటికే శాంక్షన్ ఉంది. దానికి రూ.72కోట్లు కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ ఉంది. ఆ గ్రాంట్‌ను వాడుకోండి. వాడుకుంటే మన రాష్ట్రానికి రూ.75కోట్ల లాభం ఉంటుది. మా వద్ద 400 కె.వి. సబ్ స్టేషన్ అంశం పెండింగ్‌లో ఉందన్న విషయం జగదీశ్వర్ రెడ్డి గారికి తెలియజేస్తున్నాను. ఈ 400 కె.వి. సబ్ స్టేషన్ శాంక్షన్ ఆల్‌రెడీ ఉంది. దానిని ఈ సంవత్సరం ఎగ్జిక్యూట్ చేస్తామని ముఖ్యమంత్రి గారి దగ్గిరి నుండి నాకు ఒక లెటర్ వచ్చింది. ఈ లెటర్‌ను తమరి ద్వారా మంత్రి గారికి పంపిస్తున్నాను. హైదరాబాదు నుండి బీజాపూర్ వరకు ఫోర్ ట్రాక్ రోడ్డు కోసం ఆనాటి కేంద్ర ఉపరితల శాఖామంత్రి **ఆస్కార్ ఫెర్నాన్డెజ్** గారిని నేను స్వయంగా కలిసి విది విధానాలు రూపొందించుకోవడం జరిగింది. ఈ మధ్య కాలంలో కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం వచ్చిన్నప్పటికీ అది శాంక్షన్ అయ్యింది. కానీ, దాని పనులు ప్రారంభించడం లేదు. వెంటనే ఆ పనులు పూర్తి చేయాల్సిందిగా తుమ్మల నాగేశ్వర రావు గారిని కోరుతున్నాను.

ఇందిరా గాంధీ గారు దేశం గురించి త్యాగం చేశారు. దేశ ఐకమత్యం గురించి తాను సిక్కు ఉగ్రవాదులచే హత్య చేయబడింది. అదే విధంగా రాజీవ్ గాంధీ గార్ని తమిళ ఉగ్రవాదు హత్య చేయడం జరిగింది. అంత గొప్ప వారి పేరు మీద ఉన్న ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను, అంబేద్కర్ పేరు మీద ఉన్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రద్దు చేయవద్దని కోరుతున్నాను. రీ డిజైన్‌ని రద్దు చేసి, ఇంతకు ముందు ఏ విధంగా ఉండేదో అదే విధంగా కొనసాగించమని కోర్టు కూడా చెప్పింది. తెలంగాణ ముద్దు బిడ్డ పి.వి.నర్సింహా రావు గారు సరళీకృత ఆర్థిక విధానాలను మన దేశానికి తీసుకు వచ్చారు. మా ప్రభుత్వంలో చేసిన మంచి పథకాలను మీరు కూడా కొనసాగించండి, అప్పుడున్న అన్ని ప్రాజెక్టులు తప్పకుండా పూర్తి అవుతాయి. ఈ అవినీతి పైన సభా సంఘాన్ని వేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము కోరుతున్నాము. ధన్యవాదాలు.

**శ్రీ టి. హరీష్‌రావు :-** అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ వివిధ సలహాలు, సూచనలు, కొన్ని ఆరోపణలు చేశారు. కానీ, ఏ విషయమైనా మాట్లాడినప్పుడు ఈ రాష్ట్రాన్ని అందరికన్నా ఎక్కువ రోజులు పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం గుర్తు పెట్టుకుంటే బాగుండేది. మా జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా లేదు, మా జిల్లాలో రైతుల ఆత్మహత్యలు జరిగాయి అంటే ఈ పాపం ఎవరిది? ఈ పాపం ఎవరికి దక్కుతుంది?

అధ్యక్షా, తెలంగాణ ఉద్యమమే నీళ్ల నుండి వచ్చింది. వాస్తవానికి నందికొండ దగ్గర కట్టాల్సిన నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన స్థలాన్ని మార్చడం వల్ల ఈరోజు తెలంగాణకు ఎంత అన్యాయం జరిగిందో అందరికీ తెలుసు. అది కాంగ్రెస్ పార్టీ వారు చేసింది కాదా? మనకు గొప్ప వారసత్వ సంపదగా వచ్చిన చెరువులను ఇంత కాలం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ పట్టించుకోకపోవడం వలన ఆ చెరువుల విధ్వంశానికి పాల్పడిన పాపం కాంగ్రెస్ పార్టీది కాదా? తెలంగాణకు అన్యాయం చేసే పోతిరెడ్డిపాడు, పులిచింతల, పోలవరం ప్రాజెక్టుల ద్వారా తెలంగాణను ముంపుకు గురి చేసి ఆంధ్ర, రాయలసీమలకు నీళ్లు తేసుకుపోయే ప్రాజెక్టులు కట్టే పాపంలో ఈ కాంగ్రెస్ పార్టీకి వాటా లేదా?

పోతిరెడ్డిపాడు కట్టొద్దు అని మేమందరం పోడియం వద్దకు పోతే ఆనాడు ఒకే ఒక్క కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడు స్వర్గీయులు శ్రీ పి. జనార్ధన రెడ్డి గారు మాతో పోరాటం చేస్తే, వారిని కూడా ఈ సభ నుండి సస్పెండ్ చేసే పరిస్థితి ఏర్పడింది. ఆ విధంగా తెలంగాణ నీళ్లను అటు సాగర్‌కు, కృష్ణా నీళ్లను రాయలసీమకు తరలించే దుమ్ముగూడెం టేల్‌పాండ్ విషయంలో ఆ రోజు పనులు ప్రారంభించడానికి టెండర్లు పిలిచే పాపంలో భాగం మీ కాంగ్రెస్ పార్టీకి లేదా? ఈ విధంగా చెప్పుకుంటూ పోతే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కొంత ప్రాజెక్టుల ద్వారా తెలంగాణకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తూ, ఇంకో వైపు మనకు ఎప్పుడో వచ్చిన, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులు ఘనపురం, సదరుమాటు, డిండి, మూసి వంటి ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా పాత ప్రాజెక్టులన్నీ పోయిన పరిస్థితి ఏర్పడింది. సదరుమాట్ ఆనకట్టను మాత్రం బ్యారేజీగా మార్చలేదు. కానీ, అదే రాయలసీమలో ఉండే సుంకేసుల, సోమశిల ఆనకట్టలు మాత్రం బ్యారేజీలుగా మారిపోయాయి. మీరు పరిపాలనలో ఉన్న నాడు మా ప్రాజెక్టులు ఎందుకు చేయరు అని ప్రశ్నించి ఉంటే తెలంగాణకు ఈ పరిస్థితి ఉండేదా? ఆ విషయాల్లోకి పోతే చాలా చెప్పాల్సి ఉంటుంది. కానీ, నాకు సమయం చాలా తక్కువ ఉంది. నేను సూటిగానే చెప్పే ప్రయత్నం చేస్తాను.

పెద్దలు జీవన్ రెడ్డి గారు చాలా సీనియర్ శాసన సభ్యులు. 9,68,000 ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సిన ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్-1 ఎన్నడన్నా 6,7 లక్షలకు మించి పారిందా? డి.బి.ఎమ్. 38, 40, 48 గాని, కరీంనగర్ జిల్లాలోని డి.బి.ఎమ్. 83, 86 ద్వారా చిట్ట చివరి ఆయకట్టు ద్వారా నీళ్లు పోయే ప్రయత్నం జరిగిందా? ఈ రకంగా కొత్త ప్రాజెక్టులూ పూర్తి స్థాయిలో చేయలేదు. ఉన్నటువంటి పాత ప్రాజెక్టులనూ కనీసం కాపాడే ప్రయత్నం చేయలేదు. తెలంగాణకు అన్యాయం చేసేటువంటి, తెలంగాణ నీళ్లను మళ్లించే ప్రాజెక్టులు ప్రారంభించినప్పుడు ఈరోజు మాట్లాడిన దానిలో పదవ వంతైనా ఆరోజు మీరు మాట్లాడి ఉంటే తెలంగాణ ప్రజలకు కొంతైనా మేలు జరిగి ఉండేది. వీటన్నింటికీ మీరందరూ ప్రత్యక్షంగా పాత్రదారులే. ఆనాటి ప్రభుత్వాల్లో వివిధ స్థాయిల్లో ఉన్నటువంటివాళ్లే. ఈరోజు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ తర తరాల దాహం తీర్చాలని తెలంగాణ ప్రజల ఆకాక్షలను, కలలను నెరవేర్చి కోటి ఎకరాల మాగాణిగా మార్చాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చస్తుంటే, ఇక ముంపో ముంపు. ఒకటే గగ్గోలు పెడుతా ఉన్నారు. ముంపైపోతుంది, అనుమతులు లేవని అడుగడుగునా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు. కోర్టులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఆ వివరాలు కూడా ఇస్తాను. కోర్టులకు పోతే ఎవరు పోవాలి? ఆకలైన వాళ్లు, అన్యాయం జరిగిన వాళ్లు, నష్టపోయిన వాళ్లు పోవాలి. కానీ, భూమి పోయినటువంటి వాళ్లు తప్పుడు సమాచారంతో తప్పుడు సర్టిఫికేట్లతో కోర్టులను కూడా తప్పుదోవ పట్టించి ప్రాజెకులను ఆపిన చరిత్ర ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ ప్రాతినిధ్యంలోనే ఉందని తెలియజేస్తున్నాను. ఆ వివరాలు ఇస్తాను.

**3.40 మ.** అక్రమ ప్రాజెక్టులకు, అన్యాయమైన ప్రాజెక్టులకు, ఆ రోజు కొబ్బరికాయలు కొట్టి, మంగళహారతులు ఇచ్చి స్వహస్తాలతో గేట్లు ఎత్తి ఆంధ్రకు నీరు తరలిచిన మీ పేర్లు ఆ శిలాఫలకాలపై మీ పేర్లు ఉంటాయి. దురదృష్టమేమంటే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నీతితో, నిజాయితీతో, చిత్తశుద్ధితో, పనులను చేస్తుంటే, మన రాష్ట్రప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, మీరు కొద్దిగా సహకరించి ఉంటే, ఇంకా వేగంగా మేము ప్రాజెక్టులు పూర్తి చేసేవారమని తెలియజేస్తున్నాను. ఇంకా వేగంగా ప్రజల కలల్ని నిజం చేసేట్టు ప్రయత్నం చేసేవారము. కాని మీరు అడుగడుగునా మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఉద్యమ సమయంలో అన్ని విషయాలను అర్థం చేసుకుని, రాష్ట్రాన్ని నలువైపులా తిరిగినటువంటి వ్యక్తిగా, తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ గారు, రాజనీతిజ్ఞుడిగా ప్రజల ఆకాంక్ష అయినటువంటి సాగునీటి కలను నిజం చేస్తున్నారు. కానీ, గత ప్రభుత్వాలు మహారాష్ట్రతో గిల్లికజ్జాలు పెట్టుకుని ఏ ఒక్క ప్రాజెక్టుకు అనుమతివ్వని పరిస్థితులు ఉంటే, ఒక సహృద్భావ వాతావరణాన్ని, ఒక విశ్వాసాన్ని కలిగించి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న లోయర్ పెనుగంగ కావచ్చు, చెనాకా కోరాటా కావచ్చు, తమ్మిడిహట్టి కావచ్చు, మేడిగడ్డ ప్రాజెక్టులకు, మొదటిసారిగా మహారాష్ట్రతో ఒప్పందాలు చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. ప్రతిపక్షాలు వీటిని చేయలేకపోయారు, కనీసం ఈ ప్రభుత్వం చేస్తున్న పనులకు ప్రశంసిస్తారేమో, అభినందిస్తారేమో అనుకున్నాను. కానీ, దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంటే, ఆ ప్రయత్నాలకి కూడా అవినీతి బురద పూసేటటువంటి మకిలీ నకిలీ ప్రయత్నాలు చేయడం నిజంగా బాధాకరం, దురదృష్టకరం అధ్యక్షా.

త్యాగాల పునాదులపై మేము ఇక్కడికి వచ్చాము. తన ప్రాణాన్ని పణంగా పెట్టి, ప్రాణాన్ని లెక్క జేయకుండా రాష్ట్రసాధన కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మేము పని చేస్తున్నాము. కానీ మీరు పాలక పక్షంలో అక్కడ కూర్చున్నప్పుడు పదవులకు రాజీనామా చేయమన్నప్పుడు, మేము మా రాజీనామాలను గడ్డిపోచల్లాగా ఇదే శాసనసభలో ఇచ్చి బయటకు వెళ్లి త్యాగాలు చేసిన వారమే ఇక్కడ ఉన్నాము. అదే విధంగా ప్రజల కష్టం, దుఃఖం మాకు తెలుసు. మేము పోరాటాల్లో నుంచి ఉద్యమాల్లో నుంచి రాష్ట్రం సాధించి ఇక్కడ ఉన్నాము. తప్ప మేము అడ్డదారిలోనో, దొడ్డిదారిలోనో, పదవుల్లోకి వచ్చిన వారము కాదని, దయచేసి గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది.

ఈ రోజు ముఖ్యమంత్రిగారు పోస్ట్ గ్రాడ్యుయేట్ లిటరేచర్ అయి ఉండి, వారు ఈ రోజు ఒక సైన్స్ స్టూడెంట్‌లాగా, ఈ వయసులో ఒక విద్యార్థిలాగా రిటైర్డ్ ఇంజనీర్లతో, మేధావులతో, గంటల తరబడి, రోజుల తరబడి, సమయాన్ని స్పెండ్ చేసి రాష్ట్రావసరాలను, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రైతాంగం యొక్క ఆకాంక్షల్ని నేరవేర్చాలన్న ఉద్దేశంతో, ఉన్న పరిస్థితుల్ని అర్థం చేసుకుని రీఇంజనీరింగ్ చేశారు.

కానీ ఒకనాడైనా ఆ రోజు ఆలోచించారా, ఒకనాడైనా ఏమి కడుతున్నారో, ఎందుకు కడుతున్నారో, మీరు ఆలోచించిన పరిస్థితులు ఉన్నాయా అని అడుగుతున్నాను. మల్లన్నసాగర్ ప్రాజెక్టు వల్ల మెదక్, నల్గొండ జిల్లాలను పొలాలను సస్యశ్యామలం చేసేటటువంటి కామధేనువులాంటి ప్రాజెక్టు, ఉత్తర తెలంగాణ

సాగునీటి అవసరాలను సంపూర్ణంగా తీర్చేటటువంటి కల్పతరువులాంటి ప్రాజెక్టు మల్లన్నసాగర్ ప్రాజెక్టని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆ ప్రాజెక్టును అడ్డుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు.

మిషన్ కాకతీయ ప్రాజెక్టు రాష్ట్రానికి అందరికి మంచి పేరు తెచ్చిపెట్టే ప్రాజెక్టు. బుందేల్‌ఖండ్‌లో కూడా మిషన్ కాకతీయ ప్రాజెక్టును చేపడతామని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ఉమాభారతి చెప్పిన అంశం ఈ రోజు పత్రికలోచూశాను. మహారాష్ట్రకు చెందిన ఇంజనీర్లు మన రాష్ట్రానికి వచ్చి మిషన్ కాకతీయ ప్రాజెక్టును చాలా బాగాచేస్తున్నామని, మూడు రోజులు ఇక్కడ ఉండి, ఈ ప్రాజెక్టు గురించి వారు ప్రశంసించడం జరిగింది. అనేక యూనివర్సిటీలు, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ రోజు ప్రాజెక్టును అభినందిస్తున్నాయి.

కాంగ్రెస్‌పార్టీ పెద్దలు జానారెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు. వారు వాస్తవాలను చాలా సందర్భాల్లో అంగీకరిస్తుంటారు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, జలయజ్ఞం క్రింద 34 ప్రాజెక్టులు చేపట్టిన వాటిలో, ఒక్క చిన్న 5000 ఎకరాల ప్రాజెక్టు మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టైనా పూర్తి చేసిందా అని అడుగుతున్నాను. పది సంవత్సరాల్లో ఒక్క మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టైనా పూర్తి చేశారా అని అడుగుతున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతారాయం)

క్లారిఫికేషన్‌లో అడగండి, మీరు ఏమి చేశారో, చెబుతాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐ.పి. క్రియేటెడ్ 5,81,000ఎకరాలు చూపించారు. created but not utilised నిజంగా నీరు ఇచ్చింది ఎక్కడైనా ఉందా, అంటే కొంత ఎ.ఎమ్.ఆర్.పిలో, లక్షా,53వేల ఎకరాలకు ఇచ్చారని చెప్పారు. కల్వకుర్తిలో 10 నుంచి 11వేల ఎకరాలకు, మీడియమ్ ఇరిగేషన్‌లో 21వేల ఎకరాలకు, అదే విధంగా పదేళ్ల కాంగ్రెస్ పార్టీ హయాంలో లక్షా,85వేల ఎకరాలకు ఇచ్చిన సాగునీరు.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతారాయం)

కానీ, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వ్రాసుకోండి, దేవాదుల ప్రాజెక్టు క్రింద 70వేలు, కల్వకుర్తి ప్రాజెక్టు క్రింద ఒక లక్షా,45వేలు, భీమ క్రింద లక్షా,28వేలు, నెట్టెంపాడు క్రింద లక్ష ఎకరాలు, కొయిలసాగర్ క్రింద 20000, బెల్లంపల్లి క్రింద 25,000ఎకరాలు, సింగూర్ ప్రాజెక్టు క్రింద 30,000ఎకరాలు మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద 25,000 ఎకరాలు, అదిలాబాద్ జిల్లాలో కొన్ని చెరువుల క్రింద 79వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించి, 6లక్షల, 22వేల ఎకరాలకు ఈ ప్రభుత్వం నీరు అందించిందని తెలియజేస్తున్నాను.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతారాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** క్లారిఫికేషన్లలో అడగండి. సమయాన్ని ఇస్తాను.

**శ్రీ టి. హరీష్ రావు :–** క్లారిఫికేషన్‌లో అడగండి, వివరాలు చెబుతాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏ ప్రభుత్వం నీరు ఇచ్చిందో, నీరు ఇవ్వలేదో, రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు లేవు, రైల్వే రోడ్డు క్రాసింగ్‌లు లేవు. ఆంధ్ర వారితో సమస్యలు పరిష్కరించలేదు. కేంద్ర జల వనరుల సంఘం వారు లేవనెత్తిన సమస్యలు సగం ఉన్నాయి.

(కొంతమంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతారాయం)

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** క్లారిఫికేషన్లలో అడగండి. సమయాన్ని ఇస్తాను.

**శ్రీ టి.హరీష్‌రావు:–** ఏమైనా ఉంటే వ్రాసుకుని క్లారిఫికేషన్‌లో అడగమనండి స్పీకర్ గారు, సమాధానం చెబుతాను.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:–** జానారెడ్డి గారు క్లారిఫికేషన్లలో అడగండి. ఇది సంప్రదాయం కాదు. సమయాన్ని ఇస్తాను. మంత్రి గారిని పూర్తి చేయనివ్వండి. మంత్రి గారు సమాధానమిస్తున్నారు కదా.....

**శ్రీ కె.జానారెడ్డి:– అధ్యక్షా,** సభకు, ఛైర్‌కు నా విజ్ఞప్తి ఏమంటే, జీవన్ రెడ్డిగారు, మీరు చేసే విషయాలను చెప్పమని చెప్పారు. కానీ, మీరు గతంలో జరిగిన వైఫల్యాలకి మమ్మల్ని బాధ్యులుగా చేసి మాట్లాడే విధానం సరైనది కాదు. అదే విధంగా క్లారిఫికేషన్ అడిగినప్పుడు ఒక మాటతో సమాధానం అయిపోతుంది, సమయం అయిపోతుంది. కానీ డిబేట్ కావాలంటే, రేపటి వరకు ఈ అంశాన్ని పొడిగించండి. ఇప్పుడు ఎంత సమయమైనా మాట్లాడించమనండి. ఆ తరువాత మేము కూడా మాట్లాడతాము.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:** చర్చ జరిగిన తరువాత మంత్రులు రిప్లై ఇస్తారు. మంత్రి గారు క్లారిప్లై చేస్తున్నప్పుడు మాట్లాడండి.

**శ్రీ కె.జానారెడ్డి:– అధ్యక్షా,** ప్రాజెక్టులు మీరు కట్టారా, మీరు పనులను చేశారా అనే విధంగా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే, మా హయాంలో 70 నుంచి 80శాతం పనులు పూర్తైన వాటితో,

ఈ రోజు సెట్టెంపాడు, భీమలకు నీరు వస్తున్న మాట వాస్తవం కాదా, దేవాదులకు మేము గతంలో పనులను చేసినందు వల్ల 50శాతం నీరు ఇప్పుడు నీరు వస్తున్న విషయం నిజం కాదా. ఈ విధంగా మేము మొదలుపెట్టిన ప్రాజెక్టుల్ని, మీ కాలంలో పూర్తి చేస్తున్నారు. మీ బాధ్యత అది ఫర్వాలేదు, సంతోషం. మీరు పూర్తి చేసిన తరువాత ఇంత తక్కువ సమయంలో పూర్తి చేసి నీరు అందించామని చెప్పడంలో అభ్యంతరం లేదు. కానీ ఈ విధంగా అనుకుంటే, మీరు వచ్చినప్పటి నుంచి ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు కాలేదు. మేము మొదలుపెట్టిన ప్రాజెక్టులే ఇప్పటికీ కొనసాగుతున్నాయి.

3.50 మ. దేవాదుల ప్రాజెక్టు గతంలో మేము 50,60శాతం వరకు పూర్తి చేసినందుకే, ఇప్పుడు నీళ్ల వస్తున్నాయి. గతంలో మొదలుపెట్టినటువంటి ప్రాజెక్టులను మీ కాలంలో పూర్తి చేస్తున్నారు. అది మీ బాధ్యత, పూర్తి చేశారు. సగం పూర్తయిన ప్రాజెక్టులు మేము అతి తక్కువ పిరియడ్‌లో పూర్తి చేశామని చెప్పడంలో అభ్యంతరం లేదు. కానీ, ఇది మేమే చేశామంటున్నారు, ఒక్క ప్రాజెక్టును కూడా మీరు మొదలుపెట్టలేదు. మేము మొదలుపెట్టినటువంటి ప్రాజెక్టులే కొనసాగుతున్నాయి. ఇందులో మీ ప్రత్యేకత లేదనే విషయాన్ని అర్థం చేసుకొని మీరు ఏమి చేశారో ఆ విషయాన్ని చెప్పండి.

**శ్రీ టి.హరీష్ రావుః-** అధ్యక్షా, మేము ఏమి చేశామో చెప్పమని పెద్దలు జానారెడ్డిగారు అన్నారు. వాస్తవానికి ఏమి చేశామో చెప్పాను. రాష్ట్రం ఏర్పడ్డనాడు, రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ కూడా భూసేకరణ జరగక ఆర్.అండ్.ఆర్ సమస్యలు, రైల్వే సమస్యలు, నేషనల్ హైవేలతో సమస్యలు, అంతర్ రాష్ట్ర సమస్యలు, ప్రాజెక్టు డిజైన్లలో లోపాలు, పర్యావరణ సమస్యలు ఇలాంటి అనేక సమస్యలను మీరు వదిలిపెట్టిపోతే, వాటని ఒక్కొక్కటిగా మేము పరిష్కారం చేసుకుంటున్నాము. ఏమి చేశారో మీరు చెప్పమన్నారు, కొంత డీటైల్‌గా చెప్పాను ఓపిగ్గా వినండి. జిల్లాల వారీగా చెప్తాను. నోట్ చేసుకోండి. అత్యధిక వర్షపాతమున్న జిల్లా అదిలాబాద్. ఆ జిల్లాలో కొత్త చెరువులు చేపట్టడానికి 40మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు గానూ, 47 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఆ జిల్లాలో మంజూరైతే మీరు పది సంవత్సరాల కాలంలో ఒక్క నాడు రెవ్యూ చేయలేదు. భూసేకరణ జరగక అవి పూర్తి కాలేదు. అదే జిల్లాలో మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి మైనర్ ఇరిగేషన్ క్రింద 40 చెరువులు మంజూరు చేశాము. అవి కూడా కొత్త చెరువులు. మా మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డిగారు, జోగు రామన్నగారు, నేను అక్కడకు పోయి రెవ్యూ చేస్తే వెయ్యి ఎకరాల భూసేకరణ కావాలి. డబ్బులు లేవు. భూసేకరణ జరగక ఎవరు పట్టించుకోక, ఇవి ఆగిపోయాయంటే, ఆ రోజు వంద కోట్ల రూపాయలు ఇస్తామని అక్కడ మాట ఇచ్చి, గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి వారం రోజుల్లోగా అదిలాబాద్ కలెక్టర్‌కు వంద కోట్లు ఇచ్చాము. జీ.ఓ.123 ద్వారా భూ సేకరణ పూర్తి చేసి కాంట్రాక్ట్‌లన్నీ రద్దు చేసి నూతన టెండర్లు పిలిచి సంవత్సరం లోగా వాటిని పూర్తి చేసి 79వేల ఎకరాల కొత్త ఆయకట్టును అదిలాబాద్ జిల్లాలో తీసుకొచ్చాము. ఈ విషయం వాస్తవం కాదా, చెప్పండి.

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది అసత్యమైతే నేను మరో ఉదాహరణ చెబుతాను. బోథ్ ప్రాజెక్టు కు మిడియా, జర్నలిస్ట్‌లందరిని ఇక్కడ నుంచి తీసుకుపోయాము. 5వేల ఎకరాలు ఒక బోథ్ క్రింద వచ్చింది. బజారు హట్నూరు క్రింద 4500 ఎకరాలు వచ్చింది. చింతల బోరు క్రింద 1500 ఎకరాలు వచ్చింది. ఇలా ఒక్క అదిలాబాద్ జిల్లాలో 79వేల ఎకరాలకు కొత్త ఆయకట్టు ద్వారా ఈ సంవత్సరం పంటలు పండుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఏమి జరిగిందో నన్ను చెప్పవద్దంటున్నారు కానీ, చెప్పక తప్పని పరిస్థితి ఉంది. నేను విమర్శ కోసం చెప్పడం లేదు. ఉదాహరణకు గడ్డెన్న వాగు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు పాపం ఆయన ఆత్మక్షోభిస్తుంది. గడ్డెన్న వాగు ప్రాజెక్టు ఎప్పుడో మొదలయింది. 2001లో చంద్రబాబునాయుడు గారు శంకుస్థాపన చేశారు. 2006లో వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారు, ముఖ్యమంత్రిగా ఈ ప్రాజెక్టును ఇనాగరేట్ చేశారు. ఇనాగరేషన్ ఎప్పుడు చేస్తాము. ప్రాజెక్టు పూర్తయితే చేస్తాము. రిజర్వాయర్ అయిన పూర్తి అయి ఉండాలి. దాని క్రింద ఆయకట్టు అయిన పూర్తి కావాలి. 2014వరకు ఈ ప్రభుత్వం వచ్చే వరకు కూడా గడ్డెన్న వాగు నుండి అంటే 14వేల ఎకరాలకు గాను 2వేల ఎకరాలు వచ్చింది. రిజర్వాయర్‌లో పూర్తి నీళ్లు నింపారా అంటే 1.8టిఎమ్‌సి ఉన్న రిజర్వాయర్‌లో 0.08 టిఎమ్‌సికంటే ఎన్నడూ ఎక్కువగా నీళ్లు నింపలేదు. కారణమేమంటే ఆర్అండ్ ఆర్ క్రింద 22కోట్లు చెల్లించాలి. 2006లో ఇనాగరేషన్ అయితే 2014దాక మీరే అధికారంలో ఉన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ సభ్యులు విఠల్‌రెడ్డిగారు ఈ విషయాన్ని నా దృష్టికి తెస్తే రూ.22కోట్లు ఇచ్చి గడ్డెన్న వాగులో పూర్తిగా 1.8 టిఎమ్‌సిల నీళ్లను గత సంవత్సరం నుంచి నింపడం జరిగింది. 14వేల ఎకరాలకు గాను ఈ సంవత్సరం

10వేల ఎకరాలు గడ్డెన్నవాగు క్రింద ఇచ్చాము. ఇంకా నాలుగు వేల ఎకరాలు తక్కువగా ఉంది. దాన్ని కూడా ఈ సంవత్సరంలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

24.8.2008నాడు డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మత్తడి వాగుకు ఇనాగరేషన్ చేశారు. దాని క్రింద పారాలిసింది. 8500ఎకరాలు పారిందా? పారలేదు. ప్రాబ్లమ్ ఏమంటే రైల్వే క్రాసింగ్ పెండింగ్‌లో ఉంది. రైల్వే క్రాసింగ్ పెండింగ్‌లో ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోటి యాభై లక్షల రూపాయలు రైల్వేకు కట్టి ,రైల్వే క్రాసింగ్ పనులు పూర్తి చేసి ఈ సంవత్సరం పూర్తి ఆయకట్టు ఇచ్చాము. 8500ఎకరాలు గడ్డెన్న వాగు క్రింద ఇచ్చాము. అదిలాబాద్ జిల్లాలో కొమరం భీం ప్రాజెక్టుకు 18 నవంబర్ 2011 నాడు కిరణ్ కుమార్ రెడ్డిగారు ఇనాగరేట్ చేశారు. కొమురం భీం ప్రాజెక్ట్ క్రింద ఆయకట్టు ఎంత 45వేల ఎకరాలు. ఇచ్చింది ఎంత 5వేల ఎకరాలు. 2011లో ఇనాగరేషన్ చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు కూడా ఈ రోజుకు కూడా మేము ప్రయత్నం చేస్తే ఇచ్చింది 18500ఎకరాలు మాత్రమే. ఇప్పటికి మేము 45 ఎకరాలు ఇవ్వలేదు. ఈ రోజుకు కూడా 18500 ఎకరాలే ఉన్నది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫారెస్ట్ శాఖ అనుమతులు తెచ్చి ల్యాండ్ అక్విజిషన్ చేసి 18వేల ఎకరాలే ఇచ్చాము. ఇంకా మేము ముందుకు పోతాము. అంటే ప్రాజెక్టులను ఎట్లా ఇనాగరేట్ చేశారు, ఏమి జరిగిందనే ఉదాహరణకు ఇవన్నీ చెబుతున్నాను. అదే విధంగా చనాక కొరాత లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆదిలాబాద్ ప్రజల చిరకాల వాంఛ. అప్పట్లో గౌరవ శాసనసభ్యులు రామచంద్రారెడ్డిగారు ఉండేవారు. ఎవరూ పోటీ చేసినా మేము గెలిస్తే లోయర్ పెన్‌గంగ తెస్తాము. లోయర్ పెన్‌గంగ ప్రాజెక్టు కడుతాము. నీళ్లు తెస్తాము. 40ఏళ్ల కలను ఎవరు పట్టించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2015 జులైలో 1227కోట్లతో లోయర్ పెనుగంగకు నిధులు మంజూరు చేయడం జరిగింది. మహారాష్ట్రలో ముంపు సమస్య వచ్చి, ఇప్పట్లో జరిగేటట్లు లేదనుకుంటే చెనాకా కొరాత ప్రాజెక్టును 368కోట్లతో మహారాష్ట్రతో అటవి అనుమతులు తెచ్చి, ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ తెచ్చి, ఈ రోజు చెనాకా కొరాత బ్యారేజ్ కడుతున్నాము. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నాము. సంవత్సరం లోగా చెనాకా కొరాత క్రింద అదిలాబాద్ జిల్లాకు నీళ్లు అందిస్తాము.

పుణ్యక్షేత్రమైనటువంటి బాసరలో IIITఉన్నది. త్రాగడానికి నీళ్లు లేవు. బాసర చెక్ డ్యాం కావాలని కొన్ని రోజుల నుంచి అడుగుతుంటే, అప్పుడు ప్రభుత్వాలు పట్టించుకోకపోతే, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 33కోట్లతో చెక్ డ్యాం శాంక్షన్ చేసి పనులు చేస్తున్నది. శాత్‌నాల, స్వర్ణ, వట్టివాగు, చెలమల వాగు, ఒక్క దానికి కూడా పూర్తి ఆయకట్టు రాని పరిస్థితి గతంలో ఉండెను. ప్రభుత్వం వచ్చిన తర్వాత చెలమల వాగు క్రింద ఆరు వేల ఎకరాలు రావలసిన చోట వేలకు మించి రాకపోతే 22కోట్ల రూపాయలతో చెలమల వాగును ఆధునికరించి పూర్తి ఆయకట్టు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. గౌరవనీయులు ఐ.కె.రెడ్డిగారి నియోజకవర్గంలో స్వర్ణ ప్రాజెక్టులో 9వేల ఎకరాలు రావలసిన చోట 5,6వేలు రాకపోతే రూ.16కోట్లతో దాన్ని ఆధునికరించే ప్రయత్నం చేస్తున్నాము. శాత్‌నాల ప్రాజెక్టు 24500ఎకరాలకు రావలసిన చోట 1500ఎకరాలకు నీరు రాకపోతే శాత్‌నాల ప్రాజెక్టు పూర్తి ఆయకట్టు తేవడానికి రూ.28కోట్లు మంజూరు చేయడం జరిగింది. గౌరవనీయులు జీవన్ రెడ్డిగారి జిల్లా కరీంనగర్‌లో యల్లంపల్లి ప్రాజెక్టును మా ప్రభుత్వమే పూర్తి చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అది పూర్తి కాలేదు. వాస్తవానికి 2010 సెప్టెంబర్‌లో యల్లంపల్లి ప్రాజెక్ట్ బ్రీచ్ అయింది. తరువాత నీళ్లు నిలుపలేదు.

**4.00 సా.** టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద ఎల్.ఎ., ఆర్ అండ్ ఆర్ మిగతా ఇష్యూలను సార్టౌట్ చేసి 370 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి పూర్తి స్థాయిలో నీళ్లు నింపడం జరిగింది. 2014వ సంవత్సరంలో 6 టి.ఎమ్.సి.లు, 2015వ సంవత్సరంలో 10 టి.ఎమ్.సి.లు 2016 ఈ సంవత్సరంలో పూర్తి స్థాయిలో 20 టి.ఎమ్.సి.ల నీళ్లు నింపడం జరిగింది. రాయపట్నం దగ్గర ఉన్న బ్రిడ్జి పూర్తి అయితే 20 టి.ఎమ్.సి.ల నీళ్లు పడతాయి. ముఖ్యమంత్రి గారు తానే స్వయంగా సంబంధిత శాఖ ఎస్.ఇ.కి నా ముందు పది సార్లు ఫోన్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను రాయపట్నం బ్రిడ్జిలో 20 టి.ఎమ్.సి.ల నీళ్లు వచ్చే విధంగా పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి గారే స్వయంగా సమీక్షించి బ్రిడ్జి పూర్తి చేయించడం వల్ల 20 టి.ఎమ్.సి.లు నింప గలిగాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి డి.కె.అరుణ, శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ తదితరుల నుంచి అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:-** అరుణ గారు దయచేసి ఇలా అడ్డు పడకండి. మహబూబ్‌నగర్ ప్రజలకు తెలుసండి. మంగళహారతులు

పట్టింది ఎవరో? మహబూబ్ నగర్ జిల్లాకు నీళ్లు ఇచ్చింది ఎవరో ప్రజలందరికీ తెలుసు. దయచేసి కూర్చోండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**శ్రీ కె. జానా రెడ్డి:-** గౌరవ సభ్యులు ఒకసారి ఏదో ఒక విషయం మీద చప్పట్లు చరిచినా, సంతోషం వ్యక్తం చేసినా దానికి అర్థం ఉంటుంది. కానీ మంత్రి గారు చెప్పే ప్రతి మాటకు సభ్యులు చప్పట్లు కొడుతుంటే, ఆ మాటలు అసత్యమని ఇక్కడ నుంచి కూడా చప్పట్లు కొడుతూ, ఈ విధంగా కొట్టుకుంటూ చివరకు బయటకు వెళ్లి పోదామా? దీన్ని ఛైర్ కంట్రోల్ చెయ్యాలి. ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు దీన్నే కంటిన్యూ చేయడం పద్ధతి కాదు. దానిని తరువాత ఆబెజెక్ట్ చేశారు. ఇదంతా మేము మాట్లాడామా అని అంటారు. అధ్యక్ష, ఈ విషయాన్ని ఒక్కసారి గమనించాలి. వారు చెప్పేది నోట్ చేసుకోవాలన్నా వీలు కాదు. అలాంటప్పుడు ఇక వారు మాట్లాడిన దాంట్లో అర్థం ఏమి ఉంటుంది?

**శ్రీ టి. హరీష్ రావు:-** పెద్దలు గౌరవనీయులు జానారెడ్డి గారంటే మాకు చాలా గౌరవం. మీకు అంత బాధగా ఉంటే చప్పట్లు కొట్టము. దయచేసి మీరు (ట్రెజరీ బెంచీలను ఉద్దేశించి) ఎవ్వరూ చప్పట్లు కొట్టకండి. అల్టిమేట్‌గా మాకు జనం చప్పట్లు కొడితే చాలు. మిడ్ మానేరు ప్రాజెక్టు కట్టడంలో చాలా నిర్లక్ష్యం చేస్తున్నారనీ, ఆలస్యం అవుతోందనీ గౌరవనీయులు జీవన్ రెడ్డి గారు మా దృష్టికి తీసుకు వచ్చారు. వాస్తవానికి మిడ్ మానేరు ప్రాజెక్టు 2005వ సంవత్సరంలో ప్రారంభం అయినా అనేక రకాలైన ఇబ్బందుల వల్ల కొంత ఆలస్యం జరిగింది. 2005 నుంచి 2014 మధ్య వర్కులు, ఎల్.ఎ., ఆర్ అండ్ ఆర్, మొత్తం మిడ్ మానేరు మీద గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 857 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత 2014-16 ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే మిడ్ మానేరు మీద 902 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. మీరు పదేళ్లలో ఖర్చు పెట్టిన దాని కంటే ఎక్కువగా ఈ రెండున్నర సంవత్సరాలలో మా ప్రభుత్వం ఖర్చు పెట్టిందంటే మిడ్ మానేరును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ప్రయత్నం చేస్తోందో దయచేసి మీరు అర్థం చేసుకుంటారని భావిస్తాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ టి.రామ్మోహన్ రెడ్డి, శ్రీమతి డి.కె.అరుణ, శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్, తదితరులు వారి వారి స్థానాల్లో నిలబడి సభకు అంతరాయం కలిగించారు.)

**మేడమ్ డిప్యూటి స్పీకర్:-** మీరు అడిగిన దానికి మంత్రి గారి నుంచి సమాధానం వస్తుందా లేదా చూడండి. దయచేసి కూర్చోండి.

**శ్రీ టి. హరీష్ రావు:-** రామ్మోహన్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడేటప్పుడు మేము మేము నిశ్శబ్దంగా కూర్చున్నాము, ఒక్కరమైనా లేచి నిల్చున్నామా? దయచేసి అర్థం చేసుకోండి. మేము అబద్దాలు చెబుతున్నామని మీరు అనుకుంటే, మేము మాట్లాడం అయిపోయిన తరువాత మీరు మైకు తీసుకొని మాట్లాడండి. మీ పార్టీకి తప్పకుండా అవకాశం వస్తుంది. జీవన్ రెడ్డి గారు దయచేసి వారిని కూర్చోమనండి. మీరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. మంత్రిగా నేను సమాధానం చెప్పేటప్పుడు మీరు ఇలా అడ్డుపడితే ఎలా? మీరే ప్రశ్నలు అడుగుతారు సమాధానం చెబుతుంటే వినరు.

**శ్రీ టి. రామ్మోహన్ రెడ్డి:-** అధ్యక్ష, సభా నాయకుడు ఎంతో, ప్రతిపక్ష నాయకుడు కూడా అంతే.

**మేడమ్ డిప్యూటి స్పీకర్:-** జానారెడ్డి గారు మంత్రి గారి సమాధానం పూర్తి అయిన తరువాత, క్లారిఫికేషన్సులో మీరు లేవనెత్తాల్సిన అంశాలను లేవనెత్తండి. మీరు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇస్తున్నారు. ఆ సమాధానం విన్న తరువాత మీరు ప్రశ్నలు లేవనెత్తండి. మధ్య మధ్యలో మంత్రులను డిస్టర్బ్ చేస్తుంటే అటు రిప్లై రావడం లేదు, ఇటు మీ నుంచి కౌంటర్‌లు వస్తున్నాయి. అటు నుంచి ఇటు నుంచి రన్నింగ్ కామెంట్రీ వస్తోంది కాబట్టి అది మంచి పద్ధతి కాదు, సంప్రదాయం కాదు. కాబట్టి ట్రెజరీ బెంచీల వారిని, ప్రతిపక్షాల వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. Let the Minister complete his reply. మళ్లీ మీకు క్లారిఫికేషన్సులో అవకాశం ఇస్తాను. అప్పుడు మీరు మాట్లాడండి.

**శ్రీ కె. జానా రెడ్డి:-** గౌరవ సభ్యురాలి విజ్ఞప్తి ఏమిటంటే, ప్రజలు మంగళహారతులు పట్టారని మీరే అన్నారు అది ఎక్కడ పట్టారో ఎప్పుడు పట్టారో వినిపిస్తే బాగుంటుంది. 5 గంటలకు మీరు క్యాబినెట్‌కు వెళ్లాలి, ఇంతలో మీరు మాట్లాడి వెళ్లిపోతే మాకు క్లారిఫికేషన్లు రావు. ఆ తరువాత మీరు సమయం ఇస్తామన్నా సరిపోదు. మేము మాట్లాడాల్సింది మాట్లాడాము వెళ్లిపోయామంటే సరి కాదు. అందుకని రేపటికి కూడా ఈ సబ్జెక్టును కంటిన్యూ చేస్తామంటే అభ్యంతరం లేదు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాజెక్టులన్నింటికి సుమారు లక్ష అర్వై వేలు రెండు లక్షల లోపున ల్యాండ్ అక్విజేషన్ చేసి ఉండకపోతే ఈ ప్రాజెక్టులన్నీ ఇప్పుడున్న

పరిణామాల్లో ఒక్క అడుగైనా ముందుకు వెళ్లి ఉండేవా? ఆ విషయం మీ పుస్తకాల్లోనే వ్రాసి ఉంది. ఒక్కసారి ఆలోచించండి. అందుచేత గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదు అనడం కంటే, ఈ ప్రభుత్వం యొక్క పునాది గత ప్రభుత్వం మీద ఆధారపడి ఉందనే విషయాన్ని మీరంతా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఏదైనా చెప్పే ముందు మీరు చేస్తున్న విషయాన్ని చెప్పండి, గతంలో ఏమైనా లోపం జరిగి ఉంటే మీరు సరిదిద్దామని చెప్పండి. లోపం ఎందుకు జరిగిందో చెప్పుకోవడానికి మాకు సమయం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ సబ్జెక్టును రేపు కూడా కంటిన్యూ చేస్తామంటే ఇప్పుడు మీరు కంటిన్యూ అవండి. మీరు మాట్లాడి వెళ్లిపోతామంటే మాత్రం మంచి పద్ధతి కాదు. గౌరవ సభ్యురాలికి రెండు నిమిషాల సమయం ఇచ్చి పూర్తి చేయించండి.

4.10 సా. **శ్రీ టి. హరీష్ రావు:-** మేడమ్ స్పీకర్, నేను ఎవరి పేరు తీసుకోలేదు. మంగళహారతులు పట్టిందెవరో, పాలమూరు జిల్లాకు సాగునీరు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నాను. తనకు తాను అన్వయించుకోవలసిన అవసరం లేదు. ఆల్‌రెడీ పత్రికలలో చూశారు ప్రజల మనసులో ఏముందో తెలుసు. ప్రజలకు తెలుసన్నాను కాని నేను ఎవరి పేరు తీసుకోలేదు.

మిడ్‌మానేరు ప్రాజెక్ట్ గౌరవనీయులు పెద్దలు జీవన్‌రెడ్డిగారు వాస్తవానికి ప్రాజెక్ట్ చాలా ఆలస్యం కావడం వల్ల బహుశా ఎక్కడా ఇలాంటి ప్రాజెక్ట్ ఉండదు. రూ.400 కోట్లు ప్రాజెక్ట్ కాస్ట్ అయితే రూ.1200 కోట్లు ఎల్ఇఆర్అండ్ఆర్ అయింది. ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని రూ.857కోట్లు గతంలో ఖర్చు జరిగితే ఇప్పుడు రూ.902కోట్లు ఖర్చు పెట్టి మిడ్‌మానేరు ప్రాజెక్టు ముందుకు తీసుకుపోతున్నాము. తప్పకుండా ఈ సంవత్సరం ...

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

క్లారిఫికేషన్స్‌లో అడగండి. ఐదు గంటలకు మేము ఇక్కడే ఉంటాము. దయచేసి టైమ్ తీసుకోండి. మీరు ఎంత మంది లేస్తారు? ఇది కరెక్టా? అప్పుడు రామ్‌మోహన్‌రెడ్డిగారు సమయం మీరే తీసుకున్నారు. మంగళ హారతులు పట్టిందెవరో, పాలమూరుకు నీళ్లు ఇచ్చిందెవరో మహబూబ్‌నగర్ ప్రజలకు తెలుసని అన్నాను. అందులో తప్పు ఏముంది? ఎవరి పేరు తీసుకోలేదు.

(అంతరాయం )

అధ్యక్షా, తోటపల్లి రిజర్వాయర్ రద్దు గురించి జీవన్ రెడ్డి గారు మాట్లాడారు. నాకు ఒక విషయం అర్థం కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ యొక్క ద్వంద్వ వైఖరి కనపడుతోంది. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌లోనేమో ముంపు ఎక్కువవుతుంది, ప్రాజెక్ట్ కట్టవద్దని అంటారు. తోటపల్లి ప్రాజెక్ట్ గురించి ఊర్లు ముంచండి తోటపల్లి ప్రాజెక్ట్ కట్టమంటారు. మీ ఉద్దేశ్యమేమిటి? ప్రభుత్వం ఏ మంచి పని చేసినా పూర్తిగా వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమా? తోటపల్లి ప్రాజెక్ట్ ఎందుకు రద్దు చేశాము. దాని గురించి లోతుకు వెళ్లి ఆలోచన చేశారా? ...

(అంతరాయం )

మీరిలా డిస్టర్బ్ చేయడం కరెక్ట్ కాదు. నన్ను మాట్లాడనివ్వండి. కొద్దిసేపు సహకరించండి.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** క్లారిఫికేషన్స్‌లో అవకాశం ఇస్తాను. మంత్రుల సమాధానం డిస్టర్బ్ చేయడం కరెక్ట్ కాదు. మంత్రిగారి సమాధానం వద్దా? మంత్రిగారి రిప్లై అయిన తరువాత డౌట్స్ ఉంటే క్లారిఫై చేసుకోండి.

**శ్రీ టి. హరీష్‌రావు:-** 1.7 టిఎమ్‌సి ఉన్న తోటపల్లి రిజర్వాయర్ అందులో లైవ్ కెపాసిటీ .95 టిఎమ్‌సి మాత్రమే. మనం వాడుకోగలిగేది .95 మాత్రమే. కాని దాని కింద ఒగిలాపూర్, గాగిలాపూర్, నారాయణపూర్ గ్రామాలు ముంపుకి గురివుతున్నాయి. ఈ మూడు గ్రామాలే కాదు, రామచంద్రాపూర్, ఇందుర్తి, వరికోల్ గ్రామాలకు కూడా ముంపు ప్రభావం ఉంది, సీపేజ్ ఉంటుంది, నష్టమవుతుందని మమ్మల్ని ముంపు గ్రామాలుగా ప్రకటించాలన్నారు. ఆరు గ్రామాలు ముంపుకు గురయ్యే పరిస్థితి. దాదాపు 2595 ఇళ్లు, సుమారు 3830 ఎకరాలు ముంపుకు గురి అవుతున్న పరిస్థితి ఉంది.

**మేడమ్ డిప్యూటీ స్పీకర్:-** జానారెడ్డిగారూ, మంత్రులు మాట్లాడేటప్పుడు మధ్యలో మీకెన్ని సార్లు అవకాశం ఇచ్చినా మరలా అడిగితే ఎలా? మంత్రిగారి సమాధానం అయిన తరువాత అవకాశం ఇస్తాను. క్లారిఫికేషన్స్‌లో అడగండి. సభాసమయం వృథా అవుతుంది.

**శ్రీ కె. జానారెడ్డి:-** అధ్యక్షా, మీరిచ్చే అవకాశం ఉపయోగం లేనటువంటిది. మీరు చెప్పే అంశాలు స్పష్టంగా, సావధానంగా అర్థం కావాలన్నా, విషయం వినాలన్నా, సభలో జరిగినటువంటి

పరిస్థితిని నివారించి మరల సరైన స్థితిలో ముందుకు సాగించడం మంచిది. ఒక్క మహిళా సోదరి, ఆమె ఆవేదన పదే పదే వ్యక్తం చేసినప్పుడు, ఆమె ఆవేదన రెండు నిమిషాలు వినాలి. ఒకసారి అవకాశం ఇవ్వండి. వినండి. దానిలో మరల మీరు చెప్పే దానిలో పూర్తిగా చెప్పండి సరిపోతుందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకటి రెండు నిమిషాలలో కొంపలు కూలేది లేదు కదా.

**శ్రీ టి. హరీష్‌రావు:-** సార్, నేను మాట్లాడిన తరువాత మాట్లాడమనండి, నేను వారిని మాట్లాడవద్దని, మైక్ ఇవ్వవద్దని అనడం లేదు. సమాధానం అయ్యాక మాట్లాడమనండి. మీరు ఎల్‌ఓపి చాలా సీనియర్ నాయకులు. సమాధానం ఇచ్చేటప్పుడు మధ్యలో ఐదు సార్లు మీరు లేస్తే, మీరు లేచిన ప్రతిసారీ నేను కూర్చుంటున్నాను. ఇప్పటికే ఐదు సార్లు నేను కూర్చున్నాను. సమాధానం మధ్యలో ఇలా డిస్టర్బ్ చేస్తే ఎలా సమాధానం ఇస్తాను. మీ మీద గౌరవం కొద్దీ నేను కూర్చుంటున్నాను. వారికీ కూడా ఆ గౌరవం ఉండాలి కదా అతని సమాధానం అయ్యాక మాట్లాడదామని లేకపోతే ఎలా? మ్యూచువల్ రెస్పెక్ట్ ఉండాలి. మీరు కూడా ప్రభుత్వానికి కోపరేట్ చేయాలి. ప్రభుత్వ సమాధానం వినండి. విన్న తరువాత తప్పకుండా వారిని మైక్ తీసుకొని మాట్లాడమనండి. వారేదైనా అడిగినా దానికి కూడా సమాధానం చెబుతాను.

అబ్‌ర్ప్ట్‌గా పోము, డి.కె. అరుణగారికి మైక్ ఇచ్చిన తరువాత వారి మాట విన్న తరువాత మేము సమాధాం చెప్పి పోతాము.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )

మీ లీడర్ మీద మీకు గౌరవం ఉండాలి. అరుణగారు దయచేసి కూర్చోండి. జానారెడ్డిగారూ, ఇది విషయం తోటపల్లి రిజర్వాయర్ రద్దు మీరు కూడా వినాలి. మీ వాళ్లు విననివ్వడం లేదు, మీరు విందామని కూర్చున్నారు. మీ వాళ్లు డిస్టర్బ్‌చేస్తున్నారు. తోటపల్లి రిజర్వాయర్ ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందంటే మరొకసారి చెప్పవలసి వస్తుంది. ఎల్‌ఓపిగారు విననట్లున్నారు.

తోటపల్లి రిజర్వాయర్ కెపాసిటీ 1.7 టిఎమ్‌సి. అందులో మనం వాడుకోగలిగేది .95 మాత్రమే. కాని దానికింద ఆరు గ్రామాలు ముంపు గురిఫుతున్నాయి. దాదాపు 2595 ఇళ్లు, సుమారు 3830 ఎకరాలు ముంపుకు గురి అవుతున్న పరిస్థితి ఉంది. మేము రెవ్యూ చేస్తే మిడ్ మానేరు 25 టిఎమ్‌సిల రిజర్వాయర్, ముంపు లేకుండా దానికింద ఇవ్వవలసిన పూర్తి స్థాయి ఆయకట్టుకు 49వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఆ 49వేల ఎకరాలకు 3800 ఎకరాలు కలిపి మనం 52830ఎకరాలకు నీళ్లు ఇవ్వవచ్చు. అంటే ఇంకో మూడు వేల ఎకరాలకు నీళ్లు అధికంగా ఇవ్వవచ్చు, మూడు గ్రామాలను ముంపు నుండి తప్పించవచ్చు, ఇంకా సీపేజ్ ఉంటుంది ఇంకోమూడు గ్రామాలు మునుగుతున్నాయంటున్నారు అంటే ఆరు గ్రామాలను ముంపు నుండి కాపాడవచ్చు, అదనంగా మునిగే భూమిని కూడా ఆయకట్టుగా మార్చే అవకాశం ఉంటుంది. టెక్నికల్‌గా ఇది పాజిబుల్‌గా ఉన్నప్పుడు, ఒక ప్రభుత్వం ఆ గ్రామాలను ముంపు నుండి తప్పించాలంటారా, తప్పించవద్దంటారా మీరే చెప్పండి.

బహుశా ధర్నాకు మా పిసిసి అధ్యక్షులు, జీవన్ రెడ్డిగారు వెళ్లారు. జానారెడ్డిగారు మాత్రం పోలేదు. మరి దీనిని అర్థం చేసుకొని తెలిసి పోలేదా? లేక వీలు కాకపోలేదా అనే విషయం నాకు తెలియదు. ఆరు గ్రామాలు ముంపుకు గురికాకుండా, అదే ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ రూ.840కోట్లతో కావలసింది, రూ.1600 కోట్లు అవుతుంది. రూ.1600కోట్ల డబ్బు ఆదా చేయవచ్చు. ఆరు గ్రామాలను ముంపునుండి కాపాడే అవకాశం ఉందని, ఈ ప్రభుత్వం రద్దు చేస్తే, మీ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందంటే ఈ ఆరు గ్రామాలను ముంచవలసిందే, తోటపల్లి ప్రాజెక్ట్ కట్టవలసిందేనని రోడ్డు మీద ధర్నా చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎలా ఉందంటే ప్రభుత్వం ఏమి చేసినా తప్పు పట్టవలసిందే.

**4.20 సా.** ప్రభుత్వం యొక్క ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకించవలసిందే. ఒక గుడ్డి వ్యతిరేకత అన్నమాట. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కట్టొద్దు, ఊళ్లన్నీ ముంచొద్దు అని అన్నారు. తోటపల్లి ప్రాజెక్ట్ దగ్గర ఊళ్లను ముంచకుండా కాపాడతామంటే, ఇక్కడ ముంచాల్సిందే అని మాట్లాడుతున్నారు. ఇదెక్కడి వైఖరి? ప్రభుత్వం బాగా ఆలోచించింది. తోటపల్లి ప్రాజెక్టు పైన గౌరవెల్లి ప్రాజెక్టు ఉంటుంది. జీవన్ రెడ్డి గారు అది ఎందుకు ఆగిందని ప్రశ్నించారు? వాస్తవానికి అక్కడ ఏమయ్యిందంటే, 1.41 టీ.ఎం.సీలతో గౌరవెల్లి ప్రాజెక్టును ప్రతిపాదించారు. కేవలం 106 గ్రామాలు పోతాయి, 8.23 టీ.ఎం.సీ సామర్థ్యానికి ఆ ప్రాజెక్టు ద్వారా పెంచుకునే అవకాశం ఉందని మేము అనుకున్నాము. గౌరవెల్లి ప్రాజెక్టును పరిశీలిస్తే, మునిగేది 106 గ్రామాలు, 1 టీ.ఎం.సీ నుండి 8.23 టీ.ఎం.సీలకి సామర్థ్యానికి దాన్ని పెంచుకునే అవకాశం ఉనప్పుడు ప్రభుత్వం రీ ఇంజనీరింగ్ చేస్తే ఎట్లా తప్పు అవుతుందో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సభ్యులని ప్రశ్నిస్తున్నాను. ఎస్.ఆర్.ఎస్.పి కాలువలు అధ్వాన్నా, కాకతీయ మెయిన్ కెనాల్ ద్వారా దాదాపు 9,500 ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. ఏ సంవత్సరంలో చూసినా 6000-6500 ఎకరాలకు

మించి ఎప్పుడూ నీళ్లు ఇచ్చిన పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేసి, ఎస్.ఆర్.ఎస్.పి కాలువల మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగం లోకి తీసుకురావాలని రూ. 180/- కోట్లు మంజూరు చేయడం జరిగింది. దాదాపు తొంభై శాతం పనులు పూర్తి చేశాము. నర్సంపేట, డోర్నకల్, భూపాల్‌పల్లి, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాలలోని పూర్తి ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే ఆ కాలువలను ఆధునీకరించాలి. తొమ్మిది లక్షల అరవై వేల ఎకరాల ఆయకట్టు ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు కింద. ఎప్పుడూ ఆరేడు లక్షల ఎకరాలకంటే మించి నీళ్లు రావడం లేదు. గత ప్రభుత్వాలు దృష్టి పెట్టకపోవడం వల్ల , కాలువల పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించకపోవడం వల్ల ఆ రకమైన పరిస్థితి ఏర్పడింది. పాత ప్రాజెక్టులను టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కొత్త ప్రాజెక్టుల వెంట పోతున్నారని అన్నారు. ఎందుకోసం చేశామధ్యక్షా? పాత ప్రాజెక్టుల ద్వారా పూర్తి స్థాయి ఆయకట్టుకు నీళ్లు అందించాలని చేశాము. దీనిని మీరు అభినందిస్తారని అనుకుంటున్నాను. ఈ సంవత్సరం కూడా మరో రెండు వందల కోట్ల రూపాయలు ఇచ్చి చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్. 1 తోపాటు స్టేజ్. 2 కి కూడా నీళ్లు వెళ్లాలంటే, అటు అబవ్ ఎల్.ఎం.డి గాని బిలో ఎల్.ఎం.డి గాని కాకతీయ కాలువలకు పూర్తి సామర్థ్యాన్ని పునరుద్ధరించాలి. అప్పుడు మాత్రమే నీళ్లు వస్తాయి. దాని కోసమే ఇవ్వాళ ప్రభుత్వం చిత్తశుద్ధితో కరీంనగర్ జిల్లాలో ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. మెదక్ జిల్లా అధ్యక్షా. వాస్తవంగా చెప్పాలంటే బాగా తీవ్రంగా నష్టపోయిన జిల్లా ఏదంటే మెదక్ జిల్లా అధ్యక్షా. అప్పుడప్పుడూ మా నాయకులందరూ అక్కడికి వెళ్తుంటారు. మెదక్ జిల్లాలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువ, మెదక్ జిల్లాలోనే ఎక్కువ మంది రైతులు చనిపోతున్నారు, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో ఎక్కువ మంది చనిపోతున్నారని పేపర్‌లలో వార్తలు వస్తుంటాయి. ఈ పాపం ఎవరిది అధ్యక్షా? ఎందుకు జరుగుతుంది? స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మెదక్ జిల్లాలో ఒక్క ఎకరానికైనా, కాలువ ద్వారా నీళ్లిచ్చారా? ఒక్క ప్రాజెక్టైనా పూర్తి చేశారా? ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదు. మా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నేను స్వయంగా అయిదు సార్లు సింగూరు ప్రాజెక్టు దగ్గరకు వెళ్లాను. జిల్లా కలెక్టర్లను, ఆర్.డి.ఓలను, సీ.ఈలను, ఈ.ఎన్.సీలను వెంట తీసుకెళ్లేవాడిని. వెంటబడి ఆ ప్రాజెక్టును పూర్తి చేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా మెదక్ జిల్లాలోని సింగూరు ప్రాజెక్టు ద్వారా ముప్పై వేల ఎకరాలకు నీళ్లిచ్చామని మనవి చేస్తున్నాను. ఘనపూర్ ప్రాజెక్టును నిజాం కాలంలో నిర్మించారు. మీ నియోజకవర్గం కిందికి వస్తుంది అధ్యక్షా. ఏ రోజైనా దాని గురించి ఆలోచించిన పాపాన పోలేదు. ముఖ్యమంత్రి గారు స్వయంగా ఘనపూర్ ప్రాజెక్టుకి వెళ్లి, ప్రాజెక్టు సైట్‌లో గంటల తరబడి కూర్చొని, రెవ్యూ చేసి, వంద కోట్ల రూపాయలు ఘనపూర్ ప్రాజెక్టుకి కేటాయించారు. 22,000 ఎకరాలకు నీరు పారవలసిన ఘనపూర్ ప్రాజెక్ట్, దినదినమూ తగ్గిపోయి పదివేల ఎకరాలకు మాత్రమే పారుతోంది. గతంలో కొన్ని డబ్బులు జైకా కింద మంజూరైనా, పనులు పూర్తి చేయలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారిచ్చిన వంద కోట్ల రూపాయలు, గతంలో జైకా కింద వచ్చి, పెండింగ్‌లో పడి, ఆల్‌మోస్ట్ ల్యాప్స్ అయి రిటర్న్ అయ్యే పరిస్థితి నుండి వాటిని కూడా తెప్పించి, ఆ రెండు రకాల నిధుల ప్రాజెక్టును పూర్తి చేయడం వల్ల 18,000 ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాము అధ్యక్షా.

(ఈ సందర్భంగా ట్రెజరీ బెంచీల నుండి చప్పట్లు)

చప్పట్లు కొట్టకండి, వాళ్లకు కోపం వస్తుంది. ఇంకా అయిదు వేల ఎకరాలకు షార్ట్ ఫాల్ ఉంది. డెఫినెట్‌గా ఈ సంవత్సరం అది కూడా కంప్లీట్ చేస్తాము. వచ్చే సంవత్సరం కల్లా పూర్తి స్థాయిలో ఘనపూర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లు తీసుకొస్తాము. మెదక్ జిల్లాలో నీళ్లు ఇవ్వాలని ఆలోచించి మల్లన్నసాగర్ ప్రాజక్టును తీసుకొచ్చాము. మెదక్ జిల్లాతోబాటు, నల్గొండ, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్‌లోని మంచినీళ్లకు ఒక కల్పతరువు లాగ ఉపయోగపడే ప్రాజెక్ట్ మల్లన్నసాగర్ ప్రాజెక్ట్. ఇందాక మిత్రులు మాట్లాడారు. మేమేమి చేశాము, మేము న్యాయం అడగడం తప్పా, కోర్టుకు వెళ్లి కేసులు వేస్తే తప్పా అని జీవన్ రెడ్డి గారు అన్నారు. తప్పేమి లేదు అధ్యక్షా? కేసు వేసింది ఎవరు అధ్యక్షా? మా మంత్రి గారైన కే.టీ.ఆర్ గారి మీద పోటీ చేసి ఓడిపోయిన కె.కె.మహేందర్ రెడ్డి గారు అధ్యక్షా. కేసు ఏమని వేశారు? As an advocate, న్యాయంగా వేస్తే బాగుండేది. చనిపోయిన వ్యక్తుల మీద వేశారు. పేర్లు చదువుతాను. సింగారం గ్రామానికి చెందినటువంటి ఎం. సత్యనారాయణ, అదే గ్రామానికి చెందిన రామచంద్రం గారు, వేముల గ్రామానికి చెందిన గుంట మల్లయ్య గారు, ఎల్లయ్య గారు, బాస శ్రీను గారు, పోరెడ్డి రామయ్య గారు, ఇలా చాలా మంది ఉన్నారు. దాదాపు రెండు సంవత్సరాల క్రింద చనిపోయారు వీళ్లు. ఈ చనిపోయిన మనుషులు కాంగ్రెస్ పార్టీ వాళ్లు. వాళ్ల ఆత్మలు ఏమైనా వచ్చి సంతకాలు పెట్టారా? వాళ్ల ఆత్మలు వచ్చారా? చనిపోయిన

మనుషుల వేలి ముద్రలు పెట్టి, ఫోర్జరీ సంతకాలు పెట్టి కోర్టులలో కేసులు వేసి, కోర్టులను తప్పుదోవ పట్టించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము తప్ప మేము ఇంకొకదాన్ని వ్యతిరేకించడం లేదు. ఇది తగునా? ఇది ప్రాజెక్టులను ఆపడం కోసం కాదా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఆలె వెంకటేశ్వర రెడ్డి గారి మీద పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి బడికెల పవన్ కుమార్ గారు. వారి భూమి ఏమి పోవడం లేదు. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 123 ని రద్దుచేయాలని హైకోర్టులో కేసు వేసి స్టే తీసుకొచ్చే ప్రయత్నం చేసింది కాంగ్రెస్ పార్టీకి చెందిన పవన్‌కుమార్ కాదా అని అడుగుతున్నాను అధ్యక్షా. కొల్లాపూర్ నియోజకవర్గంలో మా మంత్రి జూపల్లి కృష్ణారావు గారి మీద పోటీ చేసిన ఓడిపోయిన హర్షవర్ధన్ రెడ్డి గారు వెళ్లి గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఇక్కడ దట్టమైన అడవి ఉంది, ఇక్కడ పులులున్నాయి, పులులు చనిపోయే పరిస్థితి ఉంది, వెంటనే పాలమూరు ప్రాజెక్టును నిలిపివెయ్యాలని కేసు వేశారు. పాలమూరు బిడ్డలు ప్రాజెక్టు తొందరగా కావాలని కోరుకుంటారు. పిల్లి లేని చోట పులి ఉందని తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టులో కేసు వెయ్యడాన్ని మేము తప్పు పడుతున్నాము. అక్కడ పులులున్నాయా? తొండ కూడా గుడ్లు పెట్టదు అక్కడ. పులులున్నాయని తప్పుడు సమాచారం ఇచ్చి కోర్టులలో కేసు వేసిన దాన్ని తప్పు పడుతున్నాము తప్ప మరొకటి కాదు. అటు మల్లన్నసాగర్ అడ్డుకుంటున్నారు, ఇటు పాలమూరు ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు, మళ్లీ మేమెక్కడ అడ్డుకుంటున్నామని అంటున్నారు. ఇక వరంగల్ జిల్లా అధ్యక్షా. దేవాదుల ప్రాజెక్టు కింద అయిదు లక్షల నలభై మూడు వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని మనం అనుకున్నాము. ఒక్క రిజర్వాయర్ అయినా ఉందా? దేశంలో ఎక్కడైనా ఇంత ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే చోట రిజర్వాయర్లు ఉండవా? ఉప ముఖ్యమంత్రి గారు, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చిన సందర్భంగా, ముఖ్యమంత్రి గారు ఆలోచన మేరకు మల్కాపూర్ రిజర్వాయర్‌ను 11 టీ.ఎం.సీలతో తీసుకురాబోతున్నాము. అదే విధంగా ములుగు, భూపాల్‌పల్లి, పరకాల నియోజకవర్గాలలో లక్నవరం, రామప్ప, ఘన్‌పూర్ లాంటి చెరువులున్నాయి. వాటిని కూడా దేవాదులలో భాగం చేసుకొని, పూర్తి స్థాయి ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము.

**4.30 సా.** అదే విధంగా కాంతనపల్లి ప్రాజెక్టును కూడా కొంతమంది విమర్శిస్తున్నారు. మేం చేసిందేమిటంటే కాంతనపల్లి నుంచి పైకి తుపాకులగూడెంకి తేవడానికి కారణం 18 గిరిజన గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. 11,700 ఎకరాల గిరిజనుల భూమి ముంపుకు గురవుతున్నదని బాగా ఆలోచించి ఆ గిరిజన గోండు గూడేలను ముంపు నుంచి కాపాడాలని ప్రభుత్వం ఆలోచించి దాదాపు 18 గ్రామాలను ముంపునుంచి తప్పించి, 11,700 ఎకరాలను ముంపునుంచి తప్పించి కేవలం రెండు, మూడు వందల ఎకరాలతోనే తుపాకులగూడెం బ్యారేజీని నిర్మించి సంవత్సరంలో 300 రోజులు దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా జరగడం కోసం రీ డిజైనింగ్ చేశాం, ఇది ఈ ప్రభుత్వం చేసిన తప్పా అని అడుగుతున్నాను. ఏది తప్పనేది దయచేసి ఆలోచన చేయండి.

ఎస్సారెస్పీ ఫేజ్ –IIకి సంబంధించి జీవన్‌రెడ్డి గారు ఏమన్నారంటే ఎల్లంపల్లిని బాగా నిర్లక్ష్యం చేశారు, 100 టిఎంసి నీళ్లు సముద్రంలో కలిసిపోయాయి, అది పూర్తిచేసి ఉంటే బాగుండేదని అన్నారు. గతంలో కూడా ఇదే విషయాన్ని గురించి జగిత్యాలలో వారు మాట్లాడితే నేను పత్రికలలో చదివి పత్రికా విలేకరులు తప్పు రాశారేమోనని అనుకున్నాను. కానీ ఈరోజు వారు మళ్లీ అదే విషయాన్ని ప్రస్తావించారు. ఎల్లంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ వేరు, జీవన్‌రెడ్డి గారు అంటున్న ప్యాకేజీ 6,7, 8 ప్రాణహితలో భాగం. కానీ అది ఇప్పుడు కాళేశ్వంలో భాగం. దీని వివరాల గురించి చెబుతాను. సదరు ప్రాజెక్టును ఎక్కడ కూడా అశ్రద్ధ చేయకుండా యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకపోతున్నాము. వరంగల్‌కి అది కనెక్ట్ గనుక దాని కంటిన్యూయేషన్‌లో చెబుతున్నాను. ఎల్లంపల్లి పూర్తి చేయాల్సి ఉన్నదన్నారు. ఎల్లంపల్లి వేరు, మిడ్‌మానేరు కనెక్ట్ చేసే ప్రాణహిత ఇప్పుడు ప్రస్తుత కాళేశ్వరంలో ఉండే ప్యాకేజీ 6,7, 8 కావడం వలన దాని ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించింది. సభ్యులు కూడా దాని ప్రాధాన్యతను గుర్తించారు కాబట్టే అడిగారు. కాకపోతే చెప్పడంలో వారు ఎల్లంపల్లి అన్నారు. దాని ప్రాధాన్యతను మేం గుర్తించి ఫ్లడ్స్ వచ్చినప్పుడు బాగా వాడుకుంటే 25 టిఎంసిలు మిడ్‌మానేరు, 25 టిఎంసిలు ఎల్ఎండి మొత్తం 50 టిఎంసిల నీటిని కాపాడుకుంటే బ్రహ్మాండమైన ఆయకట్టు వస్తుంది. ఎందుకంటే కాళేశ్వరం ప్రాజెక్టు తొలి ఫలితం అందుకునేది వరంగల్, సూర్యాపేట జిల్లాలు. కాబట్టే ప్యాకేజీ 6,7, 8 మీద బాగా దృష్టి పెట్టాం. ప్యాకేజీ 6,7, 8 మీద గత కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.1266 కోట్లు అయితే ఈ ప్రభుత్వం రూ.4,624 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దాదాపు పనులు పూర్తి కావస్తున్నాయి. ఈ సంవత్సరంలోనే ఎల్లంపల్లి, మిడ్‌మానేరును ఎల్ఎండికి కనెక్ట్‌చేసి ఎప్పుడు ఫ్లడ్స్ వచ్చినా ఆ

నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటామని మనవి చేస్తున్నాను. డెయిలీ 2 టిఎంసిలు, గతంలో ప్రతిపాదించింది ఒకటిన్నర టిఎంసి ఉండేది. దానిని మేం పెంచి 2 టిఎంసి చేశాం. 2 టిఎంసిలు ప్రతిరోజూ వరదలొచ్చినప్పుడు ఎల్లంపల్లి ద్వారా మిడ్‌మానేరు, మిడ్‌మానేరు నుంచి ఎల్ఎండి, ఎల్ఎండి ద్వారా వరంగల్, సూర్యాపేట జిల్లాలకు స్టేజ్-I, II దిశగా పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా ప్రభుత్వం ముందుకు పోతున్నది.

ఖమ్మం జిల్లాకు సంబంధించి భక్తరామదాసు ప్రాజెక్టును కేవలం పదినెలల సమయంలోనే పంప్‌హౌస్, పంపులు మొత్తం ఫిట్‌చేసి పూర్తి చేశాము. ఆరోజు భక్త రామదాసును శ్రీరామచంద్రుడొచ్చి చెరనుంచి విడిపిస్తే ఈరోజు పాలేరు నియోజకవర్గ ప్రజల కరువు బాధను, వారియొక్క సాగునీరు, త్రాగునీరు కష్టాలను ముఖ్యమంత్రి కేసీఆర్ గారొచ్చి విడిపించారనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

ఇకపోతే మిత్రులు రాంమోహన్‌రెడ్డి గారు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ గురించి మాట్లాడారు. రాంమోహన్‌రెడ్డి గారు మాట్లాడుతూ మా జాతీయ నేతలైన రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ గార్ల పేర్లను ఈ ప్రభుత్వం తీసేసిందని అన్నారు. నిజంగా చెప్పాలంటే వాళ్ల ఆత్మలు క్షోభించే విధంగా గత కాంగ్రెస్ నాయకులు వ్యవహరించారు. వారి పేర్లు పెట్టినందుకైనా ఆ ప్రాజెక్టులను పూర్తిచేసి గౌరవాన్ని నిలిపే విధంగా పనిచేయాల్సి ఉండేది. వారి పేరు పెట్టినందుకైనా నిజాయితీతో, చిత్తశుద్ధితో ఆ ప్రాజెక్టులు పూర్తి కావడానికి ప్రయత్నం చేసి ఉంటే బాగుండేది. రాజీవ్ సాగర్‌ని తీసుకెళ్లి వైల్డ్ లైఫ్ కోర్ నెట్‌వర్క్‌లో ఇరికించేశారు. ఇది సుప్రీం కోర్టు క్లియరెన్స్ అయి రాష్ట్రపతి సంతకం అయితే తప్ప రాదు. ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటే ఆ వైల్డ్ లైఫ్ క్లియరెన్స్ ఫైలు ఆంధ్రప్రదేశ్ గడప దాటి బయటకు పోలేదు. ఇందిరా సాగర్ గురించి రూ.1,064 కోట్లు ఖర్చు పెడితే పంపులు, మోటార్ల మీద ఖర్చు పెట్టిందేమో రూ.1,062 కోట్లు. సివిల్ పని నిమిత్తం రూ.2 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే ఇందిరమ్మ పేరు నిలబెట్టినట్లా పొడగొట్టినట్లా అని అడుగుతున్నాను. అసలే ఆమె పేదల మనిషి, ఇక రాజీవ్‌సాగర్‌కు సంబంధించి రాజీవ్‌గాంధీ గారు కూడా ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. వారి పేరు మీద పెట్టిన ప్రాజెక్టు ఇందాక చెప్పిన 18 కిలోమీటర్ల వైల్డ్ లైఫ్, ఇందిరాసాగర్ పంపేమో ఆంధ్రప్రదేశ్‌లోకి పోయింది. రాజీవ్‌సాగర్ గురించి రూ.867 కోట్లు ఖర్చు పెడితే రూ.830 కోట్లు పంపులు, పైపులు, మోటర్ల గురించి ఖర్చు పెట్టారు. సివిల్ వర్కుకు ఖర్చు పెట్టింది మాత్రం కేవలం రూ.37 కోట్లు.

ఖమ్మం జిల్లా పక్కనే గోదావరి సంవత్సరంలో 300 రోజులు పారుతున్నా అక్కడ నీళ్లు లేని పరిస్థితి. ప్రభుత్వం బాగా ఆలోచించి రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లను కలపడం వలన 4లక్షల ఎకరాలు సాగులోకి వస్తే అందులో తెలంగాణలో పారుతున్నది కేవలం 3 లక్షల 20 వేల ఎకరాలు మాత్రమే. ఇంకా కొంత ఆంధ్రప్రదేశ్‌కి పోతుంది. ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం, కూసుమంచి, ముదిగొండ, నేలకొండపల్లి ప్రాంతాలు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లలో కవర్ కాలేదు. మేం ఆలోచించి సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా రీ ఇంజనీరింగ్ చేయించి ఖమ్మం జిల్లాలో కవర్ గాని ప్రాంతాలు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాంతాలతోబాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువను కూడా స్టెబిలైజ్ చేసుకునే విధంగా చేశాం . గత మూడు సంవత్సరాలుగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుంచి నీళ్లు రానందున ఖమ్మం జిల్లాలో సాగునీటి ఇబ్బంది వస్తున్నది. దీని పక్కనే ఉన్న చిన్న లిఫ్ట్‌తో 2 లక్షల 37వేల ఎడమ కాలువను పాలేరు, వైరా, బయ్యారం, లంకాసాగర్ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులను స్టెబిలైజ్ చేసుకునే అవకాశం మనకు వచ్చింది. అందువల్ల సీతారామ ప్రాజెక్టు ద్వారా వైల్డ్ లైఫ్ మరియు కోల్‌జోన్ ఇష్యూ పోతుంది. మీడియం ఇరిగేషన్, NSP స్టెబిలైజేషన్ వస్తుంది. గతంలో కవర్ గాని మండలాలను కూడా కవర్ చేసుకోగల్గుతాము. 10 పంప్‌హౌస్‌ల నుంచి 5 పంప్‌హౌస్‌లకు తగ్గించుకునే అవకాశముంటుంది. దుమ్ముగూడెంలో సంవత్సరంలో 300 రోజులు నీళ్లు పారుతాయి గనుక రెండవ పంటకు కూడా నీళ్లు తీసుకునే వెసులుబాటు సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని ముందుకు పోతున్నది.

కిన్నెరసాని ప్రాజెక్టు కూడా గత ప్రభుత్వ హయాంలోనే మొదలుపెట్టారు. వాస్తవానికి 10వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాల్సిన కిన్నెరసాని ప్రాజెక్టు పూర్తి కాలేదు. ఈ సంవత్సరం దానిని పూర్తిచేసి మొత్తం 10వేల ఆయకట్టుకు కిన్నెరసాని ద్వారా నీళ్లు ఇచ్చేందుకు ముందుకు పోతున్నాము.

పాలెంవాగు ప్రాజెక్టు 2005లో మొదలు పెట్టారు. ఈ ప్రాజెక్టు నుంచి 10 వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్లాన్ చేశారు. ఇపిసి విధానం ఎంత లోపభూయిష్టంగా ఉంటుందనడానికి పాలెంవాగు ప్రాజెక్టు ఒక ఉదాహరణ. జనరల్‌గా స్పిల్‌వే ఎక్కడ కడతామంటే

ఎక్కడైతే లోతు ఉండి నీటి ప్రవాహముంటుందో అక్కడ స్పిల్‌వే కడతాం. కానీ పాలెంవాగు స్పిల్‌వే అక్కడ కడితే కాంక్రీట్ ఎక్కువవుతుందని చిట్టచివర్లో కట్టారు. ఆ మట్టికట్ట కట్టగానే మొత్తం కొట్టుకుపోయింది. కనీసం మొదటిసారి కొట్టుకుపోయినప్పుడైనా కనీసం దానిని రెవ్యూ చేసుకోకుండా మళ్లీ అక్కడే కడితే రెండవ సంవత్సరం అదే నెల అదే రోజు మళ్లీ కొట్టుకుపోయింది. దానిని మేం ఇప్పుడు మార్చి రీ డిజైన్‌చేసి దానిని కరెక్ట్ చేసుకుంటే ప్రాజెక్టు కాస్టు విపరీతంగా పెరిగింది. పాలెంవాగు కూడా ఈసారి పూర్తిచేసి గేట్లు పెట్టి 10వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది.

**4.40 సా.** అధ్యక్షా, నల్లగొండ జిల్లా గురించి పెద్దలు జానారెడ్డి గారికి తెలుసు. నాగార్జున సాగర్ ఆధునీకీకరణ పనులు గత ప్రభుత్వ హయాంలో 51 శాతమే జరగ్గా, ప్రస్తుతం ప్రభుత్వంలో 90 నుంచి 95 శాతం పనులు పూర్తి చేయడం జరిగింది. ప్రపంచ బ్యాంకు సహాయంతో భారతదేశంలో చేపట్టే ప్రాజెక్టుల్లో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని ఆ సంస్థ వారు నివేదిక ఇవ్వడం జరిగింది. లో లెవల్ కెనాల్‌ను ఈ సంవత్సరం ప్రారంభించుకున్నాము. నీళ్ల లేకపోవడం వల్ల ఆయకట్టుకు ఇవ్వకున్నా దీని ద్వారా చెరువులను నింపుకున్నాము. ఉదయ సముద్రాన్ని వేగంగా పూర్తి చేసే ప్రయత్నం చేస్తామని కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు మొన్న అడిగిన సందర్భంలోనూ చెప్పాము. ముఖ్యమంత్రి గారు నల్లగొండ జిల్లాకు వచ్చిన సందర్భంలో మూసి నదిపై గల పిల్లాయిపల్లి కాలువ, బునియాదిగాని కాలువ, ధర్మారెడ్డి కాలువల గురించి మా గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించగా, కొత్తగా అరవై వేల ఎకరాల ఆయకట్టును ఇవ్వడానికి రూ.285 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడము మరియు ఆరకంగా టెండర్లను పూర్తి చేసుకొని ముందుకు పోతున్నాము.

ఈ ప్రభుత్వం కొద్దిగా అయినా మంచి చేసిందా లేదా అనేది మీరు ఆలోచించండి, మంచిని మీరు ఆహ్వానిస్తే ఇంకా బాగా మేము పనిచేయగల్గుతాము. మీరంతా సీనియర్ నాయకులు. నల్లగొండ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పరిస్థితి ఏమిటి, నల్లగొండలో 5563 చెరువులు ఉండేవి. జిల్లా మొత్తానికి ఒక్కడే ఈఈ. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్లగొండలకు కలిపి మైనర్ ఇరిగేషన్‌కు ఒక ఎస్‌ఈ ఉండేవారు. టిఆర్ఎస్ పార్టీ మైనర్ ఇరిగేషన్ ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి చెరువును కాపాడాలనుకొని, రి ఆర్గనైజ్ చేసుకొని, నల్లగొండ జిల్లాకు ఒక ఎస్‌ఈ ఆఫీసును, మూడు ఈఈలను ఇవ్వడం జరిగింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్‌కు మరియు ప్రతి జిల్లాకు ఒక ఎస్‌ఈలను ఇచ్చాము. ప్రతి డివిజన్‌కు ఈఈ, ప్రతి నియోజకవర్గానికి డిప్యూటీ ఈఈ, ప్రతి మండలానికి చెరువులు బాగుచేయాలనే ఒక ఎఈని ఇచ్చి రిఇంజనీరింగ్ చేయడము వాస్తవమా కాదా అనే విషయాన్ని ఆలోచించాలని కోరుతున్నాను.

పల్లె పల్లెల్లో పల్లేర్లు మొలిసే పాలమూరులోనా, అనే పాటను మహబూబ్ నగర్ జిల్లాలో ఉద్యమ సమయంలో అనేకసార్లు విన్నాము. ఆ ప్రాజెక్టుల కోసం మేము పనిచేశాము. పెండింగ్ ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని పదేపదే చెబుతూ వచ్చారు. రూ.600 కోట్లు ఇచ్చినట్లైతే మహబూబ్ నగర్‌లోని నాలుగు ప్రాజెక్టులుపూర్తౌతాయి. ప్రభుత్వం రిఇంజనీరింగ్ పేరిట పాత ప్రాజెక్టుల గురించి పట్టించుకోకుండా కేవలం కొత్త ప్రాజెక్టులనే పట్టించుకుంటోందని, ఒక అబద్దాన్ని వంద సార్లు చెబితే నిజం అవుతుందని నమ్మారేమో కానీ ఆవిధంగా చెప్పారు.

వాస్తవానికి మా ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టిన వివరాలను చెబుతాను ఆలోచించండి. కల్వకుర్తి ప్రాజెక్టు టిడిపి ప్రభుత్వంలో 1999లో ప్రారంభమై నేటి వరకూ కొనసాగుతోంది. ఎప్పుడు కూడా ఈ ప్రాజెక్టు కోసమై రూ.15,30,40 కోట్లు మాత్రమే పెట్టేవారు. ప్రాజెక్టు ప్రారంభమైన సమయం నుంచి పెట్టనన్ని డబ్బులు రూ.1000 కోట్లు ఈ బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. గతంలో పాలమూరుపై ఎన్నడూ ఖర్చు పెట్టని విధంగా 2016-17 సంవత్సరంలో రూ.517 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. ఇంకా 15 రోజుల సమయం ఉంది, మరో 100 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుండి ఎప్పుడూ కూడా ఏ బడ్జెట్‌లో రూ.500 కోట్లు పెట్టలేదు.

మొట్టమొదటి సారిగా కల్వకుర్తి ప్రాజెక్టుకు వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్‌ని కేటాయించిన ముఖ్యమంత్రి గారు కేవలం చంద్ర శేఖర్ రావు గారే. అది ఆ జిల్లాపై ఉన్న ప్రేమే కానీ మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మేము వచ్చే నాటికే ఈ ప్రాజెక్టుకి సంబంధించిన లిఫ్ట్ రెండు, మూడు పనులు ఆగిపోయాయి, లిఫ్ట్ టూలో సాయిల్ ప్రాబ్లమ్ వచ్చి మొత్తం కూలిపోతే ఎటువంటి డెసీషన్ లేకుండా నాలుగు సంవత్సరాలుగా పనులు ఆగిపోతే, గత ప్రభుత్వాలెవరూ పట్టించుకోలేదు. గుండె కాయ లాంటి లిఫ్ట్ రెండు పనులు మూడు, నాలుగు సంవత్సరాలు ఆగిపోయాయి. అక్కడ నుంచి నీళ్లను లిఫ్ట్ చేయకపోతే ప్రాజెక్టుకు నీళ్లుండవు, పంపులు,

మోటార్ల కోసమే 55 శాతం నిధులను ఖర్చు చేశారు. 2005-06, 2006-07లో పంపులు, మోటార్లు రాగా 2015-16 వ సంవత్సరంలో అంటే పది సంవత్సరాల తరువాత ఫిట్ అయ్యాయి. మొట్టమొదటగా పంప్ హౌస్‌లను, సర్జ్ పూల్, సబ్‌స్టేషన్లను చేయాలి. వీటి తరువాత ఆ పనులు చేయాలి. పెద్దలు జానా రెడ్డి గారు మా వాళ్లందరూ కామ్‌గా కూర్చున్నారు. మీ వాళ్లు రన్నింగ్ కామెంట్రీ చేస్తున్నారు. చప్పట్లు కొట్టొదంటే చప్పట్లు కూడా కొట్టడం లేదు. మాకు మాత్రం చెప్పారు, మీ వాళ్లకు మాత్రం చెప్పరా సార్, ఇదేమి పద్ధతి సార్. ఈ సంవత్సరం దాదాపుగా 1,60,000 ఎకరాలకు ..

(అంతరాయం)

I am not yielding, కల్వకుర్తి కింద నీళ్లందించడం జరిగింది. అదే విధంగా రాజీవ్ బీమా ప్రాజెక్టు విషయంలోనూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పనులు పూర్తి చేసి 1,40,000 ఎకరాలకు నీళ్లందించి,161 చెరువులను నింపాము.

కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో చాలా పొరపాట్లు జరిగాయి. కోయిల్ సాగర్ పాత కాలువను పూర్తిగా వదిలేసి పనులు చేశారు. ఈరోజు కోయిల్ సాగర్‌పాత కాలువను బాగు చేయాలి. ఐదు పంపులు ఆన్ చేస్తే కల్వకుర్తి గ్రావిటి కెనాల్‌లో నీళ్లు పట్టవు, నీళ్లన్ని బయటకు వచ్చే పరిస్థితి, ఐదు పంపులను ఆన్ చేస్తే దాంట్లో 4,000 క్యూసెక్కులు నీళ్లు వచ్చే విధంగా గ్రావిటి కెనాల్‌కు మేము మరల సిమెంట్ లైనింగ్ చేస్తున్నాము. రాజీవ్ బీమాలో డిజైనింగ్ లోపాలు ఉన్నాయి. రెండు పంపులు ఆన్ చేస్తే నీళ్లు బయటకు వస్తున్నాయి, ఒక పంపు ఆన్ చేయాలి, రెండో పంపు గంట నడవగానే బందు చేయాలి, ఈ విధంగా అవడానికి డిజైన్ లోపమే కారణం. నీళ్లు బయటలకు పోతున్నందున బీమాలో మరో 82 కోట్ల రూపాయలు ఖర్చు చేసి లైనింగ్ లోపాలను సరి చేసే ప్రయత్నం చేస్తున్నాము.

కోయిల్ సాగర్‌లోని లోపాలను సవరించే ప్రయత్నం చేస్తున్నాము. నెట్టంపాడు ప్రాజెక్టు ద్వారా రెండు లక్షల ఎకరాలకు నీళ్లందించే ప్రాజెక్టు విషయంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే క్రాసింగ్‌లను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు నీళ్లను తీసుకురావడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా ఫోటోలు ఈ మధ్య కాలంలో పత్రికల్లో వచ్చాయి. చిన్నారెడ్డి గారి నియోజకవర్గం వనపర్తి ఘనపురం కాలువ పనులు ప్రారంభం చేయడానికి వెళ్లినప్పుడు నాకు చాలా ఆనందం కలిగింది. మాటకు మంత్ర శక్తిని ఇచ్చేది, మనిషికి జీవశక్తిని ఇచ్చేది నీళ్లే అని కవిగారు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. కల్వకుర్తి క్రింద సాగైన పంట పొలాలను చూసినప్పుడు ఆమాటలు గుర్తుకు వచ్చాయి. ఒక బావిలో నిండుగా నీళ్లు వస్తే పిల్లలు వీపుకు ప్లాస్టిక్ డబ్బాలు కట్టుకొని ఈత కొట్టడాన్ని చూసినప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నామా అనే గొప్ప..

(అంతరాయం)

ఇంత రన్నింగ్ కామెంట్రీ ఎందుకు, మహబూబ్‌నగర్‌కు నీళ్లు వస్తే ఎందుకు ఇంత బాధ పడుతున్నారు, టెన్షన్ పడుతున్నారు, నీళ్లు వచ్చి మహబూబ్‌నగర్ ప్రజలు సంతోషపడితే, మీ కాళ్ల క్రిందకు నీళ్లు వచ్చినట్లు ఫీలౌతున్నారు,

(అంతరాయం)

రన్నింగ్ కామెంట్రీ చేయొద్దని, కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకుందామని, రైతన్నల కన్నీళ్లు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉన్నదని ప్రతిపక్షాలకు మనవి చేస్తున్నాను. "బంగారు గనులతో వచ్చే అభివృద్ధి కన్నా, భూమికి నీటి వసతి కల్పించినప్పుడు వచ్చే అభివృద్ధి మిన్న" అనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలి, భూమికి నీళ్లందిస్తే డైరక్టు, ఇండైరెక్టు రకరకాలుగా అభివృద్ధిలో ముందుకు పోవడానికి ఉపయోగపడుతుంది.

**4.50 సా.** అధ్యక్షా, ఇ.పి.సి విధానంలో ఉననటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పారదర్శకత పెంచాలని ఇ.పి.సి.ని రద్దు చేశారు. ఇ.పి.సి విధానం వలన ఏమి జరిగిందో ఒక చిన్న ఉదాహరణ చెప్తాను. విమర్శ కోసం చెప్పడం లేదు. గతంలో ఉన్న అవకతవకలను ఈ ప్రభుత్వం ఏ విధంగా సవరించిందో రెండు మాటల్లో చెప్తాను. 2008 సంవత్సరంలో ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభించారు. ఏ ప్రాజెక్టుకైనా ఒక దగ్గర శంకుస్థాపన చేస్తారు. కాని, 2009 సంవత్సరంలో బహుశా ఎన్నికలు ఉండవచ్చు. 2008 సంవత్సరంలో కరీం నగర్, నల్గొండ, మెదక్, నిజామాబాద్, చేవెళ్ల ఈ విధంగా ఒక ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు నాలుగైదు చోట్ల శంకుస్థాపన చేశారు. చేసి మా అందరికీ కూడా మంచి కలర్‌ఫుల్ పుస్తకాలు ఇచ్చారు. మేము కూడా అప్పుడు ఎమ్.ఎల్.ఏ.లుగా ఉన్నాము. నాలుగు నీళ్లు వస్తున్నాయి. నాలుగేళ్లలో నీళ్లు వస్తున్నాయి, మొత్తం సశ్యశ్యామలం అవుతుందని చెప్పి పుస్తకాలు ఇచ్చారు. 2008లో శంకుస్థాపన చేస్తే 2014 వరకు ఆరు సంవత్సరాలు ప్రభుత్వం అధికారంలో ఉండి ఖర్చు పెట్టిన మొత్తం రూ.6,119కోట్లు. ఈ రూ.6,119కోట్లలో మొబిలైజేషన్ అడ్వాన్స్ మరియు సర్వే డిజైన్ల మీద పెట్టిన ఖర్చు రూ.2,332కోట్లు. అంటే 25 నుండి 30 శాతం పనులు చేయకుండానే మొబిలైజేషన్ అడ్వాన్స్ మరియు సర్వే డిజైన్ల పేరు మీద పోయింది.

ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ విషయంలో వాస్తవానికి ఏమి పనులు జరగలేదు. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ మీద, సర్వే డిజైన్ల మీద, మొబిలైజేషన్ అడ్వాన్స్ మీద ఇచ్చిన డబ్బు రూ.732కోట్లు. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇ.పి.సి. పద్ధతిని రద్దు చేసి మొబిలైజేషన్ అడ్వాన్స్ లేదు, సర్వే డిజైన్‌లో ఒక్క రూపాయి ఇచ్చేది లేదు. డిపార్ట్‌మెంటే సర్వే డిజైన్ చేస్తుంది. రూపాయి పని చేస్తే రూపాయికి బిల్లు ఎమ్.బుక్ ఆధారంగానే ఇస్తారు తప్ప ఇ.పి.సి. విధానం లేదు అని మరల పాత విధానాన్నే టి.ఆర్.ఎస్. ప్రభుత్వం తీసుకువచ్చింది.

కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత వీలైతే అంత లబ్ది పొందాలనే ప్రయత్నంలో భాగంగా వారు ఒక్క దేవాదుల ప్రాజెక్టును మాత్రమే పెడితే నేను కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి మాట్లాడినప్పుడు, మీరు మంచి సూచనలు, సలహాలు ఇచ్చారని కేంద్ర మంత్రి ఉమా భారతి గారు చెప్పారు. జాతీయ స్థాయిలో ఇరిగేషన్ మంత్రులతో ఒక కమిటీ వేసి అందులో చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఇరిగేషన్ మంత్రి బ్రిజ్‌మోహన్ అగర్వాల్ గారు ఛైర్మన్‌గా, మహరాష్ట్ర ఇరిగేషన్ మంత్రి గిరీష్ మోహన్ గారు సభ్యులుగా, మేము బి.జె.పి. ప్రభుత్వం కాకపోయినా ఈ మంత్రి గారు యాక్టివ్‌గా ఉన్నారని అనుకున్నారో ఏమో నన్ను కూడా ఆ కమిటీలో సభ్యునిగా చేసి దేశంలో ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తే ఆ కమిటీలో నేను కూడా ఒక సభ్యునిగా ఉండి మనకు ఒక ప్రాజెక్టు ఉంటే అందులో పదకొండు ప్రాజెక్టులను చేర్పించి రూ.1,196కోట్లను ఆయా ప్రాజెక్టుల క్రింద పెట్టుకున్నాము. ఈ రూ.1,196కోట్లలో రూ.538కోట్లు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

సభ్యులు జీవన్‌రెడ్డి గారిది రంగారెడ్డి జిల్లా. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు రంగా రెడ్డి జిల్లా మీద చాలా ప్రేమ ఉన్నట్టుగా వారు గుర్తు చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారు కూడా అదే విధంగా ప్రేమ చూపించేవారు. మాట్లాడితే చేవెళ్ల చెల్లెమ్మ అనేవారు. కానీ, చేసింది ఏమనేది ఒక్కసారి చెప్తాను. ప్రాణహిత ప్రాజెక్టు అన్నారు, 28 ప్యాకేజీలని అన్నారు. అసలు తల వదిలిపెట్టి సంగారెడ్డి, మెదక్, చేవెళ్ల దగ్గర కొంత కొంత పొక్క త్రవ్వారు. అసలు నీళ్లు రావాల్సింది ఎక్కడ? తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజి కడితే కదా ఒక చుక్క నీరు కదిలేది. అసలు తీసి పెట్టి, ఇక్కడింత అక్కడింత మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకుని త్రవ్వారు. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి 2008 సంవత్సరంలో టెండర్లు పిలిచారు, 2014 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ప్రాణహిత చేవెళ్ల శంఖుస్థాపన చేసిన తర్వాత ఆరు సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. ఆరు సంవత్సరాల్లో రంగారెడ్డి జిల్లాకు 23, 24, 25, 26 ఈ నాలుగు ప్యాకేజీలకు పిలిచిన టెండరు విలువ రూ.4,183కోట్లు. ఈ రూ.4,183కోట్లలో మొబిలైజేషన్ అడ్వాన్స్, సర్వే పేరు మీద తీసుకున్నది రూ.141కోట్లైతే పని చేసింది రూ.36కోట్లు. ఆరు సంవత్సరాల్లో రంగారెడ్డి జిల్లాలో మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్నది రూ.141కోట్లు, చేసిన పని రూ.36కోట్లు. మరి రంగారెడ్డి జిల్లా మీద మన ప్రేమ ఎటు పోయె? ప్రేముంటే చేసే పని ఇదేనా?

గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఇది రూ.2,46,000 కాదు, దాదాపు 5లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. గతంలో ఉన్న దాని కంటే రెట్టింపు ఆయకట్టు ఈ రోజు రంగారెడ్డి జిల్లాకు ఇచ్చే విధంగా ప్రభుత్వం ముందుకు పోతోంది.

జీవన్ రెడ్డి గారు చాలా సీనియర్ శాసన సభ్యులు. నాకు వారు సోదరుల వంటి వారు. చాలా కష్టపడి పని చేస్తారు. వారంటే నాకు చాలా గౌరవం ఉంది. వారు అసత్యాలు చెప్పారని నేను అనను కానీ, బహుశా వారికి ఎవరైనా తప్పుడు సమాచారం ఇచ్చి ఉంటారు. వారికి ఇచ్చిన తప్పుడు సమాచారం బట్టి వారు ఆ విధంగా చెప్పారేమో, నాకు కొంత బాధ కలుగుతోంది. ఎందుకంటే వారు చెప్పిన మూడు నాలుగు విషయాలు కూడా సత్యదూరమైన విషయాలు.

ఒకటేమో ప్రాణహిత ప్రాజెక్టుకు మొదట అనుమతులు వచ్చాయని అన్నారు. నేను లేచి అనుమతులు రాలేదని అన్నప్పుడు, రెండవసారి 18లో 13 వచ్చాయని చెప్పారు. వాస్తవానికి 4 వచ్చాయి. మొదలేమో మొత్తం వచ్చాయని, తర్వాత 13 వచ్చాయని అన్నారు. వచ్చిన నాలుగు కూడా సాయిల్ మెటీరియల్ రీసెర్చ్, కన్‌స్ట్రక్షన్ మెషనరీ, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్. యాక్చ్యువల్‌గా ఒక ప్రాజెక్టు కట్టాలంటే హైడ్రాలజీ క్లియరెన్స్ రావాలి, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ సి.డి.ఓ నుండి అనుమతులు రావాలి. టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తర్వాత సంవత్సరం పాటు ప్రయత్నం చేసి మేము కూడా ఒక రెండు తేగలిగాము. రెండు తెచ్చాము కాని, ఆ హైడ్రాలజీలో కూడా కండిషన్స్ పెట్టారు. మీకు అక్కడ అంత నీటి లభ్యత లేదు, మీరు అనుకున్న 160 టి.ఎమ్.సిల నీళ్లు లేవని లెటర్ పంపారు. నేను ఆ కాపీలు జీవన్ రెడ్డి గారికి పంపిస్తాను.

రెండవ విషయంలో వారు ఏమన్నారంటే తుమ్మిడిహట్టి దగ్గర 10వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయని అన్నారు. నేను మా వాళ్లను

పంపించి పెరూరు గేజ్ స్టేషన్ దగ్గర ఏమైనా నీళ్లు పోతున్నాయోమో చూడుమని అన్నప్పుడు వాళ్లు ఇంటర్‌నెట్‌లో చూస్తే 6వేల క్యూసెక్కుల నీళ్లు తుపాకులగూడెం దగ్గరకు పోతున్నాయని తెలిసింది. తుపాకులగూడెం అంటే గోదావరి, ఇంద్రావతి, ప్రాణహిత మూడు కలిస్తే వచ్చేవి తుపాకులగూడెం. అక్కడ ఉండే పెరూరు గేజ్ స్టేషన్ దగ్గర ఈరోజు కూడా 6వేల క్యూసెక్కులే పోతున్నాయి. మీరు నాకు సీనియర్ సభ్యులు, నాకు అన్నలాంటి వారు, నేను మిమ్మల్ని గౌరవిస్తాను. కానీ, మీరు 10వేలని చెప్పారు, అక్కడ 6వేలు మాత్రమే పారుతున్నాయి. మీ గౌరవం కాపాడాలనే కానీ వేరే ఉద్దేశంతో మీకు క్లారిఫై చేస్తున్నాను.

మూడవ విషయం కేసీఆర్ గారు మిడ్ మానేరు విషయం అడిగారని అన్నారు. మేము అడిగాము కానీ, మీలాగా తప్పుడు సమాచారంతో కోర్టులో కేసులు వేసి ప్రాజెక్టులను ఆపే ప్రయత్నం చేయలేదు. ప్రశ్నించాము, ఒత్తిడి పెట్టి పని చేయించాము.

మీకున్న తప్పుడు సమాచారం వల్ల ఎల్లంపల్లి పూర్తి చేయలేదని అన్నారు. అప్పటి ప్రాణహిత, ఇప్పటి కాళేశ్వరం విషయంలో ఏం పని చేశామో మీకు చెప్పే ప్రయత్నం ఇంతకు ముందే చేశాను. మహారాష్ట్రతో ఒప్పందం అయ్యిందని అన్నారు. నేను లేవంగానే కాలేదని అన్నారు. దాని మీద కూడా కొన్ని వివరాలు క్లుప్తంగా చెప్పే ప్రయత్నం చేస్తాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రి పృథ్వీరాజ్ చౌహాన్ గారు మన ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి ఒక లెటర్ వ్రాసారు.

**5.00 సా.** ఇందులో వారు చాలా స్పష్టంగా తెలిపిన విషయమేమంటే, "It is also requested that the Government of Andhra Pradesh should not proceed with unilaterally decided Layouts and Control Levels as it may lead to unfruitful expenditure." 152 మీరు ఊహించుకొని, మా అనుమతి లేకుండా కట్టుకుంటూ ముందుకు పోతున్నారు. మీరు పెట్టే ఖర్చంతా వృధా అవుతుంది. కనుక పనులను ఆపమని వారు వ్రాసినప్పుడు, అప్పటి ముఖ్యమంత్రి Kirankumar Reddy garu gave a reply on 28.11.2013 saying: "I am to further assure you that any execution of the work on Pranahitha Barrage will be done strictly in consonance with the conventions of Inter-State Agreement and that nothing unilateral is either contemplated or would be done which would in any way not harm the spirit of mutual trust and co-operation that has been created due to this landmark Agreement." మేము ఎట్టి పరిస్థితుల్లో కూడా మీ మాట కాదనం, మీ గౌరవాన్ని నిలబెడతాము. మీ కన్సెన్సెస్‌ని గుర్తిస్తామని చెప్పారు. తప్ప ఎక్కడా కూడా 152కి కడతామని రిప్లై ఇవ్వలేదు.

ఆ రోజు ఢిల్లీలో, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో, మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు అధికారంలో ఉండి, కనీసం ఒక తట్టెడు మట్టైనా తమ్మిడిహట్టి దగ్గర మీరు ఎత్తారా అని అడుగుతున్నాను. ఎక్కడెక్కడో పనులను మొదలు పెట్టి మొబిలైజేషన్‌పై అడ్వాన్సులు, సర్వే డిజైన్లపై బిల్లులు ఇచ్చారు. మీరు ఆ రోజు పనులను చేసుంటే మేము కాదనే వారము కాదు కదా, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 12సార్లు మహారాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేశాము. సి. ఇ లెవెల్లో, ప్రిన్సిపల్ సెక్రటరీ లెవెల్లో, ఇ ఎన్ సి లెవెల్లో, మంత్రి హోదాలో నేను మూడుసార్లు, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు స్వయంగా మహారాష్ట్రకెళ్లి 152 ఒప్పించే ప్రయత్నం చేశాము. 12 times we have made efforts. దానికంటే ముందు మహారాష్ట్ర ప్రభుత్వంతో, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే 16సార్లు సమావేశాలు జరిపారు. 152కి ఎట్టి పరిస్థితుల్లోను ఒప్పుకోము, 148కి దాటితే ఏ విధంగాను ఒప్పుకోము, అనుమతి ఇవ్వము. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వం 16సార్లు జరిగిన వివిధ సమావేశాల మినిట్స్ రికార్డై ఉన్నాయి. మీకు కావాలంటే, మినిట్స్‌ను, తేదీలను పంపగలను.

జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ, కాళేశ్వరం-1, కాళేశ్వరం-2గా ముందుకు వెళ్లాలని, ప్రాణహిత రెండు ఫేజులుగా చేసుకోవాలని సూచన ఇచ్చారు. వాస్తవానికి రీ ఇంజనీరింగ్ చేయాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయనే విషయాలను మీకు పంపుతాను, కావాలంటే విషయాలన్నిటినీ గమనించండి. సిడబ్ల్యూసి మార్చి 4, 2017 రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన పూర్తి వివరాలివి. హైడ్రాలజీలో తమ్మిడిహట్టి వద్ద అంత లేదు. మేము గతంలో ప్రాథమికంగా అంగీకరించినా, అన్ని విషయాలను స్టడీ చేసిన తరువాత అక్కడ కేవలం 270టి.ఎమ్.సిలు అనుకున్నాము, కానీ కేవలం 165టి.ఎమ్.సిలు మాత్రమే ఉన్నాయి. కనుక మీరు 152 దగ్గర కడితే, తీసుకోగలిగే నీరు 120 టి.ఎమ్.సిలు. ఒకవేళ మహారాష్ట్ర ఈ విషయానికి ఒప్పుకోకుండా 148 దగ్గరకు వెళితే, మనం 44 టి.ఎమ్.సిలు మాత్రమే తీసుకోగలమని తెలిపారు. 44 టి.ఎమ్.సిలు మాత్రమే

వస్తే, 16లక్షల, 40వేల ఎకరాలకు ఏ విధంగా నీరు అందిస్తాము. మిగిలిన నీటిని ఎక్కడ నుంచి తేగలుగుతామనేది That is No. 1. అప్పటికే ఈ విషయంలో 8వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సగం వరకు కాలువ పనులను చేసారు. ఈ విషయాల్లో ముందుకు వెళ్లేదే తప్ప వెనుకకు వెళ్లలేని పరిస్థితి ఏర్పింది. గతంలో ఈ విషయాలపై ఏమి వ్రాసారో చదివి వినిపిస్తాను. "As evident from the detailed Water Availability Studies carried out by the Project Authorities and also by this Office in the last few years, the net water availability at the Barrage Location is about 165 TMC at 75 per cent dependability which includes received surpluses from the share of Upper Riparian States assuming that utilization of Upper Riparian States is limited to 75 per cent dependability of 63 TMC."

ఈ విధంగా వ్రాస్తూ ప్రాజెక్టు అధికారులు నీటిని తరలించే పరిణామాన్ని పునఃపరిశీలించుకోవాలని సూచించారు. "The Project Authorities are advised to review the quantum of divertable flows from Pranahitha Barrage Site considering the overall availability of the Location Requirement, Environmental Flows, Capacity of pumping, Storage of Barrage en route and Command Areas Storage etc.," దీని ప్రకారంగా చూసినప్పుడు 148 దగ్గర మనం తీసుకోగలిగిన నీరు 44 టి.ఎమ్.సిలు మాత్రమే. కనుక రీ ఇంజనీరింగ్ అవసరమా లేదా, There is a definite requirement.

జలాశయాల విషయంలో సిడబ్ల్యూసి వ్రాసిన లేఖ ఇది. దీనిని కూడా మీకు పంపుతాను. "There are 23 Major Online Tanks and 1096 Minor Tanks within the command and vicinity. Besides these Tanks, there is a requirement of Artificial Reservoirs also for creating within and around the Project Area either by increasing the capacity of existing Reservoirs and Tanks or by creating Additional New Tanks." మీరు 16లక్షల,25వేల ఎకరాలకు నీరు ఇవ్వాలంటే, ప్రాణహిత చేవెళ్ల డి.పి.ఆర్‌లో పొందుపరచిన ట్యాంక్‌ల కెపాసిటీ సరిపోదు. కొత్త రిజర్వాయర్లు ఏర్పాటు చేసుకోమని సి.డ.బ్ల్యూసి మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న విషయాలను సూచిస్తూ పంపిన లెటర్, దీనిని 22-7-2008 సంవత్సరంలో పంపారు.

కనుక ఈ అన్ని విషయాలన్నిటినీ ఆలోచించి, మన రాష్ట్ర అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చేసిన కార్యక్రమం అధ్యక్షా. కృష్ణా జలాల్లో నీరు తగ్గితే, రాష్ట్ర అవసరాలను ఆలోచించి ముఖ్యమంత్రి గారు రీ ఇంజనీరింగ్‌కి పోవలసిన పరిస్థితి ఏర్పడింది. జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ, వందకిలోమీటర్ల దూరం ఉంటున్నందున మధ్యలో మహారాష్ట్ర వారు నీటిని వాడుకుంటే, నీరు తగ్గుతాయని అన్నారు. వాస్తవానికి ఆ దూరం 116 కిలోమీటర్లు ఉంటే, అటు మహారాష్ట్రవైపు దట్టమైన వైల్డ్ లైఫ్ ఫారెస్ట్ ఉంది. కనుక వారు నీటిని వాడుకునే అవకాశాలు తక్కువ. అంతే కాకుండా 116 కిలోమీటర్ల మధ్య మన వద్ద పెద్దవాగు, నీల్వాయి, గెడ్డన్నవాగు, ర్యాలివాగు, సోమినివాగు, పెంచికెలపేడ్‌వాగు, ఈ ఆరు వాగులు అదిలాబాద్ జిల్లా నుంచి మేడిగడ్డ వైపుకు వెళ్లే వద్ద కలుస్తాయి. ఇవే కాకుండా మహారాష్ట్ర నుంచి చాప్రాల వాగు, కుల్తావాగు, అలిపెల్లి వాగు, సిరొంచా వాగు, వాగ్ధా వాగు, అనే 5 వాగులు వచ్చి కలుస్తాయి. తమ్మిడిహట్టి బ్యారేజీ వద్ద 165టి.ఎమ్.సిలు ఉంటే, మేడిగడ్డ బ్యారేజీ వద్ద 282టి.ఎమ్.సిల నీరు ఉన్నాయి. అంటే నీరు అదనంగా లభ్యమౌతున్నాయన్న విషయం స్పష్టంగా అర్థమౌతున్నది. ఈ అంశాలను తెలిపినందుకు అప్రిషియేట్ చేస్తారని భావిస్తున్నాను.

**5.10 సా.** మీరు మరొక మాట కూడా అన్నారు. 40టిఎమ్‌సిలు పోనూ, మిగిలిన కొన్ని టి.ఎమ్.సిల నీళ్లు సుందిళ్ల దాక గ్రావిటీ ద్వారా తెచ్చుకుంటే బాగుంటుందని గౌరవ సభ్యులు అన్నారు. సభ్యులు చెప్పింది కరెక్టే. ప్రభుత్వం దాని గురించి ఆలోచించింది. 40టి.ఎమ్.సిలతో మనం రెండు లక్షల ఎకరాలకు అదిలాబాద్ జిల్లాకు నీళ్లు ఇవ్వాలనుకున్నాము. 20 టిఎమ్‌సిలు పోయినా ఇంకా 20టిఎమ్‌సిలు మిగులుతాయి. దాన్ని కూడా ఆలోచించి, గ్రావిటీ ద్వారా నీళ్లు తెచ్చే గ్రావిటీని స్టడీ చేసి రిపోర్టు ఇవ్వాల్సిందిగా వ్యాప్‌కోస్ సంస్థను ఆదేశించాము. వాళ్లు ఆల్‌రడీ లైడార్ సర్వే కూడా చేశారు. మిషన్ కాకతీయ గురించి సభ్యులు మాట్లాడుతూ కొన్ని సూచనలు ఇచ్చారు. జంగిల్ క్లియరెన్స్ బాగా చేయండి. వీటి పనులు పూర్తిగా వేగవంతంగా చేయండి. సభ్యులు మాట్లాడుతూ, దాదాపు 11వేలు చెరువులు మాత్రమే పూర్తయ్యాయని మొత్తం చెరువులు ఎప్పటిలోపు చేస్తారని అడిగారు ఫేజ్-1 ఫేజ్-2 కలిపి దాదాపు 17వేలకు పైగా చెరువులను ఈ

ప్రభుత్వం తీసుకున్నది. ఫేజ్-3 క్రింద ఈ సంవత్సరం మరొక ఆరున్నర వేల చెరువులను తీసుకుంటాము. రిజర్వాయర్లకు ఇంత సామర్థ్యం అవసరమా? ఇంత ఎందుకు పెంచారని గౌరవ సభ్యులు అడిగారు. ప్రభుత్వం రిజర్వాయర్ల గురించి ఆలోచించినప్పుడు, చాలా లోతుగా అధ్యయనం చేసి, నిపుణుల సహాయం తీసుకొని, సర్వే సంస్థల సహాయం తీసుకొని నిర్ణయం తీసుకొన్నది తప్ప మాకు మేముగా ఏమి చేయలేదు.

ఉదాహరణకు పులిచింతల ప్రాజెక్టును గతంలో కట్టినప్పుడు దాని సామర్థ్యం 45టిఎమ్‌సిలు. పులిచింతల కట్టినప్పుడు మునిగిపోయినటువంటి గ్రామాలు పాక్షికంగా, పూర్తిగా కలిపి దాదాపు 28గ్రామాలు. కుటుంబాల సంఖ్య దాదాపుగా 12వేలు. మునిగినటువంటి భూమి 13936 ఎకరాలు. మల్లన్న సాగర్ సామర్థ్యం 50టిఎమ్‌సిలు, మల్లన్న సాగర్‌లో 8గ్రామాలు ముంపుకు గురయ్యాయి, కుటుంబాల సంఖ్య5434. గత కాంగ్రెస్ హయాంలో యల్లంపల్లి ప్రాజెక్టును మీరు ప్రారంభించారు. ఎల్లంపల్లి యొక్క నీటి సామర్థ్యం 20టిఎమ్‌సిలు. అక్కడ ముంపుకు గురైనటువంటి గ్రామాలు 19గ్రామాలు పూర్తిగా, రెండు పాక్షికంగా , మొత్తం 21గ్రామాలు. కుటుంబాలు సంఖ్య14779, మునిగినటువంటి భూమి 13,403ఎకరాలు. మీరు ఎంత బాగా డిజైన్ చేశారో ఒకసారి ఆలోచించండి. మిడ్‌మానేరు సామర్థ్యం 25వేల టి.ఎమ్.సిలు, ముంపుకు గురైన గ్రామాలు 11 పూర్తిగా, 6పాక్షికంగా మొత్తం 18గ్రామాలు, కుటుంబాల సంఖ్య 25వేలు. దీనికి రెట్టింపు సామర్థ్యం 50 టిఎమ్‌సిలు ఉన్న మల్లన్నసాగర్‌లో ముంపుకు గురైనటువంటిది 5434. దీన్ని బట్టి ప్రభుత్వం ముంపును తగ్గించడానికి ఎంత పద్ధతిగా, ఎంత సీరియస్‌గా ప్రయత్నం చేసిందో, మీరు అర్థం చేసుకొని వీటి నిర్మాణంలో సహకరించాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యులు ప్రభాకర్‌గారు ఇ.పి.సి. గురించి, డిజైన్ల గురించి, వ్యాప్‌కోస్ గురించి, ఆయకట్టు గురించి కొన్ని విషయాలు చెప్పారు. వ్యాప్‌కోస్ గురించి వారు చెప్పిన ఫిగర్స్‌లో కొంత తేడా ఉన్నది. ప్రాణహితలో పదివేల టి.ఎమ్.సిల సామర్థ్యం ఉంటే, ఇప్పుడు 12వేల టి.ఎమ్.సి ఉందని వారు అన్నారు. ప్రాణహితలో 14వేల టి.ఎమ్.సిలకుపైగా సామర్థ్యం ఉండెను. ఎందుకంటే ఎవాపరేషన్ తర్వాత, ఇండస్ట్రియల్ యూజ్ ఎన్‌రూట్ డ్రింకింగ్ వాటర్, హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ పోయిన తర్వాత, ప్రాణహితలో పదహారు లక్షల నలభై వేల టి.ఎమ్.సిలు వస్తుంది. పదివేలు వచ్చిందని మీరు క్యాలుక్‌లేట్ చేశారు. మొత్తం 160టి.ఎమ్.సిల్లో 30టిఎమ్‌సిలు హైదరాబాద్‌కు మంచి నీళ్ళ, 10 టిఎమ్‌సిలు ఎన్‌రూట్ డ్రింకింగ్ వాటర్ కోసం, 16 టిఎమ్‌సిలు ఇండస్ట్రియల్ యూసేజ్ కోసం, 6.2 టిఎమ్‌సిలు ఎవాపరేషన్‌కు కేటాయించాము. అన్ని పోగా పదివేల కంటే ఎక్కువగా వచ్చింది.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 10 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సీరియస్‌గా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. మీరు పాలమూరు ఎత్తిపోతల పథకం గురించి మాట్లాడారు. మీ నాయకులు నాగం జనార్ధనరెడ్డిగారు హైకోర్టులో మీరు చెప్పిన విషయం మీద కేసు వేస్తే హైకోర్టు దాన్ని కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నది. దాని మీద అపీల్‌కు పోయారు. అది హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నది. మాకు న్యాయస్థానం మీద విశ్వాసం ఉన్నది. న్యాయం, ,దర్మం, తప్పకుండా గెలుస్తాయి. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఎమ్ఆర్, కెఆర్ఆర్ఎంబి ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు నీళ్లు బంద్ చేస్తున్నారని అన్నారు. ఇంకొక తడి నీళ్లు అవసరమని, ఏప్రిల్ 15దాక నీళ్లు ఇస్తే మూడు లక్షల యాభై వేల ఎకరాల పంట బ్రతకదన్నారు. తప్పకుండా ఇంకో తడి నీళ్లు ఇచ్చి పూర్తి స్థాయిగా నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు అందిస్తాము. పంటను కాపాడుతామని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాము. పాత ప్రాజెక్టులను మరచిపోతున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితిలో మరచిపోము. పానగల్లు ఏఎమ్ఆర్‌పి గురించి సభ్యులు చెప్పారు. డ్రింకింగ్ వాటర్ ఇప్పుడు పానగల్లు దాక చేరే పరిస్థితి లేదు. నీళ్లు వదిలితే మధ్య రైతులు వాడుకుంటే, ఉన్న నీళ్లు అయిపోతాయి. ఏప్రిల్, మే, జూన్, దాక ఉన్న నీళ్లను జాగ్రత్తగా వాడుకోవాలి. తప్పకుండా మీ డ్రింకింగ్ వాటర్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీరు అందించే ప్రయత్నం చేస్తాము.

మల్లన్న సాగర్ విషయంలో గౌరవనీయులు ఆర్.కృష్ణయ్యగారు క్యాచ్‌మెంట్ లేని చోట ప్రాజెక్టు కట్టారని అన్నారు. గతంలో రాయలసీమలో చాలా ప్రాజెక్టులు కట్టారు. ఎక్కడ క్యాచ్‌మెంట్ లేకపోయినా 50 టిఎమ్‌సిలు 40టిఎమ్‌సిలు 30టిఎమ్‌సిల రిజర్వాయర్లు రాయలసీమ ప్రాంతంలో కట్టుకున్నారు. ఆ వివరాలన్నీ మీకు పంపిస్తాము. మనకు మల్లన్న సాగర్ ఎందుకు కావాలంటే హైదరాబాద్‌కు మంచినీళ్లు, నల్గొండ జిల్లాకు సాగునీరు, భవిష్యత్‌లో ఏమన్నా అవసరం పడితే,

సప్లిమెంటేషన్‌గా, నిజామ్‌సాగర్‌కు నీళ్లు ఇచ్చుకోవడానికి హైదరాబాద్ చుట్టూ పారిశ్రామిక అవసరాలకు, మెదక్ జిల్లా సాగునీటి అవసరాలకు, త్రాగునీటి అవసరాలకు, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టును చేస్తున్నాము. ఫ్లడ్స్ ఎక్కువగా ఉన్నప్పుడు మనం నీళ్లు స్టోర్ చేసుకుంటే, రెండవ పంటకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందుకు పోతున్నది. మిషన్ కాకతీయ ద్వారా చాలా మంచి పని జరిగిందని ఆర్ కృష్ణయ్యగారు అన్నారు. వారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సున్నం రాజయ్యగారు మోడుకుంట వాగు గురించి చెప్పారు. ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం మేము సీరియస్‌గా ట్రై చేస్తున్నాము. సి.ఏ ల్యాండ్ కూడా ఇచ్చాము. కేంద్రప్రభుత్వంతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉన్నాము. అది వైల్డ్ లైఫ్ ఫారెస్ట్‌లో ఉంది. దానికి క్లియరెన్స్ వీలైనంత తొందరగా తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మీరు చెప్పిన తాలిపేరు, గుండ్ల వాగు, ఇతర ప్రాజెక్టులను పరిశీలించి వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. రాంమోహన్ రెడ్డిగారు పిఎల్ఐ ద్వారా కెఎల్ఐకి ఏమైన నష్టం జరుగుతుందా అని అడిగారు. దాని మీద ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి టెక్నికల్ ఒపీనియన్ తీసుకొని ఏరకమైన ఇబ్బంది ఉండదని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. దాని మీద ఏ రకమైన ఇబ్బంది ఉండబోదని నేను వారికి తెలియజేస్తున్నాను. రంగారెడ్డి జిల్లాకు మీ నియోజకవర్గానికి కూడా ప్రభుత్వం ఏలాంటి నిర్లక్ష్యం చేయడం లేదు. ప్రభుత్వం తప్పకుండా పూర్తి స్థాయిగా రంగారెడ్డి జిల్లాకు నీరు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని తెలియజేస్తూ అవకాశం కల్పించినందుకు మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ యొక్క డిమాండ్స్‌పై కట్ మోషన్లు ఏమైనా ఉంటే విత్‌డ్రా చేసుకొని ఏకగ్రీవంగా ఆమోదించవల్సిందిగా మీ ద్వారా వారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

5.20 సా. **శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల)**:- అధ్యక్ష, మంత్రి గారు మేము చేసిన ప్రాజెక్టులకు నీళ్లు ఇస్తూ, తామే చేసినట్లుగా చాలా చక్కగా ** చెప్పుకుంటూ వచ్చారు. మీరు ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఏదైనా ప్రాజెక్టులు మొదలు పెట్టి మా మహబూబ్ నగర్ జిల్లాకు నీళ్లు ఇచ్చారా? పాలమూరుకు జల కళను ఎవరు తీసుకు వచ్చారు? కాంగ్రెస్ పార్టీ హయంలో చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా పాలమూరుకు జల కళ వచ్చింది. తుమ్మిళ్ల, గట్టు రెండు ప్రాజెక్టులను నిజంగా మంత్రి గారు శాంక్షన్ చేసి, పూర్తి చేసి నీళ్లు ఇచ్చి ఉంటే ధన్యవాదాలు తెలియ జేసేవాళ్లము. గట్టు లిఫ్టును, తుమ్మిళ్ల లిఫ్టును ఇప్పటి వరకూ చేపట్టలేదు. రేలంపాడు రిజర్వాయర్ నుంచి హై లెవల్ కెనాల్ తీసుకొని గట్టు లిఫ్ట్‌కు ప్రపోజల్ ఉండి, రెండున్నర మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంకా డి.పి.ఆర్.లే తయారౌతున్నాయి. అంతకుముందే 5వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని అప్పుడున్నటువంటి ఆ రేలంపాడు రిజర్వాయర్ ద్వారా వెంటనే చెరువులకన్నా నీళ్లు ఇచ్చుకోవాలని ప్రతిపాదనలు తయారు చేశారు. 3వేల ఎకరాలకు అదనంగా చెరువులను నింపుకుంటూ నీళ్లు ఇచ్చే విధంగా, లిఫ్ట్ అని, డి.పి.ఆర్. అని, తెలంగాణ వచ్చింది కాబట్టి గట్టు మండలానికి పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చే విధంగా ప్రాజెక్టు తయారు చెయ్యాలని అధికారులను కోరితే, వారంతా మంత్రి గారు కూడా దానికి సానుకూలంగా ఉన్నారనీ, దాని మీద డి.పి.ఆర్ తయారు చేస్తున్నామని చెబుతున్నా, ఇప్పటివరకూ జరిగింది ఏమీ లేదు. నిజంగా డి.పి.ఆర్. పూర్తి చేసి టెండర్ పిలిచి గట్టు లిఫ్ట్ ద్వారా నీళ్లు ఇచ్చి ఉంటే తప్పకుండా మేము వాళ్లను మెచ్చుకొని ధన్యవాదాలు తెలియజేసే వాళ్లము.

నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను మా హయాంలో పూర్తి చేస్తే, మిగిలిన అరకొర పనులు మీరు చేసి ఉంటారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వాలకు గత ప్రభుత్వ హయాంలో కంటిన్యూగా మిగిలి పోయిన పనులను చేసే బాధ్యత ఉండదా? పాలమూరు రంగారెడ్డికి ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ వేసి ఎన్ని సంవత్సరాలు అయింది? అక్కడే కుర్చీ వేసుకొని కూర్చొని పాలమూరు రంగారెడ్డిలను రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి అయిందా అని అడుగుతున్నాను.

**శ్రీ టి.హరీష్ రావు**:- మా సోదరీమణికి ఒకటే రిక్వెస్ట్. క్లారిఫికేషన్స్‌లో నేను ఏదో తప్పు చెప్పానన్నారు. క్లారిఫికేషన్స్ అడగండి, తప్పు ఉంటే చెప్పమనండి నేను సవరించి చెబుతాను. ఆ పార్టీ నుంచి ఇప్పటికే ఇద్దరు ముగ్గురు సభ్యులు మాట్లాడారు. వారు నా పేరు తీశారు కాబట్టి నేను తప్పు మాట్లాడితే నాకు మైకు ఇవ్వమనండి నేను క్లారిఫై చేస్తాను.

**శ్రీమతి డి.కె. అరుణ**:- ప్రాజెక్టుల శంఖుస్థాపన కానీ, ప్రారంభోత్సవం కానీ ఎన్ని చోట్ల చేస్తారు? నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి ప్రాజెక్టుల ప్రారంభోత్సవం 2012లోనే జరిగింది. అన్ని రిజర్వాయర్లు నింపి చెరువులకు నీళ్లు ఇచ్చే కార్యక్రమం ఆనాడే జరిగింది. ఈరోజు చిన్న చిన్న పనులో కాలువల పనులో ఉంటే పూర్తి చేయాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ఇంతకు ముందు కల్వకుర్తి లిఫ్ట్-2లో వచ్చిన సమస్య గురించి చెప్పారు. ఎంతసేపూ

** Expunged as ordered by the Chair.

గత ప్రభుత్వాలు 60 సంవత్సరాల పాలనలో ఏమీ చేశారు? మేమే అంతా చేశామని చెప్పుకోవడం సరైనది కాదు. ఎవరు ఏమి చేశారో చెప్పండి అభ్యంతరం లేదు. గతంలో ఈ తెలంగాణలో ఏమీ లేదు. మొత్తం మేమే చేశామంటే ఎలా? నెట్టెంపాడు ప్రాజెక్టు గురించి మంత్రి గారు మాట్లాడారు. మంత్రి గారు రేలంపాడు రిజర్వాయర్‌ను నేను లేకుండానే ప్రారంభోత్సవం చేశారు. అధికారులు రాత్రి ఫోన్ చేసి రేపు ఉదయం ప్రారంభోత్సవం ఉంది రమ్మంటారు. ఆ రిజర్వాయర్‌ను 2012లోనే ప్రారంభోత్సవం చేసి, 4 సంవత్సరాల నుంచి నీళ్లు ఇస్తున్నాము. తిరిగి దాన్ని మంత్రి గారు ప్రారంభోత్సవం చేస్తే అది న్యాయమా? అక్కడున్న ప్రజలకు అన్ని విషయాలు తెలుసు. ఆ ప్రాజెక్టుల్లో నీళ్లు ఎప్పటి నుంచి వస్తున్నాయి రిజర్వాయర్లు ఎప్పుడు నిండాయి ఎప్పటి నుంచి లిఫ్టులు పని చేస్తున్నాయనే విషయం తెలుసు. మహబూబ్‌నగర్‌లో ఏదో ఒక దగ్గర ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇచ్చి, మహబూబ్‌నగర్ మొత్తానికి మేము వచ్చిన తరువాతనే ప్రాజెక్టులను పూర్తి చేసి నీళ్లు ఇస్తున్నామనే తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం సరైనది కాదు.

**మేడమ్ డిప్యూటి స్పీకర్:-** అరుణ గారు క్లారిఫికేషన్ అడిగారు కదా. జీవన్ రెడ్డి గారు రెండు విషయాలు. మంత్రి గారు నా పేరు తీస్తున్నారనే విషయం మీద క్లారిఫికేషన్ అడిగారు. మీ పరంగా ఆ సభ్యురాలిని ఎన్నుకున్నారని మేము భావించాల్సి వచ్చింది. మంత్రి గారి పేరు ఎత్తిన అంశం గురించి అరుణ గారు ప్రస్తావించ లేదు. క్లారిఫికేషనే అడిగారు. క్లారిఫికేషన్ విషయంలో మీరు ఆ సభ్యురాలిని ఎన్నుకున్నారని అనుకున్నాను. క్లారిఫికేషన్‌లో ఒక్కరే సభ్యులకు ఇస్తాము, జీవన్ రెడ్డి గారికి ఇచ్చాము.

**శ్రీ టి. జీవన్ రెడ్డి:-** గౌరవ మంత్రి గారు డిమాండ్ల మీద జవాబు చెప్పే దానికంటే ఎక్కువగా, వారి సుదీర్ఘ చర్చలో గత ప్రభుత్వాలు ఏమి చేశాయంటూ, సభద్వారా ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉందని చెప్పక తప్పదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో, మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో, మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్ని గ్రామాలు మునిగాయని అడిగారు. ఎలంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు ప్రాజెక్టులే లేకుంటే, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు, కాళేశ్వరం ప్రాజెక్టులకు అసలు రూపం అనేది ఉంటుందా? ఎల్లంపల్లి ప్రాజెక్టు మిడ్ మానేరు ప్రాజెక్టు – It is a Hub. ఈ నీరు మళ్లింపు which can't be avoided. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి నదీ పరీవాహక ప్రాంతం ప్రక్కనే ఉండడంతో ఆ గ్రామాలు అన్నీ ముంపుకు గురైతే, ఆ ప్రాంతం వారందరికీ పరిహారం చెల్లించి యావత్ తెలంగాణ రాష్ట్రానికి సాగు నీరు అందించే విధంగా కార్యక్రమం రూపొందించబడింది. Similarly Mid Manneru also. తోటపల్లి రిజర్వాయర్ గురించి గౌరవ మంత్రి గారు పేర్కొంటే వారు కూడా అనుభవజ్ఞులని భావిస్తాము.

తోటపల్లి రిజర్వాయర్ అనేది మోయి తుమ్మ వాగు, ఎల్లమ్మగడ్డవాగు, ఈ రెండు వాగులు ఎల్.ఎమ్.డి.కి ప్రవాహం ద్వారా వెళతాయి. ఆ రెండింటికి అడ్డుగా బ్యారేజీ నిర్మాణం చేసి రిజర్వాయర్ రూపుదిద్దుకోవడం జరిగింది. ఆ నిర్మాణానికి కావాల్సిన 3,800 ఎకరాల్లో ఆల్‌రెడీ 1,800 ఎకరాల భూసేకరణ చేశారు. ద్వంద్వ విధానం ఎవరిది? మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి 3 టి.ఎమ్.సి.ల నుంచి 50 టి.ఎమ్.సి.లకు పెంచుతున్నారు. అవసరం అని పేర్కొంటున్నారు. ఇక్కడ భూసేకరణ జరిపిన దాన్ని మీరు ఎందుకు తగ్గించారని అడిగితే మాది దొంగ నీతా? భూసేకరణకు సంబంధించి నిర్వాసితులకు కావాల్సిన పరిహారం చెల్లించాలని ఒక న్యాయవాదిగా కోరుకోవడంలో తప్పు లేదు. కక్షిదారు కోర్టులో కేసు వేయాలంటే తండ్రి గతిస్తాడు. కొడుకు పేరున కేసు వేయలంటే ఎల్.ఆర్. సర్టిఫికేట్ కావాలి. ఆ సర్టిఫికేట్ పొందడానికి సమయం పడుతుంది. ఈ లాభం పోతుందనే భావనతో ఆయన తెలిసీ తెలియకనేనే కక్షిదారు అని తండ్రి వేలిముద్ర వేస్తే తప్పా?

గత ప్రభుత్వ హయాంలో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నిర్వాసితులకు అండగా, వారికి న్యాయం చెయ్యాలని కె..సి.ఆర్. గారు దీక్ష చేశారు. అదే దీక్ష అదే రకమైన మద్దతు కాంగ్రెస్ పార్టీ చేయకూడదా? నిర్వాసితులకు కల్పించిన హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కా లేకపేరే హక్కా? నిర్వాసితులు అసలు భారత పౌరులే కాదు తెలంగాణ ప్రాంత వాస్తవ్యులే కాదన్నట్లుగా చూడకండి. తండ్రి చనిపోయిన పరిస్థితుల్లో ఎల్.ఆర్. సర్టిఫికేట్ పొందడంలో జాప్యం అవుతుందని కొడుకు వేలిముద్ర వేస్తే వేయొచ్చు. అందులో తప్పేమీ లేదు. Court will think it. నేను ప్రధానమైన అంశాన్ని లేవనెత్తాను.

**5.30 సా.** ప్రధానమైన అంశాలు లేవనెత్తుతాను. ఈ రోజు అప్పర్ మానేరు 428 మీటర్స్ ఎత్తులో ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్ట్ 450 మీటర్స్ ఎత్తులో ఉంది. 22 మీటర్స్ తేడా ఉంది. అదే మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ 550 మీటర్ల ఎత్తులో ఉంది. కేవలం 450 మీటర్ల ఎత్తుతో నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లోని నీరు తరలించడానికి అవకాశం ఉన్నా, మీరు 550 మీటర్సు ఎత్తుకు తీసుకువెళ్లి, నిజాంసాగర్‌కు తరలిస్తామని భావించడంతో 100 మీటర్ల అదనపు లిఫ్ట్ భారం ఈ రాష్ట్ర ప్రజానీకంపై పడుతుందనేది వాస్తవం అవునా,

కాదా? దయచేసి మీరు గమనించండి. గౌరవ మంత్రిగారు దీనిని పరిశీలిస్తారని నేను భావిస్తున్నాను.

ఎల్లంపల్లికి సంబంధించి ఎస్ఆర్ఎస్పి స్టేజ్ – 2 గురించి పేర్కొన్నారు. కాకతీయ మెయిన్ కెనాల్‌ను క్రాస్ చేస్తున్నామో, అక్కడ మీరు లిఫ్ట్ చేసి అందులోవేస్తే మీరు స్టేజ్–2కివెళ్లేవారు. ఎల్ఎమ్‌డికి వెళ్లేది నల్గొండ, వరంగల్, ఖమ్మం వరకు నీళ్లు పారేవి. మీరు ఆ చిన్న పని చేయలేక పోవడం వల్ల ఎల్లంపల్లి ప్రాజెక్టును వినియోగించుకోలేక, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై భారం పడే విధంగా ఆ నీటిని తరలిస్తున్నారు. సిడబ్ల్యుసి క్లియరెన్స్‌కు సంబంధించి మంత్రిగారు 2015 మార్చిలో తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని సెంట్రల్ వాటర్ కమీషన్ వారు పేర్కొన్నారు. ఇవన్నీ సాంకేతిక అంశాలు. ఆదే అంశం గురించి సెంట్రల్ వాటర్ కమీషన్‌కు సంబంధించిన ఆర్.కె.గుప్తా చెప్పారు. జూలై, 2009లో 273 అడుగుల వద్ద డైరెక్టర్, హైడ్రాలజీగారు నీటి లభ్యత ఉందని పేర్కొనడం జరిగింది. ఒకేసారి 273 అడుగుల నుండి 140 అడుగులకి పడిపోయింది. సాంకేతిక నిపుణులు ఈ విధంగా రిపోర్టులు ఇస్తూంటే, సామాన్య ప్రజలం మనం ఏమవుతాము. ఎవరైనా అందరం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును రైతాంగ సంక్షేమం గురించి ఆలోచిస్తున్నప్పుడు పాజిటివ్ దృక్పథంతో ఆలోచన చేస్తాము. జరుగుతున్న జాప్యం గురించి మీ దృష్టికి తెచ్చాము.

మనకు తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో కేంద్రం నుండి ఒక జాతీయ ప్రాజెక్టుకు గుర్తింపు పొందే అవకాశం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారికి కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోడీగారితో ఉన్న సాన్నిహిత్యంతో జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందే అవకాశం సంపాదించండి. ముందుగా మీరు దానిపై దృష్టి పెట్టండి. ఈరోజు 18,25,000 ఎకరాలకు రూ.85000కోట్లు ఆర్థిక భారం అవుతుంది. ఆ భారాన్ని తెలంగాణ ప్రజానీకంపై పడకుండా ఆ భారాన్ని కేంద్ర ప్రభుత్వ జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినట్లయితే 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరించే అవకాశం ఉంది. దయచేసి ఆ ప్రయత్నం చేయండి. ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్ట్ యధావిధిగా ఏ మార్పు లేకుండా చేసుకొని, మహారాష్ట్రను ఒప్పించి చేయాలి. ప్రభాకర్‌గారు మాట్లాడుతూ మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా మేము కూడా మీతో నిలబడతాము, కేంద్రంలో ప్రధానమంత్రిగారి వద్దకు వస్తాము, 152 మీటర్ల ఎత్తుకు ఒప్పించే ప్రయత్నం చేద్దామనే విధంగా మాట్లాడారు. 152 మీటర్ల ఎత్తు నిర్మాణం చేస్తే బాగుంటుందని ప్రభాకర్‌గారు అన్నారు. దయచేసి 152 మీటర్లతో ప్రాజెక్ట్ నిర్మాణం చేపడితే జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందడానికి అవకాశం మెరుగవుతుంది. రాష్ట్రానికి ఆర్థిక భారం తగ్గుతుంది. దీనిని కొంత పాజిటివ్ దృక్పథంతో మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

మేము ఆనాడు ప్రాజెక్ట్స్ ఆరంభించకపోతే నీళ్లన్నీ ఎక్కడ నుండి వచ్చేవి? ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, దేవాదుల ఎవరు ప్రారంభించారు? ఈ రోజు నీరు ఎక్కడి నుండి వచ్చింది? దేవాదుల ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ హయాంలో కాదా? చంద్రబాబునాయుడుగారు శంకుస్థాపన చేశారు. ఆనాడు నిర్మాణం ప్రారంభించిన ప్రాజెక్టులు 80 శాతం, 90 శాతం నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటే పది శాతం నిర్మాణ పనులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చారు. సంతోషం . మేము స్వాగతిస్తున్నాము. మీరు ఏ పునరాకృతి లేకుండా యధావిధిగా ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాబోతోంది. రీ డిజైన్ అనే నెపంతో మార్పు చేయదలచుకున్నారు. జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొందేలా మంత్రిగారు చొరవ తీసుకోవాలి. నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించడానికి అప్పర్‌మానేరు నుండి నీటిని పొందే అవకాశం ఉంది. దానిని కూడా పరిశీలించాలని మంత్రిగారికి సూచిస్తున్నాను. తోటపల్లి రిజర్వాయర్ గురించి పునరాలోచన చేయండి. అక్కడున్న రెండు వాగులకు అడ్డంగా అండర్ టన్నెల్ నిర్మాణం చేపట్టడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందిస్తారని నేను ఆశిస్తున్నాను.

**శ్రీ పి. మహేందర్ రెడ్డిః–** అధ్యక్షా, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ లీడర్స్ పాలమూరు రంగారెడ్డి జిల్లాకు నీళ్లు వద్దని కోర్టులో కేసు వేశారు. మా రామ్ మోహన్‌రెడ్డిగారు నీళ్లు కావాలని పాదయాత్ర చేస్తున్నారు. వాళ్లే అర్థం చేసుకోవాలి. ఒకరు పాదయాత్ర చేస్తున్నారు. మరొకరు నీళ్లు వద్దంటున్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ల పరిస్థితి అలా ఉంది.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ః–** అధ్యక్షా , ఇది చాలా కీలకమైన సబ్జక్ట్. రాష్ట్ర భవిష్యత్తు కూడా ముడిపడి ఉన్న సబ్జక్ట్ ఇది. దానితోపాటు గత మూడు ఆర్థిక సంవత్సరాలలో మనం బడ్జెట్‌లో చాలా భారీయెత్తున కేటాయింపులు జరుపుకుంటున్నాము. నేను ఇంతకుముందు మాట్లాడుతూ మొన్న ఆర్థిక సంవత్సరంలో రూ.25వేల కోట్లు కేటాయించుకున్నాము. మార్చి 31 దగ్గరకు వచ్చేసింది. దానిలో రూ.25వేల కోట్లు కేటాయించుకుంటే రూ.11000కోట్లు మాత్రమే ఖర్చు పెట్టుకున్నాము. ఇంకా పూర్తి కాలేదు., పెండింగ్ బిల్స్ ఉండవచ్చు. ప్రతి ప్రాజెక్టుకు మైల్‌స్టోన్ ప్రొగ్రెస్ ఉంటుంది. ఒక సిపిఎమ్ మెథడ్, పెర్ట్ మెథడ్ అని ఒక టెక్నాలజీతో డెవలప్‌మెంట్స్ అన్ని సమీక్షిస్తూ ఉంటారు. అయినా

ఎందుకు ఆ రకంగా ఖర్చు కావడం లేదనే విషయాన్ని వారు సమాధానం చెబుతారని అనుకున్నాను. కాని చెప్పలేదు. ఇంకొక విషయం సమైక్య రాష్ట్రంలో ఎన్నో సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు, తెలంగాణ కొరకు పోరాటం చేసిన అన్ని పార్టీలకు సంబంధించిన వారు కూడా నీటి కేటాయింపులలో వివక్ష జరిగిందని, ప్రాజెక్టులు చేపట్టడంలో వివక్ష జరిగిందని, మొత్తానికి మొత్తం తెలంగాణకు అన్యాయం జరిగింది. కాబట్టి నీళ్ల నియామకాలు, నిధులనే విషయం మీద ప్రజా పోరాటం జరిగిన విషయం తమరికి కూడా తెలుసు. నేను ఆ విషయంలోనే అడుగుతున్నాను. కొత్త రాష్ట్రం వచ్చింది, కొత్త ప్రభుత్వం వచ్చింది బ్రిజేష్ ట్రిబ్యునల్ ద్వారా కానీ బచావత్ ట్రిబ్యునల్ ద్వారా కానీ ఆనాటి సమైక్య రాష్ట్రంగా ఉన్న సమయంలో ఈ ట్రిబ్యునల్ ద్వారా మన ప్రాజెక్టుల కోసం కేటాయించిన వాటాల విషయంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం ఒక్క చుక్క అదనపు నీటిని తీసుకురావడం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయా అన్నది ఒక పాయింట్ అయితే ఎ.పి. ప్రభుత్వం అక్రమంగా కడుతున్న ప్రాజెక్టలను ఎందుకు అడ్డుకోలేకపోయాము. అక్రమంగా వాడుతున్న నీటిని మనం ఎందుకు ఆపలేకపోయాము.

మన రాష్ట్రం మన నాయకత్వం నేతృత్వంలో ఎందుకు ఆ రకంగా వివక్ష నుండి మనం సమీక్ష చేసుకొని కొత్త పంథాలో మనం కాపాడుకోలేకపోయామనేది నా పాయింట్. దానికి సమాధానం రాలేదు. సమైక్య రాష్ట్రంలో అప్పుడు కూడా టిఎంసికి పది వేల ఎకరాలు పెట్టారు. నేను కాళేశ్వరం గురించి అని కాని ప్రాణహిత చేవెళ్ల అని కాని చెప్పలేదు. మద్య తరహా, చిన్న తరహా భారీ ప్రాజెక్టులను వ్యవసాయం కోసం ఒక టిఎంసికి పదివేలు పెట్టారు. అది సమైక్య రాష్ట్రంలో వ్యాప్‌కోస్ సూచించింది. అన్యాయం జరిగిందని గౌరవ ముఖ్యమంత్రిగారు రీడిజైనింగ్ సందర్భంలో ఇదే శాసనసభలో చెప్పారు. మనం ఇంకా కొన్ని ప్రాజెక్ట్స్ వల్ల 12 వేల ఎకరాలకు , 13వేల ఎకరాలకు, 15వేల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంది.

**5.40 సా.** అధ్యక్షా, స్ప్రింక్లర్స్, డ్రిప్ ద్వారా 17వేల ఎకరాలకి, 18 వేల ఎకరాలకి నీళ్లు ఇస్తామన్నారు. 148 మీటర్లకు మహారాష్ట్రతో ఒప్పందం కుదుర్చుకున్న మాట ఓ.కె అయినప్పటికీ ముందు జాగ్రత్తగా రాబోయే కాలంలో, అనేక మార్పుల దృష్ట్యా 152 మీటర్లకు పెంచుకుంటే మంచిదని నేను కోరాను. ఆల్మట్టి ఎత్తు, గేట్లు పెంచుకోవడం వల్ల మనకు ముప్పు కలిగిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని చెయ్యాలన్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, జలయజ్ఞం ప్రారంభించినప్పుడు, రాఘవులు గారు జలయజ్ఞం ధనయజ్ఞంగా మారిందని అన్నారు. కేసీఆర్ గారు, ఈటల రాజేందర్ గారు అదే విధంగా మిగతా గౌరవ పెద్దలందరూ కూడా ధనయజ్ఞంగా మారిందన్నారు. కిషన్ రెడ్డి గారు కూడా మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి గారు ఓపెన్ డిబేట్ పెట్టారు. మనం భేషజాలకు వెళ్లకుండా ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన వాళ్లు

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

**శ్రీ టి. హరీష్ రావు :-** అధ్యక్షా, గౌరవ పెద్దలు జీవన్‌రెడ్డి గారు నాలుగు విషయాలను ప్రస్తావించారు. ఒక విషయంలో సభాముఖంగా వారు అంగీకరించారు. తెలిసో, తెలియకో వేలిముద్రలు పెట్టాము, దొంగ సంతకాలతో కేసు వేశామని ఉన్న వాస్తవాన్ని అంగీకరించారు, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రెండవ విషయం ఏమిటంటే, ప్రాణహిత ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు తెచ్చే విషయమై ప్రయత్నం చెయ్యాలని అన్నారు. ముఖ్యమంత్రి గారు చెప్పారు. అఖిల పక్షం టీమ్‌ను ఢిల్లీకి తీసుకెళ్లి జాతీయ ప్రాజెక్టుగా దానిని చెయ్యాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుదామని ముఖ్యమంత్రి గారు మొన్న సభలో చెప్పినటువంటి విషయం మీకు తెలుసు. తప్పకుండా ఆ దిశగా ప్రయత్నం చేద్దాము. విభజన బిల్లును కాంగ్రెస్ పార్టీ పెట్టారు. మీరు మొన్న విభజన బిల్లు పెట్టినప్పుడు పోలవరం ప్రాజెక్టును పెట్టారు, ప్రాణహిత ప్రాజెక్టును కూడా పెట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఆటోమేటిక్‌గా అది అమలై, మన రాష్ట్రానికి మేలు జరిగేది. దురదృష్టవశాత్తు అలాంటి ప్రయత్నం జరగకపోవడం కొంత బాధాకరం అధ్యక్షా. తోటపల్లి ప్రాజెక్టు గురించి ఆలోచించాలని జీవన్‌రెడ్డి గారు అడిగారు. వాస్తవానికి మనకున్న నీటి లభ్యత 0.9 టీ.ఎం.సీలు. మునుగుతున్న గ్రామాలు 6 అధ్యక్షా. అందువల్ల ముంపు తగ్గించాలి. ఒగలాపూర్, గాగిలాపూర్, నారాయణపూర్ కంప్లీట్‌గా మునుగుతున్నాయి. అప్పటికే ధర్నాలు, ర్యాలీలు జరిగాయి. కట్ట కింద వస్తున్నటువంటి ఇందుర్తి, వరికోలు, రామచంద్రాపురం గ్రామాలలో కూడా ధర్నాలు స్టార్ట్ చేశారు. 2595 ఇళ్లు మునగకుండా ఉండాలని, వాళ్లను నిర్వాసితులను చేయకుండా, ముంపు లేకుండా, పారాల్సిన నిర్ధారిత ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నప్పుడు, ముంపును తగ్గించడమే ఒప్పు అవుతుంది తప్ప ముంచడం ఎట్లా ఒప్పు అవుతుందో మీరు ఆలోచించండి. At the same time, ఇదే ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌లో మనకు పైన ఏమవుతుందో ఇందాక నేను మీకు చెప్పాను. 106 ఇళ్లు ముంపుతో, సేమ్ ఫ్లడ్‌ఫ్లోలో, 1 టీఎంసీ నుండి 8 టీఎంసీకి గౌరవెల్లి ప్రాజెక్టు సామర్థ్యాన్ని

పెంచుకుంటున్నాము. అందువల్ల ఇక్కడ ముంపు లేకుండా చేసి, 3000 ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాము. 1600 ఎకరాలు, ఏదైతే ప్రభుత్వం భూమిని సేకరించిందో, రైతులకు తిరిగి వాపసు ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది, అది ఆ రైతులకే ఇస్తాము తప్ప ఇంకెవరికీ ఇవ్వము. 2013 చట్టం లోనే ఉంది. ఆ ప్రకారం రైతులకు తెలియజేశాము. జిల్లా కలెక్టర్లకు అధికారాలున్నాయి, ఆ ప్రకారం ఉత్తర్వులు ఇచ్చాము. అది రైతులకు ఇప్పించండి. ముంపు తగ్గించినప్పుడు మీరు అప్రీషియేట్ చెయ్యాలి. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌కి సంబంధించి ముంచొద్దన్నారు, తోటపల్లి ప్రాజెక్ట్‌కి సంబంధించి ముంచమన్నారు. ఇదేం ద్వంద్వ వైఖరి అధ్యక్షా. మేము కష్టపడ్డాము, మేము చేశామని మా సోదరీమణి అరుణ గారు అన్నారు. దాన్ని నేను కాదనడం లేదు. ఆ కష్టమేదో పోతిరెడ్డి పాడుకు కాకుండా, ఈ ప్రాజెక్టులకు పడి ఉంటే, స్పీడుగా నీళ్లు వచ్చేవి, పేరు మీకే వచ్చేది, ఆ క్రెడిట్ మాకు రాకపోయేది. మీరు ఆ గోబెల్స్ ప్రచారం మానుకోండి. తొంభై శాతం చేశాము, రూ. 600 కోట్లు పెడితే నాలుగు ప్రాజెక్టులు పూర్తవుతాయని చెబుతున్నారు. దయచేసి ఆ గోబెల్స్ ప్రచారం మానుకోండి. నాలుగు పెండింగ్ ప్రాజెక్టుల మీద ఇప్పటివరకూ చేసిన ఖర్చు రూ. 1362/- కోట్లు. ముఖ్యమంత్రి గారు మాతో పదే పదే చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపండి అని అన్నారు. మహబూబ్‌నగర్ మీద స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆ జిల్లాకు నీళ్లు ఇవ్వండని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. మీరు గమనించండి, టీ.ఆర్.ఎస్ ప్రభుత్వం రాక ముందు ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా 20-25 ఎకరాలకు మించి ఇవ్వలేదు. ఈరోజు నాలుగు లక్షల యాభై వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చినప్పుడు మీరు అభినందించాలి. సిస్టర్ అరుణగారు ఏమన్నారంటే, ఏదో తూట్ పాలిష్ పనిచేశారు, కాలువ తవ్వినట్లు చేశారని అన్నారు. లిఫ్ట్ 2 లో , లిఫ్ట్ 3 లో ఒక్క పంపు, మోటరు ఫిట్ కాలేదు. మోటార్లు పదేళ్ల కింద తెచ్చి గట్టుల మీద పెడితే, వాటిని ఓవరాలింగ్ చేసి, అన్నీ ఫిట్ చేసి , తంటాలు పడితే కాని పనులు జరగలేదు. ప్రాజెక్టు దగ్గర నేను పడుకున్నాను. ఇరిగేషన్ మినిస్టర్ అయిన నేను ప్రాజెక్టు దగ్గర పడుకొని, ఇంజనీర్ల వెంటబడి పనిచేయించుకున్నాము. నాతోబాటు మా జిల్లా మంత్రులున్నారు. రూ. 1362/- కోట్లు ప్రభుత్వం వచ్చిన తరువాత ఖర్చు పెట్టాము అనే విషయాన్నిమనవి చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్టార్ట్ చేసినా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్టార్ట్ చేసినా ప్రజలు, భగవంతుడు మాకు పూర్తి చేసే అవకాశం కల్పించారు, నీళ్లు వచ్చాయి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అంతరాయం)

ఏమయ్యిందే, ఎందుకంత బాధ? రెండు చేతులతో మొక్కుతున్నాను అరుణక్క గారు. దయచేసి ప్రాజెక్టులను అడ్డుకోకండి అని చెబుతున్నాను. ఉద్యమం చేసినప్పుడు కేసీఆర్ గారిని మస్తు తిట్టిండ్రు, 14 సంవత్సరాలలో కేసీఆర్ గారిని తిట్టినన్ని తిట్లు, వారు పడిన శాపనార్థాలు ఎవరూ పడలేదు. అయినా మొండిగా పోయి, తన్నులాడి, తన్నులాడి తెలంగాణ తెచ్చారు. ఇప్పుడు కూడా, తిడితే మమ్మల్ని తిట్టండి. మా అరుణక్కకి, కాంగ్రెస్ పార్టీకి దండం పెట్టి చెబుతున్నాను. తప్పుడు కేసులు వేసి ప్రాజెక్టులను ఆపకండి. ప్రజల ఉసురుపోసుకోకండి. మమ్మల్ని తిట్టండి, మేము పడతాము. వంద తిట్లు తిట్టండి, మేము పడతాము. ఆ ప్రాజెక్టులను ఎందుకు అడ్డుకుంటావు అరుణక్క? జర కూసో అరుణక్క, ఏం కోపము? సరే, అవన్నీ మీ విజ్ఞతకు వదిలేస్తున్నాను.

గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు నీటి కేటాయింపుల విషయంలో కొన్ని వివరాలు అడిగారు. దీని గురించి ప్రభుత్వం ట్రైబ్యునల్‌లో కేసు గతంలో వేసింది. ట్రైబ్యునల్ ఫోర్స్‌లో ఉండగా ప్రభుత్వం వెంటనే చేయగలిగింది ఏమీ లేదు. కేంద్రంలో బీజేపి అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాలలోనే ఢిల్లీలో ఉమా భారతి దగ్గరకు వెళ్లాము. రాష్ట్రం విడిపోయిన తరువాత, సెక్షన్ 3, కాన్‌స్టిట్యూషన్ ప్రకారం మా నీటి వాటాను తేల్చండి అని పిటీషన్ వేశాము. ఆ పిటీషన్ పై నిజంగా కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉంటే ఇబ్బంది ఉండకపోయేది. రూల్ ప్రకారం సంవత్సరం లోపు కేంద్రప్రభుత్వం, రాష్ట్రం వేసిన పిటీషన్ మీద నిర్ణయం అన్నా వెలిబుచ్చాలి లేదా ట్రైబ్యునల్‌ని అయినా కాన్‌స్టిట్యూట్ చెయ్యాలి. దురదృష్టవశాత్తూ కేంద్రప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకపోవడం వల్ల దాని మీద సుప్రీంకోర్టుకు వెళ్లాము. సంవత్సరం అయిపోయింది, కేంద్రప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు, మీరు న్యాయం చెయ్యండి అని రాష్ట్రప్రభుత్వ పక్షాన మేము సుప్రీంకోర్టుకు వెళ్లినటువంటి విషయాన్ని మీకు మనవిచేస్తున్నాను. నీళ్ల విషయంలో మీరు అన్నారు. దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి 38 టీ.ఎం.సీల నీటి కేటాయింపుతో, అయిదు లక్షల నలభై మూడు వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలంటే సాధ్యం కాదని, దాన్ని అరవై టీ.ఎం.సీలకు పెంచుకుంటూ మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కల్వకుర్తికి సంబంధించి 25 టీ.ఎం.సీల నీటి కేటాయింపు ఉంటే, అది సాధ్యం కాదని 40 టీ.ఎం.సీలకు పెంచుకుంటూ ప్రభుత్వం నిర్ణయం

తీసుకుంది. అలా అవకాశం ఉన్న ప్రతిచోటా మేము ప్రయత్నం చేస్తూనే ఉన్నాము.

**5.50 సా.** ఖర్చు విషయంలో ఇంకా చేయాల్సింది ఉన్నది. ఇప్పటి వరకు రూ.13 వేల కోట్లు ఖర్చు పెట్టాము. ఇంకొక మూడువేల కోట్ల రూపాయల వరకు పెండింగు బిల్లులున్నాయి. అయినప్పటికీ ఇంకా కూడా నిధులు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. భూసేకరణలో జి.ఓ.నెం.123 మీద స్టే తీసుకరావడంవల్ల కొంత జాప్యం జరిగింది. అయినప్పటికీ వచ్చే సంవత్సరం ఇంకా వేగంగా ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. మన ప్రధాని నరేంద్రమోదీ గారు కూడా 2013 భూసేకరణ చట్టం ఇబ్బందిగా ఉన్నదని మూడుసార్లు ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. వారి రూపకల్పన చేసిన చట్టాన్ని కూడా గుజరాత్ రాష్ట్రానికి తెచ్చుకొని వారి రాష్ట్రంలో కొంత ముందుకు పోగలిగారు. ఆ తరహాలో మన రాష్ట్రానికి కూడా మేం అడిగాము. తొందరగా మీరు కూడా సహకరించి ఆ కొత్త చట్టాన్ని తేగలిగితే మనం కూడా ఇంకా వేగంగా ముందుకు వెళ్లే అవకాశముంటుందని తెలియజేస్తున్నాను.

స్ప్రింక్లర్, డ్రిప్ సిస్టం గురించి చెప్పారు. వాస్తవానికి ఈ మధ్య మేం మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో పర్యటించినప్పుడు మాకు తెలిసిన విషయమేమిటంటే పైప్డ్ ఇరిగేషన్ను తీసుకొచ్చి ఒక టిఎంసి నీటితో పదిహేను నుంచి ఇరవై వేల ఎకరాలు పారిస్తున్నారు. మహారాష్ట్ర కేబినెట్ కూడా ఈ మధ్యనే తీసుకున్న నిర్ణయమేమిటంటే మహారాష్ట్ర రాష్ట్రం మొత్తంలో పైప్డ్ ఇరిగేషన్ చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నది. It is not sprinkler. పొలం వాకిట్లో నీళ్లు పోస్తుంది. దానిద్వారా భూసేకరణ చేయాల్సిన ఆవశ్యకత బాగా తగ్గి ప్రాజెక్టుల నిర్మాణం సులభతరమవుతుంది. ఎక్కువ ఆయకట్టు వచ్చే అవకాశమున్నందున మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో కూడా దాని గురించి ఆలోచించి ఈ మధ్యనే మత్తడివాగులో ట్రయల్గా చేయమని చెప్పాను. భవిష్యత్తులో మన రాష్ట్రంలో కూడా అటువంటి ఆలోచనతో ముందుకుసాగి తక్కువ నీటితో ఎక్కువ ఆయకట్టు రావడం కోసం ప్రయత్నం చేస్తాము. అదే విధంగా గౌరవ సభ్యులు 152 ఫౌండేషన్ గురించి కూడా చెప్పారు. ఆ విషయంలో కూడా మా ఇంజనీరింగ్ నిపుణులతో తప్పనిసరిగా చర్చిస్తాము.

నిజాంసాగర్కి సంబంధించి కూడా మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల నుంచి డబ్బులు ఏమీ ఖర్చు పెట్టడం లేదు. వాస్తవానికి ఏదైనా తక్కువ ఉన్నప్పుడు మల్లన్నసాగర్ వరకు లిఫ్ట్ ఎక్కువ ఉన్నా ఫర్దర్ కన్స్ట్రక్షన్ చేయడం లేదు. ప్రభుత్వం ఈ మధ్యనే ఒక ఆలోచన కూడా చేసింది. 30 మీటర్ల లిఫ్ట్తోనే ఎస్సారెస్పీకి సప్లిమెంట్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అటువంటి ఏ అవకాశమున్నా ప్రభుత్వం పాజిటివ్గా ముందుకు పోతుంది.

MADAM DEPUTY SPEAKER: In view of the request made by the Leader of the Opposition, Sri Jana Reddy garu, the demands will be continued tomorrow. The other Ministers will give reply to the debate tomorrow.

The House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 5.53 P.M to meet again at 10.00 A.M on Wednesday, the 22nd March, 2017.)

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad.”